# మనసులో మాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 265 - మంగళవారం - 26 మే 2026 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 8+16 - వెల రూ. 7/-

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, హైదరాబాద్


## పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డుల ప్రదానోత్సవం సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. రాష్ట్రపతి పురస్కారాలను ప్రదానం చేశారు.



4

## నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

- గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టీఏ



4

## నాల్గోసారి పెరిగిన పెట్రో ధరలు



4



# స్టార్టప్‌లకు ప్రోత్సాహం

- వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం
- విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం
- దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలే ఊతం
- విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్‌లో చంద్రబాబు

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు.

2

- అమరావతి, మే 25 (మనసులో మాట ప్రతినిధి)





# గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది

2

### అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి

### రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష

గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల-2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి డిప్యూటీ సీఎం తెలుసుకున్నారు.

## పదవుల కోసం వారు అక్కర్లేదు

- పార్టీ కోసం, ఏపీ అభివృద్ధి కోసం పనిచేయండి
- ఎదుటి వారి విమర్శలను సహించదానికి లేము
- అవసరమైతే తాట తీస్తాం: పవన్ హెచ్చరిక

2



# బీరు బూస్ట్‌కు గ్రీన్ సిగ్నల్?

- మద్యం విధానంలో భారీ మార్పులకు రంగం సిద్ధం!
- రాష్ట్రంలో బీరు సరఫరా సామర్థ్య పెంపుపై కీలక చర్చలు
- ఎక్సైజ్ రంగంలో సంస్కరణలపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష
- విమానాశ్రయాల్లో లిక్కర్ అవుట్‌లెట్ల ఏర్పాటుపైనా పరిశీలన
- ఆదాయ వృద్ధి, పారదర్శకత లక్ష్యంగా కొత్త చర్యలు

రాష్ట్రంలో మద్యం విక్రయ విధానం, బీరు సరఫరా వ్యవస్థ, ఎక్సైజ్ రంగ సంస్కరణలపై ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన విధానాలు, ఆదాయ వృద్ధి చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై సోమవారం మంత్రివర్గ ఉపసంఘం విస్తృత సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో బీరు సరఫరా సామర్థ్యాన్ని పెంచడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, ఎక్సైజ్ రంగంలో పారదర్శకత పెంపు వంటి అంశాలపై లోతైన చర్చ జరిగింది.

2

- విజయవాడ, మే 25 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి):






## ఎస్.. నేనే!

### (నో టైర్.. నో రిటైర్..)

రాజకీయాల్లో కొందరు నేతలు కాలంతో పాటు నెమ్మదిస్తారు.. మరికొందరు పరిస్థితులకు తగ్గట్టు పక్కకు తప్పుకుంటారు. కానీ బొత్స సత్యనారాయణ మాత్రం "ఇంకా నేనున్నా" అనే సంకేతం ఇస్తూ మళ్లీ ఫుల్ యాక్టివ్ మోడ్‌లోకి వచ్చారు. వయసు, ఆరోగ్య సమస్యలు, మండుతున్న ఎండలు, భరించలేని ఉక్కపోత.. ఇవేవీ తన రాజకీయ ఉత్సాహాన్ని తగ్గించలేదని ఆయన తాజా పర్యటనలతో స్పష్టం చేస్తున్నారు.

3

### SENSEX - సెన్‌సెక్స్

సెన్‌సెక్స్: 76,488

నిఫ్టీ 50: 23,031



## స్థానిక సంస్థలకు శుభవార్త



కేంద్రం రూ.16,627 కోట్ల భారీ నిధులు

2

## వైసీపీ భూదందాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ!

- విజయనగరంలో 700 కోట్ల భూకబ్జాపై సంచలన ఆరోపణలు
- స్కూల్ పేరుతో భూముల ఆక్రమణ.. డి-పట్టాలపై కన్నేసిన కబ్జాదారులు
- ప్రశ్నిస్తే కర్రలు, సైకిల్ చైన్లతో దాడులంటూ బాధితుల ఆవేదన
- టీడీపీ గ్రీవెన్స్‌కు భారీగా చేరుతున్న ప్రజలు.. చర్యలకు మంత్రుల హామీ

3



## భలే మాట!




గంగులు: మోదీ గారు బంగారం కొనవద్దని చెప్పారుగా! ఓ సంవత్సరం పాటు మీకు డ్యూటీ లేదు. కావాలంటే మళ్లీ పిలుస్తా!



# బీరు బూస్ట్‌కు గ్రీన్ సిగ్నల్?

**మద్యం విధానంలో భారీ మార్పులకు రంగం సిద్ధం!**

**రాష్ట్రంలో బీరు సరఫరా సామర్థ్య పెంపుపై కీలక చర్చలు**

**ఎక్సైజ్ రంగంలో సంస్కరణలపై మంత్రివర్గ ఉపసంఘం సమీక్ష**

**విమానాశ్రయాల్లో లిక్కర్ అవుట్‌లెట్ల ఏర్పాటుపైనా పరిశీలన**

**ఆదాయ వృద్ధి, పారదర్శకత లక్ష్యంగా కొత్త చర్యలు**

**విజయవాడ, మే 25 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలో మద్యం విక్రయ విధానం, బీరు సరఫరా వ్యవస్థ, ఎక్సైజ్ రంగ సంస్కరణలపై ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖకు సంబంధించిన విధానాలు, ఆదాయ వృద్ధి చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై సోమవారం మంత్రివర్గ ఉపసంఘం విస్తృత సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో బీరు సరఫరా సామర్థ్యాన్ని పెంచడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడం, ఎక్సైజ్ రంగంలో పారదర్శకత పెంపు వంటి అంశాలపై లోతైన చర్చ జరిగింది. ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ కమిషనర్ చామకూరి శ్రీధర్, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వర్చువల్‌గా హాజరయ్యారు. రాష్ట్రంలో అమలులో ఉన్న ఎక్సైజ్ విక్రయ విధానం, మద్యం దుకాణాల పునర్విభజన, లైసెన్స్ రుసుముల సవరణ, వ్యాపారుల ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలపై అధికారులు సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాల వారీగా విక్రయాలు, మార్కెట్ పరిస్థితులు, ప్రభుత్వ ఆదాయంపై కూడా సమీక్ష నిర్వహించారు. అంతర్జాతీయ పరిస్థితులు, యుద్ధ ప్రభావం కారణంగా ముడి సరుకులు, రవాణా, ప్యాకేజింగ్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో బీరు, మద్యం ధరల సవరణ అంశాన్ని కూడా సమావేశంలో పరిశీలించారు. ధరల మార్పులతో ప్రభుత్వ ఆదాయం, వ్యాపారులు, వినియోగదారులపై పడే ప్రభావంపై అధికారులు వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో బీరు సరఫరా సామర్థ్యాన్ని పెంచేందుకు తయారీ సంస్థలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం, అధిక డిమాండ్ ఉన్న కాలాల్లో ప్రత్యేక సరఫరా చర్యలు చేపట్టడం, ఎగుమతులకు అనుమతులు కల్పించడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. కొత్త బ్రూవరీలు, పెట్టుబడులను ఆకర్షించే విధానాలపై అధికారులు పలు ప్రతిపాదనలు సమర్పించారు. అదేవిధంగా విమానాశ్రయాల్లో మద్యం విక్రయ కేంద్రాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ బలోపేతం, చలనం ఆధారిత గరిష్ఠ చిల్లర ధర ముద్రణ, అధిక శుద్ధి ఆల్కహాల్ తయారీకి ప్రత్యేక అనుమతి విధానం వంటి అంశాలను కూడా ఉపసంఘం సమీక్షించింది. రాష్ట్రంలో ఎక్సైజ్ రంగాన్ని ఆధునికీకరించడం, పారదర్శకత పెంచడం, ప్రభుత్వ ఆదాయాన్ని మరింతగా వృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ సంస్కరణలు ఉండనున్నాయని అధికారులు వెల్లడించారు.

# స్థానిక సంస్థలకు శుభవార్త

**కేంద్రం రూ.16,627 కోట్ల భారీ నిధులు**

**న్యూఢిల్లీ, మే 25 :** దేశంలోని గ్రామీణ సంస్థల రూపు రేఖలు మార్చేందుకు 16వ ఆర్థిక సంఘం భారీగా నిధులను కేటాయించింది. 2030–31 వరకు ఐదేళ్ల కాలానికి రూ. 4,35,236 కోట్ల గ్రాంట్ సిఫార్సు చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులిచ్చింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ కు రూ.16,627 కోట్లు, తెలంగాణకు రూ.9,968 కోట్లు కేటాయించింది. ఈ నిధులను గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ఇతర పనుల కోసం ఉపయోగించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది.

# స్థల వివాదాంలో జోగయ్య కుమారుడి బెదిరింపులు

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గేయరచయిత అనంతశ్రీరామ్**

**భీమవరం, మే 25:** తన తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందంటూ పశ్చిమగోదావరి జిల్లా ఉన్నతాధికారులను ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ ఆశ్రయించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా ముఖ్య కేంద్రం భీమవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌లో అనంత శ్రీరామ్ ఈ ఫిర్యాదు చేశారు. పాలకొల్లు సమీపంలోని యలమంచిలి మండలం దొడ్డిపట్లలో తమ ఇంటి ముందున్న ఐదు సెంట్ల ఉమ్మడి స్థలాన్ని ఆక్రమించారంటూ ఆయన తన ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఈ స్థల వివాదం ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. ఈ స్థలం కోసం మాజీ ఎంపీ హరి రామజోగయ్య కుమారుడు సూర్యప్రకాశ్ తన తల్లిదండ్రులను బెదిరింపులకు గురి చేస్తూ.. వారిని మానసికంగా హింసకు గురి చేస్తున్నాడని ఆ ఫిర్యాదులో అనంత శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తన తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని జిల్లా కలెక్టర్‌తోపాటు ఎస్పీకి అనంత శ్రీరామ్ ఫిర్యాదు చేశారు. వారికి రక్షణ కల్పించాలని ఉన్నతాధికారులను అనంత శ్రీరామ్ కోరారు.

# పశువిశ్వవిద్యాలంలో చిరుత

**అమరావతి,మే25 :**తిరుపతి శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలో చిరుత సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ప్రస్తుతం చిరుత ఎక్కడ ఉంది? పట్టుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాలపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో రాజమండ్రి నుంచి పవన్ ఫోన్‌లో సమీక్షించారు. చిరుత ప్రస్తుతం గదిలో నక్కి ఉందని.. సిబ్బంది ఇప్పటికే ఆ ప్రదేశానికి చేరుకున్నట్టు అధికారులు తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, చిరుతకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా పట్టుకుని తిరిగి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని పవన్ దిశానిర్దేశర చేశారు. జూ సిబ్బంది సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. రెస్క్యూ సందర్భంగా విద్యార్థులు, విశ్వవిద్యాలయం సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చిరుత సంచారంపై ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎంవో సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

# రతన్ టాటా హబ్ ద్వారా స్టార్టప్‌లకు ప్రోత్సాహం

- వంద యూనికార్న్ సంస్థల ఏర్పాటు లక్ష్యం
- విలేజ్ టూ గ్లోబల్ మా ప్రభుత్వ నినాదం
- దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలలే ఊతం
- విజయవాడ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్‌లో చంద్రబాబు



**అమరావతి, మే 25:** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ అని.. దీనిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమని ఉద్ఘాటించారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు.. మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందని వివరించారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ఆకాంక్షించారు. సోమవారం విజయవాడలో ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ – 2026 జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) వెన్నెముక అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ రంగం యువత కలలకు వేదికని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్‌లో స్టాళ్లను సందర్శించి, స్టార్టప్ సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం 38 పారిశ్రామిక పార్కులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత ఎక్కువమందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని అన్నారు. మహిళా ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేది ఎంఎస్ఎంఈలే. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదిక కావాలి. ఈ వేదిక ద్వారా అనేక ఒప్పందాలకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో కోటి ఎంఎస్ఎంఈలు ప్రారంభం కావాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో 550 ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులు వస్తున్నాయి. ఇవి సరికొత్త ఆలోచనలకు వేదికలు కావాలని చంద్రబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరిట ఓ కళావేదికను ఇవాళ ప్రారంభించు కుని ఎంఎస్ఎంఈ సమ్మిట్ – 2026 నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 4.4 ఎకరాల్లో 1.45 చదరపు అడుగుల స్థలంలో ఈ కన్వెన్షన్ సెంటర్ నిర్మించామని తెలిపారు. ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని చెప్పుకొచ్చారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీతో పాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చామని సీఎం పేర్కొన్నారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణులు, బ్యాంకులు ఒకే వేదికపైకి వచ్చాయని వివరించారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సూచించారు. రూ.500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామని చెప్పుకొచ్చారు. రూ.200 కోట్లతో క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఏంఎస్ఎంఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇవాళ శంకుస్థాపన చేసిన 38 పార్కులతో పాటు వందపార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామని ప్రస్తావించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామని స్పష్టం చేశారు. శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని చెప్పుకొచ్చారు. రూ.28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్ ప్రెన్యుర్లుగా మారుస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు టిజి భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, శ్రీనివాస్, ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు 10కోట్ల మంది

**అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ఉండాలి**

**రాజమహేంద్రిలో అధికారులతో పవన్ సమీక్ష**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:** గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. గోదావరి పుష్కరాల–2027 ఏర్పాట్లపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అధికారుల పనితీరుపై డిప్యూటీ సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏడాది వ్యవధిలో రూ.8,600 కోట్లతో చేపట్టాల్సిన పనులకు ఇంకా డీపీఆర్‌లు ఎందుకు సిద్ధం కాలేదని ప్రశ్నించారు. ఒకే సంవత్సరంలో 7 వేల పనులను ఎలా పూర్తి చేస్తారని నిలదీశారు. ముఖ్యంగా పుష్కరాల నిర్వహణలో టూరిజం శాఖ నుంచి సరైన సన్నద్ధత ఎందుకు కనిపించడం లేదని మందలించారు. ఇష్టానుసారంగా ఖర్చు పెడదామని అనుకుంటే కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వదని స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో పనులు చేయాలని దిశానిర్దేశర చేశారు. హడావిడిగా పాచిపోయిన సిమెంట్‌తో పనులు చేస్తే అవి కూలిపోతాయని హెచ్చరించారు. గత పుష్కరాల్లో జరిగిన తొక్కిసలాట వంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పుష్కరాలు అంటే కేవలం రాజమండ్రికే పరిమితం కాదని, 6 జిల్లాల్లోని 274 పంచాయతీల్లో ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో భక్తులకు సమాన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పుష్కరాల పనుల సన్నద్ధతపై రాష్ట్ర కేబినెట్‌లో చర్చిస్తామని వెల్లడించారు. కేంద్ర నిధుల కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ వద్దకు వెళ్లే సమయంలో అన్నివిధాలుగా సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. గోదావరి నదిలో భక్తులు మురికినీళ్లలో స్నానం చేయడం సరికాదని పేర్కొన్నారు. గోదావరి కాలుష్య నివారణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గోదావరి పుష్కరాలను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. అలాగే, తూర్పుగోదావరి జిల్లా అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో గోదావరి నది కాలుష్యానికి కారణాలపై ఆరా తీశారు. క్లీన్ కృష్ణా, గోదావరి మిషన్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశ్రమ వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ నదుల్లో కలవకూడదని హుకుం జారీ చేశారు. పరిశ్రమ వ్యర్థాలపై పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీరు సాగునీటి కాలువల్లో కలవకుండా చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. మురుగునీటిని శుద్ధి చేశాకే నదులు, కాలువల్లో కలపాలని సూచించారు. మురుగునీటి హాట్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించాలని నిర్దేశిరచారు. కాలుష్య నివారణకు కలెక్టర్లు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీల్లో మురుగునీరు ఎందుకు శుద్ధి చేయట్లేదని ప్రశ్నించారు. మురుగునీటిని నేరుగా పంట కాలువల్లో ఎందుకు కలిపేస్తున్నారని నిలదీశారు. నదిలో, తాగునీటిలో మురుగునీటిని కలపడం సరికాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# పదవుల కోసం వారు అక్కర్లేదు

**పార్టీ కోసం, ఎపి అభివృద్ధి కోసం పనిచేయండి**

**ఎదుటి వారి విమర్శలను సహించడానికి లేము**

**అవసరమైతే తాట తీస్తాం: పవన్ హెచ్చరిక**



**అమరావతి,మే25:**పదవులు వచ్చిన తర్వాత చాలా మంది జనసేన నాయకులు మెత్తబడి పోయారని, అలాంటి నాయకులు జనసేనకు అవసరం లేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'మీ ఎదుగుదల కోసం నన్ను వాడుకోవద్దు. శత్రువులు బయట ఎక్కడో లేరు.. మన పార్టీలోనే ఉన్నారు' అంటూ పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేనలో ఉండగలిగేవాళ్లు మాత్రమే పార్టీలో ఉండండి అని స్పష్టం చేశారు. తాను టీడీపీ కోసం కాదు.. రాష్ట్రం కోసం సర్దుకుపోతున్నా.. అంటూ వ్యాఖ్యానించారు. ఇకపై జనసేన కట్టుదిట్టంగా వ్యవహరిస్తుందని, వ్యక్తిగతంగా విమర్శిస్తే అదే స్థాయిలో బదులిస్తామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ఇకపోతే కుల రాజకీయాలు, ప్రత్యర్థి పార్టీల విమర్శలు, పార్టీ అంతర్గత పరిస్థితులపై జనసేన పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత, ఆంధప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో రాజకీయాలు చాలా సాఫీగా సాగిపోయాయని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అక్కడి రాజకీయాలను చూస్తే అసూయ కలిగేంత సులభంగా జరిగాయని అన్నారు. తాను పదేపదే కులం గురించి మాట్లాడుతున్నానని కొందరు విమర్శిస్తున్నారని పేర్కొన్న పవన్.. తాను ఎప్పుడైనా కుల నాయకుడినని చెప్పానా? మిగతా పార్టీ నేతలు కులం గురించి మాట్లాడటం లేదా? అంటూ ప్రశ్నించారు. కులాలను రెచ్చగొట్టే మనస్తత్వం సమాజానికి మంచిది కాదని సూచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగిన చర్చలపై కూడా ఆయన స్పందించారు. 'నేను అమిత్ షాతో మాట్లాడిన విషయాలు బయటవాళ్లకు ఎలా తెలుస్తాయి? ఏపీ బీజేపీ నేతలు ఎందుకు స్పందించలేదు? వైసీపీ నేత జైలుకెళ్లాలని నేను ఎందుకు కోరుకుంటాను? ఒక నాయకుడు జైలుకెళ్తే జనసేన ఎదుగుతుందా?' అంటూ వ్యాఖ్యానించారు. కేంద్ర హోంమంత్రితో రాష్ట్ర అభివృద్ధి అంశాలపైనే మాట్లాడతాం.. ఇలాంటి ఆరోపణలు చేయడం వ్యవస్థను అవమానపరచడమేనని పవన్ అన్నారు. తాను అమిత్ షాను కలిసింది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని స్పష్టం చేశారు. 'నేను అన్నింటికీ తెగించే రాజకీయాల్లోకి వచ్చాను. శత్రువు బలంగా ఉన్నప్పుడే ఎదుర్కొంటా.. బలహీనులను కాదు' అని వ్యాఖ్యానించారు. 'మాకు కూడా కోపాలు, బాధలు ఉంటాయి. చూస్తూ ఊరుకుంటామని అనుకోవద్దు. దేనికైనా ఒక హద్దు ఉంటుంది.. భరిస్తాం.. సహిస్తాం.. అవసరమైతే తాట తీస్తాం' అంటూ పవన్ హెచ్చరించారు.

# వైసీపీ భూదందాలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ!

- విజయనగరంలో 700 కోట్ల భూకబ్జాపై సంచలన ఆరోపణలు
- స్కూల్ పేరుతో భూముల ఆక్రమణ.. డి-పట్టాలపై కన్నేసిన కబ్జాదారులు
- ప్రశ్నిస్తే కర్రలు, సైకిల్ చైన్లతో దాడులంటూ బాధితుల ఆవేదన
- టీడీపీ గ్రీవెన్స్‌కు భారీగా చేరుతున్న ప్రజలు.. చర్యలకు మంత్రుల హామీ



**విజయవాడ, మే 25 (మనసులోమాట ప్రత్యేక ప్రతినిధి):** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన భూదందాలు, అక్రమాలపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమానికి రోజురోజుకూ ఫిర్యాదుల సంఖ్య పెరుగుతోంది. వారసత్వ భూములు, డి-పట్టా భూములు, ప్రభుత్వ స్థలాలు, లీజు భూముల ఆక్రమణలపై రాష్ట్రం నలుమూలల నుంచి బాధితులు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని తమ గోడును వెల్లగక్కుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో పలు జిల్లాలకు చెందిన బాధితులు సంచలన ఆరోపణలు చేస్తూ నేతలకు అర్జీలు సమర్పించారు. విజయనగరానికి చెందిన లియోనీ అనే మహిళ తన కుటుంబానికి చెందిన 50 ఎకరాల భూమిని వైఎస్సార్‌సీపీ నేతల అండతో రియల్టర్ అప్పలరాజు అక్రమంగా కబ్జా చేశాడని ఆరోపించారు. ఫోర్జరీ పత్రాలతో భూమిని స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ భూములు, పంట కాలువలు, చెరువులను కలిపి మొత్తం 80 ఎకరాల్లో "ఏఆర్ గ్రాండ్" పేరుతో అక్రమ లేఅవుట్ వేసినట్లు తెలిపారు. దీనివల్ల సుమారు రూ.700 కోట్ల విలువైన ఆస్తి దోపిడీ జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాకు చెందిన కుల్లాయమ్మ తమ తాతల కాలం నాటి భూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు మార్చేందుకు రెవెన్యూ అధికారులు సహకరించారని ఆరోపించారు. ఏడేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే జిల్లాకు చెందిన రత్నమ్మ అనే మహిళ 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న డి-పట్టా భూమిపై అక్రమార్కులు దొంగ పట్టాలు సృష్టించి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, అడ్డుకున్నందుకు కర్రలు, సైకిల్ చైన్లతో దాడి చేశారని ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా రౌతులపూడికి చెందిన మహాలక్ష్మి నాయుడు తన భూమిని స్కూల్ పేరుతో ఆక్రమించుకుని అద్దె చెల్లించకుండా అక్రమంగా వినియోగిస్తున్నారని ఆరోపించారు. గుంటూరుకు చెందిన ఉమాసాయి ప్రియ తన బంగారు ఆభరణాలు మోసం చేసి తీసుకెళ్లిన వ్యక్తిపై కేసు నమోదైనా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన కుమారి అనే మహిళ తన తండ్రి ఆస్తిని అన్నయ్య, వదిన అక్రమంగా తమ పేర్లకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, రెండేళ్లుగా డెత్ సర్టిఫికెట్ కోసం తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలుకు చెందిన నరేంద్రబాబు బీడీ కార్మికులకు కేటాయించిన ఇళ్ల స్థల పట్టా బదిలీ విషయంలో రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మధ్య ఇరుక్కుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పింఛన్లు, రేషన్, ఇళ్ల నిర్మాణాలు, ఉద్యోగాలు, వైద్య సహాయం వంటి సమస్యలపై కూడా పలువురు గ్రీవెన్స్‌లో అర్జీలు సమర్పించారు. బాధితుల నుంచి మొత్తం 48 అర్జీలు స్వీకరించిన రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మీనాయుడు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎస్.. నేనంటే నేనే..!

## (నో టైర్.. నో రిటైర్..)



**విజయనగరం, మే 25 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి):** రాజకీయాల్లో కొందరు నేతలు కాలంతో పాటు నెమ్మదిస్తారు.. మరికొందరు పరిస్థితులకు తగ్గట్టు పక్కకు తప్పుకుంటారు. కానీ బొత్స సత్యనారాయణ మాత్రం "ఇంకా నేనున్నా" అనే సంకేతం ఇస్తూ మళ్లీ ఫుల్ యాక్టివ్ మోడ్‌లోకి వచ్చారు. వయసు, ఆరోగ్య సమస్యలు, మండుతున్న ఎండలు, భరించలేని ఉక్కపోత.. ఇవేవీ తన రాజకీయ ఉత్సాహాన్ని తగ్గించలేదని ఆయన తాజా పర్యటనలతో స్పష్టం చేస్తున్నారు. చీపురుపల్లిలో తన రాజకీయ పట్టు ఏ మాత్రం సడలకుండా ఉండాలన్న పట్టుదలతో బొత్స సత్తిబాబు మళ్లీ జనాల్లోకి దూసుకెళ్తున్నారు. కూతురు రాజకీయ భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారన్న చర్చ పార్టీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. "ఇప్పుడే సైలెంట్ అయితే.. కేడర్ సడలిపోతుంది" అన్న భావనతోనే ఆయన మళ్లీ ఫీల్డ్‌లోకి వచ్చారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత ఏడాది వేసవిలో చీపురుపల్లిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో బొత్స వేదికపైనే అస్వస్థతకు గురై కుప్పకూలిపోయిన ఘటన అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఇటీవల శాసన మండలిలో మాట్లాడుతుండగా కూడా ఆయన అస్వస్థతకు గురికావడం పార్టీలో చర్చనీయాంశమైంది. అంతేకాదు.. ఇటీవల వైఎస్ రాజశేఖరరెడ్డి మరణాన్ని గుర్తు చేసుకుంటూ మీడియా సమావేశంలో బొత్స భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం కూడా అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో బొత్స ఆరోగ్య పరిస్థితిపై అనేక ఊహాగానాలు వినిపించాయి. శారీరకంగానే కాదు.. మానసికంగా కూడా ఆయన కొంత బలహీనపడ్డారన్న వ్యాఖ్యలు వచ్చాయి. కానీ ఆ ప్రచారాలన్నింటికీ చెక్ పెడుతూ "బొత్స ఈజ్ బ్యాక్" అన్నట్టుగా ఆయన తాజా రాజకీయ చురుకుదనం కనిపిస్తోంది. రాజాంలో జరిగిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బొత్స పాల్గొన్న తీరు కార్యకర్తల్లో కొత్త జోష్ నింపింది. మండుతున్న ఎండలో యువకులే అల్లాడిపోతుంటే.. చెమటతో చొక్కా తడిసిపోయినా ఆయన మాత్రం అదే ఉత్సాహంతో కార్యక్రమాన్ని నడిపించారు. వేదికపై మాట్లాడినప్పుడు కూడా తనదైన దూకుడు, రాజకీయ పంచ్ ఎక్కడా తగ్గలేదు. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. "రోగం తన రాజకీయ వైభోగానికి అడ్డుకాదని.. వయసు కేవలం సంఖ్య మాత్రమేనని" బొత్స తన తాజా పర్యటనలతో చెప్పకనే చెబుతున్నారని ఆయన అనుచరులు అంటున్నారు. ప్రత్యర్థులకు మాత్రమే కాదు.. స్వపక్షంలో తనపై సందేహాలు పెట్టుకున్న వారికీ కూడా బొత్స సత్తిబాబు ఈ టూర్‌లతో గట్టి సంకేతాలే పంపారన్న విశ్లేషణ వినిపిస్తోంది.

**మొత్తానికి..**
**"సత్తిబాబులో సత్తా ఇంకా తగ్గలేదు..**
**ఆయన స్టైల్ ఇంకా మారలేదు..**
**రాజకీయాల్లో తన ఛాప్టర్ ముగియలేదని**
**బొత్స మరోసారి గట్టిగా చాటిచెప్పారు."**

# విశాఖ ఉక్కును అమ్మి భూములు కొట్టేయాలనుకున్నారు

- మాజీ సిఎం జగన్‌పై అచ్చన్న సంచలన వ్యాఖ్యలు



శ్రీకాకుళం,మే25(ఆర్ఎన్ఎ):విశాఖ ఉక్కును నిర్వీర్యం చేయాలని గత వైసీపీ ప్రభుత్వం చూసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసి.. ఆ విలువైన భూములను ఆక్రమించుకోవాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కుట్ర పన్నారని పేర్కొన్నారు. అధికార దాహంతో ఉక్కు భూములను ఆక్రమించాలని వైఎస్ జగన్ చూశారని మండిపడ్డారు. తన స్వార్థం కోసం వైఎస్ జగన్ ఎవరినైనా బలి చేస్తారన్నారు. సోమవారం శ్రీకాకుళంలో మంత్రి కె. అచ్చెన్నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించారని తెలిపారు. ఈ ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రాన్ని ఒప్పించి రూ.15 వేల కోట్ల నిధులను సీఎం చంద్రబాబు మంజూరు చేయించారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు ఓ బ్రాండ్ అని అభివర్ణించారు. సీఎం చంద్రబాబు విజన్‌కు ఆకర్షితులైన పారిశ్రామిక దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయన్నారు. గూగుల్, రిలయన్స్, మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రం వైపు చూస్తున్నాయని చెప్పారు. గత వైసీపీ పాలనలో కమీషన్ల కోసం పారిశ్రామికవేత్తలను వేధించడమే కాకుండా.. భయభ్రాంతులకు గురి చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వైసీపీని శాశ్వతంగా పాతాళానికి పంపుతామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన వారు.. రాష్ట్రానికి దండం పెట్టి వెనుదిరిగారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నీకెంత - నాకెంత అన్నట్లుగా పాలన సాగేదని వివరించారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీకి స్థానం లేదని కుండబద్దలు కొట్టారు. అధికారం కోసం సొంత బాబాయినే అడ్డంగా నరికేశారని వైఎస్ జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధికారంలోకి వస్తామని పగటి కలలు

## జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే ధూళిపాళ్ల

**గుంటూరు, మే 25:** కులాల మధ్య చిచ్చుపెట్టడమే వైకాపా నేతల పని అని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. వైకాపా హయాంలో బడుగువర్గాలపై దాడులు చేశారని అన్నారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక చర్యల వల్లే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. ప్రజల తీర్పు చూసిన తర్వాత కూడా వైకాపా నేతల్లో మార్పు రాలేదు. వివాదాలు సృష్టించి యువతను కేసుల్లో ఇరికిస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా దుష్ప్రచారం చేశారు. మాట వినలేదని అనేక మందిని హత్య చేశారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతో దాడులకు పాల్పడుతున్నారు. ఎక్కిడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైకాపా నేతల పని అని ధూళిపాళ్ల అన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ అండ్ కో పని అని ధ్వజమెత్తారు. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా కూడా దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. జగన్ అండ్ కో మాట వినలేదని అనేకమందిని హత్య చేశారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. మొక్కజొన్న రైతన్నలకు న్యాయం చేయాలని అడిగితే తప్పు లేదని.. కానీ రైతుల పేరుతో దీక్ష పెట్టి తనపై, సంగం డెయిరీపై వైసీపీ నేతలు విమర్శలు చేశారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. గత 15 ఏళ్లుగా డెయిరీ అవసరాల కోసం మొక్కజొన్న కొంటున్నామని ప్రస్తావించారు. ప్రభుత్వాలపై ఆధారపడి తాము వ్యాపారం చేయటం లేదని స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనాలంటే కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మొక్కజొన్న త్వరగా కొనాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయ లబ్ధి కోసం అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

# అభివృద్ధిని తట్టుకోలేక జగన్ అక్కసు

## రాష్ట్రానికి హనీమూన్ నాయకుడు

## జగన్ తీరుపై మండిపడ్డ మండిపల్లి



**అమరావతి, మే 25 :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ రాష్ట్రానికి హనీమూన్ నాయకుడని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభివర్ణించారు. పాత సారాని కొత్త సీసాలో నింపి మార్కెటింగ్ చేసినట్లు వైఎస్ జగన్ వ్యవహారం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఓర్వలేక నిత్యం అక్కసు వెళ్లగక్కుతున్నాడంటూ జగన్‌పై ఆయన మండిపడ్డారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. విజయలక్ష్మి మినరల్స్‌తో మైనింగ్ దోపిడీ ప్రారంభించి.. భారతీ సిమెంట్స్, సండూర్ పవర్ వరకూ విస్తరించారని వివరించారు. దోపిడీ, బెదిరింపులు, మోసం చేసి.. సంపాదించిన నగదును రాజకీయాల్లో పెట్టి ఎదిగారని చెప్పారు. బలపనూరు నుంచి ప్రారంభమైన వైఎస్ కుటుంబ ప్రస్థానం రూ. లక్షల కోట్ల అవినీతి సామ్రాజ్యంగా విస్తరించిందని రవాణా శాఖ మంత్రి పేర్కొన్నారు. చెల్లని రూపాయిగా మారిన వైఎస్ జగన్‌ను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. జగన్‌తో పాటు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి వచ్చి మంచి సలహాలు ఇస్తే.. వాటిని స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఊళ్ళో పెళ్లికి కుక్కల హడావుడి అనే రీతిలో మహానాడు ప్రారంభం రోజు వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసిందని వ్యంగ్యంగా అన్నారు. వైఎస్ జగన్ నిర్వహించే ఈ కార్యక్రమం మహానాడుకు దిష్టిచుక్క లాంటిదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇశాన్వీ నుంచి బయటకు వచ్చాం

## నోటీసులపై 27న వివరణ ఇస్తాం : విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని



**విజయవాడ, మే 25:** ఇశాన్వీ, కేశినేని డెవలపర్స్ సనీస్థలు కలిసి చేసిన రియల్ ఎస్టేట్ సంస్థకు ఈడీ అధికారుల నుంచి ఓ నోటీసు వచ్చిందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఆ కంపెనీకి వచ్చిన నోటీసుపై ఈనెల 27వ తేదీన వివరణ ఇస్తామని పేర్కొన్నారు. పక్క పక్క సైట్లు ఉండటంతో రాజ్ కసిరెడ్డికి సంబంధించిన ఇశాన్వీ సంస్థతో 2021లో రియల్ ఎస్టేట్ చేసేందుకు ప్రైడ్ ఇన్‌ఫ్రా సంస్థ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఆ సంస్థ ద్వారా రూ.35 లక్షల లావాదేవీలు జరిగాయని తెలిపారు. సోమవారం విజయవాడలో కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. రాజ్ కసిరెడ్డి సంగతి తెలిశాక 2022లోనే.. ఆ కంపెనీ నుంచి బయటకు వచ్చేశామని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఆ లావాదేవీకి సంబంధించే ఈడీ అధికారులు సమాధానం కోరుతూ నోటీసు పంపించారని వెల్లడించారు. ఆర్కిటెక్ ఫీజు కోసం చేసిన రూ.35లక్షల ట్రాన్సాక్షన్ తప్ప ఇంకేమి జరగలేదని ఈడీ అధికారులకు చెబుతామని తెలిపారు. లిక్కర్ స్కామ్‌లో తన భార్యకు నోటీసులు వచ్చినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. అప్పుడు పెట్టిన కంపెనీలో తన భార్య ఒక డైరెక్టర్ మాత్రమేనని తేల్చిచెప్పారు. ఆ కంపెనీకి నోటీసు వచ్చిందే తప్ప.. తన భార్యకు ఎలాంటి నోటీసు రాలేదని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# 123 మున్సిపాలిటీల్లో 1400 కోట్లతో డ్రైనేజీలు

## మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ వెల్లడి



**నెల్లూరు, మే 25:** ఏపీలోని 123 మున్సిపాల్టీల్లో రూ.14వందల కోట్లతో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలో పలు మున్సిపల్ స్కూళ్లను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హైబ్రిడ్ ద్వారా మహానాడు నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో మహానాడు మాదిరిగానే తీర్మానాలు, ఆమోదాలు ఉంటాయని చెప్పారు. కచ్చితంగా కార్యకర్తలకు మాట్లాడే అవకాశం ఉంటుందని అన్నారు. నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తచరిత్ర ఎవరిదో ఏపీ ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. జగన్ అండ్ కో అసత్యాలు మాట్లాడేస్తే జనం నమ్మరని అన్నారు. రక్తచరిత్ర తెలుసు కాబట్టే గత ఎన్నికల్లో వైసీపీని 11సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. ఈ సారి జీరో తప్పదని హెచ్చరించారు. తమ ప్రభుత్వంపై కావాలని జగన్ అండ్ కో అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఎందుకు వినియోగించలేదని ప్రశ్నించారు. చివరకు స్వచ్ఛభారత్ నిధులను కూడా వినియోగించలేదని ఆగ్రహించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పారదర్శకంగా డీఎస్సీ పరీక్షలు నిర్వహించి, నిజాయతీగా పోస్టులు కేటాయించారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంపై జగన్ అండ్ కో విమర్శలు చేయడం దారుణమని దుయ్యబట్టారు.



# జెన్-జీ రాజకీయం

## మీమ్స్ దాటని నిరసన.. మారబోని వ్యవస్థ!

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రస్తుతం ఒక విచిత్రమైన సంధియుగంలో ఉంది. ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం మనది. సుమారు 145 కోట్ల జనాభా కలిగిన ఈ దేశంలో 65 శాతానికి పైగా జనాభా 35 ఏళ్ల లోపు ఉన్నవారే. అంటే దేశ భవిష్యత్తును, పాలకుల తలరాతలను శాసించగల అపారమైన శక్తి నేటి 'జెన్-జీ' (నేటి తరం యువత) చేతుల్లో ఉంది. చట్టసభల్లో పాతకాలపు పాచిపోయిన విధానాలను తూర్పారబడుతూ, అవినీతి అక్రమాలను నిలదీస్తూ యువతరం రాజకీయాల్లోకి దూసుకురావాల్సిన సమయమిది. కానీ, దురదృష్టవశాత్తూ నేటి యువతరం క్షేత్రస్థాయి వీధి పోరాటాలను వదిలేసి, సామాజిక మాధ్యమాల వేదికగా 'మీమ్స్', వ్యంగ్యాస్త్రాలకే పరిమితమవుతోంది. ఓటు వేయడానికి బద్ధకిస్తూ, ఆన్‌లైన్ వేదికలపై ఫేక్ ఎజెండాలకు కోట్లల్లో లైకులు కొడుతూ కాలం వెళ్లదీస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో కలకలం రేపుతున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' (బొద్దింకల పార్టీ) వ్యవహారమే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.

### కోర్టు వ్యాఖ్యల వక్రీకరణ.. 'కాక్రోచ్' ఎజెండా!

అమెరికా నుంచి ఒక వ్యక్తి సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన 'కాక్రోచ్ జనతా పార్టీ'కి ఆన్‌లైన్‌లో కోట్ల సంఖ్యలో లైకులు, 1.6 కోట్ల ఫాలోవర్లు రావడం రాత్రికి రాత్రే పెద్ద చర్చగా మారింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చారంటూ ఈ 'జెన్-జీ' సేన గొంతెత్తింది. అయితే, ఇక్కడ అసలు నిజాన్ని విస్మరించి గొర్రెల్లా మద్దతు తెలపడం దారుణం. ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా చెలామణి అవుతూ, సమాజంపై పడుతున్న కొందరు ఆర్‌టీఐ దళారులను ఉద్దేశించి న్యాయమూర్తి ఆ వ్యాఖ్యలు చేశారు. ఆ సందర్భాన్ని తెలుసుకోకుండా, కోర్టు ధిక్కరణకు పాల్పడేలా వ్యవస్థలపై బురదజల్లడం ఫ్యాషన్‌గా మారింది. ఈ పార్టీ వెనుక ఉన్న సూత్రధారుల గత చరిత్రను పరిశీలిస్తే.. ఇది పక్కాగా కాంగ్రెస్, ఆప్ (ఆమ్ ఆద్మీ పార్టీ) గేమ్ ప్లాన్‌లో భాగమనే విషయం స్పష్టమవుతోంది. నిరుద్యోగం, నీట్ పరీక్షా పత్రాల లీకేజీ లాంటి అసలు సమస్యలను వదిలేసి, రిటైర్డ్ జడ్జిలను ఎంపీలుగా తీసుకోవద్దు, ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం అంటూ ప్రతిపక్షాల పొలిటికల్ ఎజెండాను మోయడం యువత అచేతనత్వానికి నిదర్శనం.

### గబ్బిలాల్లాంటి వారసత్వం.. ప్రశ్నించని తరం!

నిజానికి యువతరం గట్టిగా నిలదీయాల్సింది దేశాన్ని దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న వారసత్వ రాజకీయాలను, కుటుంబ పాలనను. చట్టసభల్లో కొన్ని కుటుంబాలే గబ్బిలాల్లా తరతరాలుగా పట్టుకుని వేలాడుతున్నాయి. దేశంలో ఏ పార్టీని చూసినా ఇదే తంతు. పార్లమెంటులో ఒకే కుటుంబం నుంచి సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలు ఉండాలి. అటు అధికార బీజేపీలో అమిత్ షా కుమారుడు ఏ అర్హతతో బీసీసీఐ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారో నిలదీసే నాథుడే లేడు.

తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు కుటుంబం నుంచి లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలే పదవుల్లో ఉండాలా? తెలంగాణలో ఒకప్పుడు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని ఎలా ఏలిందో చూశాం. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ వెంకటస్వామి కొడుకులు వివేక్, వినోద్, మనవడు వంశీలు ఎస్సీ రిజర్వ్‌డ్ కేటగిరీల్లో ప్రజాప్రతినిధులుగా ఏలుతున్నారు. మల్లు భట్టి విక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఒకే ఇంట నుంచి చట్టసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ దేశంలో, ఈ రాష్ట్రాల్లో వీరి కుటుంబాలు తప్ప వేరే నాయకులే లేరా? తెలంగాణ మలిదశ ఉద్యమంలో వేలాది మంది యువకులు బలిదానాలు చేసుకుంటే.. నేడు పదవులు, అధికారాలు మాత్రం కొన్ని కుటుంబాలకే పరిమితమవడాన్ని జెన్-జీ యువత ఎందుకు ప్రశ్నించడం లేదు?

### వీధి పోరాటాల నుండి వర్చువల్ ప్రపంచంలోకి..

ఒకప్పుడు భారత రాజకీయాల్లో యువత పాత్ర అనన్యసామాన్యం. స్వాతంత్ర్య సంగ్రామంలో భగత్ సింగ్, ఆజాద్ వంటి యువకిశోరాలు ప్రాణాలర్పించారు. ఆ తర్వాత అస్సాంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా 'ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్' (ఆసు) చేసిన పోరాటం దేశ చరిత్రలోనే నిలిచిపోయింది. తెలంగాణ సాధనలోనూ ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల విద్యార్థులే రథసారథులయ్యారు. తీవ్రమైన చర్చలు, క్షేత్రస్థాయి వీధి పోరాటాల ద్వారా నాటి తరం వ్యవస్థలను కదిలించింది. కానీ నేటి డిజిటల్ యుగంలో ఆ తీవ్రత లోపించింది. విద్యావ్యవస్థ భ్రష్టు పడుతున్నా, వైద్యారోగ్య రంగం ప్రైవేటుకు తాకట్టు అవుతున్నా.. యువత కేవలం సోషల్ మీడియా 'ట్రెండ్స్' కే పరిమితమవుతోంది.

### సిద్ధాంతాలు లేని అవకాశవాదం

దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్ధాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే పార్టీలు మారిపోతుంటారు. విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే ఇలాంటి అవకాశవాద, ఫిరాయింపు నాయకులను ఈ 'బొద్దింకల పార్టీ' నిలదీయగలిగితే మంచిదే. కానీ, అది మరో రాజకీయ పార్టీ సృష్టించిన తాత్కాలిక వేదిక ద్వారా సాధ్యం కాదు. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఆరోగ్యకరమైన వేదికలు అవసరం. నేర చరిత్ర లేని నాయకులు చట్టసభల్లో అడుగుపెట్టాలన్నా, భారత ప్రజాస్వామ్యం నిజంగా బలోపేతం కావాలన్నా యువత నిద్ర మేల్కోవాలి. కేవలం సామాజిక మాధ్యమాల్లో 'లైకులు', 'మీమ్స్' వేస్తూ కూర్చుంటే వ్యవస్థ మారదు. దేశ హితాన్ని కోరే నిజమైన ఎజెండాతో యువత నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశించి, అక్రమార్కులను ఎండగట్టినప్పుడే నవభారత నిర్మాణం సాధ్యమవుతుంది.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# అట్టహాసంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

- రాష్ట్రపతి భవన్‌లో అవార్డుల కార్యక్రమం
- పలువురు ప్రముఖులకు పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలు
- కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు
- తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులకు పద్మ గౌరవం
- మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు పద్మశ్రీ



**న్యూఢిల్లీ, మే 25:** దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డుల ప్రదానోత్సవం సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ ఏడాది మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలను ప్రకటించగా.. వారిలో ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు లభించాయి. తొలి విడతగా సోమవారం 60 మందికి రాష్ట్రపతి స్వయంగా అవార్డులు అందజేశారు. తెలంగాణకు చెందిన ప్రముఖ వైద్యులు జి. వెంకట్రావు, డాక్టర్ పి. విజయ్ ఆనంద్ రెడ్డిలకు వైద్య రంగంలో చేసిన సేవలకుగాను పద్మ గౌరవం దక్కింది. అలాగే ప్రముఖ కూచిపూడి నర్తకి దీపికా రెడ్డికి కూడా పద్మ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశ అభివృద్ధికి వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఇక భారత మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో సంప్రదాయ దుస్తుల్లో హాజరైన ఆమెకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డును ప్రదానం చేశారు. మహిళా క్రికెట్ అభివృద్ధికి ఆమె చేసిన సేవలను రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రశంసించారు. గతేడాది భారత మహిళల జట్టును ప్రపంచ విజేతగా నిలిపిన హర్మన్‌ప్రీత్ కౌర్ చారిత్రాత్మక విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. మహిళా క్రికెట్‌లో ఆమె సాధించిన విజయాలకు గుర్తింపుగానే కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

# నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు

- గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టీఏ
- సుప్రీం ధర్మాసనం అసహనం




**న్యూఢిల్లీ, మే 25:** దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంకోర్టును చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. మరి వాటి అమలు కోసం ఎలాంటి చర్యలు చేపట్టారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఆ వివరాలకు సంబంధించి గురువారం లోగా అఫిడవిట్ దాఖలు చేయండని ధర్మాసనం ఎన్‌టీఏను ఆదేశించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

# కాక్రోచ్ గ్రూప్‌లో అంతా పాకిస్తానీయులే

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యలు : తిప్పి కొట్టిన అభిజిత్ దీప్కే



**న్యూఢిల్లీ, మే 25:** కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మధ్య సోషల్ మీడియా వార్ నడుస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ ఇన్‌స్టాగ్రామ్ పేజ్ ప్రారంభించిన ఐదు రోజుల్లోనే రెండు కోట్లకు పైగా ఫాలోవర్లు చేరారు. అయితే, సిజెపి ఫాలోవర్లను ఉద్దేశించి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిని పాకిస్తాన్, జార్జ్ సోరోస్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. దీనిపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. సిజెపి ఫాలోవర్లను పాకిస్తాన్ వారిగా చెప్పడాన్ని అభిజీత్ తీవ్రంగా ఖండించారు. తన ఖాతా హ్యాక్ కావడానికి ముందు ఫాలోవర్ల భౌగోళిక వివరాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు. అందుకు సంబంధించిన స్క్రీన్ రికార్డింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఆ వివరాల ప్రకారం, 94 శాతానికి పైగా ఫాలోవర్లు భారతదేశానికి చెందినవారేనని అభిజీత్ తెలిపారు. భారత యువతను పాకిస్తానీయులుగా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎందుకు ముద్ర వేస్తున్నారని అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ కేంద్ర మంత్రి రిజిజు మరో పోస్టు చేశారు. 'పాకిస్తాన్, జార్జ్ సోరోస్ వర్గాల నుంచి సోషల్ మీడియాలో ఫాలోవర్లను సంపాదించుకోవాలనుకునే వారిపై నాకు జాలి వేస్తోంది. భారతదేశంలో తగినంత జనాభా, 'అత్యంత చురుకైన యువత ఉన్నారు. వారు నిజమైన, విలువైన అనుచరులుగా ఉండగలరు. గుర్తింపు కోసం దేశ వ్యతిరేక శక్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీకి సంబంధించిన అన్ని సోషల్ మీడియా ఖాతాలు నిలిపేశారు.

# కాక్రోచ్ జనతాపార్టీపై అత్యవసర విచారణ

## అంతగా భావోద్వేగానికి గురికావద్దు

## తిరస్కరించిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం



**న్యూఢిల్లీ, మే 25:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ ఇటీవల నిరుద్యోగులను కాక్రోచ్‌లతో పోల్చడం, అవి కాస్తా వివాదం కావడం, వివాదాస్పద వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో కాక్రోచ్ జనతా పార్టీ వైరల్ అయింది. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి సంబంధించిన పిటీషన్‌ను అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే న్యాయవాదులు మాత్రం ఈ పిటిషన్ విచారణకు పట్టుబడుతుండడంతో సోమవారం న్యాయవాదులనుద్దే శించి సుప్రీం చీఫ్ జస్టిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దానిపై అంత భావోద్వేగానికి గురికావద్దని ఆయన న్యాయవాదుల్ని కోరారు. కోర్టులో రెండు కీలక ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. కోర్టు పరిశీలనలు వాణిజ్యపరంగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపిస్తూ ఓ పిల్ దాఖలైంది. కాక్రోచ్ జనతాపార్టీ ప్రచారానికి సంబంధించి సిబిఐ విచారణ కోరుతూ మరొక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఈ రెండు పిల్‌లపై న్యాయవాదులు కోర్టు ముందు ప్రస్తావించగా ఈ పిటిషన్లను అంత అత్యవసరంగా విచారించాల్సిన ఆవశ్యకత ఏమీ లేదని, వాటిని తగిన సమయంలో పరిశీలిస్తామని సిజెఐ సూర్యకాంత్, జస్టిస్‌లు జయమల్య బాగ్చీ, వి.ఎం. పంచోలీలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆన్‌లైన్ ఉద్యమం న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీస్తోందని ఎన్‌కె గోస్వామి అనే న్యాయవాది వాదించగా.. 'దానికంత భావోద్వేగానికి లోనుకావద్దు' అని సిజెఐ అన్నారు.

# నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

## పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు



**న్యూఢిల్లీ, మే 25:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు రూ.8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.19, డీజిల్ రూ.104.88కు పెరిగింది. ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు..

## ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం



వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్ధకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.



## గాయాలు త్వరగా మానిపోవాలన్నా, నొప్పుల నుంచి ఉపశమనం లభించాలన్నా..

# ఈ చిట్కాలను పాటించండి..

క్రీడల్లో పాల్గొన్నప్పుడు, వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసినప్పుడు, పలు ఇతర సందర్భాల్లో మనకు అనుకోకుండా గాయాలు అవుతుంటాయి. అవి పుండ్లుగా కూడా మారుతుంటాయి. ఈ క్రమంలోనే ఆ ప్రాంతంలో తీవ్రమైన నొప్పి కూడా ఉంటుంది. గాయాలు అయినప్పుడు రక్తస్రావం కూడా ఒక్కోసారి అధికంగా అవుతుంది. అయితే గాయాలు మరీ తీవ్రంగా ఉంటే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. కానీ సాధారణ గాయాలు అయినప్పుడు, పుండ్లుగా మారినప్పుడు, నొప్పి ఉన్నప్పుడు పలు ఇంటి చిట్కాలను పాటిస్తే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. మన ఇండ్లలో లభించే సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించి గాయాలను, పుండ్లను, నొప్పిని సులభంగా తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఆయా చిట్కాలు చాలా అద్భుతంగా పనిచేస్తాయి.

ఆముదం, పసుపు..

గాయాలు, పుండ్లు, నొప్పిని తగ్గించేందుకు ఆముదం అద్భుతంగా పనిచేస్తుంది. ఒక టీస్పూన్ ఆముదాన్ని తీసుకుని కొద్దిగా వేడి చేసి గాయంపై మర్దనా చేయాలి. తరువాత గాయం అయిన భాగాన్ని వస్త్రంతో చుట్టి కట్టులా కట్టాలి. 20 నుంచి 30 నిమిషాల పాటు అలాగే ఉంచి తరువాత తీసేయాలి. రాత్రి పూట కట్టు కడితే రాత్రంతా దాన్ని అలాగే ఉంచి మరుసటి రోజు ఉదయం తీసేయాలి. దీని వల్ల నూనె లోపలికి శోషించుకోబడుతుంది. దీంతో గాయం త్వరగా మానుతుంది. నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే గాయాలు, పుండ్లు, నొప్పులను తగ్గించేందుకు పసుపును కూడా ఉపయోగించవచ్చు. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుండ్లు త్వరగా మానిపోతాయి. అన్ని రకాల గాయాలు, నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. పావు టీస్పూన్ పసుపును ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కలిపి తాగాలి. ఉదయం, సాయంత్రం ఇలా చేయాల్సి ఉంటుంది. దీని వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**అల్లం..**

గాయాలు, పుండ్లను తగ్గించేందుకు పసుపు, నెయ్యి మిశ్రమం కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకు గాను కొద్దిగా పసుపు, నెయ్యిని తీసుకుని బాగా కలిపి పేస్ట్‌లా మార్చాలి. అనంతరం గాయాన్ని లేదా పుండును శుభ్రం చేసి దానిపై ముందు సిద్ధం చేసుకున్న మిశ్రమాన్ని రాసి ఆపై కట్టు కట్టాలి. ఇలా రోజుకు 2 సార్లు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల గాయాలు, పుండ్లను త్వరగా మానేలా చేయవచ్చు. అలాగే అల్లంను తీసుకున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు. ఇవి నొప్పులను తగ్గించి గాయాలు త్వరగా మానేలా చేస్తాయి. రోజువారి ఆహారంలో అల్లంను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అల్లం ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా అల్లం ముక్కను నోట్లో వేసుకుని నమిలి మింగవచ్చు. లేదా అల్లం రసం తాగవచ్చు. అలాగే అల్లం రసం కలిపిన గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. దీని వల్ల కూడా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. గాయాలు త్వరగా మానుతాయి.

**ఆవనూనె..**

ఇక నొప్పులను తగ్గించి గాయాలు మానేలా చేయడంలో ఆవనూనె కూడా బాగానే పనిచేస్తుంది. ఇందులోనూ యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆవనూనెను కొద్దిగా తీసుకుని వేడి చేయాలి. అనంతరం దాన్ని నొప్పి ఉన్న ప్రదేశంలో రాసి సున్నితంగా మర్దనా చేయాలి. 15 నిమిషాల పాటు ఇలా చేయాల్సి ఉంటుంది. దీని వల్ల వాపు, నొప్పి తగ్గిపోతాయి. అలాగే గాయాలపై రాసి కట్టు కడితే అవి త్వరగా మానిపోతాయి. అలాగే గాయాలు అయినవారు, నొప్పులు ఉన్నవారు పలు ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పైనాపిల్ పండ్లను రోజూ తింటుండాలి. దానిమ్మ పండ్లను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటి జ్యూస్‌ను అయినా తాగవచ్చు. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా అల్లం రసం, పసుపు వేసి కలిపి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ విధంగా ఆయా చిట్కాలను పాటించడం వల్ల గాయాలు త్వరగా నయం అయ్యేలా చూసుకోవచ్చు. నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

## తరచూ ఫుట్ మసాజ్ చేయడం వల్ల ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆయుర్వేదంలో బాడీ మసాజ్‌కు ఎంతో ప్రాధాన్యతను కల్పించారన్న విషయం అందరికీ తెలిసిందే. ఆయుర్వేదంలో పలు రకాల చికిత్సా పద్ధతుల్లో భాగంగా బాడీ మసాజ్ కూడా చేస్తారు. ఇందుకు గాను పలు రకాల నూనెలను పలు ఔషధాలతో కలిపి ఉపయోగిస్తారు. తరువాత స్టీమ్ బాత్ లేదా స్నానం చేయాల్సి ఉంటుంది. ఇలా ఆయుర్వేదంలో కొన్ని రకాల చికిత్సల్లో పద్ధతులను అనుసరిస్తారు. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. వారంలో కనీసం ఒకసారి అయినా సరే ఇలా బాడీ మసాజ్ చేసుకుని స్నానం చేయాలని ఆయుర్వేదం చెబుతోంది. అందుకనే చాలా మంది సెలబ్రిటీలు కూడా ఇలా తరచూ పాటిస్తుంటారు. అయితే బాడీ మసాజ్ మాత్రమే కాకుండా ఆయుర్వేదంలో ఫుట్ మసాజ్.. అంటే పాదాల మసాజ్‌కు కూడా అధిక ప్రాధాన్యతను కల్పించారు. దీని వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది.



**మానసిక సమస్యలకు..**

మన శరీరంలో భిన్న అవయవాలకు మసాజ్ చేస్తే భిన్న రకాల లాభాలు కలుగుతాయి. అయితే దాదాపు అన్ని అవయవాలను కలిపే నాడులు మాత్రం పాదాలకు అనుసంధానమై ఉంటాయి. అందువల్ల పాదాలకు మసాజ్ చేస్తే అనేక అవయవాలు, కణాలు ఉత్తేజితం చెందుతాయి. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుకనే ఫుట్ మసాజ్‌కు అంతటి ప్రాధాన్యత ఏర్పడింది. ఫుట్ మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మానసిక సమస్యలు ఉన్నవారికి, మానసిక ఆరోగ్యం సరిగ్గా లేని వారికి ఫుట్ మసాజ్ ఎంతో దోహదం చేస్తుంది. దీని వల్ల ఆయా సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.

**స్త్రీల ఆరోగ్యానికి..**

ఫుట్ మసాజ్ వల్ల శరీరంలోని అనేక నాడులు యాక్టివేట్ అవుతాయి. దీంతో శరీరానికి ఉత్తేజం లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. బద్ధకం పోతుంది. ఇక ఫుట్ మసాజ్ వల్ల మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది. నాడులు రిలాక్స్ అవుతాయి. హార్మోన్ల పనితీరు మెరుగు పడుతుంది. దీని వల్ల నెలసరి సక్రమంగా వస్తుంది. రుతు సమస్యలు తొలగిపోతాయి. అధిక రక్తస్రావం ఉండదు. మెనోపాజ్ దశలో ఉండే మహిళలు చికాకు, ఆందోళనను తగ్గించుకోవచ్చు. శరీరం అసౌకర్యంగా ఉందన్న భావన తొలగిపోతుంది. గర్భిణీలకు ఫుట్ మసాజ్ వల్ల ఎంతో మేలు జరుగుతుంది. పాదాల వాపులను తగ్గించుకోవచ్చు. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. సుఖ ప్రసవం అయ్యేందుకు వీలు కలుగుతుంది. పాదాల్లో నీరు తగ్గి వ్యాధులు రాకుండా ఉంటాయి.



**మెదడు ఆరోగ్యానికి..**

ఫుట్ మసాజ్ వల్ల కళ్లకు సంబంధించిన అనేక నాడులు ఉత్తేజితం చెందుతాయి. దీని వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. కంటి సమస్యలు తగ్గుతాయి. కండరాలకు కూడా ఈ మసాజ్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల కండరాల బలహీనత తొలగిపోతుంది. కండరాల నొప్పులు తగ్గుతాయి. అలాగే మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్‌గా మారుతారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వృద్ధాప్యంలో అల్జీమర్స్ వంటి వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఫుట్ మసాజ్ వల్ల తలకు అనుసంధానం అయి ఉండే నాడులు సైతం ఉత్తేజితం చెందుతాయి. దీని వల్ల తలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. తలనొప్పి తగ్గుతుంది. పాదాలకు, వెన్నెముకకు కలిపే నాడులు పాదాలలో ఉంటాయి. కనుక ఫుట్ మసాజ్ చేస్తే ఆయా నాడులు సైతం యాక్టివేట్ అవుతాయి. దీని వల్ల వెన్నెముకకు శక్తి లభించి వెన్నెముక బలంగా మారుతుంది. ఇలా ఫుట్ మసాజ్ చేయడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



## మళ్లీ పెరిగిన బంగారం

**హైదరాబాద్, మే 25:** బంగారం ధరలు సామాన్యులకు భారంగా మారుతున్నాయి. ఇప్పటికే రికార్డు స్థాయిలో కొనసాగుతున్న పసిడి ధరలు సోమవారం మరోసారి పెరిగాయి. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు బంగారం కొనుగోలు మరింత కష్టంగా మారింది. గుడ్ రిటర్న్స్ వివరాల ప్రకారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ.320, 22 క్యారెట్ల బంగారంపై రూ.300, 18 క్యారెట్ల బంగారంపై రూ.250 పెరుగుదల నమోదైంది. ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,59,380కు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం రూ.1,46,100 వద్ద ట్రేడ్ అవుతుండగా, 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,19,540 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో మారుతున్న పరిస్థితులు, డాలర్ మారకం విలువ, పెట్టుబడిదారుల ఆసక్తి పెరగడం వంటి కారణాలతో బంగారం ధరలు నిరంతరం పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరలు దాదాపు ఒకే స్థాయిలో కొనసాగుతున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ముంబై, బెంగళూరులో బంగారం ధర రూ.1,59,380గా ఉంది. ఢిల్లీలో రూ.1,59,430కు చేరుకోగా, చెన్నై, మధురై, కోయంబత్తూరులో అత్యధికంగా రూ.1,61,240గా నమోదైంది. సూరత్‌లో కూడా ధర రూ.1,59,430 వద్ద కొనసాగుతోంది. వివాహాలు, శుభకార్యాల సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో బంగారం ధరలు పెరగడం కొనుగోలుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు ధరలు ఇంకా పెరిగే అవకాశముందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఈకోకు డిమాండ్

**హైదరాబాద్, మే 25:** దేశీయ ఆటోమొబైల్ మార్కెట్లో అందుబాటు ధరలో లభించే 7 సీటర్ కార్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో మారుతి సుజుకి ఈకో మరోసారి వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. తక్కువ ధర, మంచి మైలేజ్, తక్కువ నిర్వహణ ఖర్చు, పెద్ద కుటుంబాలకు అన-ువైన డిజైన్ కారణంగా ఈ వాహనం మధ్యతరగతి కుటుంబాలకు ప్రధాన ఎంపికగా మారుతోంది. మారుతి ఈకో ప్రస్తుతం దేశంలో అత్యంత చౌకైన 7 సీటర్ సీఎన్‌జీ కార్లలో ఒకటిగా నిలుస్తోంది. ఈ వాహనం 1.2 లీటర్ కె సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. పెట్రోల్, సీఎన్‌జీ రెండు వేరియంట్లలో అందుబాటులో ఉన్న ఈకో, సీఎన్‌జీ మోడల్‌లో కిలోకు సుమారు 26.78 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని సంస్థ వెల్లడించింది. వాహన నిపుణుల అభిప్రాయం ప్రకారం తక్కువ నిర్వహణ ఖర్చులే ఈ కారుకు అతిపెద్ద బలం. దేశంలోని ఇతర 7 సీటర్ కార్ల ధరలు సాధారణంగా రూ.8 లక్షలకు పైగా ఉండగా, ఈకో మాత్రం తక్కువ ధరకే లభించడం వినియోగదారులను ఆకర్షిస్తోంది. మారుతి సుజుకి విస్తృతమైన సర్వీస్ నెట్‌వర్క్, తక్కువ ధరలో విడిభాగాలు లభించడం కూడా ఈ కారుకు మరో ప్రధాన ప్లస్ పాయింట్‌గా చెప్పవచ్చు. ప్రస్తుతం మారుతి ఈకో ప్రారంభ ధర సుమారు రూ.5.21 లక్షలు కాగా, సీఎన్‌జీ వేరియంట్ ధర రూ.6.36 లక్షలుగా ఉంది. అయి-ంతే ప్రీమియం ఫీచర్లు లేకపోవడం ఈ కారుపై వినిపిస్తున్న ప్రధాన విమర్శ. టచ్‌స్క్రీన్, పవర్ విండోస్, ఆటోమేటిక్ గేర్‌బాక్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఇందులో లేవు. అయినప్పటికీ తక్కువ ధరలో ఎక్కువ ప్రయోజనాలు అందించే కుటుంబ కారుగా ఈకో మార్కెట్లో మంచి స్థానం సంపాదించుకుంటోందని ఆటో రంగ విశ్లేషకులు చెబుతున్నారు.

## పీఎఫ్ ఖాతా లాక్ అయితే ఇలా

**హైదరాబాద్, మే 25 :** దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఉద్యోగులు ఉద్యోగుల భవిష్య నిధి ఖాతాలను వినియోగిస్తున్నారు. అయితే ఇటీవల సాంకేతిక కారణాలు, భద్రతా నిబంధనల కఠినతరం



కారణంగా చాలామంది పీఎఫ్ ఖాతాలు తాత్కాలికంగా లాక్ అవుతున్నాయి. దీంతో ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే పీఎఫ్ ఖాతా శాశ్వతంగా మూసివేయబడదని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఇంటి నుంచే తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. పీఎఫ్ ఖాతాలోకి లాగిన్ కావడానికి ప్రయత్నించినప్పుడు అకౌంట్ బ్లాక్ లేదా లాక్ అయినట్లు సందేశం కనిపించవచ్చు. పాస్‌వర్డ్‌ను పలుమార్లు తప్పుగా నమోదు చేయడం, గడువు ముగిసిన ఓటీపీని మళ్లీ మళ్లీ ఉపయోగించడం, అనుమానాస్పద లాగిన్ ప్రయత్నాలు చేయడం వంటి కారణాలతో భద్రతా వ్యవస్థ అకౌంట్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తుంది. ఇటీవల ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఆధార్ ధృవీకరణ, భద్రతా నిబంధనలను మరింత కఠినతరం చేసింది. పేరులో అక్షర దోషాలు ఉండటం, మధ్య పేరు లేకపోవడం, ఇంటి పేరు వేరే విధంగా నమోదు కావడం, ఆధార్ ధృవీకరణ విఫలం కావడం, బ్యాంక్ ఖాతా వివరాలు యజమాని ఆమోదం కోసం పెండింగ్‌లో ఉండటం వంటి కారణాల వల్ల కూడా ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో ముందుగా కొంత సమయం వేచి ఉండాలి. కూలింగ్ ఆఫ్ సమయం పూర్తయిన తర్వాత కొన్ని ఖాతాలు స్వయంగా మళ్లీ యాక్టివ్ అవుతాయి. అవసరమైతే పాస్‌వర్డ్‌ను రీసెట్ చేసుకోవాలి. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్ యాక్టివ్‌గా ఉండటం కూడా చాలా ముఖ్యం. ఉద్యోగ సంస్థ ఆమోదం కోసం అభ్యర్థనలు పెండింగ్‌లో ఉంటే సంబంధిత హెచ్‌ఆర్ విభాగాన్ని సంప్రదించి ఆమోదం పొందాలి. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఫిర్యాదుల పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరమైతే సమీపంలోని పీఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించి సమస్య పరిష్కరించుకోవచ్చు.

# రూపాయి విలువపై ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మే 25 :** డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడుతున్న పరిస్థితులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రూపాయి విలువ ఓవర్ వాల్యూ అయిందని చెప్పలేమని, అయితే వాస్తవిక విలువ కంటే తక్కువ స్థాయిలో ట్రేడవుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల, ప్రపంచ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితులు వంటి కారణాలతో ఇటీవలి కాలంలో రూపాయి విలువ భారీగా పడిపోయిందని తెలిపారు. రూపాయికి ఒక నిర్దిష్ట మారకపు విలువను నిర్ణయించడం కంటే విదేశీ మారక ద్రవ్య మార్కెట్‌ను స్థిరంగా ఉంచడానికే ఆర్బీఐ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందని సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. రూపాయి విలువకు సంబంధించి ఎలాంటి నిర్దిష్ట మారకపు రేటును లక్ష్యంగా పెట్టుకోలేదని పేర్కొన్నారు. కరెన్సీ మార్కెట్‌లో అసాధారణ అస్థిరతలు లేదా అధిక ఊహాగానాలు చోటుచేసుకున్నప్పుడు మాత్రమే కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకుంటుందని తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం రూపాయి రెండు వారాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువ 95.20 వద్ద కొనసాగుతోంది. అమెరికా-ఇరాన్ శాంతి చర్చలపై ఆశలు పెరగడం, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గుముఖం పట్టడం రూపాయికి కొంత ఊరటనిచ్చినట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఫిబ్రవరి చివర్లో ఇరాన్ యుద్ధ ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి రూపాయి విలువ దాదాపు 6 శాతం మేర బలహీనపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పడుతున్న నేపథ్యంలో ఆర్బీఐ చర్యలు ఇప్పుడు మార్కెట్ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాలతో ముగిశాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభం నుంచే సానుకూల ధోరణి కనబరిచిన సూచీలు చివరికి భారీ ఎగబాకుతో ముగియడంతో మదుపర్ల సంపద గణనీయంగా పెరిగింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 1,074 పాయింట్లు ఎగిసి 76,489 వద్ద స్థిరపడగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 312 పాయింట్లు లాభపడి 24,032 వద్ద ముగిసింది. అంతర్జాతీయ పరిణామాలు భారత మార్కెట్లకు అనుకూలంగా మారడం ఈ ర్యాలీకి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ముఖ్యంగా అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయనే వార్తలు ప్రపంచ మార్కెట్లలో ఆశావాహ వాతావరణాన్ని తీసుకువచ్చాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడం కూడా భారత మార్కెట్లకు ఊరటనిచ్చింది. బ్యాంకింగ్, ఐటీ, ఆటో, ఫార్మా రంగాల షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో సూచీలు మరింత బలపడ్డాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు కూడా కొనుగోళ్లకు మొగ్గు చూపడంతో మార్కెట్‌లో ఉత్సాహం కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి విస్తృతంగా అన్ని రంగాల్లో లాభాలు నమోదయ్యాయి. ఈ భారీ ర్యాలీతో మదుపర్ల ముఖాల్లో ఆనందం కనిపించింది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ పరిస్థితులు అనుకూలంగా కొనసాగితే రానున్న రోజుల్లో కూడా మార్కెట్ స్థిరంగా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రపంచ రాజకీయ పరిణామాలు, చమురు ధరల మార్పులు మార్కెట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



# ఇంధన ధరలపై నిర్మలా సీతారామన్ స్పందన

**న్యూఢిల్లీ, మే 25 :** దేశంలో పెరుగుతున్న ఇంధన ధరలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం పటిష్ఠంగానే ఉందని ఆమె స్పష్టం చేశారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 37వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలకు సమాధానం ఇచ్చారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను తగ్గించాలని డిమాండ్లు వస్తున్నాయని, కానీ అలాంటి నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వానికి దాదాపు లక్ష కోట్ల రూపాయల ఆదాయం నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం ప్రత్యేకంగా '3-ఎఫ్' అంశాలపై దృష్టి పెట్టిందని మంత్రి వెల్లడించారు. ఇంధనం, ఎరువులు, విదేశీ మారక నిల్వలు అనే మూడు కీలక రంగాలపై కేంద్రం నిరంతరం సమీక్ష నిర్వహిస్తోందని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ఎరువుల ధరలు భారీగా పెరిగాయని, బంగారం ధరల పెరుగుదల కూడా సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో ప్రభుత్వం వ్యూహాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటోందని, బయటి ఒత్తిళ్లను ఎదుర్కొనేలా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు ఎక్కువగా అంతర్జాతీయ పరిణామాల కారణంగానే ఉత్పన్నమవుతున్నాయని, దేశీయంగా ఆర్థిక పరిస్థితి సానుకూలంగానే ఉందని స్పష్టం చేశారు. దేశ ప్రజల్లో నమ్మకం, ధైర్యం పెంచాల్సిన సమయంలో కొందరు కేవలం ప్రతికూల ప్రచారానికే ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని మంత్రి హితవు పలికారు. సామాన్య ప్రజలు సాధిస్తున్న విజయాలను గుర్తించాలని, దేశ ఆర్థిక వ్యవస్థపై అనవసర భయాలు సృష్టించడం మంచిది కాదని వ్యాఖ్యానించారు.



# ఐక్యూబ్‌కు పెరుగుతున్న ఆదరణ





**హైదరాబాద్, మే 25 :** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు వం-సగా పెరుగుతున్న నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా నగరాల్లో రోజువారీ ప్రయాణాలకు అనువుగా ఉండే ఎలక్ట్రిక్ స్కూటర్లకు డిమాండ్ భారీగా పెరిగింది. ఈ క్రమంలో టీవీఎస్ సంస్థ తయారు చేసిన 'ఐక్యూబ్' ఎలక్ట్రిక్ స్కూటర్ మార్కెట్‌లో మంచి ఆదరణ పొందుతోంది. ఆకర్షణీయమైన డిజైన్, అధునాతన సాంకేతిక ఫీచర్లు, మంచి రేంజ్ కారణంగా వినియోగదారులను ఆకట్టుకుంటోంది. టీవీఎస్ సంస్థ ఐక్యూబ్, ఐక్యూబ్ ఎస్, ఐక్యూబ్ ఎస్టీ పేర్లతో మూడు రకాల మోడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో బేసిక్ మోడల్ తక్కువ ధరలో లభిస్తుండగా, ఎస్టీ మోడల్ అత్యాధునిక ఫీచర్లతో ప్రీమియం వాహనంగా నిలుస్తోంది. ఐక్యూబ్ స్కూటర్లలో 2.2 కిలోవాట్, 3.1 కిలోవాట్, 3.5 కిలోవాట్, 5.3 కిలోవాట్ బ్యాటరీ ఎంపికలు ఉన్నాయి. 2.2 కిలోవాట్ బ్యాటరీ కలిగిన స్కూటర్ ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే సుమారు 94 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. 3.1 కిలోవాట్ మోడల్ 123 కిలోమీటర్ల వరకు, 3.5 కిలోవాట్ మోడల్ 145 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. టాప్ మోడల్ అయిన ఐక్యూబ్ ఎస్టీ 5.3 కిలోవాట్ బ్యాటరీతో ఏకంగా 212 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని సంస్థ వెల్లడించింది. ఈ స్కూటర్లలో ఎల్ఈడీ లైటింగ్, ఎకో మోడ్, పవర్ మోడ్, రివర్స్ పార్కింగ్ సదుపాయం, బ్లూటూత్ కనెక్టివిటీ, మొబైల్ కాల్, సందేశాల అలర్ట్స్, నావిగేషన్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఐక్యూబ్ ఎస్టీ మోడల్‌లో ప్రత్యేకంగా పెద్ద టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే, వాయిస్ అసిస్టెంట్, టైర్ గాలి ఒత్తిడి సూచన వ్యవస్థ వంటి ఆధునిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ స్కూటర్ల ధరలు మోడల్‌ను బట్టి మారుతున్నాయి. ఎక్స్ షోరూమ్ ధర సుమారు రూ.1.13 లక్షల నుంచి రూ.1.72 లక్షల వరకు ఉండగా, ఆన్ రోడ్ ధర రూ.1.24 లక్షల నుంచి రూ.1.78 లక్షల వరకు ఉంది. ప్రభుత్వ సబ్సిడీ వర్తిస్తే ధర కొంత తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.



## ఎస్ఆర్‌హెచ్‌పై అక్షర్ ప్రశంసలు

హైదరాబాద్, మే 25 : ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ పోరు ఉత్కంఠభరితంగా మారుతున్న వేళ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ఈ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్ అత్యంత ప్రమాదకర జట్లలో ఒకటిగా నిలిచిందని, వారి దూకుడైన బ్యాటింగ్‌ను అడ్డుకోవడం చాలా కష్టమని అక్షర్ పేర్కొన్నారు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో ఎస్ఆర్‌హెచ్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్లు టాప్ టెన్‌లో ఉండటం జట్టు బలాన్ని చూపిస్తోందని ఆయన అన్నారు. హెన్రిచ్ క్లాసెన్ 14 మ్యాచ్‌ల్లో 606 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ రేసులో మూడో స్థానంలో కొనసాగుతున్నాడని గుర్తుచేశారు. అలాగే ఇషాన్ కిషన్ 569 పరుగులతో ఆరో స్థానంలో ఉండగా, అభిషేక్ శర్మ 563 పరుగులతో ఏడో స్థానంలో ఉన్నాడన్నారు. ప్రత్యేకంగా అభిషేక్ శర్మ ఈ సీజన్‌లో అత్యంత దూకుడుగా ఆడుతున్నాడని అక్షర్ ప్రశంసించారు. అతడి స్ట్రైక్ రేట్ 200 దాటడం చిన్న విషయం కాదన్నారు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ కలిసి జట్టుకు మెరుపు ఆరంభాలు అందిస్తున్నారని, దాంతో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు ఒత్తిడి లేకుండా ఆడగలుగుతున్నారని చెప్పారు. బ్యాటింగ్ మాత్రమే కాకుండా ఎస్ఆర్‌హెచ్ బౌలింగ్ విభాగం కూడా సమతూకంగా కనిపిస్తోందని అక్షర్ అభిప్రాయపడ్డారు. ప్రత్యర్థి జట్లు ఎంత పెద్ద స్కోరు చేసినా ఛేదించే సామర్థ్యం హైదరాబాద్ జట్టుకు ఉందన్నారు. అందుకే ప్లేఆఫ్స్‌లో తాను ఎస్ఆర్‌హెచ్‌ను బలమైన జట్టుగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా బుధవారం జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. లీగ్ దశలో హైదరాబాద్ 18 పాయింట్లతో మూడో స్థానంలో నిలవగా, రాజస్థాన్ 16 పాయింట్లతో ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. మరోవైపు మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లు పోటీ పడనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు, ఎలిమినేటర్ విజేతతో తలపడనుంది. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది.



## టీ20ల్లో 200 పరుగులే లక్ష్యం

**ముంబై, మే 25 :** ఐపీఎల్ 2026లో సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్న యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ తన భవిష్యత్ లక్ష్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 క్రికెట్‌లో వ్యక్తిగతంగా 200 పరుగులు సాధించిన తొలి బ్యాటర్‌గా నిలవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ సీజన్‌లో దూకుడైన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతున్న వైభవ్, ప్రస్తుతం టీ20ల్లో ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డును బద్దలు కొట్టాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపాడు. ఇప్పటివరకు టీ20 క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ పేరిట ఉంది. 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన గేల్, పూణె జట్టుపై అజేయంగా 175 పరుగులు చేసి చరిత్ర సృష్టించాడు. ఆ రికార్డును అధిగమించాలని ఉందా అని ప్రశ్నించగా వైభవ్ సూటిగా స్పందించాడు. తాను ఆ రికార్డును తప్పకుండా బ్రేక్ చేయాలనుకుంటున్నానని చెప్పాడు. ఒక మ్యాచ్‌లో పూర్తి 20 ఓవర్లు బ్యాటింగ్ చేసే అవకాశం లభిస్తే 200 పరుగులు సాధించడం అసాధ్యం కాదని ధీమా వ్యక్తం చేశాడు. యువ ఆటగాడి ఈ ధైర్యవంతమైన లక్ష్యం ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఐపీఎల్‌లో తన దూకుడైన ఆటతీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వైభవ్, భవిష్యత్తులో భారత క్రికెట్‌కు కీలక ఆటగాడిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు.

# ప్లేఆఫ్స్‌కు రంగం సిద్ధం



ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో ముంబై ఇండియన్స్‌పై రాజస్థాన్ రాయల్స్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ పాయింట్ల పట్టికలో టాప్-4 లో నిలిచి చివరి ప్లేఆఫ్స్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో తీవ్ర పోటీ నెలకొన్నప్పటికీ, రాజస్థాన్ అద్భుత ప్రదర్శనతో ఆ రెండు జట్లను రేసు నుండి పూర్తిగా తప్పించింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ చేరిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లతో కలిసి రాజస్థాన్ రాయల్స్ నాకౌట్ దశకు చేరుకోవడంతో ఈ సీజన్ లీగ్ మ్యాచ్‌ల ఉత్కంఠ ముగిసింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు జోఫ్రా ఆర్చర్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో కేవలం 15 బంతుల్లోనే 32 పరుగులు బాదడమే కాకుండా, బౌలింగ్‌లో 4 ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 205 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో ముంబై ఇండియన్స్ 175 పరుగులకే పరిమితమైంది. ముంబై బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ 60 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. మే 26 తేదీన ధర్మశాల వేదికగా జరిగే క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రెండో స్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఆ తర్వాత మే 27 తేదీన ముల్లాన్‌పూర్‌లో జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో మూడో స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో నాలుగో స్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ ఢీకొంటుంది. ఇందులో ఓడిన జట్టు టోర్నీ నుండి నిష్క్రమిస్తుంది. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు, క్వాలిఫైయర్-1 లో ఓడిన జట్టుతో మే 29 తేదీన ముల్లాన్‌పూర్‌లోనే క్వాలిఫైయర్-2 మ్యాచ్ ఆడుతుంది. ఇందులో విజేతగా నిలిచిన జట్టు మే 31 తేదీన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఫైనల్‌లో టైటిల్ కోసం పోరాడుతుంది. నిజానికి ఈ ఏడాది ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని స్థానిక భద్రతా కారణాల వల్ల బీసీసీఐ ఈ వేదికను అహ్మదాబాద్‌కు మారుస్తూ గతంలోనే నిర్ణయం తీసుకుంది.

# అదరగొట్టిన అర్జున్ టెండూల్కర్



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్ తరఫున అరంగేట్రం చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 )లో భాగంగా శనివారం పంజాబ్ కింగ్స్ తో జరిగిన పోరులో అతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడాడు. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ నెగ్గి ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. 2025 వరకు కూడా అర్జున్ టెండూల్కర్ ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఒకటి రెండు మ్యాచ్‌లు కూడా ఆడాడు. అయితే 2026 సీజన్‌కు ముందు ట్రేడ్ ద్వారా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారాడు. రంజీల్లో కూడా ముంబై తరుఫున అవకాశాలు రావడం లేదనే ఉద్దేశంతో గోవాకు అర్జున్ టెండూల్కర్ మారాడు. ఇక లక్నోకు మారిన తర్వాత కూడా అర్జున్ టెండూల్కర్‌కు వెంటనే అవకాశాలు రాలేదు. తొలి 13 మ్యాచ్‌లకు అతడు డ్రింక్స్ మోస్తూ కనిపించాడు. అయితే 14వ మ్యాచ్‌లో లక్నో తరఫున ఆడే అవకాశం వచ్చింది. ఈ సీజన్‌లో లక్నో అట్టర్ ఫ్లాప్ ప్రదర్శన చేసింది. కేవలం 4 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. 8 పాయింట్లతో సీజన్‌ను చివరి స్థానంతో ముగించింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన పోరులో అర్జున్ టెండూల్కర్‌కు అవకాశం రాగా.. తొలుత బ్యాటింగ్‌లో 5 బంతుల్లో 5 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇక బౌలింగ్‌లో మాత్రం ఆకట్టుకున్నాడు. 4 ఓవర్లు వేసిన అర్జున్ టెండూల్కర్ 36 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీశాడు. అదే సమయంలో ఎన్నో మ్యాచ్‌ల అనుభవం ఉన్న ఇతర బౌలర్లు ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన పోరులో అర్జున్ టెండూల్కర్‌వే బెస్ట్ బౌలింగ్ ఫిగర్స్. షమీ 2 వికెట్లు తీసినా 45 పరుగులు సమర్పించుకున్నాడు. ప్రిన్స్ యాదవ్ 3 ఓవర్లలో 32 పరుగులు.. మోసిన్ ఖాన్ 4 ఓవర్లలో 48 పరుగులు.. దిగ్వేష్ రాతీ 3 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చుకున్నారు. వీరు ఈ సీజన్‌లో చాలా మ్యాచ్‌లే ఆడారు. అయితే వీరి కంటే అర్జున్ టెండూల్కర్ బెటర్‌గా బౌలింగ్ చేయడం విశేషం. అర్జున్ టెండూల్కర్ లక్నో డెబ్యూ అనంతరం సచిన్ టెండూల్కర్ ఎక్స్ వేదికగా ట్వీట్ వేశాడు. క్రికెట్‌లో సహనం చాలా ముఖ్యమన్నారు. తండ్రిగా గర్విస్తున్నానంటూ పేర్కొన్నాడు. నీకు ఎంతో ఇష్టమైన క్రికెట్ కోసం కష్టపడంటూ సలహా ఇచ్చాడు. ఈ క్రమంలో తొలి 13 మ్యాచ్‌ల్లో అవకాశాలు రాకపోయినా.. ఏ మాత్రం నిరాశ పడకుండా చివరి వరకు స్ఫూర్తితో ఉన్నావనే అదే నీకు అవకాశాన్ని తెచ్చిందని సచిన్ పేర్కొన్నాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# సీఎస్కే జట్టులోకి హార్దిక్ పాండ్యా?

ఐపీఎల్ 2026 సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు ప్రదర్శన ఘోరంగా నిరాశపరిచింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టు ఈ సీజన్ లీగ్ దశలో నిలకడైన ఆటతీరును ప్రదర్శించలేకపోయింది. రాజస్థాన్ రాయల్స్ జట్టు తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో కూడా ఓడిపోవడంతో ముంబై జట్టు ఆడిన 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలతో పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పరిమితమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు కూడా ఈ సీజన్ ఓ పీడకలలా సాగింది. ఒకవైపు గాయాలు మరోవైపు పేలవమైన ఫామ్‌తో హార్దిక్ పాండ్యా తీవ్రంగా సతమతమయ్యాడు. ఈ సీజన్ ముగిసిన తర్వాత హార్దిక్‌ను ముంబై జట్టు ట్రేడింగ్ ద్వారా వేరే జట్టుకు పంపించబోతోందనే వార్తలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హార్దిక్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ఫోటో నెటిజన్లలో తీవ్ర చర్చకు దారితీసింది. హార్దిక్ పాండ్యా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఇంట్రెస్టింగ్ ఫోటోను పంచుకున్నాడు. ఆ ఫోటోలో ఒక లాప్‌టాప్, ఒక నోట్‌బుక్, ఒక పెన్, హార్దిక్ మొబైల్ ఫోన్ ఉన్నాయి. అయితే ఈ ఫోటోలో క్రికెట్ అభిమానుల కళ్లు నేరుగా హార్దిక్ మొబైల్ స్క్రీన్‌పై పడ్డాయి. ఆ ఫోన్ డిస్‌ప్లేపై సమయం “07:07” అని చూపిస్తోంది. ఈ నంబర్‌ను చూడటమే ఆలస్యం.. సోషల్ మీడియా యూజర్లు దీనికి టీమిండియా లెజెండ్ మహేంద్ర సింగ్ ధోనీతో లింక్ పెట్టడం ప్రారంభించారు. క్రికెట్ ప్రపంచంలో ‘7’ అనే నంబర్ ధోనీ జెర్సీ నంబర్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సోషల్ మీడియా 7 నంబర్ అనగానే ‘తలా ఫర్ ఏ రీజన్” ట్రెండ్ ఎంతలా వైరల్ అవుతుందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు హార్దిక్ ఫోన్‌లో సరిగ్గా 7 గంటల 7 నిమిషాలు ఉన్నప్పుడు స్క్రీన్‌షాట్ తీసి పోస్ట్ చేయడంతో.. ఇదంతా ధోనీ కోసమేనని నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. పైగా వచ్చే సీజన్‌లో హార్దిక్ పాండ్యా ముంబైని వీడి, ధోనీ మెంటార్‌గా ఉన్న సీఎస్కే(చెన్నై సూపర్ కింగ్స్) జట్టులోకి మారబోతున్నాడనే హింట్ ఇవ్వడానికే ఈ పోస్ట్ పెట్టాడంటూ కొందరు ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ చర్చలపై హార్దిక్ కానీ, ముంబై యాజమాన్యం కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన ఇవ్వలేదు. మరోవైపు ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ ఈ సీజన్ వైఫల్యంపై స్పందిస్తూ.. హార్దిక్ పాండ్యా భవిష్యత్తుపై ఇప్పుడే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. “ప్రస్తుతం జట్టు ప్రదర్శనపై పోస్టుమార్టమ్ చేయడానికి ఇది సరైన సమయం కాదు. ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నా అది భావోద్వేగాలతో కూడుకున్నది అవుతుంది.



ఎక్కడ తప్పు జరిగిందో ప్రశాంతంగా కూర్చుని ఆలోచించడానికి ప్రతి ఒక్కరికీ కొంత సమయం, స్పేస్ కావాలి. అప్పుడే మేనేజ్మెంట్ పరంగా సరైన నిర్ణయాలు తీసుకోగలం. అంతేకానీ ఇప్పుడే హడావిడిగా హార్దిక్ భవిష్యత్తు గురించి మాట్లాడటం బాధ్యతారాహిత్యం అవుతుంది” అని కీరన్ పొలార్డ్ పేర్కొన్నాడు.

# సర్జరీలపై అవికా గోర్ క్లారిటీ



సినీ పరిశ్రమలో అందం, ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యత ఉండటంతో హీరోయిన్లపై తరచూ ప్లాస్టిక్ సర్జరీల ప్రచారం జరుగుతూనే ఉంటుంది. తాజాగా యంగ్ హీరోయిన్ అవికా గోర్‌పై కూడా ఇలాంటి రూమర్లు రావడంతో ఆమె వాటిపై ఘాటుగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అవికా గోర్ తన లుక్ గురించి వస్తున్న గాసిప్స్‌పై స్పందించింది. 'చిన్నారి పెళ్లికూతురు' సీరియల్ తర్వాత తన అందాన్ని మెయింటైన్ చేయడానికి ప్రత్యేక కాస్మోటిక్ ట్రీట్‌మెంట్లు తీసుకున్నారనే వార్తలపై ప్రశ్నించగా.. "నేను ఒక ట్రీట్‌మెంట్ తీసుకున్న మాట నిజమే. కానీ అది అందం కోసం కాదు. ముఖంపై వచ్చిన పింపుల్స్ తగ్గించుకోవడానికి మాత్రమే ట్రీట్‌మెంట్ తీసుకున్నాను. అది కూడా పెద్దగా పనిచేయలేదు" అని చెప్పింది. నటిగా కనిపించే తీరు కోసం అవసరాన్ని బట్టి పార్లర్‌కు వెళ్లేదానినని, కానీ ఎలాంటి పెద్ద సర్జరీలు చేయించుకోలేదని స్పష్టం చేసింది. "నేను ఏడేళ్ల వయసులోనే మేకప్ వేసుకోవడం ప్రారంభించాను. అందుకే చర్మాన్ని కాపాడుకోవడానికి ఎప్పుడూ సన్‌స్క్రీన్ వాడేదానిని. మా అమ్మకు ఇలాంటి విషయాలంటే అస్సలు ఇష్టం ఉండేది కాదు. చిన్న టాటూ వేసుకున్నా, హెయిర్ కట్ చేసినా కూడా టెన్షన్ పడిపోయేది. అలాంటప్పుడు నేను పెద్ద కాస్మోటిక్ సర్జరీలు ఎలా చేయించుకుంటాను?" అంటూ ప్రశ్నించింది. తన శరీరంలో వచ్చిన మార్పులకు కారణం బరువు తగ్గడం, పెరగడమేనని అవికా తెలిపింది. "చైల్డ్ ఆర్టిస్ట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చి, వాళ్ల కళ్ల ముందే హీరోయిన్‌గా ఎదిగాను. నాకు చాలా త్వరగా బరువు పెరుగుతుంది, అలాగే తగ్గుతుంది కూడా. షూటింగ్ లేకపోతే తినడమే పని చేసేదానిని. వయసు పెరిగేకొద్దీ ప్రతి ఒక్కరిలో సహజంగానే మార్పులు వస్తాయి. కానీ నేను చిన్నప్పటి నుంచి అందరికీ తెలిసిన వ్యక్తిని కావడంతో, చిన్న మార్పు కనిపించినా సర్జరీలు చేశానని అనుకుంటున్నారు" అని చెప్పింది. అలాగే స్టార్ హీరోయిన్లు సమంత, రష్మిక మందన్నా, పూజా హెగ్డేలను చూసి తాను కూడా ఫిట్‌గా మారాలని ప్రేరణ పొందానని అవికా తెలిపింది. ప్రస్తుతం ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి బరువు తగ్గేందుకు కష్టపడుతున్నానని వెల్లడించింది.





# థియేటర్ వివాదంలో రంగంలోకి చిరంజీవి

**హైదరాబాద్, మే 25 :** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ సిస్టమ్' అమలుపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రమవడంతో పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి స్వయంగా రంగంలోకి దిగినట్లు సమాచారం. తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ ప్రతినిధులు త్వరలో చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీపై ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రస్తుతం మల్టీప్లెక్స్ థియేటర్లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉండగా, సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత ఫిక్స్‌డ్ రెంటల్ విధానమే కొనసాగుతోంది. ఇదే అంశంపై ఎగ్జిబిటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ వేదికల ప్రభావం, విద్యుత్ ఛార్జీలు, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడంతో సింగిల్ స్క్రీన్ థియేటర్ల నిర్వహణ భారంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే రకమైన అద్దె చెల్లించాల్సి రావడం వల్ల తీవ్ర నష్టాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న రెవెన్యూ షేరింగ్ విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతుండటంతో ఈ వివాదం మరింత వేడెక్కింది. జూన్ 4న విడుదల కానున్న ఈ సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో టికెట్ ధరల పెంపుపై కూడా ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే థియేటర్లకు ప్రేక్షకుల సంఖ్య తగ్గుతోందని, అదనపు ధరలు విధిస్తే సాధారణ ప్రేక్షకులు మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. పరిశ్రమలో సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉండటంతో, ఈ వివాదానికి ఆయన మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం లభించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# త్రిష 'లక్కీ ఛార్మ్'

సౌత్ సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ స్టార్ హీరోలు అజిత్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడం ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో "త్రిష లక్కీ ఛార్మ్" అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని చేసిన పోస్టు ప్రస్తుతం వైరల్‌గా మారింది. ప్రముఖ హీరోల బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ "వారి విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది" అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీతో స్పందించింది. దీంతో ఈ అంశం మరింత హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన 'లియో' చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి విజయ్ కెరీర్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. అలాగే అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రంలో కూడా త్రిష కీలక పాత్ర పోషించింది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ అజిత్ కెరీర్‌లోనే పెద్ద హిట్‌గా నిలిచినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక చాలా కాలంగా సరైన విజయానికి ఎదురుచూస్తున్న సూర్య 'కరుప్పు' చిత్రంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదలైన ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా కూడా ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు భారీ విజయాల్లో త్రిష హీరోయిన్‌గా ఉండటంతో అభిమానులు ఆమెను "లక్కీ ఛార్మ్" అంటూ ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం త్రిష తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాలో ఆమె 'అవని' పాత్రలో కనిపించనుండగా, సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రాశి సింగ్ గ్లామర్ షో..

## పచ్చటి చీరలో అదిరిపోయిన అందాలు



టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యంగ్ హీరోయిన్ రాశి సింగ్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా షేర్ చేసిన సాంప్రదాయ గ్లామరస్ ఫోటోలు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. పచ్చటి రంగు చీరలో, హెవీ నగలతో, మినిమల్ మేకప్‌తో రాశి ఇచ్చిన ఫోజులు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. సంప్రదాయ కట్టులోనూ గ్లామర్‌ను మిళితం చేస్తూ ఆమె చేసిన ఫోటోషూట్‌కు నెటిజన్ల నుంచి భారీ స్పందన వస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్‌లో జన్మించిన రాశి సింగ్ చిన్నతనం నుంచే నటిగా ఎదగాలని కలలు కనేది. ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడాలనే ఉద్దేశంతో 18 ఏళ్ల వయసులోనే ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించింది. ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌కు వచ్చిన ఆమె, నటనపై ఉన్న ఆసక్తితో ఆ ఉద్యోగాన్ని వదిలేసి సినీ రంగంలో అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. 2021లో ఆది సాయికుమార్ హీరోగా వచ్చిన 'శశి' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమానే అయినప్పటికీ భాష తెలియకపోయినా కష్టపడి డైలాగులు నేర్చుకుని తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత 'పోస్టర్', 'జెమ్' వంటి చిత్రాల్లో నటించి మెప్పించిన రాశి సింగ్, కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతోంది. 'భూతద్దం భాస్కర్ నారాయణ' చిత్రంలో జర్నలిస్ట్ లక్ష్మి పాత్రలో, 'ప్రసన్నవదనం' సినిమాలో ఏసీపీ వైదేహి పాత్రలో ఆమె నటనకు మంచి ప్రశంసలు లభించాయి. అలాగే 'బ్లైండ్ స్పాట్', 'పంచ్ మినార్' వంటి విభిన్న జానర్ చిత్రాల్లోనూ తన ప్రతిభను చాటుకుంది. వెండితెరతో పాటు డిజిటల్ వేదికలపైనా రాశి సింగ్ తన సత్తా చాటుతోంది. 'పాపం పసివాడు', 'త్రీ రోజెస్-2' వంటి వెబ్ సిరీస్‌ల ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమాల్లో ఎక్కువగా సీరియస్, డీగ్లామరైజ్డ్ పాత్రల్లో కనిపించినప్పటికీ, నిజ జీవితంలో మాత్రం ఎంతో స్టైలిష్‌గా ఉంటుందని అభిమానులు చెబుతున్నారు. "నా సినిమాల్లో ప్రేక్షకులకు నా పాత్ర మాత్రమే కనిపించాలి" అనే భావనతో ముందుకు సాగుతున్న రాశి, సోషల్ మీడియాలో మాత్రం తన గ్లామర్ ఫోటోలతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. తాజాగా పచ్చటి చీరలో ఆమె చేసిన ఫోటోషూట్‌కు "అచ్చమైన తెలుగు అందం", "స్టన్నింగ్ లుక్", "సాంప్రదాయంలో గ్లామర్ క్వీన్" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం రాశి సింగ్ మరికొన్ని క్రేజీ టాలీవుడ్ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.

# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ కర

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది. థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది. కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేయడంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.




# సమంత సినిమాకు విజయ్ షాక్?




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తూ నిర్మిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. మొదట ఈ చిత్రాన్ని మే నెలలో విడుదల చేయాలని భావించినప్పటికీ, ఐపీఎల్ ప్రభావం కారణంగా విడుదల వాయిదా పడింది. అనంతరం జూన్ 19న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర బృందం నిర్ణయించింది. జూన్ 4న విడుదల కానున్న 'పెద్ది', జూన్ 26న రానున్న 'లెనిన్' మధ్య గ్యాప్‌ను ఉపయోగించుకుని సోలో రిలీజ్ ప్రయోజనం పొందాలని నిర్మాతలు భావించినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడు ఈ ప్రణాళికకు ఊహించని అడ్డంకి ఎదురైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం 'జన నాయకుడు' కూడా అదే తేదీన విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం విజయ్ రాజకీయాల్లోకి పూర్తిగా అడుగుపెట్టే ముందు నటించిన చివరి సినిమా కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే కొన్ని ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ వేదికల్లో జూన్ 19 విడుదల తేదీ కనిపించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. విజయ్‌కు తమిళంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీ అభిమాన వర్గం ఉండటంతో 'జన నాయకుడు'కి పెద్ద ఎత్తున ఓపెనింగ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో మల్టీప్లెక్స్‌లు, సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎక్కువగా విజయ్ సినిమాకే ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది 'మా ఇంటి బంగారం' థియేటర్ కేటాయింపులు, కలెక్షన్లపై ప్రభావం చూపవచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మంచి కంటెంట్ ఉన్నప్పటికీ స్క్రీన్ కౌంట్ తగ్గితే ఓపెనింగ్స్‌పై ప్రభావం పడటం సహజమేనని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి సమంత నిర్ణయంపైనే నిలిచింది. విజయ్ లాంటి భారీ స్టార్ సినిమాతో పోటీకి సిద్ధమవుతుందా? లేక వ్యాపారపరమైన లెక్కలు చూసుకుని మరోసారి విడుదల తేదీని మార్చుకుంటుందా? అనే అంశం ఆసక్తికరంగా మారింది.

CHIEF EDITOR BY KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/A2169. PRINTED BY CHAITANYAVARADHI PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 08914540746

మనసులో మాట
KANCHARLA
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
మంగళవారం 26 మే 2026 పేజీలు 16



# గ్రేహౌండ్స్ దళంతో రాష్ట్ర హోం మంత్రి అనిత భేటీ

- లెఫ్ట్ వింగ్ తీవ్రవాద వ్యతిరేక చర్యలు, శిక్షణా సదుపాయాలపై సమీక్ష

**విశాఖ సిటీ..మే25( మనసులో మాట)**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం గ్రేహౌండ్స్ దళాన్ని సందర్శించి, ఆ సంస్థ యొక్క కార్యాచరణ సంసిద్ధతను, కొనసాగుతున్న వామపక్ష తీవ్రవాద వ్యతిరేక ప్రయత్నాలను సమీక్షించారు. మావోయిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా జాతీయ వ్యూహం మరియు సమన్వయ ప్రయత్నాలను సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ష ఇటీవల వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలన్నింటితో సమావేశమైన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాముఖ్యత చేకూరింది.

**సమీక్షలో రాష్ట్ర హోం మంత్రి అనిత చేసిన ముఖ్య ప్రస్తావనలు**

ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు ఉన్నప్పటికీ, భద్రతా దళాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గరిష్ఠ కార్యాచరణ నిఘాను కొనసాగించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు గ్రూపులు ఆకస్మిక దాడులు చేయడంలో పేరుగాంచాయని పేర్కొంటూ, ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యానికి తావులేదని ఉద్ఘాటించారు. గ్రేహౌండ్స్ దళం పాటిస్తున్న ఉన్నత ప్రమాణాల శిక్షణ, కార్యాచరణ సంసిద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యాన్ని మంత్రి ప్రశంసించారు. కమాండోల కోసం ప్రపంచ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలను ..మిగతా 13లో



# ఇంటికో పారిశ్రామికవేత్త రావాలి : కలెక్టర్

### విజయనగరం, రాజాంలో ఎంఎస్ఎంఈ పార్కులు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు నాయుడు

**విజయనగరం, మే 25 :**

ప్రతీ ఇంటినుంచి ఒక పారిశ్రామిక వేత్త రావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా కృషి చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అన్నారు. విజయనగరం మండలం కొండకరకాం గ్రామంలో సుమారు 12 ఎకరాల్లో రూ.10.44 కోట్లతో, రాజాం మండలం గార చీపురుపల్లిలో సుమారు 31.68 ఎకరాల్లో రూ.14 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కుల నిర్మాణానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం విజయవాడ నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. కొండకరకాం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు పాల్గొని, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సాహం అందిస్తోందని, ప్రతీ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కులను ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే జిల్లాలో బొబ్బిలి, గజపతినగరం, ఎస్.కోట, ..మిగతా 15లో



## చంపావతి నది నుంచి నీటి తరలింపు పనులను ఆపాలి

కలెక్టర్ సేతు మాధవన్ కి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వినతి పత్రం

2



## రెవెన్యూ సేవలు వేగవంతం చేయాలి

జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి

2

# పరిశ్రమలతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం



- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం/ కోటబొమ్మాళి, మే 25 (మనసులో మాట):**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలం చీపురులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని 12 ఎకరాల విస్తీర్ణంలో అంచనా వ్యయం రూ.10.51కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ ( ) పార్క్ (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో దశలవారీగా ..మిగతా 2లో

# పరిశ్రమలతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం

- **రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**







**శ్రీకాకుళం/ కోటబొమ్మాళి, మే 25 (మనసులో మాట):**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మలి మండలం చీపురులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని 12 ఎకరాల విస్తీర్ణంలో అంచనా వ్యయం రూ.10.51కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ ( ) పార్క్ (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్) నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో దశలవారీగా ఎం ఎస్ ఎం ఏ పార్కులు అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందులో భాగంగా జిల్లాలోని టెక్కలి, ఆముదాలవలస, ఇచ్చాపురం, నరసన్నపేట నియోజవర్గాలలో ఎం ఎస్ ఎం ఈ పార్కులను అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 12 ఎకరాల్లో భూమిని 74 ప్లాట్ గా చదును చేసి రహదారులు, విద్యుత్తు, తాగునీటి, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి జిల్లాలో ప్రధానమైన ఎంఎస్సీ పార్కుగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. ఎంఎస్ఎమ్ఈ పార్క్ కు నలు దిక్కులా రహదారుల సౌకర్యం ఉన్నందున పారిశ్రామిక వాడగా రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, గ్రామాల్లో మౌలిక వసతులకు అవకాశం లభించి రాష్ట్రాలు ప్రగతి పదంలో పయనిస్తాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం సహకారంతో 12వేల కోట్లు నిధులు కేటాయించి పరిశ్రమకు అవసరమైన విద్యుత్తు భారం మూడు వేల కోట్లు ప్రభుత్వం భరించి విశాఖ ఉక్కు పరిశ్రమను నిలబెట్టామన్నారు. అనుభవజ్ఞుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్, మంత్రి పవన్ కళ్యాణ్ భావితరాల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పరిశ్రమల స్థాపనకు పెట్టుబడులను ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థలకు నమ్మకం కల్పించి గూగుల్ డేటా సెంటర్, స్టీల్ ప్లాంట్ వంటి భారీ పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంలో అంబాసిడర్ గా నిలిచారన్నారు. ఇటీవల పాయకరావుపేటలో లక్షా 50 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని పరిశ్రమల కోసం రెండు మాసాల్లో ఐదువేల ఎకరాల భూమి ఇచ్చేందుకు ప్రజలు సహకరించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్కులు అభివృద్ధి జరిగితే పరిశ్రమలన్నీ పట్టణాల వైపు ఆధారపడకుండా పారిశ్రామిక వికేంద్రీకరణకు దోహదపడుతుందని, దీనిద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణ సౌకర్యాలు, ఆదాయ వనరులు, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం వీటిపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగుల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికతో కృషి చేస్తుందన్నారు. యువతను, స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పార్కులను ఏర్పాటు చేస్తుందన్నారు. జిల్లాలో నేరెడి బ్యారేజ్ నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగాయని, ముఖ్యమంత్రి ప్రాధాన్యతనిచ్చి రానున్న ఏడాదిన్నర లోగా నేరెడి బ్యారేజ్ పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నారని వెల్లడించారు.

**పరిశ్రమల ఏర్పాటుకు ప్రజల సహకారం అవసరం**

జిల్లాలో వలసల నివారణకు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, సమగ్రాభివృద్ధికి పరిశ్రమల ఏర్పాటుకు ప్రజలు అవగాహనతో మెలిగి చైతన్యవంతులై ఆయా ప్రాంతాల్లో పరిశ్రమలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. పరిశ్రమలకు భూములు ఇచ్చిన లబ్ధిదారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయోజనాలు కల్పిస్తుందని మంత్రి భరోసానిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశ్రమల కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజలు మద్దతునిస్తేనే పారిశ్రామిక వేత్తలు వస్తారని, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరి ప్రసాద్, కళింగ వైశ్య కార్పొరేషన్ అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, కోటబొమ్మాళి పీ ఏ సి ఎస్ అధ్యక్షులు వెలమల విజయ లక్ష్మీ, ఏపీ ఐఐసి జోనల్ మేనేజర్ వి. కృష్ణ ప్రసాద్, ఆర్డీవో ఎమ్.కృష్ణ మూర్తి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం. సుధాకర్, తహసీల్దార్ ప్రసాద్, ఎమ్ పీ డీ ఓ ఫనేంద్ర కుమార్, తదితరులు, పాల్గొన్నారు.

# చంపావతి నది నుంచి నీటి తరలింపు పనులను ఆపాలి



- **కలెక్టర్ సేతు మాధవన్ కి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వినతి పత్రం**

**నెల్లిమర్ల, మే 25, మనసులో మాట న్యూస్:**

నెల్లిమర్ల,జరజాపుపేట నగర పంచాయతీ ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించకుండా చంపావతి నది నుంచి ఇతర ప్రాంతాలకు తాగునీటిని తరలించేందుకు జరుగుతున్న పనులను తక్షణమే నిలుపుదల చేయాలని నెల్లిమర్ల, జరజాపు పేట గ్రామాలకు చెందిన పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సేతు మాధవన్ ను కోరారు. ఈ మేరకు వారంతా సోమవారం విజయనగరం చేరుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తమ సమస్యను ఇన్చార్జి కలెక్టర్ సేతు మాధవన్ కు, డిఆర్ఓ కు వివరించారు. జరజాపు పేట గ్రామ ప్రజల తాగునీటి సమస్యలు పరిష్కరించకుండా చంపావతి నదిలోని తాగునీటి వనరును ఇతర ప్రాంతాలకు తరలించడంపై తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని స్పష్టం చేశారు. జరజాపుపేట ప్రజల కోసం గతంలో మంజూరై ప్రస్తుతం నిలిచిపోయి ఉన్న మెగా రక్షిత నీటి పథకం పనులు తక్షణమే ప్రారంభించాలని అన్నారు. అలాగే చంపావతి నదిలో ఇన్ ఫిల్టర్ రేషన్ బావులను తవ్వి త్రాగునీటిని బయట ప్రాంతాలకు సరఫరా చేస్తే ఆ నదిపై ఆధారపడి ఉన్న తమ గ్రామ రక్షిత నీటి పథకాలు ఎండిపోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి నీటి సమస్యలు రాకుండా భూగర్భ జలం పెరిగే విధంగా మా తమ గ్రామ సమీపంలో చంపావతిలో చెక్ డ్యాము ను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. తమ గ్రామ తాగునీటి సమస్యను పరిష్కరించకుండా అధికారులు ముందుకు వెళితే ఆందోళన బాట తప్పదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పక్షాల నాయకులు సముద్రపు రామారావు, అవనాపు సత్యనారాయణ, చిక్కాల సాంబశివరావు, లెంక అప్పలనాయుడు, ఎం ఎం నాయుడు, కాళ్ల సన్యాసిరావు,కాళ్ల రాజశేఖర్, నల్లి బంగారు చంద్రశేఖర్, మద్దిల వాసు, కిల్లంపల్లి రామారావు, డొంక కృష్ణ, సముద్రపు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలు వేగవంతం చేయాలి

- **జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి**



**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 25 :**

జిల్లాలో ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించడంతో పాటు పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి యస్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా, వేగంగా అందే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సమావేశంలో మొదటగా రెవెన్యూ టీజేఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలని, అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని అధికారులకు సూచించారు. మ్యుటేషన్ ప్రక్రియల పురోగతిపై సమీక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూమి రికార్డుల మార్పులు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. AP సేవా పోర్టల్ ద్వారా అందిస్తున్న వివిధ సేవలపై సమీక్ష నిర్వహించి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇంటి స్థలాల దరఖాస్తులు, ఖాళీ స్థలాల గుర్తింపుపై చర్చిస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కె వై సి పట్టాదారు పాస్ పుస్తకం ప్రక్రియలపై సమీక్ష నిర్వహించి, రైతులకు సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ వన్ సేవల అమలుపై చర్చించి, ప్రజలకు సేవలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుమోటో సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై సమీక్షిస్తూ అర్హులైన వారికి నిర్దిష్ట సమయంలో సర్టిఫికెట్లు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను తనిఖీ చేసిన కలెక్టర్




**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 25 :**

విజయనగరం కంటోన్మెంట్ పురపాలక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, ప్రశ్నాపత్రాల పంపిణీ, భద్రతా ఏర్పాట్లు మరియు పరీక్షల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత అందరి బాధ్యత

## అల్లూరి ఎస్పీ అమిత్ బర్ధర్




**అరకులోయ, మే 25 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత మనం మన అందరి బాధ్యత అనే కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ సోమవారం అరకులోయ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళలు మహిళ భద్రత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అలాగే మహిళలకు ఉన్న చట్టాలు ప్రతి మహిళ తెలుసుకొనే విధంగా అవగాహన కల్పిస్తూ మహిళలకు మహిళలంటే గౌరవం ప్రేమ అనురాగంతో మహిళలను గౌరవించేలా మహిళలకు ఉన్న చట్టాల గురించి ప్రతి మహిళలకు ఉన్న చట్టాల గురించి ప్రతి మహిళలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఎస్పి ఆదేశించారు.అలాగే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సమస్యలపై వ్యక్తిగతంగా ఉన్న కొన్ని అవరో ధాలపై స్వయంగా అధికారులకు చెప్పుకోవాలని ఎస్పీ తెలియజేశారు. మీ భద్రతే మా బాధ్యత మహిళ హింసకు వ్యతిరేకంగా పోరాడండని మహిళలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అరకులోయ సీఐ, ఎస్సై ఎల్ హిమగిరి, మల్లేశ్వరరావు మరియు ఉమెన్ రైట్స్ నాయకులు కృష్ణకుమారి మరియు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# జూన్ 12, 13 తేదీలలో లూధియానా లో జరగబోయే ఫెడరేషన్ కప్ బాడీ బిల్డింగ్ పోటీలకు అనకాపల్లి నుంచి సంతోష్, ప్రసాద్ ఎంపిక

**అనకాపల్లి ప్రతినిధి, మే 25 (మనసు లో మాట ):**



పంజాబ్ రాష్ట్రం లూధియానా లో జూన్ 12,13 తేదీ లలో జరగబోయే ఫెడరేషన్ కప్ బాడీ బిల్డింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా కి చెందిన 60 కేజీ ల విభాగం లో పి.ప్రసాద్, 70 కేజీల విభాగం లో పి.సంతోష్ లు ఎంపికయ్యారు. ఈ మేరకు ఫెడరేషన్ కప్ పోటీలకు ప్రసాద్, సంతోష్ ఎంపిక అయినట్టు రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి వాడపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల నూజివీడు లో జరిగిన పోటీలలో ప్రసాద్, సంతోష్ మొదటి స్థానం పొందారని అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ కార్యదర్శి శిలపరశెట్టి బాబి తెలియజేశారు. కాగా ఆదివారం రాత్రి అనకాపల్లి లో జరిగిన జిల్లా అసోసియేషన్ సభ్యులు సమావేశంలో ప్రసాద్, సంతోష్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి బాడీ బిల్డర్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ అధ్యక్షులు అమరపల్లి కృష్ణాజి, యం.రామచంద్రరావు, మద్దాల రాకేష్, కరణం చినబాబు, జనపరెడ్డి శ్రీను, భాస్కర్, నరేంద్ర, ఆళ్ల ప్రసాద్, శివ సాయి, సిహెచ్ శ్రీనివాస్, జి. పృధ్వీ, పి. కుశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి: కమిషనర్



**విజయనగరం టౌన్, మే 25 (మనసులో మాట) :**

నగరంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను నెల రోజుల్లో గా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు కమిషనర్ బాలస్వామి సూచించారు. ఆయా పనులు నిర్ణీత కాలంలో పూర్తి అయ్యె విధంగా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన తన చాంబర్లో ఇంజనీరింగ్, అకౌంట్స్, కాంట్రాక్టర్లతో సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో 98 అభివృద్ధి పనులకు గాను 10 కోట్ల రూపాయల నిధులను వి.ఎం.ఆర్.డి.ఏ సంస్థ మంజూరు చేసిందన్నారు. ప్రతిపాదిత పనులను 30 రోజుల్లోగా పూర్తి చేసేందుకు నిర్దేశించామన్నారు. ఈనెల 28వ తేదీన టెండర్లు తెరుస్తామని, 29వ తేదీన వర్క్ ఆర్డర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేసినట్లయితే మరో 5 కోట్ల రూపాయలను విడుదల చేసేందుకు వి.ఎం.ఆర్.డి ఏ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఈఈ ప్రసాదు, డీఈలు శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, గణాంక అధికారి రోజా రాణి, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# “పొదుపు జాగ్రత్తలు – బాధ్యతాయుత జీవనం”



**టెక్కలి , మే 25 (మనసులో మాట)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “జనతా వారధి” కార్యక్రమంలో భాగంగా టెక్కలి ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ కు బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. దేశంలో మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులు, యుద్ధ ప్రభావాలు, ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న ఇంధన ధరలు, నీరు-విద్యుత్ వనరులపై అధిక ఒత్తిడి నేపథ్యంలో ప్రజలు బాధ్యతాయుత జీవన విధానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన “పొదుపు జాగ్రత్తలు - బాధ్యతాయుత జీవనం” పిలుపును ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పేందుకు జిల్లావ్యాప్తంగా సమగ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వినతిపత్రంలో కోరారు.

అదేవిధంగా ప్రతి గ్రామంలో గ్రామసభల ద్వారా “పొదుపు - భవిష్యత్ భద్రత” అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి గృహ విద్యుత్ పొదుపు, నీటి సంరక్షణ, కుటుంబ ఆర్థిక నిర్వహణపై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో టెక్కలి మండలం అధ్యక్షులు జర్జాన రాంజీ, ఉపాధ్యక్షులు వడిసి బాబురావు, లావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కు వినతుల వెల్లువ

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 25 :



స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక', 'రెవెన్యూ క్లినిక్' కార్యక్రమాలకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులను అధికారులకు అందజేసారు. పిజిఆర్ఎస్/రెవెన్యూ క్లినిక్కు అందిన మొత్తం 191 వినతులు నమోదుకాగా అందులో అత్యధికంగా 87 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, భూ, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింటు కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆర్ఎస్ వినతులను ఆన్ లైను ద్వారా వెబ్ సైట్ లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

**శాఖల వారీగా వచ్చిన వినతులు**

రెవెన్యూ: 87, డిఆర్డిఎ25, పంచాయతీ రాజ్: 17, విద్యుత్6, గృహ నిర్మాణ శాఖ1, మున్సిపల్18, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ2, గ్రామ సచివాలయ శాఖ4, విద్య శాఖ6, ఇతర శాఖలు25 వినతులు వచ్చాయి. 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై అత్యంత శ్రద్ద వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆర్ఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, పి.జి.ఆర్.ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.మురళీ, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కళావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలి : సిఐటియు



**విజయనగరం టౌన్, మే 25 (మనసులో మాట) :**

మున్సిపల్ పారిశుద్ధ్య, వాటర్ సరఫరా విభాగంలో ఆప్కాస్ కార్మికులుగా విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికుల బిడ్డలకు మానవతా దృక్పథంతో ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జగన్మోహన్రావు, అధ్యక్షులు బి .భాస్కరరావు, కోశాధికారి బి .హరిబాబు నేతృత్వంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి, ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తున్న మున్సిపల్ కార్మికుల కారుణ్య నియమకాల చేపట్టడంలో కాలయాపన తగదన్నారు. విజయనగరం, నెల్లిమర్ల, బొబ్బిలి, రాజాం మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య మరియు వాటర్ సరఫరా విభాగంలో పనిచేస్తూ సర్వీస్ లో ఉండగా మరణించిన కార్మికుల వివరాలను సేకరించి, వారి బిడ్డలకు ఉపాధి కల్పించడం ద్వారా ఖాళీలు భర్తీ కి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎండల తీవ్రత రీత్యా మున్సిపల్ కార్మికులు వడదెబ్బ గురి కాకుండా ఉదయం 9 గంటల లోపే పనులు ముగించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసామన్నారు.

## ముస్లిం, క్రిస్టియన్స్ మత పెద్దలతో శాంతి భద్రత పై చర్చ అరకులోయ సీఐ ఎల్ హిమగిరి



**అరకులోయ, మే 25 (మనసులో మాట):**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అరకులోయ, డుంబ్రిగూడ, అనంతగిరి మండలాల పరిధిలో స్థిరపడ్డ ముస్లిం మరియు క్రిస్టియన్ మత పెద్దలతో శాంతిభద్రతపై చర్చించినట్లు అరకులోయ సీఐ ఎల్ హిమగిరి తెలిపారు. సీఐ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మత విభేదాలు మత విధ్వంసం వంటి ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మరియు శాంతి భద్రతకు ఎటువంటి విఘాతం కలిగించే విధంగా మరియు ప్రభుత్వం అనుమతి లేకుండా చట్టానికి వ్యతిరేక కార్యక్రమాలు లేకుండా ఉండాలని సిఐ సూచించారు. అంతేకాకుండా చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా జరపకూడదని అందుకు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమానికి పాల్పడిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. అరకులోయ ఎస్సై టి మల్లేశ్వరరావు మరియు ముస్లిం, క్రిస్టియన్స్ మత పెద్దలు చెందిన పెద్దలు పాల్గొన్నారు.

## మహానాడు విజయవంతం చేయండి టిడిపి మండల అధ్యక్షులు శతక బొంజు బాబు.



**హుకుంపేట మే 25 మనసులో మాట**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న "మహానాడు 2026" కార్యక్రమాన్ని అఖండ విజయవంతం చేయాలని టిడిపి హుకుంపేట మండల పార్టీ అధ్యక్షుడు శతక బొంజుబాబు పిలుపునిచ్చారు. హుకుంపేట మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని "మంగళగిరి కాన్సెప్ట్" వేదికగా రెండు రోజుల పాటు మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే లైవ్ టెలికాస్ట్ ద్వారా పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేయనున్నారని పేర్కొన్నారు. హుకుంపేట మండల పరిధిలోని టిడిపి అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎలాంటి విభేదాలకు తావు లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు..

## చలివేంద్రం ప్రారంభించిన జేసీ



**విజయనగరం టౌన్, మే 25 (మనసులో మాట) :**

వేసవి దాహార్తిని తీర్చేందుకు విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో చల్లని మజ్జిగ, మంచినీరు ఉచితంగా అందజేసే చలివేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ సోమవారం ప్రారంభించారు. ఏంజెల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ చలివేంద్రం ద్వారా గ్రీవెన్స్ కు వచ్చిన వారికి మజ్జిగ, మంచినీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మురళి, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ వెంకటేశ్వ రావు, తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కమిషన్, ఆర్.టి.ఐ. ఏజెంటుల పేరుతో దోపిడీలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ

**విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతిని-ధి, మే 25 :**



కొంతమంది వ్యక్తులు ఇటీవల హ్యూమన్ రైట్స్ కమిషన్, ఆర్.టి.ఐ. ఏజెంటుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ భూతగాదాలు, ఆస్తి తగాదాలలో దూరి వాటిని పరిష్కరిస్తామని చెప్పి ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వ్యక్తుల ఎవరైనా వస్తే వారిని నమ్మవద్దని, వెంటనే పోలీసు వారికి సమాచారం అందిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని, రౌడీ షీట్స్ తెరుస్తామని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు జాతీయ మానవ హక్కుల కమిషన్ తమని సభ్యులుగా నియమించిందని, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రజలను మభ్యపెట్టి, భూతగాదాలలో, ఆస్తి తగాదాలలో దూరి బలవంతంగా వారి నుండి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. మరికొంతమంది రైట్ టూ ఇన్ఫర్మేషన్ (ఆర్.టి.ఐ) ఏజెంటుల పేరుతో గ్రామ స్థాయిలో వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం లేదా ఎన్.హెచ్.ఆర్.సి., ఎస్.హెచ్.ఆర్.సి., ఆర్.టి.ఐ. విభాగాలకు చెందిన అధికారులు ప్రైవేట్ వ్యక్తులను గ్రామ స్థాయిలో ఏజెంట్లుగా నియమించరని తెలిపారు. ఇవి పూర్తిగా చట్ట విరుద్ధమైన చర్యలని, ఎవరైనా వ్యక్తులు, సభ్యులు వీటి ఏజెంటులమని గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను భయానికి గురిచేసి, ప్రజల నుండి డబ్బులు వసూళ్లకు పాల్పడితే డయల్ 100/112 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటువంటి వ్యక్తులపై స్థానిక పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు అందితే వెంటనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వారిపై నిఘా పెట్టేందుకు రౌడీ షీట్స్ తెరవాలని అధికారులను ఆదేశించారు.

## రక్తధానం చేయండి ప్రాణ ధాతలు కండి - బాజపా

**గాజువాక (మనసులోమాట )మే 25**




బిజెపి కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం విశాఖపట్నం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్ గారి 41వ పుట్టినరోజు సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పలు సేవా కార్యక్రమాలు రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కాశీరాజు తదితరులు సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించి సర్టిఫికెట్లు అందజేసారు. కార్యక్రమంలో నాయకులు దాడి రమేష్ ,సోంబాబు,గూటూరు శంకరరావు , నాగేశ్వరరావు, కిలాని ముసలయ్య,గంధాలయ చైర్మన్ సతీష్,బొత్స,జగదీష్, కొల్లి మనోహర్, మద్ది కృష్ణారెడ్డి,ఈగలపాటి యువశ్రీ,వర్రి లలిత,యంమ్ ఆర్పియస్ జిల్లా అధ్యక్షులు దీపక్,పాలిమేర శ్రీనివాసరావు,విజయబాబు,వందే భారత్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వినోద్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల అవినీతిపై ప్రభుత్వం దృష్టి సారించాలి..

- **కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు వికాస్ పాండే**

**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**



ప్రైవేట్ ప్రైవేట్ విద్యా సంస్థల్లో అవినీతి ఎక్కువగా జరుగుతుందని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు వికాస్ పాండే విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం డాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్కూల్లో కళాశాలలో ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ కోచింగ్ అని చెప్పి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫలితంగా తల్లిదండ్రులు, విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఐఐటీ, మెడికల్ శిక్షణ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఆరో తరగతి నుండి ఐఐటీ మెడికల్ తర్ఫీదని చెప్పి ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఐఐటి మెడికల్ వంటివి ఇంటర్, 12 తర్వాతే ఆయా పరీక్షలకు రాయవలసి ఉంటుందని ఆయన వివరించారు. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించి ఆయా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ప్రైమరీ, ఉన్నత పాఠశాలల్లో పరిమితికి మించి గంటల తరబడి తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. విద్యాసంస్థల టైమింగ్ కేంద్రం విధించిన నిబంధనల మేరకు అమలు చేయాలని కోరారు. కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ స్పోక్ పర్సన్ కే అవినాష్, జిల్లా అధ్యక్షులు శరత్ చంద్ర, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పివిజి విశ్వనాథ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ శ్రీధర్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఆర్థికపరమైన భద్రత కల్పించిన కేంద్ర ప్రభుత్వం



**వి మాడుగుల మే 25 (మనసులో మాట)**

మాడుగుల మండలం ఎం కోటపాడు లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న విక్షిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్ గార్ అండ్ అజావిక మిషన్గ్రామీణ గా మార్చింది.
మిషన్ లో భాగంగా సోమవారం అనకాపల్లి జిల్లా, విమాడుగుల మండలం,ఎం కోటపాడు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు తాటికొండ స్వామి, భారతీయ జనతా పార్టీ మండల సతీష్ మరియు భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కలిసి ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈరోజు చెరువు పనికి వచ్చిన కూలీలకు మిషన్ కోసం వివరించడం జరిగింది. గతంలో పని చేసిన పనికి సంబంధించిన డబ్బులు సక్రమంగా అందేవి కావు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ మిషన్ ద్వారా కూలీలకు నేరుగా ఆధార్ సీడింగ్ ఉన్న వారు బ్యాంక్ అకౌంట్ కి నేరుగా జమ అవుతున్నాయి అని మిషన్ యొక్క పూర్తి వివరాలు వివరించడం జరిగింది. కష్టపడే ప్రతి కూలీకి ఏ నష్టం జరగకుండా ఉండటమే ఈ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని కూలీలకు అందరికీ తెలియజేసి ఎండలు ఎక్కువగా ఉండడం కారణంగా వచ్చిన ప్రతి కూలీలకి శీతల పానీయాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమం ముగిసాక కూలీలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక భద్రత వలన మేము ఎంతో ఆనందంగా ఉన్నామని కూలీలు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## విశాఖ దుర్గా వాహిని కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు



**వి మాడుగుల మే 25 (మనసులో మాట)**

విశాఖపట్నం లోజరుగుచున్న దుర్గావాహిణి వర్గ కార్యక్రమం కి సోమవారం మాడుగుల మండలం కేజే పురం గ్రామానికి చెందిన విద్యార్థులు, రాపేటి రామకొండా రావు మాస్టర్, ఉపాధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్, అనకాపల్లి జిల్లా పూర్తి కాల కార్యకర్తలు,ప్రాంత దుర్గావాహిణి, శోభారాణి తదితరులు హాజరయ్యారు.

## ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం అందించాలి : ఎస్పీ



**విజయనగరం, మే 25 (మనసులో మాట) :**

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సోమవారం విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, ఫిర్యాదుల పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు చేపట్టి, ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 26 ఫిర్యాదులను స్వీకరించారు. భూతగాదాలకు సంబంధించినవి 13, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, ఇతర అంశాలకు సంబంధించినవి 9 ఫిర్యాదులు ఉన్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిసిఆర్బి సిఐ కే.కుమారస్వామి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఎస్ఐ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్పీల బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలి.. పి జి ఆర్ ఎస్ లో వినతి



**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

ఆర్పీల బకాయి జీతాలను వెంటనే విడుదల చేయాలని సోమవారం జీవీఎంసీలో జరిగిన పి జి ఆర్ ఎస్ లో కమిషనర్ కు ఆర్పీలు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్పి మెప్మా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద వారంతా నిరసన చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆర్పి మెప్మా ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి మణి మాట్లాడుతూ ఆర్పీలపై అధిక పని ఒత్తిడి భారాన్ని తగ్గించాలన్నారు. అదే విధంగా పెండింగ్లో ఉన్న ఆర్పీల మూడు నెలల బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లాగిన్స్ ఆగిపోయిన వాళ్లకి లాగిన్స్ ఇవ్వాలని కోరారు. ఎటువంటి కోతలు లేకుండా పూర్తి జీతం చెల్లించి, వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్పీలు పాల్గొన్నారు.

# ఏయూలోని బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలోని అవకతవకలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి..

## విదసం డిమాండ్





**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

ఆంధ్రా యూనివర్సిటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో అవకతవకలపై విచారణకు రిటైర్డు జడ్జి నియామకం సమ్మతం కాదని, సిట్టింగ్ న్యాయ మూర్తిచే విచారణ జరపాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసారు. తర్వాత పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది నవంబరులో ఆంధ్రా యూనివర్సిటీలో 28 ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీలో అక్రమాలు, అవినీతి చోటుచేసుకుందని, దీనిపై సిటింగ్ న్యాయ మూర్తిచే విచారణ చేపట్టాలని నవంబర్ 17న విదసం కలెక్టరుకు పిర్యాదు చేసిందని గుర్తు చేశారు. ఆ పిర్యాదుపై 6 నెలల కాలయాపన అనంతరం రిటైర్డు న్యాయ మూర్తిచే జరిగే విచారణకు హాజరై సాక్షాలు చూపాలని విదసం కు నోటీసు ఇచ్చారన్నారు. యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలకు బాధ్యులుగా రిజిస్ట్రార్, వీసీ లు అని పత్రికలు, ప్రసంగాలు ఘోషిస్తుంటే వారే సొంతంగా నచ్చిన వారిని ఏరికోరి ఓ విశ్రాంత న్యాయం మూర్తిని విచారణ కోసం నియమించుకోవడం విడ్డూరంగా ఉందని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని ఆక్షేపించారు. ఏయూ ఉద్యోగ నియామకాల్లో నిజాలు నిగ్గు తేలాలంటే సిటింగ్ న్యాయ మూర్తిచే విచారణ చేపట్టాలని, బహిరంగ విచారణ ద్వారా బాధితులు కూడా పిర్యాదు చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సోడదాసి సుధాకర్, జాజి ఓంకార్, గుడివాడ ప్రసాద్, బూల భాస్కరరావు, గుడాల ఈశ్వరరావు, సబ్బవరపు శ్రీనివాస్, గురు దేవి , నడుపూరు రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూములు గిరిజనులకే ఇవ్వాలి





**టెక్కలి: మే 25 (మనసులో మాట).**

ఎన్నో ఏళ్లుగా గిరిజనులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ డేగ ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోమవారం టెక్కలి మండల కేంద్రంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎల్.యన్ పేట మండలానికి చెందిన బెన్నాడిగూడ, కొత్తగూడ, గోలుకొప్పు గ్రామాల గిరిజన రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఏవో రషీద్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గిరిజన రైతులు కొన్ని దశాబ్దాలు కాలంగా ఆ కొండలను, భూములను బాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు కూటమి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం ఎకరానికి 99 పైసలకే ఇస్తుందని, దానికి ఏమో పారిశ్రామిక ప్రగతి కోసం ఇస్తున్నామని మాయ మాటలు చెబుతూ పేరు పెడుతుంది. కానీ తరతరాలుగా గిరిజనులు అడవులను సైతం బాగు చేసుకుంటూ సాగు చేసుకుంటున్నా భూములు మాత్రం గిరిజనులు కానివారికి ఇవ్వటానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని వాపోయారు. ప్రైవేట్ దళారులకు అప్పజెప్పేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఇటీవల రెవెన్యూ అధికారులు సుమారు 15 మంది ఆ గిరిజన గ్రామాలలో సర్వే చేయడానికి వెళ్ళగా అక్కడ గిరిజనులు సర్వే చేయకుండా అడ్డుకున్నారన్నారు. ఇన్ని ఏళ్లగా సాగు చేసుకుంటున్న భూమి గిరిజన రైతులది కాదని, ఎవరో శ్రీకాకుళం లోని గిరిజనేతర రైతుదని చెప్పి ప్రభుత్వ అధికారులు గిరిజనులను బెదిరించడం ఎంత వరకు సమన్యాసమని ప్రశ్నించారు. గిరిజనల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, అందులో పిసా, వన్ ఆఫ్ సెవెంటీ ఇలా రకరకాలు చట్టాలు ఉన్నప్పటికీ సుమారు 100 ఏళ్ల నుండి ఆ భూమిని సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోవడమే ప్రభుత్వాల యొక్క దౌర్భాగ్యం అన్నారు. గిరిజనులు అన్ని పన్నులు చెల్లిస్తున్న భూమికి ప్రభుత్వం ఇప్పటికే పట్టాలు మంజూరు చేయాలని, కానీ ఇంతవరకు పట్టాలు మంజూరు చేయకుండా ఈ భూమి ఎవరిదో అని చెప్పడం అంటే ఇది ప్రభుత్వ యంత్రాంగం గిరిజనేతరాలు రైతులకు లొంగిపోయే చేస్తుందా... లేక గిరిజనులు దగ్గర నుండి డబ్బులకు ఆశించి గిరిజనులకు ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తుందా అని ప్రశ్నించారు. తక్షణమే ఉన్నత అధికారులు ఈ సమస్యపై స్పందించి సమగ్రమైన విచారణ జరపాలని కమ్యూనిస్టు తరుపున డిమాండ్ చేశారు. 80 ఏళ్లగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు సర్వే జరిపి ఎవరు భూమి వారికి పట్టాలు ఇవ్వడానికి కావలసిన ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం, ఉన్నత అధికారులు స్పందించి పట్టాలు ఇవ్వకపోతే భవిష్యత్తులో వారి పక్షాన కమ్యూనిస్టు పార్టీ సమస్య పరిష్కారం అయ్యేదాకా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజలందరి సంక్షేమం కోసం భారీగా పనిచేస్తున్నామంటున్న కూటమి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సొంత జిల్లాలో గిరిజనులు 80 ఏళ్ల నుండి సాగు చేసుకుంటున్న భూములకు ఇప్పటివరకు ఎందుకు పట్టాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి జోక్యం చేసుకొని సాగులో ఉన్న గిరిజనులకు తక్షణం పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఈ పోరాటం మరింత ఉద్రికతం చేస్తామని ఉన్నత అధికారులను మరియు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్, బొత్స సంతోష్, జిల్లా సమితి సభ్యులు సిహెచ్ రవి గిరిజనులు పాల్గొన్నారు.

## అర్హులైన మత్స్యకారులకు మత్స్యకార సేవలో నిధులు తక్షణమే విడుదల చేయాలి..
### ర్యాలీగా వెళ్లి పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతి






**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

ప్రతి అర్హులైన మత్స్యకారులకు మత్స్యకార సేవలో నిధులు తక్షణమే విడుదల చేయాలని మత్స్యకార నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విశాఖ ఫిషింగ్ హార్బర్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్, అధ్యక్షులు వంకా గురుమూర్తి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్యనారాయణ, మత్స్యకార నాయకులు వాసుపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో మత్స్యకారుల చేపల వేట విరామం సమయంలో మత్స్య కార్మికులకు ఇచ్చే మత్స్యకార సేవలో నిధులలో అవకతవకలను నిరసిస్తూ సోమవారం బీచ్ రోడ్ జాలరి పేట గాంధీ విగ్రహం సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం గేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలియ జేసి, తర్వాత జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 75శాతం మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతి, మత్స్యకార సేవలో పథకం నిధులు ఇంకా జమ కాలేదన్నారు. ప్రతి మత్స్యకారుడు అప్పుల్లో, ఆకలితో ఉన్నారని, ఇప్పటికే జెడి దృష్టికి సమస్య తీసుకువెళ్లడం జరిగిందని చెప్పారు. నాలుగు రోజుల్లో డబ్బులు జమ కానున్నాయని జెడీ చెప్పి నప్పటికీ, ఇంత వరకు కార్యరూపం దాల్చలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి మత్స్యకార సేవలో నిధులు జమచేయాలని కోరామని తెలిపారు. 2024 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం మత్స్యకార భరోసా పూర్తిగా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఒక వర్గానికి న్యాయం చేసి, మరో వర్గానికి అన్యాయం చేసేలా కూటమి ప్రభుత్వం నేడు ప్రవర్తిస్తుందని విమర్శించారు. మరో 24 గంటల్లో నిధులు విడుదల చేయని పక్షంలో సమస్యను రాష్ట్ర వ్యాప్త పోరాటంగా ముందుకు తీసుకువెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాంగణంలో వరుస దొంగతనాలు



**చీపురుపల్లి, మే 25:**

చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తరచూ జరుగుతున్న చిల్లర దొంగతనాలు అధికారులతో పాటు ప్రజల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి.

ప్రాంగణంలో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు, కార్ల నుంచి పెట్రోల్, డీజిల్‌తో పాటు వాహనాల చక్రాలను కూడా గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఓ ద్విచక్ర వాహనానికి చెందిన ముందు చక్రాన్ని అగంతకులు అపహరించిన ఘటన వెలుగుచూసింది.

మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది కాకుండా ఇతరులు కూడా వాహనాలను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయడం వల్ల భద్రత సమస్యలు పెరుగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. పార్కింగ్ చేసిన కార్లకు చెందిన టైర్లు, బ్యాటరీలు కూడా మాయమవుతున్నాయని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను కట్టుదిట్టం చేయాలని పలువురు కోరుతున్నారు.

## రైల్వేలోని రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలి...
### డిఆర్ఎం కార్యాలయం ఎదుట నిరసన

**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**




రైల్వేలోని రన్నింగ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దొండపర్తి వద్ద గల డివిజనల్ రైల్వే మేనేజర్(డిఆర్ఎం)కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ధర్నాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ డివిజనల్, వాల్తేర్ డివిజన్ కోఆర్డినేటర్ పి.రామ్మోహన్ రావు మాట్లాడుతూ రన్నింగ్ సిబ్బందికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఓవర్ టైమ్ అలవెన్స్, మైలేజ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఐపాస్ ద్వారా ఓవర్ టైమ్ అలవెన్స్ చెల్లించి,
ప్రమోషనల్ ప్యానెల్లను ఏర్పాటు చేయాలని కోరారు. సిబ్బంది టర్న్ రౌండ్‌ను 36 గంటలకు తగ్గించి, అవుట్ స్టేషన్‌లో రెండవ రన్నింగ్ రూమ్‌ను ఉపయోగించే సిబ్బందికి ఆర్‌హెచ్‌క్యూని అనుమతించాలన్నారు. ప్రతిపాదిత ఆర్‌జిడిఏ డివిజన్ నుండి ఇష్టపడే సిబ్బంది అందరినీ విఎస్‌కెపి డివిజన్‌కు తిరిగి తీసుకురావాలన్నారు. మెరుగైన భద్రత కోసం సిబ్బందికి అనుకూలమైన కోచింగ్ లింకులను అమలు చేయాలని కోరారు. రన్నింగ్ సిబ్బంది హెడ్ క్వార్టర్ బైపాస్ వర్కింగ్‌ను నిలిపి వేసి, రైల్వే బోర్డు మార్గదర్శకాల ప్రకారం రన్నింగ్ రూమ్ సౌకర్యాలను, 3స్టార్ ప్రమాణాలకు మెరుగుపరచాలన్నారు. ప్రతి టి.ఓ.కు కాల్ బుక్ అందించినప్పుడు భోజన సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాలు అధిక సంఖ్యలో రన్నింగ్ స్టాఫ్ కార్మికులు పాల్గొన్నారు.

## రాబోయే విద్యా సంవత్సరం నుండి విద్యా హక్కు (ఆర్‌టిఇ) చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి..
### భారతీయ చైతన్య యువజన పార్టీ (బిసివై) డిమాండ్



**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

రాబోయే విద్యా సంవత్సరం నుండి విద్యా హక్కు (ఆర్‌టిఇ) చట్టాన్ని కఠినంగా అమలు చేయాలనివీటి రాష్ట్ర పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యులు నమ్మి అప్పలరాజు డిమాండ్ చేశారు.

భారతీయ చైతన్య యువజన పార్టీ (బిసివై) విజాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పొలిటికల్ యాక్షన్ కమిటీ సభ్యులు నమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మీడియాతో మాట్లాడుతూ విద్యా హక్కు (ఆర్‌టిఇ) చట్టాన్ని కఠినంగా అమలు చేసి, ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల రిజర్వేషన్ బహిరంగ ప్రకటన చేయాలని కోరారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థల పూర్తి ఫీజు వివరాలను ప్రదర్శించాలన్నారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, అనధికార విద్యా సంస్థలపై చర్య తీసుకోవాలని కోరారు. అలాగే ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సరైన జీతాలు, ఉద్యోగ భద్రత, ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎంపీడీవో కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

**చీపురుపల్లి, మే 25,**




చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. డిడిఒ కే హేమసుందర్ సారథ్యంలో ఎంపీడీవో ఐ. సురేష్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మండల పరిషత్ కార్యాలయంతో పాటు ప్రాంగణంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డిడిఒ హేమసుందర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో అప్పలనాయుడు, టైపిస్ట్ సురేష్, పంచాయతీ ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాసిక రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీల కులుగా మళ్ళ సురేంద్ర నియామకం



**అనకాపల్లి ప్రతినిధి, మే 25 (మనసు లో మాట ):**

భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర నియమితులయ్యారు. సోమవారం విశాఖ లోని భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు స్వగృహం లో మర్యాద పూర్వకంగా ఆయనను సురేంద్ర కలిసారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఘనం సత్కరించారు.

తదనంతరం మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ పరిస్థితుల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. కాగా ఈనెల 27,28 న జరగబోతున్న మహానాడు ను విజయవంతం చేయలన్నారు. అంతకుముందు మళ్ళ సురేంద్ర ను అభినందించి మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హైదరాబాద్ చెందిన భక్తుడు అమ్మవారి గర్భగుడిలో ఏసీ కి 45 వేలు విరాళం



**వి మాడుగుల మే 5 ( మనసులో మాట)**

అనకాపల్లి జిల్లా ఈ మాడుగుల మండలం ఎమ్మకోడూరు గ్రామదేవత మోదకొండమ్మ తల్లి ఆరాధ్య దైవం కోర్కెలు తీర్చే కలప వల్ల అయినటువంటి అమ్మవారి గర్భగుడిలో ఏసీ నిమిత్తం 45 వేల రూపాయలు సోమవారం హైదరాబాద్ చెందినటువంటి దొడ్డి గణేష్ భార్య శ్రీమతి దొడ్డి రాధ లు విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరావుకి ఇవ్వడం జరిగింది , వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు ఐశ్వర్యం కలగాలని కోరుచున్నాముఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు శ్రీనివాస్ శర్మ , అప్పాన నాయుడు, సేన పతి గణేష్, పడాల లక్ష్మణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి, దగ్గువానిపాలెం, రాడివారి కళ్ళల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న గండి బాబ్జీని అడ్డుకోండి..





- **జిల్లా కలెక్టర్ కు పి జి ఆర్ ఎస్ లో వినతి పత్రం**

**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

పెందుర్తి మండలం, దగ్గువానిపాలెం, రాడివారి కల్లాలు సర్వే నంబర్ 107/11లో గల 8.08 ఎకరాల ప్రభుత్వ భూముల దురాక్రమణను సాగిస్తున్న గండి బాబ్జి చట్ట విరుద్ధ చర్యలను అడ్డుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి ఎం.లక్ష్మి విజ్ఞప్తి చేశారు. అదే భూమిపై ఇళ్ళు కట్టుకొని నివసిస్తున్న అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని కోరుతూ బాధితులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించారు. అనంతరం ఆమె బాధితులతో కలిసి పిజిఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలోని రాడివారి కల్లాలకు చెందిన 107/11 సర్వే నెంబర్ లోని భూమి ప్రభుత్వ భూమిగా ప్రభుత్వ విచారణ ద్వారా గుర్తించారని తెలిపారు. సదరు భూమిపై తమకు హక్కులు ఉన్నట్లుగా గండి బాబ్జి, ఎంవివి బిల్డర్స్, అప్పలనాయుడు తదితరులు గత కొన్ని ఏళ్లుగా వ్యాజ్యాలు నడిపిన, వారికి అనుకూలంగా రిపోర్టు రాలేదన్నారు. అదే సందర్భంలో అనేక దఫాలుగా దురాక్రమించడానికి వారంతా ప్రయత్నించారని ఆమె ఆరోపించారు. ఇవన్నీ మీడియా ద్వారా బహిర్గతం అయ్యాయని గుర్తు చేశారు. అయితే చాలా కాలంగా అక్కడ నివసిస్తున్నట్లు విచారణ ద్వారా ప్రభుత్వ విభాగాలు గుర్తించాయని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఇండ్లు నిర్మించుకొని ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ పథకంలో భాగంగా 30032026న దరఖాస్తు చేసుకున్నారన్నారు. అయితే గండి బాబ్జి ఒత్తిడితో ఏ కారణం చెప్పకుండానే వాటిని అధికారులు రిజెక్ట్ చేశారని తెలిపారు. ఇప్పుడు గండి బాబ్జి తదితరులు, ఈనెల 19 నుండి సర్వే నంబర్ 107/11లో గల ప్రభుత్వ భూమిని దురాక్రమించడానికి ట్రాక్టర్లను, బుల్డోజర్లను ఉపయోగించి పెద్ద ఎత్తున ఆ భూమిని చదును చేసి రేకులతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న కాలనీ ప్రజలను మీ సంగతి కూడా చూస్తామనీ, మీ ఇల్లు ఎలా క్రమబద్ధీకరణ చేస్తారో మీకు ఎలా పట్టాలు వస్తాయో చూస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. పేదల ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించడానికి అది చెరువు భూమిగా నమోదయిందని అధికారులుగా చెబుతూ వస్తున్నారన్నారు. రాడివారి కల్లాల ప్రజలు 3003 2026న ఇచ్చిన ఫిర్యాదు కూడా పెండింగ్ లో ఉందని గుర్తు చేశారు. ఈ తరుణంలో భూ దురాక్రమణకు పాల్పడుతున్న వారిని నిరోధించి, ప్రభుత్వ భూమిగా బోర్డులు పెట్టి, నివాసితులకు క్రమబద్ధీకరణలో భాగంగా పట్టాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్లు కోరినట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఎస్. వెంకటలక్ష్మి, నివాసితులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి..





**విశాఖపట్నం, మనసులోమాట, మే 25:**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, అవినీతి ఎన్ టి ఏ ను రద్దు చేయాలని, మెడికల్ కాలేజీలో అడ్మిషన్స్ కు రాష్ట్రాల స్థాయిలోనే ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని పి జి ఆర్ ఎస్ లో జాయింట్ కలెక్టర్ కి ఒక వినతిపత్రాన్ని అందజేసింది. అనంతరం ఈ సందర్భంగా ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి రాష్ట్ర సలహాదారులు డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో విద్య ఉమ్మడి జాబితాలోని మెడికల్ కాలేజీల నిర్వహణ రాష్ట ప్రభుత్వాల కింద ఉన్న అంశం అని తెలిపారు. కాబట్టి కేంద్ర స్థాయిలో ఒకే ఆల్ ఇండియా పరీక్ష అవసరం లేదని రాష్ట్ర విద్యా శాఖ మంత్రిని కోరుతూ వినతి పత్రంపై ప్రజల సంతకాలు సేకరించి, పి జి ఆర్ ఎస్ లో అందజేశామన్నారు. నీట్ పేపర్ 2024లో లీకైందని, ప్రస్తుతం కూడా లీక్ కావడానికి కోచింగ్ మాఫియా హస్తం ఉందని చెప్పారు. విద్య అధికారాలను కేంద్రం చేతుల్లోకి తీసుకోవడాని దేశమంతటా ఒకే పరీక్ష పద్ధతిని తెచ్చి, అవినీతిని కేంద్రీకృతం చేశారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో పౌర చైతన్య వేదిక విశాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కె. కోలవెన్ను చాంద్, ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. గోవింద రాజులు, రామప్రభు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం : కలెక్టర్





**జలుమూరు/ శ్రీకాకుళం, మే 25 (మనసులో మాట) :**

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ అన్నారు. జలుమూరు మండలం ఏనేటి కొత్తూరు గ్రామంలో రూ.9.27 కోట్ల అంచనా వ్యయంతో 8.95 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్కుకు సోమవారం ఆయన స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తితో కలిసి భూమి పూజ చేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్' సమ్మిట్‌లో భాగంగా జిల్లాలో ప్రతిపాదించిన 4 కొత్త పార్కులకు (టెక్కలి, ఆముదాలవలస, నరసన్నపేట, ఇచ్ఛాపురం) ఇక్కడి నుంచే వర్చువల్‌గా శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాలేరని, నిరంతర కృషి, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. గ్రామీణ యువత, మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఈ పార్కులు అద్భుత సోపానాలుగా నిలుస్తాయన్నారు. జిల్లాలో ఇప్పటికే ఎచ్చెర్లలో ఒక పార్కు అందుబాటులోకి రాగా.. పలాస, పాతపట్నం, శ్రీకాకుళం నియోజకవర్గాల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయని, 3వ విడత కింద నేడు మరో నాలుగు పార్కులకు శ్రీకారం చుట్టామని వివరించారు. ఏనేటి కొత్తూరు పార్కులో కొబ్బరి పీచు, ఆకులు, బొమ్మల తయారీతో పాటు ప్లాస్టిక్ రీసైక్లింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కార్గేటెడ్ బాక్సుల తయారీ వంటి పరిశ్రమలకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమని చెప్పారు. చిన్న పరిశ్రమలతో ప్రయాణం ప్రారంభించిన వారే భవిష్యత్తులో దిగ్గజ పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏనేటి కొత్తూరు ఎంఎస్ఎంఈ పార్కులో 62 ప్లాట్లను అభివృద్ధి చేస్తున్నామని, దీని ద్వారా సుమారు 370 మందికి ప్రత్యక్షంగా, 150 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పార్కు ద్వారా రూ.31 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడులతో 62 ఎంఎస్ఎంఈ యూనిట్లు స్థాపించే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో రూ.789 కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో, 16,311 మందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం ఈ బృహత్తర ప్రణాళికను అమలు చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్తె బగ్గు అర్చన, హార్టికల్చర్ అధికారి ప్రసాద్, ఏపీఐఐసీ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిలగాంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేసిన విప్ బెందాళం అశోక్

**కవిటి/శ్రీకాకుళం, మే 25 (మనసులో మాట):**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ స్పష్టం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్' ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్-2026లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన 38 ఎంఎస్ఎంఈ పార్కుల్లో కవిటి కూడా ఉంది. ఈ మేరకు సోమవారం కవిటి మండలం సిలగాం పంచాయతీ అల్లేరులో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఈ పార్కు శిలాఫలకాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి విప్ అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ.. ఒడిశా సరిహద్దుల్లో ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గం దశాబ్దాలుగా పెట్టుబడులు, పరిశ్రమలు లేక వలసల ప్రాంతంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం





చేశారు. ఈ దుస్థితిని మార్చేందుకే కూటమి ప్రభుత్వం వికేంద్రీకృత పారిశ్రామికీకరణకు శ్రీకారం చుట్టిందని, స్థానిక ఉత్పత్తులను ఆధునీకరించి ఇక్కడి ప్రజలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పల్లెలను అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. ఈ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై త్వరలోనే ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపడతామని వెల్లడించారు. వ్యవసాయానికి దీటుగా గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, మూడో విడత కింద ప్రభుత్వం ఈ 'ప్లగ్ అండ్ ప్లే' పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఆర్డీవో రాచర్ల అప్పలరాజు వివరించారు. కాగా, విజయవాడలో జరిగిన ప్రధాన సమ్మిట్‌లో మెటా, అమెజాన్, జోహో వంటి అంతర్జాతీయ సంస్థలతో ప్రభుత్వం కీలక ఒప్పందాలు కుదుర్చుకోవడంతో పాటు, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్లను సీఎం ప్రారంభించారు. కవిటిలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, కూటమి నాయకులు మణి చంద్ర ప్రకాష్, బాసుదేవ్ ప్రధాన్, రంగా రౌళో, భీమా రౌళో తదితరులు పాల్గొన్నారు.

## ఆడ దూడల పథకం పై విస్తృత ప్రచారం : పశుసంవర్ధక శాఖ డివిజనల్ డి.డి డాక్టర్ రెడ్డి కృష్ణ



**గంట్యాడ, మే 25 ( మనసులో మాట):**

ఆడ దూడల పథకంపై గ్రామాలలో విస్తృత ప్రచారం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సోమవారం గంట్యాడలో పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రెడ్డి కృష్ణ తెలిపారు. గంట్యాడ ప్రాంతీయ పశువైద్యశాల ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ, ఆడ దూడల పథకం వల్ల రైతులకు ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. డివిజన్ పరిధిలో పశుగ్రాసాలకు ఎలాంటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పశుగ్రాస విత్తనాల ద్వారా, ఉపాధి హామీ పథకం ద్వారా రైతుల చేత పశుగ్రాసాలు వేయించి పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రెడ్డి కృష్ణ తెలిపారు. ప్రస్తుత వేసవిలో పాడి రైతులకు ఎలాంటి కొరత లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. డివిజన్ పరిధిలోని పాడి రైతుల ముంగిటకే పశు వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించినట్లు పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిడి డాక్టర్ రెడ్డి కృష్ణ పేర్కొన్నారు.

## అర్హులైన గంగపుత్రులకు వేట నిషేధ భృతిని అందజేయాలి



**నక్కపల్లి, మే 25 (మనసులో మాట) :**

అర్హులైన మత్స్యకారులకు తక్షణమే వేట నిషేధ భృతిని అందజేయాలని రాజయ్యపేట గ్రామానికి చెందిన గంగపుత్రులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రం అనకాపల్లిలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో తమకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించాలని కోరుతూ మత్స్యకారులు జిల్లా కలెక్టర్ నకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వేట నిషేధ సమయంలో మత్స్యకారులు మనుగడ సాగించేందుకు మత్స్యకార భరోసా కింద ఒక్కొక్క కుటుంబానికి 20వేల రూపాయలు వంతున ఆర్థిక సహాయం అందజేసింది. కానీ రాజయ్యపేట గ్రామానికి చెందిన అర్హులైన వందమంది మత్స్యకారులకు వేట నిషేధభృతి అంద లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. సముద్రంలో వేటాడితే గాని పూట గడవని గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో ప్రభుత్వం అందించే మత్స్యకార భరోసా పైనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందక తమ పిల్లలతో పూట గడవక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో విచారణ జరిపి అర్హులైన మత్స్యకారులు అందరికీ వేట నిషేధం ప్రతి అందజేయాలని మత్స్యకార నాయకులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామానికి చెందిన మైలపల్లి మహేష్ బాబు, గోసల సోమేశ్వరరావు, కాళ్ల దేవుడు, బొందలపు అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## దేశ అభివృద్ధికి ప్రధానమంత్రి కృషి



**చీడికాడ, మే 25, (మనసులో మాట)**

దేశ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశేషంగా కృషి చేస్తున్నారని జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఎర్రా వెంకటరావు అన్నారు ఆయన సోమవారం చీడికాడలో మాట్లాడుతూ దేశంలో మూడోసారి ఎన్డీఏ కూటమిలో ప్రధానమంత్రి అయిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందన్నారు ఈరోజు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘనత వల్ల ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మంచి పేరు ప్రక్యాతలు వస్తున్నాయన్నారు దేశంలో చాలా రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు జూలై 1 నుండి దేశంలో జిరాంజి ఉపాధి పనులు ప్రారంభమవుతాయి అన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం గెజిటెడ్ విడుదల చేయడం జరిగిందన్నారు ఈ పథకానికి తాను జిల్లా కో కన్వీనర్ గా కేంద్ర ప్రభుత్వం నియమించిందని వెంకట్రావు తెలిపారు

## జనగణన సర్వేను సకాలంలో పూర్తి చేయాలి
### : జనగణన సూపర్వైజర్ శ్యాం కుమార్



**గంట్యాడ, మే 25 (మనసులో మాట):**

జనగణన 2027 ఇండ్ల జాబితా సర్వేను సకాలంలో పూర్తి చేయాలని, సోమవారం గంట్యాడ మండలం పెంట శ్రీరాంపురం గ్రామంలో ఎన్యుమరేటర్లకు జనగణన సూపర్వైజర్ గంట్యాడ మండల వ్యవసాయ అధికారి బి శ్యాం కుమార్ సూచించారు. పెంట శ్రీరాంపురం గ్రామ సచివాలయంలో జనగణన ఎన్యుమరేటర్ ల తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జనగణన ఇండ్ల జాబితా సర్వే ప్రగతిపై సమీక్షించారు. గ్రామంలోని ప్రతి ఇల్లు జన గణన సర్వే జాబితాలోకి రావాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని జనగణన సూపర్వైజర్ శ్యాం కుమార్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు ఆయన పలు సూచనలు ఇచ్చారు.

# కృత్రిమ మేధస్సు పెంపుతోనే భవిష్యత్తు
## జిల్లా కలెక్టర్ నిశాంతి





**డుంబ్రిగుడ, మే 25 మనసులో మాట: -**

గిరిజన విద్యార్థుల్లో కృత్రిమ మేధస్సు పెంపొందిస్తే భవిష్యత్తులో ఎదగడానికి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ నిశాంతి అన్నారు. ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో సందర్శించిన సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజిన్సీ, అవగాహన, నైపుణ్య కల్పనపై తరగతులను ఆమె ప్రారంభించారు. సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల దూరదృష్టిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో మొదటిసారిగా ఈ పాఠశాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. రాబోవు రోజుల్లో కృత్రిమ మేధస్సుతోనే ముడిపడి ఉందన్నారు. విద్యార్థులు స్కిల్స్ను అభ్యసించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత చదువులతోపాటు ఇలాంటి తరగతులు ప్రత్యేకంగా అవసరమన్నారు. గిరిజన తల్లిదండ్రులు ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయానికి తమ పిల్లలను పంపించి అవకాశాన్ని వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి
## “జాయింట్ కలెక్టర్ సమీక్ష




**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 25:**

పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన గ్రామపంచాయతీల పరిపాలన, గ్రామాభివృద్ధి మరియు టవర్డ్స్ ప్రాస్పెరిటీ & వెల్ బీయింగ్ కార్యక్రమాల అమలుపై జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి డీపీఓ, పీడీ డీడబ్ల్యూఎంఏ మరియు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించే కీలక వ్యవస్థలని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రామాల సమగ్రాభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల మరియు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలో నిర్వహించాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన జాయింట్ కలెక్టర్, ప్రజల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, పచ్చదనం పెంపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు.

గ్రామపంచాయతీల పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుత సేవలు అందించడంతో పాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డీపీఓ, పీడీ డీడబ్ల్యూఎంఏ, సంబంధిత అధికారులు, పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహానాడును విజయవంతం చేయండి

## టీడీపీ యువనాయకులు కర్రి సాయికృష్ణ




**మునగపాక, మే 25, మనసులో మాట**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న టీడీపీ మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ యువనాయకులు కర్రి సాయికృష్ణ పిలుపునిచ్చారు. ఈ నెల 27, 28 తేదీలలో నెల్లూరులో జరగాల్సిన మహానాడు కార్యక్రమం రద్దు అయిన నేపథ్యంలో, పార్టీ అధిష్ఠానం రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ విధానంలో ఆయా క్లస్టర్లలో మహానాడు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మునగపాక పరిధిలోని క్లస్టర్-6 మహానాడు కార్యక్రమాన్ని మునగపాకలో నిర్వహించనున్నట్లు క్లస్టర్-6 ఇన్‌చార్జి కండ్రేగుల శంకర్ తెలిపారు. అలాగే క్లస్టర్-7 మహానాడు కార్యక్రమాన్ని వెంకటాపురంలోని రిసార్ట్‌లో నిర్వహించనున్నట్లు క్లస్టర్-7 ఇన్‌చార్జి దొడ్డి రమేష్ వెల్లడించారు.

మహానాడు నిర్వహణకు సంబంధించి వేదిక, అలంకరణ, భోజన వసతి, ఇతర ఏర్పాట్లను సోమవారం ఉదయం టీడీపీ యువనాయకులు కర్రి సాయికృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరసెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అడారి మంజు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 27, 28 తేదీలలో జరగనున్న మహానాడుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మునగపాక మండల పరిధిలో రెండు క్లస్టర్లలో మహానాడు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉల్లింగల గోవింద్, దొడ్డి బుజ్జి, కండ్రేగుల గణేష్, మళ్ల నర్సింహారావు, దాడి శ్రీను, దాడి గంగాజీ, సూరిశెట్టి రాము, ఎదురి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక



**మునగపాక, మే 25, మనసులో మాట**

. అనకాపల్లి జిల్లా,మునగపాక లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా 9 వ మహాసభలు జయప్రదం ముగిసాయి.

ఈ సందర్భంగా ఇరవై ఎనిమిది మంది తో నూతన జిల్లా కమిటీ, ఎనిమిది మంది తో నూతన ఆఫీసు బేరర్స్ ను , సంఘం జిల్లా అధ్యక్షులు గా కర్రి అప్పారావు ను, జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎం.అప్పలరాజు ను, కోశాధికారి గా గండి నాయన బాబు ను మహాసభలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ మహాసభలు లో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది వెంటనే జిల్లా లో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని, రైతుల వ్యవసాయ మోటార్లు కు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని, పోలవరం ఎడమ కాలువ, సుజల స్రవంతి ప్రాజెక్ట్ లు వెంటనే నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని తీర్మానాలు ద్వారా కోరారు. భవిష్యత్తులో జిల్లా లో రైతాంగం సమస్యలు పరిష్కారానికి నూతనంగా ఎన్నికైన కమిటీ పని చేస్తుందని తెలిపారు.

# గురువుకు శిష్యుల జరిపే ఘన సత్కారం

- **గురువును పల్లకిపై ఊరేగించే అరుదైన గౌరవం!**



**నెల్లిమర్ల, మే 25, మనసులో మాట న్యూస్:**

కలియుగంలో గురువు పై శిష్యులు చూపే అరుదైన వాత్సల్యం.విద్యాబోధనలో తనదైన ముద్ర వేస్తూ, వందలాది మంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు సింగపురపు రామకృష్ణ మాస్టారుకు ఆయన శిష్యులు అరుదైన గౌరవం అందించారు. నెల్లిమర్లలో ఆదివారం జరిగిన సత్కార కార్యక్రమంలో, తమ గురువు పట్ల ఉన్న భక్తిని చాటుకుంటూ శిష్యులు ఆయనను పూలపల్లకిలో ఊరేగించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ... రామకృష్ణ మాస్టారు విద్యారంగానికి ఒక మణిపూస అని కొనియాడారు. భౌతిక, రసాయన శాస్త్రాల్లో ఆయన బోధనా పటిమ, నిరుపేద విద్యార్థులకు ఉచిత శిక్షణనిచ్చి దశాబ్ద కాలంలో సుమారు 150 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చేలా చేసిన ఆయన కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడిన శిష్యులందరూ కలిసి, తమ గురువు పట్ల కృతజ్ఞతగా ఆయనను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిపై ఉంచి నెల్లిమర్ల మెయిన్ రోడ్డులో ఘనంగా ఊరేగించారు. అనంతరం వేదికపై మాస్టారు దంపతులను బంగారు ఉంగరం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు పోలుబోతు రామారావు, మాత చంద్రశేఖర్, చిప్పాడ రమేష్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద హనుమంతరావు, పలువురు ప్రధానోపాధ్యాయులు, 200 మందికి పైగా ఉపాధ్యాయులు, శిష్యులు పాల్గొన్నారు.

# 79 వ వార్డు అగనంపూడి జీవీఎంసీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**గాజువాక (మనసులోమాట )మే 25**

79 వ వార్డు అగనంపూడి జాబిల్లి హిల్స్ ఫౌండేషన్ ఆఫ్ ఏ వన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జీవీఎంసీ నేతృత్వంలో సమ్మర్ క్యాంపును ఏ డీ సి చైర్మన్ బలి రెడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవడం ద్వారా శరీర దృఢత్వం మానసిక ఉల్లాసం పెరుగుతాయని అన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో ఈ అకాడమిలో కిక్ బాక్సింగ్ పై శిక్షణ ఇస్తారని అన్నారు.

అకాడమీ కోచ్ కొమ్మోజి అశోక్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను 25 నుండి జూన్ 6 తారీకు వరకు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు శిక్షణ కొనసాగుతుంది. శిక్షణకు వచ్చే విద్యార్థులకు ప్రతిరోజు గుడ్డు బిస్కెట్లు చెక్కి తో పాటు మంచినీరు అందజేస్తామని తెలిపారు ప్రతి ఒక్కరికి టీ షర్టు ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థులకు ధ్రువ పత్రము ఇవ్వబడును అని అన్నారు కావున ఆసక్తి ఉన్న విద్యార్థులు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు.

జీవీఎంసీ సమ్మర్ క్యాంప్ 79 వ వార్డు ప్రశాంతినగర్ స్వర్ణ వార్డు అడ్మిన్ సెక్రెటరీ జి దిలీప్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 79 వ వార్డు టిడిపి అధ్యక్షులు కరణం జగదీష్ బిజెపి ఇన్చార్జ్ కోసూరి తాతారావు 79 వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి విజయ్, 79 వ వార్డు తెలుగు మహిళా అధ్యక్షురాలు గల్లా హారిత స్వర్ణ వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ కే ఎన్ సుజాత, మాధవరావు, రమాదేవి, యోగ ఇన్‌స్ట్రక్టర్ అనుష్క,తేటకాలి మరియు శిక్షణ పొందు తున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించాలి

- **సిపిఐ వినూత్న నిరసన**



**నెల్లిమర్ల, మే 25, మనసులో మాట న్యూస్;**

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని కొండగుంపాంలో సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ నిరసన తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇరాన్ అమెరికా యుద్ధాన్ని బూచిగా చూపించి ఇంధన ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం పది రోజుల్లో నాలుగు సార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ ఇంజిన్ సర్కారీ ఏలుబడి లోనే డీజిల్, పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి సూరి యద్ద పైడినాయుడు, లెంక సత్యం, మీసాల సత్యం పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి, మే 25:**



పీజీఆర్ఎస్ అర్జీలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ మందిరంలో ప్రజా గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలతతో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యుత్, తాగునీరు తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీలను కేవలం సమస్యలను పరిష్కరించడమే ముఖ్యం కాదని, ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకూడదని, గడువు ముగియక ముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖల్లో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ అమలు పనితీరును శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఈఆఫీస్ తప్పనిసరిగా అమలు చేయాలని, సిబ్బంది అందరికి లాగిన్ ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వాట్సాప్ గవర్నన్స్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఫిర్యాదులను తిరస్కరించాల్సి వస్తే, దానికి సరైన కారణాలను తెలియజేస్తూ ఫిర్యాదుదారునికి లిఖితపూర్వక సమాచారం ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పెండింగ్ అర్జీలు అధికంగా ఉన్న శాఖల అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేస్తూ, సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

పీజీఆర్ఎస్ కు 78 వినతులు

రెవిన్యూ క్లినిక్ : 23 పిజిఆర్ఎస్ : 55

**దరఖాస్తు వివరాలు**

జియ్యమ్మవలస మండలం పిటి మండ గ్రామంలో 1వ, 2వ తరగతి విద్యార్థులు 35 మంది ఉన్నారని, వారికోసం జిపిఎస్ (టి డబ్ల్యు) స్కూల్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను నియమించాలని ఎ. చలపతిరావు, గ్రామస్తులు అర్జీ సమర్పించారు మక్కువ మండలం కాశీపట్నం గ్రామంలో పశు వైద్యశాలకు పశువైద్యుడిని నియమించాలని కాశీపట్నం గ్రామస్తులు, సిహెచ్. అప్పల అజయ్ కుమార్ దరఖాస్తు అందజేశారు కురుపాం మండలం ఆగంగూడా గ్రామానికి సి సి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ బి. సుక్కు, ఇతరులు వినతి పత్రం సమర్పించారు సీతంపేట మండల పరిధిలో మరమత్తులు గురైన బోర్డు (క్రాష్ ప్రోగ్రాం) బాగు చేయుటకు నియమించి కేర్తకర్స్ బత్యములు, వినియోగించిన వాహనం అద్దె ఇప్పించాలని కె. శంకర రావు కోరారు గుమ్మ లక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట గ్రామానికి చెందిన ఎం.ప్రసాద్ గృహ నిర్మాణం పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు జియ్యమ్మవలస మండలం పిటి మండ గ్రామానికి చెందిన ఎ.చలపతిరావు రెండు సంవత్సరాల క్రితం హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణం సంబంధించిన రూ.3 లక్షలు బిల్లును మంజూరు చేయవలసిందిగా కోరారు

**రెవెన్యూ దరఖాస్తు**

సీతానగరం మండలం అంటిపేట గ్రామానికి తనియారిగా 2025 నవంబరు 1వ తేదిన విధులకు హాజరయ్యాలని నేటి వరకు జీతం మంజూరు చేయలేదని జీతం ఇప్పించాలని కె. రమేష్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్ డి ఓ కార్యాలయంలో గ్రీవెన్స్ కు 6 అర్జీలు నమోదు

- యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి
- ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

**పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 25:**



పార్వతీపురం నియోజకవర్గం, నర్సిపురం గ్రామంలో ఏర్పాటు కానున్న ఎం ఎస్ ఎం ఇ పార్కుకు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్థానిక శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర తో కలిసి సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు కానున్న ఈ పార్క్‌లో పరిశ్రమలు స్థాపించబడనున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల పరిసర ప్రాంతాలలోని వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. చదువుకుని నిరుద్యోగిగా ఉన్న యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి, పరిశ్రమల స్థాపన వైపు కూడా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే వారికి ప్రభుత్వం తరపున అవసరమైన సబ్సిడీలు, రుణాలు అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మన ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రజలందరూ సహకరించాలని కోరుతూ, కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ్యులు బోనెల విజయచంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 35 ఎం ఎస్ ఎం ఇ పార్కులకు శంకుస్థాపనలు, 17 పార్కులకు ప్రారంభోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో నర్సిపురంలో కూడా ఈ పార్క్ ఏర్పాటవుతుండటం స్థానిక యువతకు ఎంతో ఉపయోగకరమన్నారు. దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పడనున్న ఈ ఎం ఎస్ ఎం ఇ పార్క్ ద్వారా రాబోయే రోజుల్లో అధిక సంఖ్యలో చిన్న తరహా పరిశ్రమలు స్థాపించబడే అవకాశం ఉందన్నారు. దీనివల్ల మూడు వేలకుపైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. చదువుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సొంతంగా వ్యాపారాలు లేదా పరిశ్రమలు ప్రారంభించాలనుకునే వారికి ప్రభుత్వం తరపున సబ్సిడీలు, రుణాలు అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విజయనగరంలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రతి ఒక్కరూ సందర్శించాలని సూచించారు. అక్కడ వ్యాపార రంగానికి సంబంధించిన పూర్తి అవగాహన, పరిశ్రమల స్థాపనకు అవసరమైన నైపుణ్యాలు ఉచితంగా నేర్పిస్తారని వివరించారు. "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో యువతకు ఏ టు జెడ్ మార్గదర్శకత్వం లభిస్తుందని, అక్కడి నుంచి కొత్త ఆలోచనలతో వచ్చి మన ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి" అని అన్నారు. త్వరలోనే పార్క్ నిర్మాణ పనులు పూర్తి చేసి అర్హులైన అభ్యర్థులకు స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. నర్సిపురం ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ

## గ్రామస్తులు శ్రమదానంతో రోడ్డు నిర్మాణం



- రిగ్ బోరు తవ్వించేందుకు చమటోడ్చిన ఆదివాసి గిరిజనం

**అనంతగిరి మే (మనసులో మాట):**

రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వాలు ముందుకు రాకపోవడంతో తమ గ్రామానికి తామే శ్రమదానం ద్వారా గిరిజనులు పనులు చేపట్టారు. అల్లూరి జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ పరిధి మరలోవ గ్రామం కొండదొరతెగకు చెందిన 12 కుటుంబలు ఆదివాసి గిరిజనులుంటున్నారు. మంచి నీరు కావాలంటే వీరంతా కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సిందే. తమ గ్రామానికి తాగు నీటి సౌకర్యం కల్పించాలంటూ పలుమార్లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయితే ఆ గ్రామానికి రిగ్ బోర్ తవ్వే వాహనం వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేదు. దీంతో ప్రభుత్వం తరపున పనులయ్యే పరిస్థితి కనిపించ లేదు. ఈ క్రమంలో గ్రామస్తులంతా సమావేశమై తమకు తామే శ్రమదానం ద్వారా రోడ్డు నిర్మించుకుందామంటూ తీర్మాన్నించు కొన్నారు అప్పుడే బోరు తీసేందుకు వాహనం వచ్చి మంచి నీరు అందుతుందని మాట్లాడుకున్నారు. దీంతో గ్రామ గిరిజనులంతా గుణపాలు పారా పట్టుకుని, ఆడుతుపాడుతు పని చేశారు. మెయిన్ రోడ్ నుంచి గ్రామానికి వెళ్లాలంటే కిలోమీటర్ మేర ఎత్తైన కొండ అడ్డం వస్తోంది. దీంతో అక్కడి బండరాళ్లు సైతం తొలగించాల్సి వచ్చింది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తమ గ్రామానికి కనీసం ఉపాధి హామీ పథకం ద్వారా అయినా రోడ్డును నిర్మించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. తక్షణమే నిధులు మంజూరు చేయాలని, పాఠశాలకు తమ పిల్లలంతా గాదిలోవ గ్రామానికి తుప్పలు పొదల నడుమ నడుచుకుంటూ వెళ్తున్నారని గ్రామానికి చెందిన కంచూరి గంగులు, కంచూరి మహేష్, కంచూరి గంగమ్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు అడవి తల్లి' బాట పేరిట ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంలో భాగంగా పాడేరు ఐటీడీఏ పీవో రోడ్డు మంజూరీ కోసం తమ గ్రామాన్ని సందర్శించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, గిరిజన సంఘం నాయకులు గలబర్ల ఎర్రయ్య తదితరులు సోమవారం డిమాండ్ చేశారు.

# రహదారి సమస్య పరిష్కారం

- చొరవ చూపిన డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు.

**కొయ్యూరు మే 25 (మనసులో మాట):**



అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ పరిధిలోని అంతర్గత రహదారి సమస్య ఎట్టకేలకు సుఖాంతమైంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో ముడిపడి ఉన్న ఈ రోడ్డు సమస్యపై డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రోలుగుంట,డౌనూరు పరిధిలోని ఈ స్థానిక గ్రామ సమస్యను పరిష్కరించేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగారు.

**క్షేత్రస్థాయి పరిశీలన – అక్కడికక్కడే పరిష్కారం:**

సమస్య తీవ్రత దృష్ట్యా ఎంపీటీసీ బిడిజన అప్పారావు మూలపేట పంచాయతీ పరిధిలోని సదరు అంతర్గత రహదారిని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా రహదారి ఇబ్బందులపై స్థానిక గ్రామస్తులు, ఇరువైపులా ఉన్న రైతులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి ఎదురవుతున్న అభ్యంతరాలను అందరితో చర్చించి, పరస్పర అంగీకారంతో అక్కడికక్కడే పరిష్కారం చేశారు. సమస్య సద్దుమణగడంతో అంతర్గత రహదారి పనులకు మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు, రైతులు సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు ఎంపీటీసీ బిడిజన అప్పారావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్షేత్రస్థాయి పర్యటన, సమస్య పరిష్కార కార్యక్రమంలో మూలపేట వీఆర్వీ సింహాచలం, అప్పాజీ, సూకరాజు, శ్రీనివాసు, స్థానిక గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణాపై కఠిన చర్యలు



- - హుకుంపేట సీఐ ఎస్. విజయకుమార్
- -శాంతి భద్రతలకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలి.

**హుకుంపేట మే 25 మనసులో మాట:**

బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ పశువుల రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు హుకుంపేట సీఐ ఎస్. విజయకుమార్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైకోర్టు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జంతు సంరక్షణ చట్టాలు, జంతువులపై క్రూరత్వం నివారణ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేస్తామని చెప్పారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు మండలంలోని చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రవాణా సమయంలో వాహనదారులు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని సూచించారు. చట్టవిరుద్ధంగా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అక్రమ పశువుల రవాణా గమనించినట్లయితే వెంటనే హుకుంపేట సీఐ విజయకుమార్‌ను **9281442989** నంబర్‌లో సంప్రదించి సమాచారం అందించాలని కోరారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# విశాఖలో గ్రేహౌండ్స్ దళాన్ని సందర్శించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత






- – లెఫ్ట్ వింగ్ తీవ్రవాద వ్యతిరేక చర్యలు, శిక్షణా సదుపాయాలపై సమీక్ష

**విశాఖ సిటీ..మే25( మనసులో మాట):**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం గ్రేహౌండ్స్ దళాన్ని సందర్శించి, ఆ సంస్థ యొక్క కార్యాచరణ సంసిద్ధతను, కొనసాగుతున్న వామపక్ష తీవ్రవాద వ్యతిరేక ప్రయత్నాలను సమీక్షించారు. మావోయిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా జాతీయ వ్యూహం మరియు సమన్వయ ప్రయత్నాలను సమీక్షించేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ ఇటీవల వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలన్నింటితో సమావేశమైన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాముఖ్యత చేకూరింది.

**సమీక్షలో రాష్ట్ర హోం మంత్రి అనిత చేసిన ముఖ్య ప్రస్తావనలు**

ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు ఉన్నప్పటికీ, భద్రతా దళాలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, గరిష్ఠ కార్యాచరణ నిఘాను కొనసాగించాలని మంత్రి నొక్కి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు గ్రూపులు ఆకస్మిక దాడులు చేయడంలో పేరుగాంచాయని పేర్కొంటూ, ఏ స్థాయిలోనూ నిర్లక్ష్యానికి తావులేదని ఉద్ఘాటించారు. గ్రేహౌండ్స్ దళం పాటిస్తున్న ఉన్నత ప్రమాణాల శిక్షణ, కార్యాచరణ సంసిద్ధత, క్రమశిక్షణ, వృత్తి నైపుణ్యాన్ని మంత్రి ప్రశంసించారు. కమాండోల కోసం ప్రపంచ స్థాయి శిక్షణా మౌలిక సదుపాయాలను నిరంతరం అభివృద్ధి చేస్తున్నందుకు సంస్థను కొనియాడారు.

**కొత్తగా అభివృద్ధి చేసిన మౌలిక సదు-పాయాలు**

హోం మంత్రి అనిత గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన కింది సౌకర్యాలను ప్రత్యేకంగా ప్రశంసించారు.కమాండోల పోరాట సామర్థ్యం, ఓర్పు పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఇండోర్ మరియు అవుట్‌డోర్ శక్తి, కండిషనింగ్ సౌకర్యాలు,సింథటిక్ అథ్లెటిక్ ఎండ్యూరెన్స్ ట్రాక్,ఆధునిక ఫైరింగ్ రేంజ్‌లు,ప్రత్యేకమైన మెరైన్ నిఘా,పోరాట శిక్షణా సౌకర్యాలు ఇతర అధునాతన కార్యాచరణ శిక్షణా మౌలిక సదుపాయాలు తెలుసుకున్నారు. మంత్రి అనిత గ్రేహౌండ్స్ అధికారులు, కమాండోలతో సంభాషించి, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అత్యంత కఠినమైన, సవాలుతో కూడిన పరిస్థితుల్లో వారు చూపిన ధైర్యం, అంకితభావం మరియు నిబద్ధతను ప్రశంసించారు. ఈ పర్యటన సందర్భంగా, తమ అద్భుతమైన ప్రదర్శన, ఆదర్శప్రాయమైన వృత్తి నైపుణ్యంతో ఆంధ్రప్రదేశ్‌కు కీర్తిని తెచ్చిన ఇటీవలి అఖిల భారత కమాండో పోటీల విజేతలను హోం మంత్రి అనిత ప్రత్యేకంగా కలిసి అభినందించారు. వారి అసాధారణ పోరాట నైపుణ్యాలు, ఓర్పు, శ్రేష్ఠత పట్ల నిబద్ధత జాతీయ స్థాయిలో గ్రేహౌండ్స్ దళం కీర్తిని మరింత పెంచాయని పేర్కొన్నారు. గ్రేహౌండ్స్ దళానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న నిరంతర మద్దతు, అలాగే వారు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు గ్రేహౌండ్స్ అధికారులు మరియు కమాండోలు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ శాఖ సిబ్బంది సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్ కితాబు

- విద్యుత్పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించిన రణస్థలం విద్యుత్ శాఖ

**ఎచ్చెర్ల మే 25, (మనసులో మాట):**



మొన్న శుక్రవారం రాత్రి సంభవించిన తీవ్ర గాలివాన, ఈదురు గాలుల బీభత్సం కారణంగా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, విద్యుత్ లైన్లు తెగిపోవడం వల్ల గత రెండు రోజులుగా తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
ఈ పరిస్థితిని గమనించి, నా విన్నపాన్ని మన్నించి విద్యుత్ శాఖ అధికారులైన ఎస్ ఈ. కృష్ణమూర్తి , ఈ ఈ యోగేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు మండలాల ఏ ఈ లు,లైన్‌మెన్లు మరియు వారి సిబ్బంది గత మూడు రోజులుగా పగలు-రాత్రి తేడా లేకుండా నిరంతరం శ్రమించి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించారన్నారు.వినియోగదారులందరికీ తిరిగి విద్యుత్ సరఫరా అందించేందుకు అంకితభావంతో పనిచేసిన ఏపీ ఈపీడీసీఎల్ బృంద సభ్యులందరికీ ఎచ్చెర్ల నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలియజేశారు. మీ సేవాభావం, సమయస్ఫూర్తి, అంకిత నిబద్ధత నిజంగా అభినందనీయం. ఇలాంటి సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ విద్యుత్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "వికసిత భారత్ - 2047" సంకల్ప సాధనలోను, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "విజన్ - 2047" లక్ష్యాల సాధనలోను విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే ఎన్ఈఆర్ కోరారు..

# ఆత్మహత్యాయత్నం నుంచి ప్రేమికులను రక్షించిన శక్తి టీమ్ సిబ్బంది



- **శక్తి టీమ్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కే.వీ. మహేశ్వర రెడ్డి**

**పాలకొండ, మే25,మనసులో మాట:**

పాలకొండ మండలానికి చెందిన పి.లావణ్య, బి.గణేష్ గత నాలుగు నెలలుగా పరస్పరం ప్రేమించుకుంటున్నారు. కుటుంబ సభ్యులు వారి వివాహానికి అంగీకరించకపోవడంతో ఈ నెల 19వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయారు. అనంతరం వారి వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో పాటు భవిష్యత్తుపై ఆందోళనకు గురై తీవ్ర మనస్తాపంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఆమదాలవలస బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న రైల్వే పట్టాల వద్ద ఆత్మహత్యకు యత్నిస్తున్న సమయంలో విధుల్లో ఉన్న శక్తి టీమ్-2 ఇన్‌చార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ తమ్మినేని అమ్మాజీ, ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ ధనలక్ష్మి వారిని గమనించి వెంటనే అప్రమత్తమై రక్షించారు.వారిద్దరిని ప్రశ్నించి పూర్తి వివరాలు సేకరించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం. ఆమదాలవలస పోలీసులకు, పాలకొండ ఎస్ఐకు సమాచారం అందించారు. అనంతరం యువజంటను పాలకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించిడం జరిగింది.

**జిల్లా ఎస్పీ అభినందన**

సమయస్ఫూర్తితో స్పందించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన శక్తి టీమ్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారు. యువతకు నిత్య జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా క్షణకావేశంలో ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలకు పాల్పడకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలన్నారు.

# పారిశుద్ధ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి జరిమాన



**మల్కాపురం: మే :25 (మనసులో మాట):**

జీవీఎంసీ 58వ వార్డులో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి పారిశుద్ధ నిబంధనలు ఉల్లంఘించడంపై సంబంధిత అధికారులు అపరాధ రుసుం విధించారు. దీనికి సంబంధించిన వివరాలు వార్డు పరిధి ఉప్పరకాలనీలో ఆదివారం సాయంత్రం రజస్వల వేడుక జరిగింది. ఈ వేడుకలో మిగిలిన ఆహార పదార్థాలతో పాటు వ్యర్థాలను అధిక మొత్తంలో అదేరోజు రాత్రి గుట్టుచప్పుడు కాకుండా సమీపంలో గల డస్ట్ బిన్ వద్ద పడి వేసారు. సోమవారం విధి నిర్వహణలో భాగంగా వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ డి రవికుమార్ ఆ ప్రాంతంలో పర్యటించగా ఆ రహదారిపైన వ్యర్థాలు దుర్వాసన వెదజల్లుతుండడం గమనించారు. వెంటనే ఆ వ్యర్థాలు ఎవరు వేసారో సిబ్బందితో విచారణ జరిపి వ్యర్థాలు వేసిన వారిని గుర్తించి 2 వేల రూపాయిల అపరాద రుసుమును విధించారు. ఈ సందర్భంగా ఇనిస్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ శుభకార్యాలు నిర్వహిస్తున్న వారంతా వచ్చే వ్యర్థాలను తమ సొంత వాహనంలో నగరంలో గల డంపింగ్ యార్డుకు తరలించాలే తప్పా రహదారులపైన, గెడ్డల్లోనూ వేయరాదని అలా వేసిన యెడల భారీ అపరాద రుసుమును విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పారిశుద్య కార్యదర్శులు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో అత్యవసర సంస్కరణలు చేపట్టాలి

- **విద్యా వ్యవస్థలో అత్యవసర సంస్కరణలు చేపట్టాలి**
- **-- సి.ఆర్.సి.జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే**

**విశాఖ సిటీ..మే 25(మనసులో మాట):**




విద్యా వ్యవస్థలో అత్యవసర సంస్కరణలు చేపట్టాలని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పై పెరుగుతున్న విద్యా ఒత్తిడి పై ఆందోళన వ్యక్తం చేశారు.విద్యా రంగంలో పెరుగుతున్న వ్యాపారీకరణ, చిన్నారులపై సమగ్ర కోచింగ్ విధానాల ద్వారా పెరుగుతున్న మానసిక ఒత్తిడిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది పిల్లలలో జ్ఞానం, సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించాల్సినదే కానీ, చిన్న వయసులోనే వారిని అనారోగ్యకరమైన పోటీ వ్యవస్థలోకి నెట్టకూడదని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ఆధారపడి ఉందని పేర్కొంటూ, విద్యా సంస్థల్లో బాలల రక్షణ, విద్యా చట్టాల అమలును ప్రభుత్వం కఠినంగా పర్యవేక్షించాలని కోరారు. కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు కోచింగ్, ఫలితాల ఆధారిత విద్య పేరిట తల్లిదండ్రులపై ఆర్థిక భారం, ఒత్తిడిని పెంచుతున్నాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం, విద్యా హక్కు చట్టం, జాతీయ విద్యా విధానం 2020 ఆత్మను పునరుద్ధరించాలని విద్యాశాఖ అధికారులను కోరారు. విద్యా వ్యవస్థలో చట్టబద్ధమైన సంస్కరణలు చేపట్టాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సంబంధిత విద్యా అధికారులకు సమగ్ర నివేదికను ఇప్పటికే సమర్పించినట్లు తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఐఐటీ జెఇఇ,నీట్ సమగ్ర కోచింగ్ నిషేధించాలని, ఆర్.టి.ఇ.చట్టం, బాలల రక్షణ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని,అధిక విద్యా భారం, కోచింగ్ ఒత్తిడిని నియంత్రించాలని, బలవంతపు స్టడీ మెటీరియల్ కొనుగోలు, విద్యా వ్యాపారీకరణను నిషేధించాలని,ఉల్లంఘనలపై కఠిన పర్యవేక్షణ, అమలు వ్యవస్థ ఏర్పాటు చేయాలని వికాస్ పాండే డిమాండ్ చేశారు. సి.ఆర్.సి.జాతీయ ఉపాధ్యక్షులు పి.వి.జి.విశ్వనాథ్ మాట్లాడుతూ పిల్లలకు అనుకూలమైన, ఒత్తిడి లేని, చట్టబద్ధమైన విద్య అవసరమని, విద్య హక్కు చట్టం, జాతీయ విద్యా విధానం 2020,సి.బి.ఎస్.ఇ నిబంధనలు ,ఎన్. సి.పి.సి.ఆర్. మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు.సి.ఆర్.సి. విశాఖ జిల్లా అధ్యక్షులు ఏ. శరత్ చంద్ర మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు చేస్తున్న అధిక కోచింగ్ విధానాల వల్ల విద్యార్థులు తీవ్రమైన విద్యా, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్న వయసులోనే పోటీ పరీక్షల ఒత్తిడిని పిల్లలపై మోపకూడదని, విద్యార్థుల హక్కులు, మానసిక ఆరోగ్యం, గౌరవాన్ని పరిరక్షించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో సి.ఆర్.సి.జాతీయ ప్రతినిధి అవినాష్ బెంజిమెన్,రాష్ట్ర కార్యదర్శి కె. సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజు జోషువ తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం ధర్మకర్తల మండలి సభ్యునిగా దక్షిణామూర్తి

- **అనకాపల్లి బిజెపి శ్రేణుల హర్షం...**

**అనకాపల్లి రూరల్, మే 25 (మనసులో మాట):**



భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు వేదుల దక్షిణామూర్తి (బాబి) రాష్ట్రంలో పేరొందిన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి ధర్మకర్తల మండలికి ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులు కావడంతో అనకాపల్లి బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. వేదుల దక్షిణామూర్తి సీనియర్ బిజెపి నాయకులు,వీరు బిజెపి పార్టీ యువజన విభాగమైన భారతీయ జనతా యువ మోర్చాలో ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అనేక బాధ్యతలలో పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషిచేసారు. వీరి తండ్రి వేదుల సుబ్బారావు బిజెపి అగ్ర నేత పి వి చలపతిరావుతో కలసి పార్టీ అభివృద్ధికి కృషిచేసి, చలపతిరావు శిష్యుడిగా గుర్తింపు పొందారు. దక్షిణ మూర్తికి అనకాపల్లితో విడదీయరాని అనుబంధం ఉండడంతో అనకాపల్లి బిజెపి నాయకులు పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషం వ్యక్తం చేశారు. నియామకం పట్ల బీజేపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు స్పందిస్తూ ప్రత్యేక ఆహ్వానితిరిగా నియమించడం పట్ల అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మొదటి నుంచి భారతీయ జన సంఘం, ఆర్ఎస్ఎస్ లో వేదుల సుబ్బారావు,ఆ రోజుల్లో నా తండ్రి ద్వారపురెడ్డి నూకరాజు జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, పీవీ చలపతిరావుకు అనుచరులుగా ఉండే వారని ఆయన గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, బీజేపీ సీనియర్ నాయకులు కొణతాల రాజాబాబు,పొలమరశెట్టి నాగేశ్వరరావు, వుడా రమేశ్, ఓరుగంటి నాగమణి, గొంతిన సాయిరాం, కొణతాల అప్పలరాజు, గంగుపాం నాగేశ్వరరావు, కర్రి రామకృష్ణ, వి.నర్సింగ్ యాదవ్, మారిశెట్టి భాస్కరరావు, చదరం రామరాజు,వి సంతోష్, జి.శేషు, ఉప్పల విశ్వనాథం, గైపూరి రాజు, సత్తి మణికంఠ తదితరులు హర్షం వ్యక్తం చేసినవారిలో ఉన్నారు.

# అనకాపల్లి షావుకారు అకాల మృతి



**ఎలమంచిలి టౌన్, మే25, మనసులో మాట:**

ప్రముఖ వ్యాపారవేత్త తీగల సూర్య నారాయణ మూర్తి (సూరి పండు) క అనకాపల్లి సావకారు ఆదివారం సాయంత్రం మృతి చెందారు. సూర్యనారాయణమూర్తి మొదటినుంచి హార్డ్వేర్ ఎలక్ట్రికల్ కాపు నిర్వహణ చేసి అందరూ అందుబాటు ధరలతో వ్యాపారం చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. చేసిన వ్యాపారంలో వచ్చిన లాభాలను చాలావరకు దేవాలయాలకు, దానధర్మాలకు అందజేసేవారు. ఎవరు ఎన్ని అడిగినా లేదు అనకుండా ఎంతో కొంత అప్పు చెప్పేవారు. గొల్ల కొండ మీద ఉన్నశ్రీ సూర్యనారాయణ మూర్తి దేవాలయం నిర్మాణానికి తానే ముందుండి కమిటీ వేసి దేవాలయం పూర్తి చేసేవరకు శ్రమించారు. ఆర్యవైశ్య సంఘం నిర్వహించే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారు. అటువంటి వ్యక్తి అకాల మృ విషయం విని అందరూ విచారం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉదయం అంతిమక్రియలకు కుమారులు బంధువులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# రోలుగుంట జడ్పీ హైస్కూల్ అడ్మిషన్లకై టీచర్ల డోర్ టు డోర్ ప్రచారం



**రోలుగుంట, మే 25, (మనసులో మాట):**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ల పెంపు లక్ష్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.వి. శేషగిరిరావు, ఆంగ్ల ఉపాధ్యాయిని పి.వి.ఎం. నాగజ్యోతి గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, ఉచిత పథకాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అలాగే హైస్కూల్ లో అందుబాటులో ఉన్న డిజిటల్ తరగతి గదులు, ఐఎఫ్పీ ప్యానెల్స్, ల్యాబ్ సౌకర్యాలు, క్రీడలు, సహపాఠ్య కార్యక్రమాలు మరియు విద్యార్థులు సాధిస్తున్న ఉత్తమ ఫలితాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫాంలు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ట్యాబ్స్ తదితర పథకాల వివరాలను కూడా తల్లిదండ్రులకు వివరించి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




**ఎలమంచిలి టౌన్, మే25,మనసులో మాట:**

27 28న జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్ల శివన్నారాయణ (నానాజీ )కోరారు. యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన మహానాడు పూర్వ తయారీ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నానాజీ మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమాన్ని రెండు క్లస్టర్ విభజించడం జరిగింది, బస్సుల్లో తరలించేందుకు క్లస్టర్2 యలమంచిలి గుర్రప్ప కళ్యాణ్ మండపం లో బొద్దపు శ్రీనివాసరావు, కో కస్టర్ కరణం రవికుమార్, పర్యవేక్షణలో జరుగును. క్లస్టర్3 ఆడారి వెంకట సన్యాసినాయుడు, కో కస్టర్ మల్ల రామకృష్ణ పర్యవేక్షణలో జరుగును, మహానాడు కార్యక్రమానికి ప్రతి వార్డు నుంచి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ పసుపు పండుగను విజయవంతం చేయాలని కార్యకర్తలును నాయకులు కోరారు.27, 28 తేదీల్లో జరిగే మహానాడుకి మనకి ఎన్ని పనులు ఉన్నా మానుకొని నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రజలు దృష్టికి తీసుకువెళ్లి ప్రజలు తరలించవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు సెక్రటరీ ఆడారి ఆదిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కొటారి సాంబశివరావు, జిల్లా అధికారి ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, కో క్లస్టర్ కరణం రవికుమార్, యూత్ అధ్యక్షులు సమ్మి రమణ,టౌన్ ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లి బాబురావు, మాజీ కౌన్సిలర్స్ మజ్జి రామకృష్ణ, పందారి శ్రీనివాసరావు, బొద్దపు నాగేశ్వరరావు, ఆడారి రమణ బాబు, చౌల్ట్రీ చైర్మన్ బిశెట్టి చిన్నారావు, పిల్ల ఆది బాబు, కరెడ్ల మల్లికార్జున, సురకాసులు రమణబాబు, ఎల్లపు శ్రీను, ముమ్మిడి శ్రీను, సేనాపతి తులసీరామ్, ఎల్లపు గోపి, శ్రీమంతుల శ్రీను, సాగర్ హుస్సేన్, షేక్ కాశీం,ఎద్దు శివ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలిలో వైఎస్సార్సీపీ బూత్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం ఘనం

**అచ్చుతాపురం మే 25 మనసులో మాట:**



అచ్చుతాపురం మండలం ఎస్కేఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, ఇన్‌ఛార్జ్‌లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాబోయే ఎస్ఐఆర్ (Special Intensive Revision) ప్రక్రియపై అవగాహన కల్పించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది. కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో తప్పుల సవరణ, మారిన వివరాల అప్‌డేట్ వంటి అంశాలపై నాయకులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. “ఒక్క ఓటు కూడా మిస్ కాకూడదు... ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి” అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుంచి సమిష్టిగా పనిచేస్తే పార్టీ విజయానికి బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. విశాఖపట్నం జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర వివరణ ఇచ్చి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ హాజరై పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నాయకుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి మాట్లాడుతూ మహిళలు కూడా ఓటరు నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు కోలా గురువులు తదితరులు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ శక్తిని గ్రామ స్థాయిలో మరింత పటిష్టం చేయాలనే సంకల్పంతో సమావేశం విజయవంతంగా ముగిసింది.

మనసులో మాట
KANCHARLA
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
మంగళవారం 26 మే 2026 పేజీలు : 16



## కమలాపురం అభివృద్ధికి నిధులు ఇవ్వాలి....

వల్లూరు, మే 25 (మనసులో మాట): కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి అమరావతిలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను ఈ సందర్భంగా యువనేత లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. పనుల కోసం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరగా.. మంత్రి సానుకూలంగా స్పందించారు. దీంతో లోకేష్‌కు నేతలు ధన్యవాదాలు తెలిపారు.




- సభలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు,సంఘశీ నాయకులు
- మొక్కజొన్న రైతులకు MSP అమలు చేయాలని రైతు సంఘం డిమాండ్
- వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి
- రైతులకు అనుకూలంగా రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరించడం లేదని విమర్శ
- ఆరు నెలలుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని రైతు నేతల ఆవేదన

ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రెండవ మహాసభలు జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, మండల కార్యదర్శి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముందు గాంధీనగర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా ఎన్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభకు ఆకర్షణగా నిలిచారు.
ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, నాయకులు హరి, జంగాలపల్లి పెద్దన్న మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై విమర్శలు చేశారు. గత ఆరు నెలలుగా మొక్కజొన్న రైతులకు కనీస మద్దతు ధర (MSP) అమలు చేయాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల పక్షాన ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, మద్దతు ధర అమలు చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోరైతు



## గుక్కెడు నీళ్లు ఇవ్వండి అయ్యా !

- నాలుగు రోజులుగా తీవ్ర ఇబ్బందులు
- మరమ్మత్తులు చేయకుండా కాలయాపన
- మాటలకే పరిమితం.... నిద్రపోతున్న అధికారులు

2లో

## ముత్యపుపందిరిపై భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి



- దివ్య ముత్యకాంతుల్లో ఆధ్యాత్మిక ప్రశాంతత నింపిన గోవిందుడు
- 26న కల్పవృక్ష, సర్వభూపాల వాహన సేవలు

3లో

## ఎమ్మెల్యే పులివర్తి నాని అహంకారానికి.. జనసేన నేత చెప్పుతో కౌంటర్..

- తన ఊరును పాకిస్థాన్‌తో పోల్చినందుకు చెప్పుతో కొడతానని హెచ్చరిక
- 566 ఓట్ల మెజారిటీ ఇచ్చిన తమ గ్రామాన్ని పాకిస్థాన్తో పోలుస్తాడా..?
- పాకిస్థాన్‌తో పోల్చిన మా ఊరికి ఎలా వస్తావు రా..రేయ్.. అంటూ ఆగ్రహం
- ఆ గ్రామంలో నానీ ఉండగానే చెప్పు తీసుకుని అతనిపైకి దూసుకెళ్లిన వైనం
- గ్రామస్తులు అడ్డుకోవడంతో వెనుదిరిగిన జనసేన నేత మురళీ



2లో

ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రెండవ మహాసభలు జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, మండల కార్యదర్శి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబ డ్డాయి. ఈ కార్యక్రమానికి ముందు గాంధీనగర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్,




తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25 రాష్ట్ర గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు జిల్లాలో ని వివిధ శాఖల మంజూరైన పనులకు సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్.తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25రాష్ట్ర గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలమేరకు జిల్లాలో ని వివిధ శాఖల మంజూరైన పనులకు సంబంధించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్.

## ధర్మవరంలో ఘనంగా ఏపీ రైతు సంఘం రెండవ మహాసభలు



సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి హరి, రైతు సంఘం శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, ఉపాధ్యక్షులు ఏ మారుతి, సిఐటియు మండల కార్యదర్శి ఆయుబ్ ఖాన్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి మండల కార్యదర్శి సుధాకర్ రెడ్డి, బుక్కపట్నం మండల కార్యదర్శి ఆంజనేయులు, తనకల్లు మండల కార్యదర్శి శివన్న, నల్లచెరువు శ్రీరాములు,

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి, పోలీసుల దర్యాప్తు



శ్రీకాళహస్తి (తొట్టంబేడు) మే 25 (మనసులో మాట) : తొట్టంబేడు మండలం శివనాథపురం గ్రామానికి చెందిన ఎం.డి. రమేష్ (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు రమేష్‌కు మద్యపానం అలవాటు ఉన్నట్లు తెలిసింది. ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం శ్రీకాళహస్తి ఎంజీఎం ఆసుపత్రి వద్ద చివరిసారిగా కనిపించిన రమేష్, అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అదే రోజు రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో అపస్మారక స్థితిలో ఉన్న రమేష్‌ను అంబులెన్స్ ద్వారా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకెళ్లగా రాత్రి 10.30 గంటల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు. రమేష్‌ను ఆసుపత్రికి ఎవరు తరలించారు, ఆయన మరణానికి గల అసలు కారణం ఏమిటనే విషయాలపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన ఎస్సై బాలకృష్ణ తన సిబ్బందితో దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యే పులివర్తి నాని అహంకారానికి.. జనసేన నేత చెప్పుతో కౌంటర్..

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి తొండవాడలో బిగ్ షాక్ తగిలింది.. ఆయన గ్రామంలో వుండగానే కూటమిలో భాగమైన జనసేన నేత మురళీ రెడ్డి చెప్పు చేతబట్టుకుని దూసుకెళ్లాడు.. గత ఎన్నికల్లో 566 ఓట్ల మెజార్టీ ఇచ్చిన మా గ్రామాన్ని పాకిస్థాన్తో పోల్చాడు.. చెప్పుతో కొడతా నా కొడుకుని.. పాకిస్థాన్తో పోల్చి మా ఊరుని అవమానించిన నువ్వు ఎలా మా ఊరు వస్తావు.. ఇక ఇక్కడ అడుగు పెట్టొద్దు..!" అంటూ ఆగ్రహంతో ఊగిపోయాడు. నడిరోడ్డుపై పట్టపగలు అందరూ చూస్తుండుగానే చెప్పు చేతికి తీసుకుని కొట్టడానికి వెళ్లిన అతన్ని గ్రామస్తులు అడ్డుకుని వెనక్కు తీసుకురావడం.. వంటి వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఎమ్మెల్యే పులివర్తి నానీపై కూటమిలో భాగమైన జనసేన నేతలు ఎలా రగిలిపోతున్నారో దీనిని బట్టే అర్ధమవుతోంది. నిన్నటి ఎన్నికల్లో భారీ మెజారిటీ ఇచ్చిన గ్రామ ప్రజలే ఇప్పుడు బహిరంగంగా ఎదురు తిరగడం ఆయన అవినీతి, అక్రమాలకు అద్దంపడుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఏనాడు గ్రామానికి రాలేని నాని, తమ ఊరిని పాకిస్థాన్‌తో పోల్చుతూ పలుమార్లు అవహేళన చేసినట్లుగా జనసేనకు చెందిన మండల నాయకుడు మురళీరెడ్డి ముందుగానే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడు. ఆ తరువాత కొద్దిసేపటికే ఎమ్మెల్యే నాని ఆ గ్రామానికి రావడంతో ఏ ఉద్దేశంతో తమ గ్రామంలో అడుగు పెట్టాడంటూ ప్రశ్నిస్తూనే చెప్పు చేతికి తీసుకుని దుర్భాషలాడుతూ ఆయన వున్న చోటుకు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. నడిరోడ్డుపై చెప్పు చేతబట్టుకుని ఎమ్మెల్యే నానీని నోటికివచ్చినట్టు బండ బూతులు తిడుతూ ఆగ్రహంతో ఊగిపోతున్న జనసేన నేత మురళీరెడ్డిని గ్రామస్తులు బలంవంతగా అక్కడ నుంచి తీసుకువెళ్లారు. ఆ తరువాత కొంత సేపటికి గ్రామంలో నుంచి ఎమ్మెల్యే నాని బయలుదేరి వెళ్లారు. ఆయన గ్రామం విడిచి వెళ్లిన కొద్ది సేపటికే ఆ వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేయడంతో చంద్రగిరి నియోజకవర్గం మొత్తం హాట్ టాపిక్‌గా మారింది.

### నానీపై కూటమి నేతల్లో పెరుగుతున్న ఆగ్రహం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, అతని కుటుంబం చేస్తున్న అవినీతి, అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, అహంకారానికి కూటమి పార్టీల నేతలు మండపడుతున్నారు. ఇప్పటికే చంద్రగిరి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి?జ దేవర మనోహర్ ఎమ్మెల్యే నాని అరాచకాలు, భూ కబ్జాలు, అవినీతిపై 15 పేజీలతో కూడిన ఒక పుస్తకం తయారు చేసి జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు చేశారు. ఆ తరువాత చంద్రగిరి మండలంలో జనసేనకు నాయకునిగా పనిచేస్తూ నానీ గెలుపుకు కష్టపడి పనిచేసిన మురళీరెడ్డి తొండవాడ నుంచి చంద్రగిరి వరకు రోడ్డు పక్కన ఏర్పాటు చేసియున్న ఎమ్మెల్యే పులివర్తి నానీ ఫ్లెక్సీలను కత్తితో కోసి తన ఆగ్రహాన్ని బహిరంగ పరిచారు. అంతకు ముందు బీజేపీ నేతలు కూడా నానీ అవినీతిపై తమ పార్టీ పెద్దలకు వివరించి ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా తమకు అహ్వానం పలకడం లేదని, అహంకార పూరిత మాటలతో బీజేపీని కించపరుస్తున్నట్టు ఫిర్యాదులు చేశారు. ఇకపోతే సీపీఐ నేత నారాయణ నాయకత్వంలోని కమ్యూనిస్టులు పులివర్తి నానీ భూ కబ్జాలపై ఇటీవల ఆందోళనలు చేపట్టి గళం విప్పారు. సీపీఎం నేతలు మీడియా వేదికగా భూ ఆక్రమణలపై ఎమ్మెల్యే నానీ పాత్రను ప్రశ్నించారు. ఇటీవల పలు చోట్ల తొండవాడ గ్రామాన్ని పాకిస్తాన్‌తో పోల్చుతూ అహంకారపూరితమైన మాటలు మాట్లాడిన పులివర్తి నానీ ఆదివారం అదే గ్రామానికి చెందిన ఓ వ్యాపారవేత్త ఇంటికి వచ్చారు. ఆ విషయం తెలుసుకున్న జనసేన నేత మురళీరెడ్డి ఆగ్రహంతో తన చెప్పు చేతబట్టుకుని నడిరోడ్డుపై ఆగ్రహంతో ఊగిపోయారు.

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం డిమాండ్

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 40000 మంది రైతులు మామిడిపై ఆధారపడి బ్రతుకుతున్నారు. గత సంవత్సరం గిట్టుబాటు ధర లేక ప్రభుత్వ నాలుగు రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చి రైతులను ఆదుకున్నది. ఈ సంవత్సరం పంట దిగుబడి కూడా తగ్గింది. ఈ పరిస్థితుల్లో ధర లేకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడులు విపరీతంగా పెరిగి ఎరువులు, పురుగుమందులు , కవర్లు, సంవత్సరం అంతా నీటి పారుదల ఖర్చు తడిచి మోపెడవుతుంది . పురుగుమందులు ,ఎరువులు సబ్సిడీలో ఇవ్వాలని పలుమార్లు కోరుతున్నప్పటికీ ఆచరణలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఈ పరిస్థితుల్లో గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని



రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. పుల్లయ్య పి. హేమలత డిమాండ్ చేశారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పంది కాళ్ళ మణి , జిల్లా ఉపాధ్యక్షుడు కే .రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రైతుల వ్యతిరేకత

**- ఆందోళన బాట పట్టిన అన్నదాతలు**

వెంకటాచలం/?మనుబోలు, (మనసులో మాట) మే 25 : తమ జీవనోపాధిని దెబ్బతీసేలా ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని కోరుతూ మనుబోలు మండలం కొండూరు సత్రం వద్ద రైతులు సోమవారం భారీ నిరసన చేపట్టారు. ప్రాసెసింగ్ యూనిట్ రాకతో కండలేరు క్రీక్ కలుషితమై, తమ వ్యవసాయం మరియు రొయ్యల సాగు తీవ్రంగా దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.
?ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కండలేరు క్రీక్ పరిసరాల్లో ప్రస్తుతం రొయ్యల సాగు ఆశాజనకంగా సాగుతోందని పేర్కొన్నారు. అయితే, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, దాని నుంచి వెలువడే వ్యర్థ జలాలను క్రీక్‌లో వదలడం వల్ల నీరు విషపూరితంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది జలచరాలకే కాకుండా, ఆ నీటిని సాగుకు వినియోగించే రైతుల పంటలకు కూడా ప్రమాదకరమని వారు హెచ్చరించారు. పంచాయతీ అనుమతి లేకుండానే సంబంధిత యాజమాన్యం ప్రాసెసింగ్ యూనిట్ పనులు చేపడుతోందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు, ఇప్పటికే కృష్ణపట్నం వద్ద కండలేరు ముఖద్వారం పూడికతో కుచించుకుపోయి, వరద నీరు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు ఈ యూనిట్ వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్ వల్ల చిన్న, సన్నకారు రైతులు వరి పంటను కోల్పోవడమే కాకుండా, రొయ్యల సాగు కూడా పూర్తిగా దెబ్బతింటుందని రైతులు స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును తాము ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.
?ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి,



క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆక్వా రైతులు,అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం 26 మే 2026
మనసులోమాట

# గుక్కేడు నీళ్లు ఇవ్వండి అయ్యా !



బాలాయపల్లి (మనుసులో మాట) :-
తాగు నీటి మోటరు మర్మత్తులకు గురికావడంతో తిరుపతి జిల్లా బాలాయపల్లి మండలం జయంపు గ్రామం లో గత ఐదు రోజులు తాగు నీటికి అవస్థలు పడుతున్నా సంఘట న నెలకొంది. ఈ గ్రామంలో సుమారు 2000 వేలకు పేగా జీవనం సాగిస్తున్నారు. బింది నీళ్ళు కావాలంటే చేతి బోర్లు వద్దకు పరుగులు తీసి పూట గడుపుకుంటున్నారు. తాగునీటిని అందించే మోటర్ నాలుగైదు రోజులుగా రావడం లేదు. దీంతో గ్రామస్థులు నీటి కోసం సతమతమవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా చేతి బోరు వద్దకు పరుగులు తీయక తప్పడం లేదు. ఆటోలలో ద్విచక్ర వాహనాల్లో నీళ్లు తెచ్చుకొని పూట గడుపుకోవాలసిన పరిస్థితి నెలకొని ఉందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

**అలంకర ప్రాయంగా తాగు నీటి మోటర్లు :-**
మండలం లోకి జయంపు పంచాయతీలో మేజరు పంచాయితి కావడం తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు తప్పడం లేదు. గత నాలుగు రోజులుగా తాగు నీటికి అవస్థలు తప్పడం లేదు. త్రాగునీటి కోసం వేసిన మోటార్లు అలంకార ప్రయంగా కనిపిస్తున్నాయి, సరిగ్గా పనిచేయడం లేదు. సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేయకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఒక పక్కా ఉక్కపోతా మరో పక్కా తాగు నీటికి తంటాలు జయంపు గ్రామస్తులు పడుతున్నారు. ఐదు రోజులు గా అవస్థలు పడుతున్నామని సంబంధిత అధికారులతో మాట్లాడిన మాటలకే పరిమితంగా ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గుక్కేడు నీటి కోసం కోటి అవస్థలు తప్పడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.
ఇకకైనా ఉన్నతాధికారులు స్పందించి జయంపు పంచాయతీలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రెండు రోజులలో పరిష్కారం చేస్తా... ఎంపిడిఓ :-**
జయంపు గ్రామంలో రెండు మోటర్లు ఉన్నాయి. ఒక మోటర్ మర్మత్తులకు గురి అయింది. మర్మత్తులు చేయించాను వెంటనే మరోకటి మర్మత్తులకు గురి కావడంతో రెండు రోజులలో తాగు నీటి సమస్యలేకుండా చూస్తామని ఎంపిడిఓ నారాయణ తెలిపారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సంచలన మీడియా సమావేశం

**రేపు ఉదయం 10 గంటలకు**



వేదిక: ఎమ్మెల్యే కార్యాలయంలోనెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 25: ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కోటంరెడ్డి కుమార్తె సాయి వైష్ణవి రాజకీయాల పట్ల ఆసక్తిగా ఉండటం, రాజకీయ ప్రవేశం, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ ఇస్తారన్న అనేక ప్రశ్నలు జిల్లా వ్యాప్తంగా నెలకొన్న నేపథ్యంలో రేపు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఓ సంచలన ప్రకటన చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# ముత్యపుపందిరిపై భక్తులను కటాక్షించిన శ్రీ గోవిందరాజస్వామి

















తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
తిరుపతిలోని శ్రీ. గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు ముత్యపుపందిరి వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అభయానుగ్రహాలు ప్రసాదించారు. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో గోవింద నామస్మరణలు, మంగళవాయిద్యాలు, వేదఘోషల నడుమ తిరుపతి మాడవీధులు భక్తిరసంతో పరవశించాయి.
నిత్యాలంకార ప్రియు డైన శ్రీనివాసుడు ప్రతిరోజూ భిన్న అలంకారాలలో భక్తులను అలరిస్తుం టాడు. ముత్యపుపందిరిపై వెలసిన స్వామివారి దివ్య మంగళవిగ్రహం భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది. జ్యోతిషశాస్త్రం లో చంద్రునికి ప్రతీకగా భావించే ముత్యం చల్లదనానికి, శాంతికి సంకేతం. సముద్రగర్భం ప్రసాదించిన అమూల్య రత్నాలైన ముత్యాల కాంతుల మధ్య నిలిచిన శ్రీహరి దర్శనం భక్తుల తాపత్రయాలను తొలగించి, జీవితాల్లో ప్రశాంతతను, సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుందనే విశ్వాసం భక్తుల్లో వెల్లివిరిసింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన మంగళవారం ఉదయం కల్పవృక్ష వాహనంపై, రాత్రి సర్వభూపాల వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి,
శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో శ్రీ ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు శ్రీ శేషగిరి, శ్రీ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయరావు, శ్రీ రంజిత్, పలువురు అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్విమ్స్ - ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25
శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఎండోక్రైనాలజీ విభాగం ఆధ్వర్యంలో 'ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం' ను స్విమ్స్ నందు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.. 'ప్రపంచ థైరాయిడ్ దినోత్సవంను 2008 నుండి ప్రతి సంవత్సరం మే 25వ తేదీన నిర్వహిస్తున్నారని తెలిపారు. థైరాయిడ్ గ్రంథి ప్రాముఖ్యత, థైరాయిడ్ వ్యాధి లక్షణాలు మరియు సరైన చికిత్సపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ లో కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం థీమ్ థైరాయిడ్ మరియు పోషణ అని, మన ఆహారపు అలవాట్లకు మరియు థైరాయిడ్ గ్రంథి సక్రమంగా పనిచేయడానికి మధ్యగల సంబంధాన్ని ఈ థీమ్ ద్వారా తెలియజేశారు. స్విమ్స్ డీన్ మరియు ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డా॥ అలోక్ సచాన్ గారు మాట్లాడుతూ హైపోథైరాయిడిజం మరియు హైపర్ థైరాయిడిజం వంటి థైరాయిడ్ సమస్యలు అన్ని వయస్సుల వారిలో పెరుగుతున్నాయని పేర్కొన్నారు. హైపోథైరాయిడిజంలో అలసట, బరువు పెరగడం, మలబద్ధకం, చలిని తట్టుకోలేకపోవడం వంటి లక్షణాలు కనిపించే అవకాశం వుందని తెలిపారు. హైపర్ థైరాయిడిజంలో బరువు తగ్గడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు వణకడం వంటి లక్షణాలు కనిపించవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా హైపోథైరాయిడిజం మరియు హైపర్ థైరాయిడిజం ఉన్నవారిలో సరైన ఆహారపు అలవాట్ల



ప్రాముఖ్యతపై వివరించారు. ఎఫ్.ఎన్.ఎ.సి పరీక్ష ద్వారా క్యాన్సర్ గా నిర్ధారణ అయిన థైరాయిడ్ గడ్డలలో శస్త్రచికిత్స అవసరమవుతుందని తెలియజేశారు. అలాగే శ్వాసనాళం లేదా ఆహార నాళంపై ఒత్తిడి కలిగించే పెద్ద గోయిటర్లు ఉన్నపుడు శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుందని తెలిపారు. మందులు మరియు రేడియో అయోడిన్ చికిత్సతో నియంత్రణలోనికి రాని హైపర్ థైరాయిడిజం కేసుల్లో కూడా శస్త్రచికిత్స ఒక ముఖ్యమైన చికిత్స విధానమని వివరించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు థైరాయిడ్ పై అవగాహన క్విజ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.ఎండోక్రైనాలజీ విభాగపు అసోసియేట్ ప్రొ॥ డా॥ గాయత్రి, అసిస్టెంట్ ప్రొ॥ డా॥ మనోజ్ కుమార్ రెడ్డి, పి.జి. రెసిడెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించండి



వల్లూరు, మే 25 ( మనసులో మాట):
వల్లూరు జెడ్పీ పాఠశాలలో సోమవారం 'బడిపండుగ' నిర్వహించారు. ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ.. బడుల్లో నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, యూనిఫాం, డిజిటల్ బోధన అందుతున్నాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి సర్కారీ విద్యను బలోపేతం చేయాలన్నారు. పిఎసిఎస్ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీవాణి, ఎంఈఓలు కరిముల్లా, విజయరెడ్డి, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల విజయానికి సమన్వయంతో పనిచేయాలి













- **భక్తులకు సౌకర్యాలే ప్రథమం**
- **బ్రహ్మోత్సవాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి**
- **గరుడసేవ, రథోత్సవాలకు ఘన ఏర్పాట్లు : జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25
నారాయణవనంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మే 28 నుండి జూన్ 5వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, సమష్టి కృషితో అత్యంత వైభవంగా నిర్వహించాలని టిటిడి జెఈవో శ్రీ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ, మే 28న జరిగే ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. జూన్ 1న గరుడవాహన సేవ, జూన్ 4న రథోత్సవం మరియు కళ్యాణోత్సవం, జూన్ 5న చక్రస్నానం బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన, వైభవోపేతమైన ఘట్టాలని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శ్రీవారి కల్యాణోత్సవంను ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు.ఆలయ రథం స్థితిని పూర్తిగా పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించాలని, వాహన సేవలకు అవసరమైన తండ్లు, ఘటాటోపం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

రద్దీని దృష్టిలో ఉంచుకుని స్కౌట్స్, శ్రీవారి సేవకులను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని చెప్పారు. భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ, పంచగవ్య ఉత్పత్తుల విక్రయాలు, ఆలయానికి అవసరమైన ఇత్తడి పాత్రలు, పోటు కార్మికుల ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూల్ పెయింటింగ్, త్రాగునీటి సదుపాయాలు, రంగవల్లులు, డ్రైనేజీ, పారిశుధ్య పనులను పూర్తి చేయాలని తెలిపారు. రద్దీ రోజుల్లో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆకర్షణీయమైన విద్యుత్ అలంకరణలు, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్, పెండింగ్ ఇంజినీరింగ్ పనులను మే 27వ తేదీ నాటికి పూర్తి చేయాలని సూచించారు.ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నారాయణవనంలో భక్తి పారవశ్యాన్ని మరింత పెంపొందించాలని జెఈవో పేర్కొన్నారు.
అనంతరం జెఈవో మాడవీధులు, ఇంజినీరింగ్ పనులను పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు

. అనంతరం ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, డిప్యూటీ ఈవో శ్రీ సెల్వం, విజివో శ్రీ గిరిధర్, ప్రధాన వైద్యాధికారి డా. ఎస్. కుసుమ కుమారి, ఎస్ ఈ -3 శ్రీ జయరాం నాయక్, డీఈలు శ్రీమతి సరస్వతి, శ్రీ రవిశంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# గోవధ చట్టాలు పక్కాగా అమలు కావాలి

**ముస్లిం మత పెద్దలతో సీఐ మురళీకృష్ణ కీలక సమావేశం**

సూళ్లూరుపేట మే 25(మనసులో మాట)మత పెద్దలతో పోలీసుల భేటీ.. పండుగ వేళ ఆ పొరపాట్లు చేయొద్దంటూ ఆదేశాలుప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో సోమవారం ముస్లిం మత పెద్దలతో సీఐ ఎం.మురళీకృష్ణ, ఎస్ఐ అజయ్ కుమార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాబోయే బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా గోవధ నిరోధక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎవరూ చట్టాన్ని అతిక్రమించకూడదని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పండుగ వేడుకల సమయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలు చోటుచేసుకున్నా స్వయంగా నిర్ణయాలు తీసుకోకూడదని అధికారులు తెలిపారు. ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని మత పెద్దలకు సూచించారు.

## అమ్మవారి సేవలో విజయానంద రెడ్డి



గంగాధరనెల్లూరు, మే 25 (మనసులోమాట):
వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం మహాభారత ఉత్సవాల్లో భాగంగా మిట్టపల్లి పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపిటిసి గురవా రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారికి చిత్తూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ఎంసీ విజయానందరెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనకు పూర్ణకంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక ప్రసాదాలను అందించారు. కసవ నూరు గ్రామానికి చెందిన మిట్టపల్లి పంకజ, పురుషోత్తం రెడ్డి. ఆలయ ధర్మకర్త చంద్రా రెడ్డి, నాయకులు బీమశంకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రోశయ్య, నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టిటిడి ఉద్యోగి నిజాయితీ

తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25 తిరుమల పద్మావతి అతిథిగృహం సూపరింటెండెంట్ డి. భాస్కర్ నాయుడు అప్రమత్తతతో భక్తుడు పోగొట్టుకున్న రూ.4 లక్షల విలువైన బంగారు గొలుసు తిరిగి అందించారు.గుంటూరు జిల్లాకు చెందిన వై. నాగరాజు సన్నిధానం గది నంబర్-5 వద్ద గొలుసు పోగొట్టుకోగా, సిబ్బంది దానిని భద్రపరిచి ధృవీకరణ అనంతరం యజమానికి అప్పగించారు. దీంతో భక్తుడు టీటీడీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తాసిల్దార్ కార్యాలయంలో సూపర్ వైజర్ లతో సమావేశం



పలమనేరు మే 25 ( మనసులో మాట): స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జనగణన కార్యక్రమంలో భాగంగా ఎనిమిలెటర్లు, సూపర్వైజర్లతో సమావేశాన్ని తాసిల్దార్ ఇన్నునాధన్, ఎంపీడీవో భాస్కర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జనగణన లో భాగంగా ప్రతి నివాసం వద్దకు వెళ్లి నమోదు చేయాలి. అదేవిధంగా హాస్టల్లో, ఇన్స్టిట్యూషన్స్ లలో ఎక్కడైనా వదిలేసి ఉంటే వాటిని కూడా నమోదు చేయాలని వారు సూచించారు. జనగణన లో పారదర్శకంగా చేపట్టాలని ఎనిమినేటర్లకు సూపర్వైజర్లకు తెలియజేశారు. జనగణనలో ఎక్కడా కూడా వదలకుండా చూడాలని తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ సినీనటి జయప్రద



శ్రీకాళహస్తి మే 25 (మనసులో మాట) : ప్రముఖ సినీనటి జయప్రద సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తేశ్వర టెంపుల్ ను సందర్శించి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జయప్రదకు దేవస్థానం ఈవో వెంకటేశులు, పాలకమండలి చైర్మన్ కొట్టె సాయి, సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి దర్శనం కల్పించారు.ఈ సందర్భంగా జయప్రద కుటుంబ సభ్యులతో కలిసి రూ.5,000 ప్రత్యేక రాహు--కేతు పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం అందజేయగా, స్వామివారి అనుగ్రహం అందరికీ ఉండాలని ప్రార్థనలు చేశారు. దర్శనానంతరం దేవస్థానం అధికారులు వారికి స్వామి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

# కందుకూరు నియోజకవర్గ పరిశీలకులుగా.... టిడిపి రాష్ట్ర కార్యదర్శి- కార్యదర్శి- మట్టం.శ్రావణి రెడ్డి

- కందుకూరు -ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి

-ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మట్టం శ్రావణి రెడ్డి



నెల్లూరు /,గూడూరు, మే -25, ( మనసులో మాట ) :
నెల్లూరు జిల్లా, గూడూరు నియోజకవర్గమునకు చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ని , ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం పరిశీలకులుగా, తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేసి ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న టిడిపి మహానాడు సన్నాహక కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యేని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగామట్టం. శ్రావణి రెడ్డి మాట్లాడుతూ
నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు గాను బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, టిడిపి నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.

# సామరస్య వాతావరణంలో బక్రీద్



వల్లూరు, మే 25 ( మనసులో మాట):
రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని వల్లూరు పోలీస్ స్టేషన్‌లో సోమవారం సాయంత్రం పోలీసులు పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అన్ని మతాలకు చెందిన పెద్దలు, ముస్లిం మత నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మోహన్ మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర పండుగ అని తెలిపారు. త్యాగం, ప్రేమ, సహనం, మానవత్వానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సామాజిక సామరస్యాన్ని కాపాడాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలు, వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అసత్య ప్రచారాలను నమ్మరాదని స్పష్టం చేశారు. ఎటువంటి అనుమానాస్పద సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపడుతున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ.. మత సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బక్రీద్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటూనే చట్టాలను గౌరవించాలని సూచించారు. ముఖ్యంగా యువత శాంతిభద్రతలకు భంగం కలిగించే పోస్టులు, సోషల్ మీడియా సందేశాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పండుగ రోజున భద్రతా ఏర్పాట్ల విషయంలో పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ముస్లిం సోదరులు జరుపుకునే ఈ పండుగ వల్లూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
ఈ సమావేశంలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రముఖులు పోలీసుల సూచనలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏసిఎస్ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు రైతుల వ్యతిరేకత

## - ఆందోళన బాట పట్టిన అన్నదాతలు

వెంకటాచలం/?మనుబోలు, (మనసులో మాట) మే 25 :
తమ జీవనోపాధిని దెబ్బతీసేలా ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని కోరుతూ మనుబోలు మండలం కొండూరు సత్రం వద్ద రైతులు సోమవారం భారీ నిరసన చేపట్టారు. ప్రాసెసింగ్ యూనిట్ రాకతో కండలేరు క్రీక్ కలుషితమై, తమ వ్యవసాయం మరియు రొయ్యల సాగు తీవ్రంగా దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

?ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కండలేరు క్రీక్ పరిసరాల్లో ప్రస్తుతం రొయ్యల సాగు ఆశాజనకంగా సాగుతోందని పేర్కొన్నారు. అయితే, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి, దాని నుంచి వెలువడే వ్యర్థ జలాలను క్రీక్‌లో వదలడం వల్ల నీరు విషపూరితంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది జలచరాలకే కాకుండా, ఆ నీటిని సాగుకు వినియోగించే రైతుల పంటలకు కూడా ప్రమాదకరమని వారు హెచ్చరించారు.పంచాయతీ అనుమతి లేకుండానే సంబంధిత యాజమాన్యం ప్రాసెసింగ్ యూనిట్ పనులు చేపడుతోందని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి తోడు, ఇప్పటికే కృష్ణపట్నం వద్ద కండలేరు ముఖద్వారం పూడికతో కుచించుకుపోయి, వరద నీరు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు ఈ యూనిట్ వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని పేర్కొన్నారు.



ఈ ప్రాసెసింగ్ యూనిట్ వల్ల చిన్న, సన్నకారు రైతులు వరి పంటను కోల్పోవడమే కాకుండా, రొయ్యల సాగు కూడా పూర్తిగా దెబ్బతింటుందని రైతులు స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటును తాము ఏ పరిస్థితుల్లోనూ అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

?ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆక్వా రైతులు,అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్స్ నిర్వహిస్తూ విద్యార్థుల దగ్గర నుండి అక్రమ ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాయింట్ కలెక్టర్ కి వినతి

పలమనేరు మే 25( మనసులో మాట):చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలలో కళాశాలలో ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా విచ్చలవిడిగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు చేస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం నిబంధనలు ఏమాత్రం కనిపించకుండా పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్,కార్పొరేట్, సంస్థల ఫీజుల దోపిడీకి అడ్డు లేకుండా పోయింది. ప్రభుత్వం నిర్ణయించినటువంటి ఫీజు నియంత్రణ ను ఏ మాత్రం లెక్క చేయకుండా వాళ్ళు ఇష్టానుసారంగా విద్యార్థుల దగ్గర నుంచి లక్ష రూపాయలు ఫీజులను వసూలు చేస్తూ ప్రభుత్వం నిబంధనలు తుంగలోకి తొక్కుతున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు,క ళాశాలలో సరైనటువంటి మౌలిక వసతులు లేకపోయినప్పటికీ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో కొన్ని పాఠశాలలు అనుమతులు లేకపోయినా నడుపుతా ఉన్నారు. అనుమతులు ఒకచోట ఉంటే బిల్డింగు మరొకచోట పెట్టుకుని చాలావరకు ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు వారి ఇష్ట రాజ్యంగా నడుపుతున్నారు. ఈ విధంగా ప్రభుత్వం నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు,క



ళాశాలపైన చర్యలు తీసుకుని ఆ పాఠశాలలను కళాశాలలను వెంటనే సీజ్ చేయవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు. దీనికి స్పందిస్తూ జాయింట్ కలెక్టర్ ఈ విధంగా ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్నటువంటి పాఠశాలల లిస్టును తమ దృష్టికి తీసుకుని వస్తే ఆయా పాఠశాలల పైన కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నిబంధనలు వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి పాఠశాలలో, కళాశాలలో జాబితాను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వం నిబంధనలో పాటించినటువంటి విద్యా సంస్థల పైన చర్యలు తీసుకునే విధంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ఉపాధ్యక్షులు సంజయ్ నాయకులు లిఖిత్ పాల్గొన్నారు.

# దుకాణాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి

## - పి.తిరుపాలు(పాములపాడు ఎస్ఐ)

మీడియా టైమ్స్ న్యూస్ పాములపాడు (మే-25):- పాములపాడు మండలం ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి దుకాణంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై- పి.తిరుపాలు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పాములపాడులోని, అన్ని దుకాణాల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్సై పి.తిరుపాలు మాట్లాడుతూ . నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాల దృశ్యాలు కీలక ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ప్రతి షాపు, వ్యాపార సముదాయంలో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు, ఇతర నేరాలను అరికట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడానికి సీసీ కెమెరాల వ్యవస్థ అవసరమని సూచించారు అలాగే పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు



ప్రమాదాలపై ప్రజలకు జాగ్రత్తలు సూచించారు అనంతరం వ్యాపారులం దరికీ నోటీసులు జారీ చేశారు.

ప్రజలు, వ్యాపారులు పోలీసు శాఖకు సహకరించి తమ పరిసరాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుల్ లు ఏ.ఖాజా, టావేశ్వర్, వ్యాపారస్తులు పాల్గొన్నారు

# ధ్వంసం చేసిన తోపుడుబండ్లకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలి.

- అలిపిరి వద్ద యథావిధిగా అదే స్థలాల్లో వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలి.
- జెసిబీలతో చిరు వ్యాపారుల బతుకులు ధ్వంసం
- మహిళ చేయి విరగగొట్టిన ఘటనను ఖండిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు భారీ ధర్నా



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25
అలిపిరి ప్రాంతంలో దశాబ్దాలుగా తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న పేద చిరు వ్యాపారుల జీవనాధారంపై మున్సిపల్ అధికారులు, పోలీసు యంత్రాంగం కలిసి జెసిబీలతో దాడి చేయడం దారుణమని సిఐటియు తీవ్రంగా ఖండించింది. శనివారం ఉదయం వందలాది మంది పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పెషల్ ఫోర్స్, జెసిబిలు, ట్రాక్టర్లతో అలిపిరి వద్దకు చేరుకుని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తోపుడుబండ్లను ధ్వంసం చేసి, బండ్లపై ఉన్న సామాగ్రిని చెల్లాచెదురుగా విసిరేసి, బలవంతంగా ట్రాక్టర్లలో తీసుకెళ్లడం అమానుష చర్య అని నాయకులు తెలిపారు. ఈ దౌర్జన్యాన్ని అడ్డుకునేందుకు వెళ్లిన మహిళలు, వృద్ధులు అన్న తేడా లేకుండా తోసిపడేసి దాడి చేయడం, ఒక మహిళా చిరు వ్యాపారి చేయి విరిగేలా దాడి జరగడం తీవ్ర ఆందోళనకరమని నాయకులు పేర్కొన్నారు. పేదల జీవనాధారాన్ని కాపాడాల్సిన యంత్రాంగమే వారిపై దాడి చేయడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటనకు నిరసనగా నేడు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తోపుడుబండ్ల వ్యాపారస్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బుజ్జి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జి. బాలసుబ్రమణ్యం, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఆర్. లక్ష్మి, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం. మాధవ కృష్ణ, నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ -- అలిపిరి నుంచి జూపార్క్ వరకు గత 40 సంవత్సరాలుగా పేద చిరు వ్యాపారులు శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు పసుపు, కుంకుమలు, పండ్లు, జ్యూస్, టిఫిన్లు, భోజనాలు అతి తక్కువ ధరలకు అందిస్తూ సేవ చేస్తున్నారని తెలిపారు. బయట హోటళ్లలో అధిక ధరలకు విక్రయించే ఆహారాన్ని రూ.20, రూ.30లకే తాజాగా, పరిశుభ్రంగా అందిస్తూ భక్తుల ఆకలి తీర్చే పనిని ఈ పేదలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వాలు ఉపాధి కల్పించకపోయినా, ఉద్యోగాలు కోల్పోయిన వారు, పేద కుటుంబాలకు చెందిన వారు వడ్డీలకు అప్పులు తెచ్చుకుని స్వయం శక్తితో చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. అలాంటి పేదల జీవనాధారంపై జెసిబీలు నడపడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు.

తిరుపతి నగరంలో ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, రహదారులు పెద్ద ఆక్రమణలకు గురవుతున్నా మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. స్కూళ్లు, కాలేజీలు, పెద్ద హోటళ్లు, షాపింగ్ మాల్స్ ఆక్రమణలపై చర్యలు లేకుండా కేవలం పేద చిరు వ్యాపారులపై మాత్రమే చర్యలు తీసుకోవడం వివక్షపూరిత వైఖరికి నిదర్శనమని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఈట్ ఫుడ్ సెంటర్‌కు లాభాలు చేకూర్చేందుకు ఉద్దేశపూర్వకంగానే అలిపిరి చిరు వ్యాపారుల బండ్లపై జెసిబీలు నడిపారని నాయకులు ఆరోపించారు. ఈట్ ఫుడ్ వ్యాపారాల ప్రయోజనాల కోసం 40 ఏళ్లుగా జీవనోపాధి పొందుతున్న పేద కుటుంబాలను రోడ్డున పడేయడం ప్రజా వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. ధ్వంసం చేసిన తోపుడుబండ్లు వెంటనే అప్పగించాలని, బండ్లు మరియు సామాగ్రికి పూర్తి నష్టపరిహారం చెల్లించాలని, గతంలో మాదిరిగానే ప్రస్తుతం వ్యాపారం చేస్తున్న అదే స్థలాల్లో యథావిధిగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం గ్రీవెన్స్‌లో డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు పి మునిరాజ పి రమేష్ ఆనంద్ మురళి సురేష్ విజయ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 423 అర్జీలు

**పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలి**

**-జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు**





తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25
పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో డి.ఆర్.ఓ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్ మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ-246, సర్ఫ్ -- 21, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -17, పోలీస్ శాఖ -18, పంచాయతీ రాజ్ -24, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ -5, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ -2, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ -1, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -16, మైనస్ అండ్ జియాలజీ -5, రూరల్ డెవలప్మెంట్ -6, ఎస్ జి ఎస్ డబ్ల్యూ -2, విద్యుత్ శాఖ -7, ఆర్ టి సి -1, పౌర సరఫరాల శాఖ -3, తుడా -1, గ్రౌండ్ వాటర్ -1, స్కూల్ ఎడ్యుకేషన్ -9, ఏ పి రెసిడెన్షియల్ స్కూల్స్ -9, నీటి వనరులు -9, ఆర్ అండ్ బి -1, ఎక్సైజ్ -1, ఉద్యాన శాఖ -2, ఎల్ డి ఎం -1, అటవీ శాఖ -3, వికలాంగుల శాఖ -1, కుటుంబ సంక్షేమం -2, జాతీయ రహదారులు -1, ఉన్నత విద్య -1, కార్మిక శాఖ -1, పౌర సరఫరా కార్పొరేషన్ -1, పశు సంవర్ధక శాఖ -1, వ్యవసాయ శాఖ -1, దేవాదాయ శాఖ -2, సమగ్ర శిక్ష -1, మొత్తం 423 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# సేవే శ్వాసగా... ఆది దంపతుల జాతీయ పురస్కారాలు--2026 ఘన విజయం

**- ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవామూర్తుల సత్కారం -- రక్తదాన శిబిరం -- సాంస్కృతిక వైభవం.**

నెల్లూరు జిల్లా బ్యూరో /కోట (మనసులో మాట ) మే 25:
ముప్పవరపు లీలామోహన్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆది దంపతుల జాతీయ పురస్కారాలు--2026" కార్యక్రమం సేవా స్ఫూర్తి,సామాజిక బాధ్యత, సాంస్కృతిక వైభవాలకు ప్రతీకగా నిలిచింది. కోట మండలం విద్యానగర్‌లోని విద్యావికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన ఈ వేడుకకు మూడు రాష్ట్రాల నుంచి సేవామూర్తులు,కళాకారులు,విద్యావేత్తలు,సామాజిక కార్యకర్తలు,ప్రముఖులు పెద్దఎత్తున హాజరయ్యారు.స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు -- ఆదిలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది.తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం తన జీవిత లక్ష్యమని కార్యక్రమ సృష్టికర్త ముప్పవరపు లీలామోహన్ కృష్ణ పేర్కొన్నారు.

సేవామూర్తులకు జాతీయ పురస్కారాలుసామాజిక సేవ,విద్య,వైద్యం, జర్నలిజం,కళారంగం తదితర విభాగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న సేవామూర్తులకు "ఆది దంపతుల జాతీయ పురస్కారాలు--2026"ను ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా అందజేశారు.అవార్డు గ్రహీతలను ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలతో సత్కరించడం కార్యక్రమానికి మరింత గౌరవాన్ని తెచ్చింది.మెగా రక్తదాన శిబిరం మెడి పల్స్ బ్లడ్ సెంటర్ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో యువత, జిల్లా వాసులు, అవార్డు గ్రహీతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం. "ఒకరి రక్తదానం మరో ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా ముప్పవరపు లీలామోహన్ కృష్ణ మాట్లాడుతూ, "మన ఆరోగ్యం -- మన రక్షణ అనే సిద్ధాంతంతో ప్రజలకు సేవ చేయడం నాకు భగవంతుడు ఇచ్చిన అదృష్టం.నా తల్లిదండ్రులు నేర్పిన సేవా భావమే నాకు స్ఫూర్తి" అని భావోద్వేగంగా పేర్కొన్నారు.

---

జబర్దస్త్ దామోదర్ మ్యాజిక్ షో ఆకట్టుకుంది:
ప్రముఖ జబర్దస్త్ కళాకారుడు, మెజీషియన్ దామోదర్ తన అద్భుతమైన మ్యాజిక్ విన్యాసాలతో చిన్నారులు, అతిథులు, అవార్డు గ్రహీతలను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆయన ప్రదర్శనలు సభలో నవ్వులు, ఆశ్చర్యాలు నింపుతూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

---

కవితా గళంతో ఆకట్టుకున్న విజయసంకల్పం ప్రసాద్:

సీనియర్ ఫ్రీలాన్స్ పొయట్ జర్నలిస్ట్, ఉత్తమ కలం యోధ అవార్డు గ్రహీత విజయసంకల్పం ప్రసాద్ తన కవితలను స్పష్టమైన కంఠంతో సభలో చదివి వినిపించారు. ఆయన కవిత్వం సేవామూర్తుల సేవలను ప్రతిబింబిస్తూ సభలో ప్రత్యేక చైతన్యాన్ని నింపింది.

---

నాట్య ప్రదర్శనలు -- సాంస్కృతిక వైభవం:

ప్రత్యేక నాట్య ప్రదర్శనలు కార్యక్రమ వేదికకు మరింత కళాత్మక అందాన్ని తెచ్చాయి. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి. సేవా కార్యక్రమంతో పాటు కళలకు కూడా సముచిత స్థానం కల్పించడం విశేషంగా నిలిచింది.

---

ప్రముఖుల సమక్షంలో ఘన వేడుక:
స్థానిక ఎస్.ఐ. పవన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. ఆది దంపతుల జీవిత విధానం, వారి విలువలు, కుటుంబ బంధాలు నేటి తరానికి ఆదర్శమని పలువురు కొనియాడారు.సేవను సంస్కారంగా, రక్తదానాన్ని మహాదానంగా, తల్లిదండ్రుల జ్ఞాపకాన్ని సమాజ సేవగా మలిచిన ఎం.వి.రావు ఫౌండేషన్ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందని సభికులు ప్రశంసించారు.

# పాతవీరాపురంలో ఘనంగా ద్రౌపది ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు



ఏర్పేడు మే 25 (మనసులో మాట) : ఎర్పేడు మండలం పాతవీరాపురం గ్రామంలో జరుగుతున్న 52వ ద్రౌపది ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శ్రీకృష్ణ, ద్రౌపతి, ధర్మరాజుల విగ్రహాలను గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. గ్రామస్తులు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంగర కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముని రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, కావలి బాలాజీ, కొంగర దొరస్వామి రెడ్డి, కే ఆనంద్, ఆలయ పూజారి రవి తదితరులు పాల్గొన్నారు. భక్తుల రద్దీతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# బేటి బచావో -- బేటి పడావోపై అవగాహన కార్యక్రమం



శ్రీకాళహస్తి తొట్టంబేడు మే 25 (మనసులో మాట) : తొట్టంబేడు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో సోమవారం బేటి బచావో -- బేటి పడావో, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి దుర్గ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మారియమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మారియమ్మ మాట్లాడుతూ బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, తల్లి--బిడ్డల సంరక్షణ, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే పోక్సో, నిర్భయ చట్టాల ప్రాముఖ్యతను వివరించి, మద్యపానం, ధూమపానం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం నరసింహులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ బడి ఈడు పిల్లల సర్వే నిర్వహణ



ఏర్పేడు 25 (మనసులో మాట) :
ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4వ తేదీ నుండి జూన్ 19వ తేదీ వరకు నిర్వహిస్తున్న బడి ఈడు దివ్యాంగ పిల్లల నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏర్పేడు మండలంలోని పాపానాయుడు పేట, మరిమంధ్ర, వికృతమాల గ్రామాల్లో సర్వే నిర్వహించారు.ఈ సర్వే కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ సమన్వయకర్త చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను "భవిత కేంద్రాల్లో" చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు రమాదేవి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ మౌలిక సదుపాయాలు

చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి





చెన్నూరు, మనసులో మాట,మే, 25,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి విద్యతోపాటు క్రమశిక్షణ మౌలిక సదుపాయాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నారని చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి పేర్కొన్నారు. బడి పండుగ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు మండలం దవళతాపురం ప్రాథమిక పాఠశాల. ఎస్టీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో సోమవారం ఎంఈఓ గంగిరెడ్డి ఆధ్వర్యంలో బడి పండుగ నిర్వహించారు. పాఠశాలలు మామిడి తోరణాలతో అలంకరించారు. రెండు పాఠశాలల విద్యార్థులు పురవీధుల గుండా ప్లే కార్డులు చేత పట్టుకొని ప్రైవేటు బడులు వద్దు ప్రభుత్వ బడులు ముద్దు అనే నినాదంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పురవీధుల గుండా కొనసాగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందివ్వడం జరుగుతున్నదని అలాగే పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే కిడ్స్ పుస్తకాలు ఆటలు వస్తువులు యూనిఫారం షూలు అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేర్పించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అంగన్వాడి విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాపానాయుడు పేట జెడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఏర్పేడు మే 25 (మనసులో మాట) :
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాపానాయుడు పేటలో 2000-2001 విద్యాసంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల అనంతరం మళ్లీ కలుసుకుని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ రజతోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రధానో పాధ్యాయులు, ఆనాటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల అనుభూతులను పంచుకుని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రవికుమార్, శశిధర్, రాజేష్, కరుణ, హరిహర ప్రసాద్, వేదవతి, రేవతి తదితర పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా కృషి చేశారు.

## ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువుల పంపిణీ





గూడూరు ( మనసులో మాట ) మే 25:
నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో సోమవారం ఉదయం మానవత్వం పరిమళించింది. స్థానిక ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో, కీర్తిశేషులు శ్రీ పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం, వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి పూర్తి ఆర్థిక సహకారంతో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రతి నెల నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా, సోమవారం ఉదయం 7 గంటలకు గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు ఈ కార్యక్రమం జరిగింది. నిత్యం పట్టణాన్ని శుభ్రం చేస్తూ, సమాజ సేవలో ముందంజలో ఉండే 15 మంది రోడ్లు ఊడ్చే సానిటరీ వర్కర్ల (పారిశుధ్య కార్మికుల) కుటుంబాలను గుర్తించి, వారికి నెలకు సరిపడా 18 రకాల నాణ్యమైన పలసరుకులను (నిత్యావసర వస్తువులను) అందజేశారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ , పట్టణం క్షేమం కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజలకు ఎలాంటి రోగాలు దరిచేరకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న శానిటరీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి సేవలను గుర్తించి, గౌరవించుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.

సమాజంలో కష్టాల్లో ఉన్న నిరుపేదలను, ముఖ్యంగా నిరంతరం శ్రమిస్తూ పట్టణ పరిశుభ్రతకు పాటుపడే సానిటరీ వర్కర్లను ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రగతి సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రగతి కుటుంబ సభ్యులు కాటూరి శ్రీనివాసులు కుమార్ నాయుడు శ్రీ చైతన్య శ్రీనివాసులు రాజశేఖర్ రెడ్డి శ్యామ్ కోట వెంకటేశ్వర్లు గోల్డ్ షాప్ మల్లికార్జున కృష్ణారెడ్డి విజయ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉలవపాళ్లలో ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన

**- అధికారులు, పార్టీ నాయకులుతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**

**- యువతకు ఉపాధి**

**- పరిశ్రమల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**







నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట )మే 25: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే దిశగా కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లా,దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామం సమీపంలో 21 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక మీావీజు ఇండస్ట్రియల్ పార్క్‌కు సోమవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 38 మీావీజు గ్రోత్ సమ్మిట్ పార్కులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయగా, ఉలవపాళ్లలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అధికారులు,పార్టీ నాయకులు, పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలు మరియు స్థానిక ప్రజలతో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. స్థానిక యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా స్వగ్రామాల్లోనే ఉపాధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.కావలి నియోజకవర్గంలో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, రామాయపట్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్, వివిధ ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు ప్రాంత రూపురేఖలను పూర్తిగా మార్చబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా ఎదగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉలవపాళ్ల మీావీజు పార్క్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సరఫరా వంటి అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 75 శాతం వరకు సబ్సిడీతో పాటు భూమి కొనుగోలు ఖర్చుపై గరిష్టంగా రూ.25 లక్షల వరకు రాయితీలు అందించనున్నట్లు వెల్లడించారు.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్నతరహా తయారీ పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు సహా వివిధ రంగాలకు చెందిన సంస్థలు ఈ పార్క్‌లో ఏర్పాటుకు ముందుకు రావచ్చని ఎమ్మెల్యే తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి విద్యుత్ కనెక్షన్లు, బ్యాంకు రుణాలు, రిజిస్ట్రేషన్ ఫీజులు తదితర అంశాల్లో ప్రత్యేక రాయితీలు కల్పించనున్నట్లు చెప్పారు.యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు అయినా వ్యాపారవేత్తగా ఎదిగితే ఆ కుటుంబంతో పాటు మరెందరికో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చ న్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ఎగిరిన చోట ఇళ్ల స్థలాలు ఇవ్వరా?

**– తాసిల్దార్‌కు టీఎల్ వెంకటేష్ అల్టిమేటం**




కంభంవారిపల్లె, మనసులో మాట మే 25: కె.వి.పల్లిలో గిరిజనులకు ఇళ్ల స్థలాల సమస్యపై సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ గిరిజనులతో కలిసి సోమవారం తాసిల్దార్ నరేంద్ర కుమార్‌ను కలిశారు. గతంలో రోడ్డు పక్కన గుడిసెలు వేసుకున్న గిరిజనులను జీర్ణించుకోలేని కొందరు అగ్రవర్ణాల వారు వాటిని పీకేయడంతో, 4 ఏళ్ల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు నాటి తిరిగి గుడిసెలు వేయించామని వెంకటేష్ తెలిపారు. “కలెక్టర్ గారు ‘అర్హులందరికీ స్థలాలు ఇవ్వండి’ అని చెప్పినా, 4 ఏళ్లుగా కింది అధికారులు పట్టించుకోలేదు. వర్షం వస్తే గుడిసెల్లో ఉండలేని దుస్థితి. మీరైనా ఈసారి కచ్చితంగా న్యాయం చేయాలి” అని తాసిల్దార్‌ను కోరారు. వెంటనే స్పందించిన తాసిల్దార్ గారు సంబంధిత వీఆర్ఓను పిలిచి గిరిజనుల సమక్షంలోనే మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 21 ప్రకారం గౌరవంగా జీవించడం వారి హక్కు అని గుర్తుచేశారు. అర్హుల జాబితా తయారు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా న్యాయం చేస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారం కాకపోతే కలెక్టర్‌ను కలిసి, ఆందోళన చేపడతామని వెంకటేష్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి రాష్ట్ర సమితి సభ్యురాలు పెద్దిరెడ్డి కవిత రెడ్డి గిరిజన మహిళలు, నాయకులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు





శ్రీకాళహస్తి మే 25 (మనసులో మాట) : కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాం మోహన్ నాయుడు సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తేశ్వర టెంపుల్ ను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి శ్రీమతి బొజ్జల రిషితా రెడ్డి ఆలయ అధికారులతో కలిసి మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు మంత్రివర్యులకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రిషితా రెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

# నకిలీ విలేకరులు, అనధికార యూట్యూబ్ ఛానల్స్ పై చర్యలు తీసుకోవాలి

**అడిషనల్ ఎస్పీ సౌజన్య ని కలిసి వినతిపత్రం సమర్పించిన వీడియో జర్నలిస్టులు...**




నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట ) మే 25: ప్రజలను ఇబ్బందులు పెడుతూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, బెదిరింపులకు దిగుతున్న నకిలీ విలేకరులు, అనధికార యూట్యూబ్ ఛానల్ లపై చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్య గారికి వినతిపత్రం సమర్పించారు నెల్లూరు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా వీడియో జర్నలిస్టులు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అనధికారిక యూట్యూబ్ ఛానల్లో నకిలీ విలేకరులు వ్యవహరిస్తున్న తీరును అడిషనల్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వాణిజ్య, వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి తాము మీడియా అంటూ చెప్పుకొని బెదిరింపులకు దిగుతూ వారి దగ్గర నుంచి నగదు వసూలు చేసేంతవరకు తీవ్ర ఇబ్బం దులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇలాంటి అనేక ఘటనలు తమ దృష్టికి వచ్చాయని, నెల్లూరు లో ఇలాంటి నకిలీ విలేకరులు అనధికార యూట్యూబ్ ఛానల్ ను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన అధనపు ఎస్పీ సౌజన్య గారు దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, మీడియా పేరు చెప్పి ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే కచ్చితంగా సంబంధిత బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## పేదలకు అన్నదానం: సుమిత్రమ్మ వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటీన్ లో భోజనాలు ఏర్పాటు చేసిన తనయుడు గోపినాథ్ రెడ్డి



పీలేరు, మనసులో మాట మే 25 “అమ్మ జ్ఞాపకార్థం చేసే సేవే నిజమైన నివాళి” అని రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.వి. గోపినాథ్ రెడ్డి అన్నారు. తన తల్లి, దివంగత టి.వి. సుమిత్రమ్మ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన పీలేరు పట్టణంలోని అన్న క్యాంటీన్ లో వెయ్యి మంది నిరుపేదలకు ఉచితంగా రుచికరమైన భోజనం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. దివంగత మున్సిపల్ ఇంజనీర్ టి.వి. రాఘవ రెడ్డి గారి సతీమణి, దివంగత టి.వి. సుమిత్రమ్మ గారి వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం పీలేరు మార్కెట్ యార్డ్ ఆవరణలోని అన్న క్యాంటీన్ వద్ద ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని వారి కుమారుడు టి.వి. గోపినాథ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ “మా అమ్మ సుమిత్రమ్మ, నాన్న రాఘవ రెడ్డి గారు జీవితాంతం నిస్వార్థ సేవకు కట్టుబడి ఉన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా, అమ్మ వర్ధంతి రోజున పేదల ఆకలి తీర్చడం కంటే గొప్ప నివాళి మరొకటి లేదు. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెట్టే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అన్న క్యాంటీన్‌కు వచ్చిన వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు, కూలీలు, ఆటో డ్రైవర్లు సుమారు వెయ్యి మందికి స్వయంగా భోజనం వడ్డించి గోపినాథ్ రెడ్డి వారి ఆశీస్సులు అందుకున్నారు. లబ్ధిదారులు సుమిత్రమ్మ దంపతులను స్మరించుకుంటూ గోపినాథ్ రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవరాలు రిషిత, ముని మనవరాలు యోక్షిత, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, వసంతాల రాజా, పురుషోత్తం రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'అంతర్జాతీయ కనిపించని చిన్నారుల దినోత్సవం”





చెన్నూరు, మనసులో మాట, మే,25, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు మరియు గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి

కమ్ ×/ఎ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీమతి జి.సి. ఆసిఫా సుల్తానా వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చెన్నూరు మండలం ఎస్సీ కాలనీ నందు సోమవారం ?”అంతర్జాతీయ కనిపించని చిన్నారుల దినోత్సవం” మరియు నల్సా పథకములు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం”. నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీ మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మాట్లాడుతూ పిల్లలు మన దేశ భవిష్యత్తు. ప్రతి చిన్నారికి ప్రేమ, సంరక్షణ, విద్య మరియు భద్రత లభించాలి. కానీ దురదృష్టవశాత్తు ప్రతి సంవత్సరం అనేక మంది పిల్లలు అపహరణ, మానవ అక్రమ రవాణా, బాల కార్మికత్వం, కుటుంబ సమస్యలు లేదా అవగాహన లోపం వంటి కారణాల వల్ల కనిపించకుండా పోతున్నారు. ఒక చిన్నారి కనిపించకుండా పోతే ఆ కుటుంబం మొత్తం భయం, బాధ మరియు ఆందోళనకు గురవుతుంది. పిల్లల రక్షణ కేవలం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత కూడా.

తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎప్పుడూ జాగ్రత్తగా వహించాలి మరియు భద్రతా నియమాలు నేర్పాలి. పాఠశాలలు మరియు సమాజం పిల్లలకు అపరిచితుల పట్ల జాగ్రత్త, అత్యవసర సంప్రదింపు నంబర్లు మరియు సురక్షిత ప్రవర్తన గురించి అవగాహన కల్పించాలి. అనుమానాస్పద ఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి. సాంకేతిక పరిజ్ఞానం మరియు ప్రజల అవగాహన కనిపించకుండా పోయిన పిల్లలను త్వరగా గుర్తించడంలో ఎంతో సహాయపడుతున్నాయి. ప్రభుత్వం, పోలీసు శాఖలు, స్వచ్ఛంద సంస్థలు మరియు పౌరులు కలిసి పనిచేస్తే ప్రతి చిన్నారి సురక్షితంగా తన ఇంటికి చేరుకోగలడు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ప్రవీణ్, పారా లీగల్ వాలంటీర్ దశరథ రామిరెడ్డి, ప్రజలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## రాష్ట్ర దీజ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ గా చెందేటి సుజాత గారు నియామకం





తిరుపతి (ప్రతినిధి మనసులో మాట) మే 25 దీజ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి,ా. షణ్ముగం ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు =. కృష్ణయ్య గారి చేతులు మీదగా హైదరాబాద్ లోని వారి కార్యాలయం నందు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా చెందేటి సుజాతను నియమించి, వారికీ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చెందేటి సుజాత గారు మాట్లాడుతూ దీజ సంక్షేమం కోసం, వారి హక్కులు కోసం పోరాటం చేస్తూ.., దీజ లు యొక్క అభ్యుదయానికి నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు.
వారితో పాటు బడికాల శ్రీనివాసులు, జంబూగోళం రేవతి, ఎ. సుజాత,ప్రమీలమ్మ పాల్గొనడం జరిగింది.

## వర్చువల్ మహానాడును విజయవంతం చేద్దాం

**- చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట (మనసులో మాట ప్రతినిధి) మే 25: ఈనెల 27/28 రెండు రోజుల పాటు ప్రతిష్టా త్మకంగా నిర్వహిం చనున్న వర్చు వల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియో జకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. సోమవా రం నాడు స్థానిక నియో జకవర్గ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు గారితో కలిసి పార్టీ నాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.వర్చువల్ మహానాడు కార్యక్రమ నిర్వహణపై నాయకులకు చమర్తి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు/ మార్కెట్ కమిటీ చైర్మన్లు/సొసైటీ చైర్మన్లు /మండల అధ్యక్షులు /క్లస్టర్ ఇంచార్జ్ లు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ జూనియర్ లైన్ మాన్ ప్రమాదవశాత్తు మృతి



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25
కాంబాకం గ్రామంలో రాత్రి సమయంలో కరెంట్ నిలిచిపో వడంతో మరమ్మత్తుల కో సం... వరదయ్యపాలెం చెరు వు వద్ద వున్న జంపర్ లైన్ అమర్చడానికి వెళ్లిన జూని యర్ లైన్ మెన్ూా రాజశేఖర్ విధి నిర్వహణలో ఉండగానే ప్రమాదానికి గురై మృతి చెందినట్టు సమాచా రం.
రాజశేఖర్‌కు ఇటీవలే వివా హం కాగా, మూడు నెలల పసిబిడ్డ ఉన్నట్లు సమాచారం. ఈ విషాద ఘటన కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.ప్రజలకు విద్యుత్ సేవలు అందించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన రాజశేఖర్ సేవలను ఎప్పటికీ మరువలేము తోటి ఉద్యోగులు తెలిపారు తెలిపారు.

## అపస్మారక స్థితిలో కనిపించిన వ్యక్తి.. ఆసుపత్రికి తరలించేలోపే మృతి



సూళ్లూరుపేట మే 25(మనసులో మాట)
సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్లాట్‌ఫాం నెం.01 వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తిని గమనించిన రైల్వే భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
సూళ్లూరుపేట జీఆర్పీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌లోని పీఎఫ్ నెం.01 వద్ద, కేఎం నెం.81/2-4 పోస్టుల సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రం దగ్గర సుమారు 54 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో కనిపించాడు. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుమార్ పరిస్థితిని గమనించి వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. తక్షణమే 108 అంబులెన్స్ ( ఏపీ39 యూపీ7650) ద్వారా బాధితుడిని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్య అధికారి డా. సి.హెచ్. రమేష్ పరీక్షించి అప్పటికే వ్యక్తి మృతి చెందినట్లు ప్రకటించారు.
వైద్యుల సూచనల మేరకు మృతదేహాన్ని మార్చురీకి తరలించి, తదుపరి చర్యల కోసం ఎస్ పి ఈ/ ఆర్ పి ఓపికు సమాచారం అందించారు.
అనంతరం ఈ మరణ సమాచారాన్ని స్వీకరించిన గూడూరు జీఆర్పీఎస్‌కు చెందిన ఆర్పీహెచ్‌సీ-104 కె. సుదర్శనరావు, గూడూరు ఆర్‌పీఎస్ క్రైమ్ నెం.82/2026, సెక్షన్ 194 బీఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, అతని గుర్తింపునకు సంబంధించి పోలీసులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని జిల్లా ఎస్పీ స్పష్టం.

**సమస్యలపై తక్షణ స్పందన**
**సుమారు 85 మంది ఫిర్యాదుదారుల వినతుల పరిశీలన.**

**త్వరిత పరిష్కారానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.**









తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25 తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్ (గాబఎశ్రీఅఎ +తీఅవఋఅఎవ =వఎతీవంఋశ్రీ ూఎర్‌వఎ) కార్యక్రమం నిర్వహిం చబడింది. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వినతులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారా యుడు స్వయంగా ఫిర్యాదుదారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విని, సమస్యల పరిష్కా రానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కార మార్గాలను వివరించి, వారికి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో సుమారు 85 మంది ఫిర్యా దుదారులు వివిధ అంశాలకు సంబంధించిన వినతులను సమర్పించారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారు లకు వెంటనే పంపించి, వాటిని ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిం చాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడమే పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధనపు ఎస్పీలు శ్రీ రావి మనోహరచారి (శాంతి భద్రతలు)శ్రీ శ్రీనివాలుసులు ( క్రైమ్స్ )పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## షిరిడి సాయి బాబా ఆలయానికి విరాళం.. అధ్యక్షులు సూర్యప్రకాష్.

ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ వద్ద గల షిరిడి సాయిబాబా ఆలయమునకు భూకన్ దాస్ రానా సూరత్ కుటుంబం వారు దేవాలయమును సందర్శించారు. ఈ సందర్భ ంగా ఆలయ కమిటీ వారు ఆలయ విశిష్టతను, ఆలయ నిర్మాణ వివరాలను, అక్కడ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వారికి వివరించారు. ఆలయ నిర్మాణము, బాబా దేవుని పాలరాతి విగ్రహం, శివుని దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయం, కళ్యాణ మండపం లాంటివి కూడా వారు సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. తదుపరి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని కూడా వారు చూసి ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఆలయ కమిటీని అభినందించారు. తదుపరి భూకన్ దాస్ రానా సూరత్ కుటుంబానికి చెందిన భార్యాభర్తలు తమ వంతుగా 25 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యప్రకాష్ ఉపాధ్యక్షులు రాంప్రసాద్ కార్యదర్శి కృష్ణమూర్తి ఉప కార్యదర్శి రామాంజనేయులు కోశాధికారి శ్రీనివాసరావులు దాతలను ఘనంగా సన్మానిస్తూ వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు.



# సోత్రీయ భూములు అమ్మకాన్ని ఆపండి

## సిపిఐ ఆధ్వర్యంలో గిరిజనులు తాసిల్దార్ ఆఫీస్ ముట్టడి





తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25సత్యవేడు నియోజకవర్గం వరద య్యపాలెం మండలంలోని పాదిరి కుప్పం రెవెన్యూ లోని సొత్రియం భూములను రెవెన్యూ అధికారుల అండదండలతో భూములు అమ్ముతున్నారని అమ్మకాలు ఆపాలని ఈరోజు వరదయ్యపాలెం తాసిల్దార్ ఆఫీస్ ను గిరిజనులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగిందని ఈ సందర్భంగా సిపిఐ సత్తి వేడు నియోజకవర్గ కార్యదర్శిఏ.చిన్ని రాజు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా గిరిజనులు తమ కాయ కష్టంతో తీర్చుకొని సాగు చేసుకుంటున్న భూములను రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా గిరిజనులను నానా ఇబ్బందులు పాలు చేసి పోలీస్ స్టేషన్లో తప్పులు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి ఆ భూములను పథకం ప్రకారం వీఆర్వోగా పనిచేస్తున్న చలపతి గతంలో పనిచేసిన విఆర్వోలు స్థానిక ఇతరులకు రాజకీయ పలుకుబడి కలిగిన వారికి ధనవంతులకు గిరిజనుల భూములు అమ్మకానికి శోధక శక్తిగా నిలిచి లక్షలాది రూపాయలు సంపాదించారని. చిన్ని రాజ్ గిరిజనులు ఆరోపించారు. ఇప్పుడున్న తాసిల్దార్ సుధీర్ రెడ్డిని అనేకసార్లు ధర్నా ఆందోళన పోరాట కార్యక్రమాలు చేసిన తరువాతట్రెంచ్ కొట్టడం జరిగిందని ఆ ట్రెంచ్ ను కొంతమంది రెవెన్యూ అధికారులను లోపర్చుకొని లక్షలాది రూపాయలు చేతులు మారి ఆ ట్రెంచ్ను జెసిబి లతో పూర్తి చేస్తుంటే ఈ విషయాన్ని గిరిజనులు తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్తే మీకేం పని పాట లేదా మాకు చాలా పనులు ఉన్నాయి వీకేఆర్వై కాలనీ ఒకటే కాదు అన్ని గిరిజనులను బెదిరించడం జరుగుతున్నది ఇంత దుర్మార్గంగా వ్యవహరించే తాసిల్దార్లను మేము చూడలేదని గిరిజనులు తీవ్రమైన ఆవేదన చెంది ఆఫీస్ వద్ద ఈరోజు టెంట్ వేసుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడం జరిగింది . మధ్యాహ్నం సమయంలో కూడా ఆఫీస్ వద్ద భోజనాలు చేసి మాకు న్యాయం చేసే వరకు మేము ఇక్కడి నుంచి కదలమని అక్కడే కూర్చోవడం జరిగింది .

అయితే తాసిల్దార్ విఆర్ఓ ఏమాత్రం గిరిజనులు వారి తరఫున వచ్చిన సిపిఐ పార్టీ నాయకులు చెప్పిన మాటలు పట శివుని పడుతూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని బాధ్యతగా వ్యవహరించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడడం చాలా దుర్మార్గమని ప్రజలు ఇస్తున్న పన్నులతో జీతం తీసుకునే అధికారులు ప్రజల కు జవాబుదారీగా వ్యవహరి ంచాలని పారదర్శ కంగా ఉండాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు

వరదయ్యపాలెం మండల తహసిల్దార్ ఆఫీసులో జరుగుతున్న అవినీతిపై ఉన్నత అధికారులు ఆరా తీయాలని అక్రమాలను అరికట్టి సొత్రియం భూములను కాపాడాలని మేము సాగు చేసుకుంటున్న భూములు మాకే ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా గిరిజనులు డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చంద్ర. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ట్రెజరర్ ధనుంజయ శెట్టి మండల నాయకులు ధనుంజయ నాయుడు గిరిజన నాయకులు చెల్లమ్మ వెంకటేశయ్య మారయ్య ఆజమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలి....సిపిఎం



బాలాయపల్లి (మనుసులో మాట) :-మండల ంలోని పల్లిపాడు గ్రామంకు వస్తు గూడూరు డిపో అర్టీసి పునరుద్ధరించాలని సిపిఎం పల్లిపాడు కమిటీ ఆద్వర్యంలో సోమవారం మన్నూరు సచివాలయంలో అర్జీ అందజేశారు. ఈసందర్భంగా సీపీఎం వెంకటగిరి నియోజక వర్గ కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ పల్లిపాడు గ్రామానికి గతంలో గూడూరు డిపో నుండి ఆర్టీసీ బస్సు సక్రమంగా నడుస్తుండేదని, రోడ్డు మరమ్మతుల కారణంగా గత రెండు నెలలుగా బస్సు సేవ నిలిపివేశారని తెలిపారు. ప్రస్తుతం రోడ్డు మరమ్మతులు పూర్తయి రాకపోకలకు అనుకూలంగా ఉన్నప్పటికీ, బస్సు పల్లిపాడు గ్రామానికి రాకుండా మన్నూరు వరకు మాత్రమే నడపడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రత్యేకించి విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, వృద్ధులు, మహిళలు, అత్యవసర వైద్య అవసరాల కోసం ప్రయాణించే ప్రజలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గూడూరు డిపో అధికారులు వెంటనే స్పందించి పల్లిపాడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సేవను పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు పల్లిపాడు గ్రామ సీపీఎం కమిటీ తరఫున మన్నూరు సచివాలయంలో అర్జీ అందజేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారులు తక్షణ చర్యలు తీసుకో కపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎపిఎస్అర్టీసి గ్రామీణ రవాణా సేవలు ప్రజల ప్రయాణ అవసరాలకు ముఖ్యమైనవిగా పరిగణించబడు తున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రఫీ, శెషయ్య, శాంత కుమార్, పెద్ద అంకయ్య, వెంకటరమణయ్య, అంకయ్య, సుబ్బులయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహానాడు విజయవంతానికి శ్రీకాళహస్తి టీడీపీ శ్రేణుల సమాయత్తం





శ్రీకాళహస్తి మే 25 (మనసులో మాట) : తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ శ్రేణులు సమాయత్తమవుతున్నాయి. మహానాడును విజయవంతం చేయడంపై సోమవారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ప్రత్యేక అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో క్లస్టర్ల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యకర్తల బాధ్యతలు, మహానాడుకు భారీ స్థాయిలో ప్రజల సమీకరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

రాబోయే మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ స్ఫూర్తితో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో టీడీపీ బలాన్ని చాటిచెప్పేలా మహానాడును చారిత్రాత్మక విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.

# దేగపూడిలో ఎన్రోల్మెంట్ డ్రైవ్...



వెంకటాచలం (మనసులో మాట) మే 25: పొదలకూరు

పొదలకూరు మండలం దేగపూడి సి ఆర్, దేగపూడి ఎస్సీ, దేగపూడి రాజుపాలెం లలో సోమవారం ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లి, తండ్రులను కలిసి ప్రభుత్వ ప్రభుత్వపాఠశాలల్లో చేర్చవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలోపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్ఎంటి ,ఎస్ఎంసి,చైర్మన్, మండలవిద్యాశాఖఅధికారులు పాల్గొన్నారు.

## నేటి కాలంలో ఇంగ్లీష్ గ్రామర్ విద్యార్థులుకు ఎంతో అవసరం. ఇంచార్జ్

### గ్రంథాలయ అధికారినీ అంజలి సౌభాగ్యవతి



ధర్మవరం మే 25 (మనసులో మాట)నేటి కాలంలో ఇంగ్లీష్ గ్రామర్ విద్యార్థులకు ఎంతో అవసరము అని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాడు ముఖ్య అతిథిగా విచ్చేసిన బి. గంగాధర్ ఇంగ్లీష్ గ్రామర్ ఏ విధంగా నేర్చుకోవాలి? ఎలా చదువులో ఉపయోగించుకోవాలన్న మెలకువలను తెలియజేశారు. తదుపరి బుక్ రీడింగ్ ను కూడా వారు చేయించారు. తదుపరి విద్యార్థులకు నీతి కథలు ద్వారా కలుగు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 22 మంది విద్యార్థులు, రిసోర్స్ పర్సన్స్ , గ్రంథాలయ సిబ్బంది రాము, శివమ్మ, రమణా నాయక్, గంగాధర్ పాఠకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి.



ధర్మవరం మే 25 (మన సులో మాట) ధర్మవరం మలేరియా సబ్ యూనిట్ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపా రు. ఈ సందర్భంగా వారు కార్యాలయంలో పురుషుల ఆరోగ్య కార్యకర్తల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు తగిన పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ మలేరియా చికెన్ గునియా తదితర వ్యాధులు రాకుండా వాటి నుంచి ఎలా కాపాడుకోవాలో ప్రజలకు అవగాహన తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. ఈ సమావేశం ధర్మవరం డివిజన్ సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. మీ ఏరియా ప్రాంతాలలో ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి లార్వా సర్వే చేసి లార్వా రాకుండా చేయాలని తెలిపారు. తద్వారా సీజనల్ వ్యాధులను రాకుండా చేయాలని తెలిపారు. అలాగే ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# తుంపర్తి కాలనీ

## మున్సిపాలిటీలోకి విలీనం చేయండి.

ప్రజా సంఘాల నాయకులు మంజుల నరేంద్ర, షాకే వినయ్ కుమార్.



ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణములోని దుప్పర్తి కాలనీ లో మున్సిపాలిటీ లోకి విలీనం చేయాలని కోరుతూ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రజా సంఘాల నాయకులు మంజుల నరేంద్ర షాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో 40 వార్డులుగా ఉన్నటువంటి వాటిని 48 గా పెంచుతూ డి లిమిటేషన్ చేస్తున్నటువంటి తరుణంలో తుంపర్తి కాలనీ మున్సిపాలిటీ లోకి కలపాలని మున్సిపల్ కమిషనర్ గ కూడా విన్నవించడం జరిగింది అని తెలిపారు. అయితే ఇప్పటికీ కూడా సమస్య పరిష్కారం కాకపోవడంతో పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద తుంపర్తి కాలనీ వాసులు , ప్రజాసంఘాల నాయకులు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని తెలిపారు. తుంపర్తి కాలనీ వాసులు వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో మున్సిపాలిటీ పరిధిలోకి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి తుంపర్తి కాలనీ మున్సిపాలిటీలోనికి విలీనం చేయాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని తెలిపారు. గత ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలు చెందినటువంటి నిరుపేదలకు దాదాపుగా 6600 ఇండ్ల స్థలాలను కేటాయించడం జరిగింది అని, ఇందులో ఇప్పటికే దాదాపుగా 1500 కుటుంబాలు కాలనీలో జీవనం సాగిస్తూ ఉన్నారు అని తెలిపారు. 3000 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయి అని, ఇంత పెద్ద కాలనీవాసులను పంచాయతీలోకి నెట్టడాన్ని తుంపర్తి కాలనీ వాసులుగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ యొక్క కాలనీ మున్సిపాలిటీ పరిధిలోకి కలిపి,కాలనీలో ఉన్నటువంటి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి అని కోరుతూ ఏవో ఖతిజున్ కుప్రా కు వినతిపత్రాన్ని అందజేశారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్నటువంటి అధికారులు వెంటనే స్పందించి కాలనీవాసుల యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ధర్మవరం పట్టణంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుంపర్తి కాలనీ వాసులు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి : - జమత్ ఏ ముసల్మాన్



తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25

గోవును జాతీయ జంతువుగా ప్రకటించి, ఈ మేరకు పార్లమెంట్లో చట్టాన్ని చేసి అమలు చేయాలని జమత్ ఏ ముసల్మాన్ సంఘం ప్రధాన కార్యదర్శి రఫీ మహమ్మద్ డిమాండ్ చేశారు. ఆ సంఘం వజ్రంలో సోమవారం జిల్లా కలెక్టర్కు వెళితే పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణ కోసం, గోవు పై జరిగే హింసను అరికట్టేందుకు, గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలన్నారు. గోవును రక్షించాలని గోవర్ధన నిషేధించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు సంసాద్ సయ్యద్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కే వీ బీ పురం మండలం లో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటన







తిరుపతి ప్రతినిధి (మనసులో మాట) మే 25 కె.వి.బి.పురం మండలంలో జరిగిన బడి పిలుస్తోంది మరియు మండలంలో పదవతరగతి పరీక్షలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం జరిగింది . ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం మరియు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీ ఎన్ కుమార్ సోమవారం అనగా ఈ రోజు ఉదయం 8.00 గంటలకు కేవీబీ పురం మండలంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి మరియు రవికుమార్ వారి బృందం ఆదర్యంలో జరిగిన మండలంలో పదవతరగతి పరీక్షలో మండల స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యవేడు శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు మరియు జిల్లా విద్యాశాఖాధికారి కేవీ ఎన్ కుమార్ గారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మొదటి , రెండవ మరియు మూడవ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు శాసన సభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం గారు ఒక్కొరకి 5000 చొప్పున బహుమతులిచ్చి షీల్డ్ మరియు శాలువాతో సత్కరించారు అభినందించారు అలాగే ప్రతి హై స్కూల్లో మొదటి మరియు రెండవ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి షీల్డ్ మరియు శాలువాతో సత్కరించి అభినందించారు తదనంతరం విద్యాశాఖ అధికారులతో కలిసి బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని జండా ఊపి ప్రారంభించి ర్యాలీగా సాయిబాబా గుడి వరకు వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించి బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తదనంతరం పేరిందేశం గ్రామంలో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాలతి, విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఎన్డీయే కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టణంలో 5 వ వార్డు సచివాలయంలో చోరీ.. లాప్టాప్ దొంగతనం, పలు ఫైల్స్ దగ్ధం..

ఈ చోరీ కేసును అతి త్వరలో చేదిస్తాం అడిషనల్ ఎస్పీ అంకిత సురానా.





ధర్మవరం మే 25 (మనసులో మాట) పట్టణంలోని శివానగర్లో గల 5వ వార్డు సచివాలయంలో సోమవారం తెల్లవారుజామున రెండు గంటల నుండి నాలుగు గంటల లోపల దొంగలు తలుపులను పగలగొట్టి సచివాలయం లోకి వెళ్లి లాప్టాప్ ను దొంగతనం చేశారు. అదేవిధంగా ముఖ్యమైనటువంటి ఫైల్స్ ని కూడా దగ్ధం చేశారు. స్థానికులు గమనించి వార్డ్ అడ్మిన్ కార్యదర్శి సాయినాథ్ రెడ్డి సమాచారాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు, వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న వన్టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ సిఐ రెడ్డప్ప, ఎస్సై ఉమా తోపాటు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు చేరుకున్నారు. ఘటన స్థలమునకు వెళ్లి పరిశీలి ంచారు. తదుపరి ఈ చోరీ విషయాన్ని తెలుసు కున్న అడిషనల్ ఎస్పీ అంకిత సురాణాతోపాటు ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప హుటా హుటిన సచివాలయనకు చేరుకున్నారు. ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా అడిషనల్ ఎస్పీ పరిశీలించారు. తదుపరి వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ దొంగతనం సోమవారం తెల్లవారుజామున రెండు నుండి నాలుగు గంటల లోపల ఒకే ఒక వ్యక్తి దొంగతనానికి పాల్పడినట్లు వారు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, ఈ విషయాన్ని ఎస్పీకు జిల్లా కలెక్టర్కు తెలియజేస్తామని వారు తెలిపారు. ఆధార్ ఎంట్రీ కొరకు సచివాలయంలో ఉండిన ల్యాప్టాప్ ను దొంగతనం చేయడం జరిగిందని మరోసారి గుర్తు చేస్తూ, ఇటువంటి విలువైనవి సంబంధిత అధికారుల వద్ద ఉండాలని వారు గుర్తు చేశారు. ఫైల్స్ దగ్ధం కావడంలో ఏదైనా కారణాలు ఉన్నాయా? తెలిసిన వాళ్ళు చేశారా? అన్న కోణంలో తాము విచారణ చేపడతామని, అతి త్వరలో ఈ చోరీ కేసును చేదిస్తామని వారు తెలిపారు. తదుపరి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ సచివాలయంలో జరిగిన నష్టము కాలిపోయిన రికార్డులు భద్రతా లోపాలపై అధికారులను అడిగి తెలుసుకున్నా మని తెలిపారు. పోలీస్ అధికారులతో ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా సచివాలయాల వద్ద భద్రతను మరింత కట్టు తిట్టం చేస్తామని తెలిపారు. ముఖ్యమైన రికార్డుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కౌన్సిలర్ పామిశెట్టి శివశంకర్, తులసీదాస్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చొరవతో గ్రామాలకు వెలుగులు పంచనున్న సోలార్ దీపాలు..



వెంకటాచలం/ పొదలకూరు (మనసులో మాట) మే 25 గ్రామీణ ప్రాంతాల్లో చీకట్లను తరిమికొట్టేందుకు సర్వేపల్లి నియోజకవర్గం లోని ఎస్ఈఐఎల్ కంపెనీ ముందుకొచింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాల్లో భాగంగా
ఈ కంపెనీ గ్రామాల్లో సోలార్ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేస్తున్నాయి. పొదలకూరు మండలానికి 250 సోలార్ లైట్లు, స్తంభాలు వీరు అందజేశారు. సోమవారం పట్టణంలో సోలార్ లైట్లు స్తంభాలను కే.ఆర్.ఆర్ కాలనీ ప్రధాన రహదారి ప్రక్కన ప్రారంభించారు. పీఏసీఎస్ ఛైర్మన్ తలచీరు.మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దలూరు మల్లిఖార్జున్ నాయుడు, నాయకులు గంటా.మల్లికార్జున్ యాదవ్,పెంచల నాయుడు పూజ చేసి సోలార్ స్థంబాలను నాటించారు.వీటిని పొదలకూరు ప్రధాన రహదారికి ఇరువైపులా, ప్రధాన కూడళ్ళ వద్ద అమర్చనున్నారు దీంతో రాత్రివేళల్లో గ్రామాలు వెలుగులతో కళకళలాడుతున్నాయి.ముఖ్యంగా వీధులు, పాఠశాలలు, దేవాలయాల వద్ద ఈ లైట్లు ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతోంది. మహిళలు, విద్యార్థులు రాత్రివేళల్లో సురక్షితంగా సంచరించే అవకాశం ఏర్పడింది.సోలార్ ప్యానెల్‌ల ద్వారా సూర్యకాంతిని విద్యుత్‌గా మారుస్తూ పనిచేసే ఈ లైట్లు పర్యావరణానికి హానికరం కాకపోవడం విశేషం. విద్యుత్ ఖర్చు లేకుండా నిరంతరం వెలుతురు అందించడం మరో ప్రత్యేకతగా నిలుస్తోంది.

## థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద కార్మికుల ధర్నా



వెంకటాచలం/ ముత్తుకూరు (మనసులో మాట) మే 25:
నేలటూరు వద్ద ఉన్న ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద వారం రోజుల నుండి కార్మికులు వేతనాలు పెంచాలంటూ విధులు బహిష్కరించి ప్రాజెక్టు ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రాజెక్టులో ఏళ్ల తరబడి పనిచేస్తున్న తొమ్మిది వేల రూపాయలు జీతం ఇవ్వడం జరుగుతుందని దీనిని 15 వేల రూపాయలకు పెంచాలంటూ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. అలాగే ప్రతి నెల ప్రాజెక్టు యాజమాన్యం తమ అకౌంట్లోనే నేరుగా జీతాలు వేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. వీరికి ప్రతిపక్ష పార్టీల మద్దతు ఉండడంతో కార్మికులు ఆందోళన కొనసాగిస్తున్నారు. అలాగే ప్రాజెక్టు యాజమాన్యం కూడా కార్మికులతో నేటి వరకు చర్చలు జరపలేదు.

## అన్నదాన కార్యక్రమం



వెంకటాచలం/ ముత్తుకూరు (మనసులో మాట) మే 25:
మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో హనుమ జయం సందర్భంగా 11 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించిన అనంతరం చివరి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. 11 రోజులు పాటు ప్రతిరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామోత్సవం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ఈదురు రామ్మోహన్ రెడ్డి, కాగుటూరు రవీందర్ రెడ్డి, చౌక చర్ల భాస్కర్ రెడ్డి, బట్టల షాపుల యజమానులు హనుమంతరావు, శ్రీనివాసులు, శంకర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బక్రీద్ పండుగ భక్తిశ్రద్ధతో నిర్వహించుకోవాలి



పలమనేరు మే 25( మనసులో మాట ): చిత్తూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలమనేరు డి.ఎస్.పి డేగల ప్రభాకర్ పర్యవేక్షణలో పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి అధ్యక్షతన పిఎస్ కమిటీ పెద్దలతో పలమనేరు పోలీస్ స్టేషన్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.... బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ముస్లిం పెద్దలు, హిందూ పెద్దలు, బిజెపి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు గిరిజన కుటుంబానికి చెందిన ఒకరు మృతి



ఇందుకూరుపేట, మే-25,(మనసులో మాట):ఇందుకూరుపేట మండలంలో గంగపట్నం గ్రామంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. మైపాడు ఎస్టీ కాలనీకి చెందిన వెలుగు సంజీవయ్య అనే వ్యక్తి ఎండ త్రివ్రతకు మృతి చెందాడు.
?స్థానికులు తెలిపిన వివరాల మేరకు గంగపట్నం గ్రామంలోని హరిజనవాడ సమీపంలో సంజీవయ్య విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించిన స్థానిక ప్రజలు వెంటనే పోలీసులకు మరియు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు మైపాడు ఎస్టీ కాలనీకి చెందిన వెలుగు సంజీవయ్యగా గుర్తించడంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు

## గోవధను అరికట్టండి



వెంకటాచలం/ ముత్తుకూరు (మనసులో మాట) మే 25:
జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బక్రీదు పండుగ సందర్భంగా ఎలాంటి గోవధ జరగకుండా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ స్వప్న తన కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ చట్టరీత్యా నేరమని, ఈ విషయంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సి ఉందన్నారు. బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు గోవులను వధించి మాంసాన్ని పేదలకు పంపిణీ చేయడం కొన్నిచోట్ల ఉందని, కావున బక్రీద్ పండుగ నాడు ఎలాంటి గోవులను వధించడం లేకుండా చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆమె తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో నాగమణి , ఎస్ ఐ కొండారెడ్డి, వల్లూరు బస్సు వైద్యులు వానికి శంకర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అలాగే ఎలాంటి శాంతి భద్రతల సమస్య కూడా తలెత్తుకోకుండా చూసుకోవాలని ఆమె ఎస్పైని కోరారు

## తిరుపతిలోని ఆర్డిడి కార్యాలయమును సత్యసాయి జిల్లాకు మార్చండి..

### ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం.



ధర్మవరం మే 25 (మనసులో మాట)
తిరుపతిలోని ఆర్డిడి కార్యాలయమును శ్రీ సత్యసాయి జిల్లాకు మార్చాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపర్తి లోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్కు వినతి పత్రాన్ని వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూశ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అంటే చేనేత పరిశ్రమకు పెట్టింది పేరు అటువంటి ధర్మవరంలో గత 5 సంవత్సరాలుగా ధర్మవరంలో విచ్చలవిడిగా పవర్ లూమ్స్ మగ్గాలు వెలిశాయి అని, వీటిని అరికట్టాల్సిన ఆర్ డి డి ఆఫీస్ ధర్మవరనికి దాదాపు 250 కిలోమీటర్లు దూరంలో ఉండడం వలన ఎటువంటి ఉపయోగం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క శ్రీ సత్య సాయి జిల్లా లోనే ధర్మవరం, సోమందేపల్లి, ముద్దిరెడ్డిపల్లి, గోరంట్ల, ముదిగుబ్బ, కదిరి, మండలాలలో ఎక్కువ శాతం చేనేత పరిశ్రమలు ఉన్నాయి అని,అందువలన తిరుపతిలో ఉన్న ఆర్ డి డి ఆఫీస్ ను ధర్మవరంలో ఏర్పాటు చేసే విధంగా మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ధర్మవరంలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని వారు కోరారు.
కోరుతున్నాము. అలాగే ఆగస్టు 7వ తేదీ 2025వ సంవత్సరంలో జాతీయ చేనేత దినోత్సవం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ప్రతి సంవత్సరం 25 వేల రూపాయలు నేతన్న భరోసా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని,ఆ పథకాన్ని వెంటనే అమలు చేసి చేనేత కార్మికుల ఖాతాలో జమ చేయాలని కోరడం జరిగిందన్నారు.

## ముస్లిం కమ్యూనిటీ విద్యా ప్రవేశాల ప్రోత్సాహక కార్యక్రమం



పలమనేరు మే 25( ముసలో మాట ):పలమనేరు మండల ఉర్దూ ఉపాధ్యాయులు మాజీ ఫ్యాప్టో ఛైర్మన్ జనాబ్ ఎ. మునాఫ్ (రిటైర్డ్ హెడ్‌మాస్టర్) నాయకత్వంలోని గంగవరం మండలంలోని బి.డి. కాలనీ, అలియాస్ డ్రైవర్స్ కాలనీలో ముస్లిం కమ్యూనిటీ మొబిలైజేషన్ అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌మిస్ట్రెస్‌లు ఉపాధ్యాయులు ముస్లిం సమాజ సభ్యులు తల్లిదండ్రులతో సమావేశమై వారి ప్రాంతాలలో ఉన్న పాఠశాల వయస్సు గల ముస్లిం పిల్లలను గుర్తించి మంచి విద్యాభివృద్ధి భవిష్యత్తు అవకాశాల కోసం ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.
అడ్మిషన్లు ఈ విధంగా అందుబాటులో ఉన్నాయి:
1వ, 2వ తరగతి విద్యార్థులు ఎంపీపీఎస్ (ఉర్దూ) కాకతోపులో చేరవచ్చు.3వ, 4వ, 5వ తరగతి విద్యార్థులు ఎంపీఎస్ (ఉర్దూ), న్యూపేట్ లో చేరవచ్చు.
6వ నుండి 10వ తరగతి విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ఉర్దూ న్యూపేట్ పలమనేరు మండలంలో చేరవచ్చు.అదనంగాపాఠశాలల్లో 15 మంది విద్యార్థులు చేరితే రవాణా సౌకర్యం కూడా కల్పించబడుతుందని కమ్యూనిటీకి తెలియజేశారు.

## బక్రీదు ముందస్తు చర్యల్లో భాగంగా

### తహసిల్దార్ కార్యాలయంలో కమిటీ సమావేశం



ఇందుకూరుపేట, మే -25,(మనసులో మాట):రాబోయే ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ ను పురస్కరించుకుని నెల్లూరు జిల్లా ఇందూకుర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ముందస్తు చర్యల్లో భాగంగా శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ మురళి మరియు ఇందుకూరుపేట ఎస్.ఐ నవీన్ కుమార్, ముస్లిం మత పెద్దలు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలిఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మండలంలో బక్రీద్ పండుగను అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

మండలంలోని సాంప్రదాయ మతసామరస్యానికి ఎటువంటి భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, పండుగను సంతోషకరమైన వాతావరణంలో ముగించేందుకు అందరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. పుకార్లను నమ్మవద్దని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పండుగ ఏర్పాట్లలో శాంతిభద్రతలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, నిబంధనలకు లోబడి పండుగను జరుపుకోవాలని ఇందుకూరుపేట ఎస్.ఐ నవీన్ కుమార్ మరియు తాసిల్దార్ మురళి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మండల పరిధిలోని ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొని, పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## "కార్పొరేట్ బడులు వద్దు ప్రభుత్వ బడులే ముద్దు" పోస్టర్‌ను

### ఎం ఈ ఓ. చేతుల మీదగా పోస్టర్ విడుదల.



ఉరవకొండ ఉరవకొండ... ఉరవకొండ విద్యా శాఖ కార్యాల యంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోఉరవ కొండ విద్యా శాఖా అధికారి ఈశ్వరప్ప యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి భీమేష్, పి ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హిరణ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మన పిల్లల మంచి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి బిడ్డకూ నాణ్యమైన విద్యను అందించడం, మన ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవడం అందరి ప్రాథమిక బాధ్యత." ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు లభించే అద్భుతమైన ప్రయోజనాలను ఉంటాయని వారు తెలిపారు.అదేవిధంగా నేటి సమాజంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను కేవలం ఒక వ్యాపారంగా మార్చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ బడుల్లో ఎలాంటి ఫీజులు లేకుండా అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందుతుంది.అదే కార్పొరేట్ బడుల్లో అడ్మిషన్, ట్యూషన్, యూనిఫాం, బుక్స్ పేరుతో తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నారు.చదువుతో పాటు ఆటలు, కళలు,సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రభుత్వ బడులు ప్రాధాన్యతనిస్తాయి.కార్పొరేట్ బడుల్లో కేవలం మార్కులు, ర్యాంకులు, హోంవర్క్‌ల పేరిట విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి పెంచుతున్నారు. విద్యా హక్కు చట్టం మన ఆయుధం- ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకోవడం మన కర్తవ్యం" అని విద్యార్థి సంఘాల నాయకులు స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు కార్పొరేట్ మాయలో పడి అప్పులపాలు కాకుండా, సకల వసతులు మరియు నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో నాయకులు మంజు నాయక్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతగా పరిష్కరించాలి

## .....జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



మదనపల్లి, మనసులో మాట మే 25 : మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తోపాటు.. మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి లు అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ ల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీలను వేగవంతంగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని, గ్రీవెన్స్ పై ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు మదనపల్లి మండలం బసినికొండ గంగమ్మ గుడి వీధికి చెందిన జి కస్తూరి తన భర్త మరి మంచి దాదాపు పది సంవత్సరాలు అవుతున్నదని కుటుంబానికి ఎలాంటి ఆధారం లేదని వితంతు పింఛను మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు. మదనపల్లి మండలం రామాచార్లపల్లి కు చెందిన శారద తన భర్త ఏపీఎస్ఆర్టీసీ నందు ఉద్యోగం చేస్తూ బైక్ ప్రమాదంలో మరణించడం జరిగిందని అప్పటినుండి తనకు రూ. 2901 మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా పెన్షన్ వస్తున్నదని తనకు ఇద్దరు పిల్లలు ఉండటం వలన ఈ డబ్బుతో జీవించడం కష్టంగా ఉన్నది తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఆర్థిక పరిస్థితి బాగుగా లేదని నాకు ప్రభుత్వం ద్వారా ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 393 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జాయింట్ కలెక్టర్ ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తప్పొప్పులు సరిచేసుకుందాం.. భవిష్యత్ ప్రణాళికను నిర్ణయించుకుందాం..

## ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్.



ధర్మవరం మే 25 (మనసులో మాట) తప్పొప్పులను సరి చేసుకుంటూ భవిష్యత్ ప్రణాళికలను నిర్ణయించుకోవాలని టిడిపి శ్రేణులకు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మహానాడు ఏర్పాట్లపై రూరల్ మండల నాయకులతో సమావేశాన్ని నిర్వహించి, పలు విషయాలను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మే నెల

27, 28తేదీల్లో జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఏడాది కాలంలో ఎన్ని సమావేశాలు నిర్వహించుకున్నా.. మహానాడుకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇక్కడ ఏడాది కాలంలో జరిగిన సంఘటనలను చర్చించుకుంటూ ఏమైనా మనం చేయలేని పనులు ఉన్నాయా అన్నదికూడా విశ్లేషించుకుంటామన్నారు. అదే విధంగా భవిష్యత్ లో చేపట్టబోయే వాటి గురించి కూడా తీర్మాణాలు చేసుకుంటామన్నారు. ఈసారి పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించుకుంటున్నామని.. అన్ని క్లస్టర్ల పరిధిలో వేదికలు ఉంటాయన్నారు. గతంలో మహానాడు కార్యక్రమం రాష్ట్రంలో ఎక్కడ జరిగినా అనేక వ్యయప్రయాసల కోర్చి వెళ్లే వారమని.. ఈసారి మన ప్రాంతం నుంచి మనం నేరుగా పాల్గొనే అవకాశం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో మనం స్థానికంగా ఉన్న అంశాల గురించి చర్చించుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకే సభ్యత్వం ఉన్న ప్రతి కార్యకర్త ఐడెంటిటీ కార్డుతో పాటు హాజరు కావాలన్నారు. గత ఏడాది కాలంలో క్లస్టర్ పరిధిలో ఎవరైనా చనిపోయి ఉంటే వారిని స్మరించుకుంటూ.. సీనియర్లను సన్మానించుకుంటూ కార్యక్రమం ఉంటుందన్నారు. భవిష్యత్ లో మనం చేపట్టబోయే కార్యక్రమాలు కూడా ఇక్కడే నిర్ణయించబడుతాయన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ధర్మవరం పట్టణంలోని ఐదు క్లస్టర్ల పరిధిలో నిర్వహించబోయే మహానాడు వేదికలను పరిశీలించారు. ఎర్రగుంట సర్కిల్ తెలుగుదేశంపార్టీ క్యాంప్ కార్యాలయం, పి.ఆర్.టి స్ట్రీట్ షాది మహల్, కేపిటి స్ట్రీట్ కొత్త ఆర్యవైశ్య సత్రం, శాంతినగర్ శ్రీరాముని కళ్యాణమండపం, కొత్తపేట శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపాల్ని శ్రీరామ్ ప్రత్యక్షంగా చూశారు. అక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయాలి, ఎల్.ఈ.డీ స్క్రీన్లు, వేదిక తదితర వాటికి సంబంధించి శ్రీరామ్ నాయకులకు పలు సూచనలు చేశారు. రెండు రోజుల పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా కార్యక్రమం జరిగేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వారు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై శాఖల వారీగా సమీక్ష సమావేశం

**– జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**






తిరుపతి ప్రతినిధి (మనసులో మాట)మే 25

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై వర్చువల్ విధానంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరైన రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలని సూచించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్, ఇుణా పరిధిలో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నగర అభివృద్ధికి అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ూ××జ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మరింత మెరుగు పరచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. రేషన్ పంపిణీలో ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువుల్లో పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా శాఖల అధికారులు స్పందనాత్మకంగా పనిచేయాలన్నారు,జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేసవి దృష్ట్యా ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ శారదా దేవి, పంచాయతీ అధికారి సుశీలా దేవి, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ూ××జ జోన్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఎస్ ఈ ఆర్ అండ్ బి రాజా నాయక్, సివిల్ సప్లై అధికారి రాజు, ఇరిగేషన్ డి ఈ, రాధా కృష్ణా , గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, ఉద్యాన శాఖ అధికారి శివకుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు. సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మౌలిక అవసరాల లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయం

**అమృత్ పథకం ద్వారా పట్టణ అభివృద్ధికి రూ. 16.5 కోట్లు మంజూరు**

**పనుల్లో నాణ్యత... రాజీ పడొద్దని కాంట్రాక్టర్ కు సూచించిన ఎమ్మెల్యే**

పలమనేరు మే 25( మనసులో మాట):పలమనేరు పట్టణ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ పథకం కింద వాటర్ సప్లై కొరకు పలమనేరు మున్సిపాలిటీకి రూ.14.30 కోట్ల నిధులు, స్వచ్ఛభారత్ ద్వారా బ్యూటిఫికేషన్ కొరకు రూ. 2.2 కోట్లు మొత్తం రూ. 16.5 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.ఈ మేరకు టెండర్ దక్కించుకున్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులు పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు సంస్థ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.



అమృత్ పథకం రూ.14.30 కింద చేపట్టనున్న ముఖ్యమైన పనుల్లో ట్యాంకుల నిర్మాణం,పైప్ లైన్ పనులు ఉండగా స్వచ్ఛ భారత్ ద్వారా పలమనేరు పెద్ద చెరువు బ్యూటీఫికేషన్‌కు రూ.2.5 కోట్లు కేటాయించగా గంటావూరులో 4.5 లక్షల కిలోలీటర్ల సామర్థ్యంతో భారీ నీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే గడ్డూరులో 3 లక్షల కేఎల్ సామర్థ్యంతో మరో ట్యాంక్, పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో 2.5 లక్షల కేఎల్ కెపాసిటీతో నీటి నిల్వ ట్యాంక్ నిర్మాణం జరగనుంది. అదనంగా పట్టణ పరిధిలో పాత పైప్‌లైన్ల మరమ్మతులు కొత్త పైప్‌లైన్ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులు కూడా చేపట్టనున్నారు.

ఈ పనులు పూర్తయితే పలమనేరు పట్టణంలో తాగునీటి సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి నిల్వ సామర్థ్యం కూడా పెరగనుంది.

పెద్ద చెరువు అభివృద్ధితో పట్టణ సౌందర్యం మరింత ఆకర్షణీయంగా మారనుండగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.పట్టణ అభివృద్ధి, ప్రజల మౌలిక అవసరాల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సంస్థకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ సువిరావ్, జిల్లా ప్రజా ఆరోగ్య శాఖ సాంకేతిక అధికారి పుష్పగిరినాయక్ తో పాటు మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరులో దారుణం:

## గర్భవతిని ఢీకొట్టి పరారైన బైక్ రాయుళ్లు..

గూడూరు(మనసులో మాట )మే 25:

గూడూరు పట్టణంలోని కోర్టు సెంటర్ సమీపంలో అత్యంత వేగంతో దూసుకొచ్చిన కొందరు యువకులు, అమాయకపు గర్భవతిని, ఆమె భర్తని ఢీకొట్టి, కనీస మానవత్వం కూడా లేకుండా అక్కడి నుండి పరారైన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

మంగళవారం మధ్యాహ్నం కోర్టు సెంటర్ ప్రాంతం జనసందోహంతో ఉన్న సమయంలో, ఈ సంఘటన చోటు చేసుకుంది.నీలం (బ్లూ) రంగు పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు యువకులు, అతివేగంతో, అజాగ్రత్తగా వాహనాన్ని నడుపుతూ బైక్ వెళుతున్న భర్తని భార్య అయిన గర్భవతిని వెనుక నుంచి బలంగా ఢీకొట్టారు.ఈ ప్రమాదంలో సదరు మహిళ రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడింది సంఘటన జరిగిన వెంటనే స్థానికులు, బాధితురాలిని గమనించిన ప్రజలు ఆందోళన చెందారు.అయితే, కింద పడి ఉన్న మహిళను చూసి కూడా, ఆ యువకులు తమ బైక్‌ను ఆపకుండా వేగంగా అక్కడి నుంచి పరారయ్యారు.ఈఅమానవీయ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పట్టణంలో ఇటువంటి "పోకిరి" వేషాలతో వాహనాలను నడుపుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.బాధితురాలిని వెంటనే స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.సంఘటనపై కేసు నమోదు చేసుకున్న గూడూరు పోలీసులు, కోర్టు సెంటర్,పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా (జజుఎ) ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.నిర్లక్ష్యంగా వాహనం నడిపి,ప్రమాదం జరిగిన తర్వాత పారిపోవడం చట్టరీత్యా నేరం.ఇలాంటి వ్యక్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, ముఖ్యంగా గర్భిణీలు వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఈ ఘటనకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిసినా లేదా అనుమానిత వ్యక్తుల వివరాలు తెలిసినా వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయవలసిందిగా



కోరడమైనది..

సీఐ : 9440786343

ఎస్ఐ : 9492523299

ఎస్ఐ : 9100244099

KANCHARLA
మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు





# పంచాయతీ వనంతో గ్రామాలకు
# హరిత హారం

- వుడ్ బ్యాంకు కోసం దేశీయ వృక్ష జాతి మొక్కలతో ప్రతి గ్రామ పంచాయతీ లోనూ ప్రత్యేక వనాలు
- ఆదాయం తెచ్చే మొక్కల పెంపకం ద్వారా పంచాయతీలకు ఆర్థిక వృద్ధి
- పంచాయతీరాజ్ శాఖ, అటవీ శాఖలు ప్రత్యేక ఎంఓయూ కుదుర్చుకుని ముందుకు వెళ్లాలి
- రాజనగరంలోని అటవీ శాఖ ప్రాంతీయ పరిశోధన కేంద్రాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పంచాయతీలకు ఆర్థిక వృద్ధి
- రాజనగరంలోని అటవీ శాఖ ప్రాంతీయ పరిశోధన కేంద్రాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## మొక్కల పెంపకం భావి తరాలకు నేర్పించాలి

**రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 25:**

'ప్రతి గ్రామ పంచాయతీలోనూ దేశవాళి జాతి మొక్కలతో ప్రత్యేక వనాన్ని తయారు చేయాలి. మొక్కలను పెంచే బాధ్యతను గ్రామస్తులు తీసుకోవాలి. గ్రామీణ ప్రజలను భాగస్వామ్యం చేస్తేనే మొక్కల ఎదుగుదల సాఫీగా సాగుతుంది. పర్యావరణ పరిరక్షణతోపాటు దేశీయ మొక్కలను ఎక్కువగా పెంచితే ప్రకృతి సమతుల్యత సాధ్యమవుతుంది. వెంటనే దీనిపై దృష్టి సారించి పంచాయతీరాజ్ అధికారులు, అటవీ శాఖ అధికారుల సంయుక్తంగా ఎంఓయూ కుదుర్చుకుని వన యజ్ఞం చేపట్టాల'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా సోమవారం ..మిగతా 2లో



## ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుతో పారిశ్రామిక అభివృద్ధికి నాంది

2

- ప్లేవరపల్లిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి వర్చువల్ గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రతీ ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మహిళలు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

## గోదావరి పుష్కరాల నిర్వహణతో అందరి అభినందనలూ అందుకోవాలి..

- దేశం మొత్తం మాట్లాడుకునేలా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి
- పరిశ్రమల ప్రతినిధులతో ఉప ముఖ్యమంత్రి కీలక భేటీ
- వారి అభిప్రాయాలను తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం పరంగా పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం
- మార్గదర్శకాలు అనుసరించి పరిశ్రమల నిర్వహణ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి
- పరిశ్రమల సీఎస్ఆర్ నిధులను పుష్కరాల పనులకు, పర్యావరణ పరిరక్షణకు అనుసంధానించి వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

2



## మహిళ వడదెబ్బకు గురి

- పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇవ్వడానికి వచ్చి
- తక్షణం స్పందించిన అధికార యంత్రాంగం
- వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా కూడా అర్జీలు స్వీకరణ
- జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి

2

## డిజిటల్ మహానాడు ఘనంగా నిర్వహిద్దాం....

- చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్
- టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు రాష్ట్ర వేర్హౌస్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు



**చింతలపూడి( మనసులో మాట ) మార్చ్ 25:**

చింతలపూడి ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్, టిడిపి చింతలపూడి నియోజకవర్గ అబ్జర్వర్ రావి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చింతలపూడి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో చింతలపూడి నియోజకవర్గ డిజిటల్ మహానాడు 2026 సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని డిజిటల్ మహానాడు విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.డిజిటల్ మహానాడును గ్రామ స్థాయి నుంచి విజయవంతంగా నిర్వహించేలాఈ ..మిగతా 2లో

## అర్జీదారులకు న్యాయమైన పరిష్కారం చూపాలి



10

# పంచాయతీ వనంతో గ్రామాలకు హరిత హారం

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం రాజనగరంలోని ప్రాంతీయ అటవీ అభివృద్ధి కేంద్రాన్ని పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అక్కడ పెంచుతున్న దేశీయ జాతి మొక్కలను, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఎన్ని మొక్కలు ఉన్నాయి..? వాటి ప్రత్యేకతలు ఏమిటి? ఆ మొక్కలను పెంచటం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటన్న విషయాలను అటవీ అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ప్రతి మొక్క వివరాన్ని జాగ్రత్తగా విన్నారు. సుమారు 400 రకాల విభిన్న జాతుల మొక్కలు, రెండు లక్షలకు పైగా ఉన్నాయని తెలుసుకుని ఆశ్చర్యపోయారు. ఈ మొక్కలను సద్వినియోగం చేసుకునేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అప్పటికప్పుడు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజని ఆదేశించారు. అటవీ అధికారులతో ప్రత్యేక ఎంఓయూ కుదుర్చుకుని విశిష్టమైన ఈ




మొక్కలను ప్రతి పంచాయతీలో నాటేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ పనులు వెంటనే జరిగేలా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "దేశీయ మొక్కలను నాటడం వల్ల పండ్లు, ఫలాలతోపాటు మన నాగరికత పరిఢవిల్లుతుంది. దీనికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. వచ్చే తరాలకు సైతం దేశీ మొక్కల వల్ల ప్రయోజనాన్ని తెలియజేయాలి" అన్నారు.

# డిజిటల్ మహానాడు ఘనంగా నిర్వహిద్దాం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి నాయకుడు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రజల్లో విస్తరణ, మరియు మహానాడు కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే అంశాలపై దిశానిర్దేశం చేశారు.

# మహిళ వడదెబ్బకు గురి

**-రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన కల్లేపల్లి ప్రియాంక ఎండ తీవ్రత, వడగాల్పుల ప్రభావంతో అస్వస్థతకు గురికాగా అధికారులు తక్షణమే స్పందించారు. ఆమెకు వెంటనే నీరు అందించి ప్రాథమిక చికిత్స చేయడంతో పాటు నర్సింగ్ సిబ్బందిని పిలిపించి రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామమూర్తి మాట్లాడుతూ ప్రియాంకకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె ఆరోగ్యం కుదుటపడేలా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

# అరాచక పాలనతో

## 11 స్థానాలకు పరిమితమైన వైసీపీ

- * ఎమ్మెల్యే బొలిశెట్టి

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 25 :**

జగన్ అవినీతి, అరాచక పాలనతో రాష్ట్రం సర్వనాశనం అయిందని ప్రజలు గ్రహించి వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని, ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ తప్పుడు నైజం మారటం లేదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 70 మంది లబ్ధిదారులకు రూ.36,46, 237ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు రెండేళ్లలో మొత్తం 972 మంది లబ్ధిదారులకు రూ.6,51,88, 474లు విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందించామని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవటమే ప్రధాన ఎజెండాగా వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వం పై విషప్రచారం చేస్తున్నారన్నారు.

# ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటుతో పారిశ్రామిక అభివృద్ధికి నాంది

**కొత్తపేట (మనసులో మాట )మే 25**

ప్రతీ ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం రావులపాలెం మండలం దేవరపల్లి లో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు, ఆర్డీఓ జి.మమ్మి,జోనల్ మేనేజర్ రమణారెడ్డి ,డి ఎల్ డి ఓ రాజేశ్వరరావు,ఇండస్ట్రియల్ జిమ్ అరుణ, ఏపీ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టపర్తి భారతి,యువ నాయకుడు బండారు సంజీవ్ తో కలిసి వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బండారు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం మండలం దేవరపల్లిలో 3 ఎకరాల 30 సెంట్ల స్థలంలో మంచి కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కోనసీమ లాంటి మారుమూల జిల్లాలో, మారుమూల ప్రాంతంలో ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ను ఏర్పాటు



చేయడం ద్వారా ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడానికి, పారిశ్రామిక అభివృద్ధికి నాంది పలకడం జరుగుతుందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఎన్డీఏ కూటమి నేతృత్వంలో ఎమ్ఎస్ఎమ్ఈ పరిశ్రమల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం కోసం కృషి చేస్తున్నారన్నారు. త్వరితగతిన ఈ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. యువకులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత, మహిళా పారిశ్రామికవేత్తలు సొంతంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేలా తయారీ పరిశ్రమలుగాని, సేవా రంగ పరిశ్రమలుగాని, స్టోరేజెస్ గాని, అసెంబ్లింగ్ యూనిట్లు, కొబ్బరి, అరటి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుచేసుకుని అభివృద్ధి చెందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# గోదావరి పుష్కరాల నిర్వహణతో అందరి అభినందనలూ అందుకోవాలి..

**కోస్తాంధ్ర బ్యూరో**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గురించి మాట్లాడుకునేలా గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సూచించారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా ఆయన సోమవారం స్థానిక ఆర్ఎంసీ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రానున్న ఏడాది కాలంలో గోదావరి పుష్కరాల పనులను అత్యంత సమర్థవంతంగా చేపట్టాలని, ప్రత్యేకించి ఉభయ గోదావరి జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

**సీఎస్ఆర్ నిధులతో పుష్కరాల అభివృద్ధి పనులు..**

పరిశ్రమల తరపున ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక గ్రామ పంచాయతీలు నిధులు కోరినప్పుడు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద వచ్చే నిధులను ప్రత్యేకంగా పుష్కరాల నిర్వహణకు వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ నిధుల ద్వారా పుష్కరాల ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనం, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టే విధంగా పరిశ్రమలు సహకరించాలని కోరారు. సీఎస్ఆర్ నిధులను విస్తృతంగా వినియోగిస్తూ ప్రజలను భాగస్వాములుగా మార్చి, చైతన్యపరుస్తూ కాలుష్యాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

**పరిశ్రమలకు వెన్నంటి ఉంటాం - ప్రజారోగ్యం ముఖ్యం**

"నేను పరిశ్రమల తాలూకు కష్టనష్టాలు తెలిసినవాడిని. పరిశ్రమల క్షోభ తెలిసినవాడిగా మీకు వెన్నంటి ఉంటాను. పూర్తి సహకారం అందిస్తాను" అని ఉప ముఖ్యమంత్రి పరిశ్రమల ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. అదే సమయంలో ప్రస్తుతం 15 మిల్లీగ్రామ్ పర్ యూనిట్ స్థాయిలో కాలుష్యం నమోదవుతోందని తెలిసిందని చెబుతూ.. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పరిశ్రమలు నడపాలని సూచించారు. పరిశ్రమల ప్రతినిధులు కోరిన సమస్యలకు తప్పకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇస్తూనే, పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక అధికారులతో సమన్వయం చేసుకోవాలని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ: పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) చైర్మన్ పి కృష్ణయ్య మాట్లాడుతూ ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా శ్రద్ధ చూపించారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు స్థానిక అవసరాలను బట్టి పరిశ్రమల సహకారాన్ని తీసుకుంటామని, దీనిపై జిల్లా కలెక్టర్లతో ప్రత్యేకంగా చర్చిస్తామని వెల్లడించారు.

**నియంత్రణకు కట్టుబడి ఉన్నాం: పరిశ్రమల ప్రతినిధులు**

ఉప ముఖ్యమంత్రి పిలుపునకు పరిశ్రమల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తాము కచ్చితంగా కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నామని, నిబంధనల మేరకే తమ పారిశ్రామిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన ధృవపత్రాలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు అందజేస్తామని తెలిపారు.

# అయ్యయ్యో.. గబ్బర్ సింగ్ పారిపోయావా?!

**రాజమహేంద్రవరం (మనసులో మాట) మే 25:**



గత ఎన్నికల ముందు కాకినాడ ఎన్నికల సభలో రెల్లి జాతిలో పుట్టడం అంటే అదృష్టమని.. నేను రెల్లి జాతిని దత్తత తీసుకుంటానని చెప్పిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మమ్మల్ని చూసి నేడు పారిపోయారని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాజమండ్రి పట్టణ అధ్యక్షుడు తాటిపాక మధు విమర్శించారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి పుష్కరాల నేపథ్యంలో పరిశీలనకు విచ్చేసిన సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆయనను కలవడానికి ఉదయం 6 గంటల నుండి మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. పోలీసులు పెద్ద ఎత్తున ఆందోళనకారుల వద్దకు వచ్చి మేము ఆయనను కలవనిస్తామని, మీరు జెండాలు తీసివేయాలని చెప్పడంతో కొద్ది సేపు ఆందోళన విరమించడం జరిగింది. మూడు గంటలు అక్కడే నిరీక్షిస్తే.. పవన్ బయటకు రాగానే కార్మికులను చూస్తూ చెయ్యి ఊపుతూ పారిపోయారని, కనీసం వినతి పత్రం స్వీకరించకపోవడంతో మున్సిపల్ కార్మికులు గేటు వద్ద కూర్చుని ఆందోళన చేశారు. సుమారు గంట పాటు గేట్లు వేసి ఆందోళన చేపట్టారు. "గబ్బర్ సింగ్ పారిపోయావా, మా గోడు వినవా.. మున్సిపల్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. జిందాబాద్ ఏఐటీయూసీ జిందాబాద్".. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ధర్నా అనంతరం ఏడీసీ వద్దకు వెళ్లి వినతి పత్రం అందజేశారు. అనంతరం తాటిపాక మధు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు లక్ష మంది యాత్రికులు వస్తారని కేవలం 1200 మంది కార్మికులతో పుష్కరాలు పని చేయగలమా అని ఆయన ప్రశ్నించారు. పుష్కరాల్లో భాగంగా సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండు చేశారు.ఆప్కస్ ను ఎత్తివేసే కుట్ర ఆపాలని, ఆప్కాస్ లో మరణించిన కుటుంబీకులకు ఆప్కాస్ ద్వారా జీతాలు ఇవ్వాలని, ఇరవై ఒక్క వేలు జీతాలు తగ్గిస్తే గోదావరి పుష్కర సందర్భంగా ముందుగానే సమ్మె చేస్తామని మధు హెచ్చరించారు. చాలా సంవత్సరాలగా రిక్షా కార్మికులు కేవలం రూ.9 వేలతో పని చేస్తున్నారని, ఇప్పుడున్న పరిస్థితుల లో ఎవరైనా రూ.9 వేలతో కుటుంబాన్ని ఈడ్చగలమా అని ఆయన ప్రశ్నించారు. రిక్షా కార్మికులను ఆప్కోస్ లో విలీనం చేసి రూ.21 వేలు జీతం ఇవ్వాలని మధు కోరారు. 60 సంవత్సరాలు నిండిన కార్మిక కుటుంబాలలో ఒకరికి వెంటనే ఉద్యోగం కల్పించాలని, కొత్తగా ఉద్యోగాలు వచ్చిన వారికి రూ.21 వేలు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని మధు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు ధనాల దుర్గమ్మ, రాష్ట్ర కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కాకి శారద, జిల్లా ఉపాధ్యక్షురాలు పీ పోలమ్మ, పట్టణ ఆఫీస్ బ్యారర్ దేవి, రమణ, సరస్వతి, జ్యోతి, దుర్గ సుగుణ, అప్పారావు, దుర్గా ప్రసాద్, తేజ, లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.





## డిజిటల్ మహానాడు విజయవంతానికి నాయకుల సమయాత్తం

**జగ్గంపేట,(మనసులో మాట) మే 25**

ఇర్రిపాక క్లస్టర్ 8 పరిధిలో జరగనున్న డిజిటల్ మహానాడును విజయవంతం చేసేందుకు నాయకులంతా సమాయత్తమయ్యారు. మహానాడు విజయవంతానికి ప్రతి నాయకుడు కృషి చేయాలని తీర్మానించారు.రావులమ్మ నగర్ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చిన్న బాబు, కోఇంచార్జ్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా బస్వా చిన్న బాబు మాట్లాడుతూ టీడీపీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు ఈసారి మహానాడును క్లస్టర్ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఎన్టీఆర్ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మారుమోగేలా కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు.టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని వివరించారు.

## స్వచ్ఛ సంకల్పానికి ప్రజలు సహకరించాలి

**పెద్దాపురం (మనసులో మాట) మే 25;**

స్వచ్ఛ సంకల్పానికి ప్రజలు సహకరించాలని తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయ రంగనాగ్ కోరారు. సోమవారం సామర్లకోటలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబురాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సంకల్ప కార్యక్రమానికి ప్రజలంతా సహకరిస్తూ తడి చెత్త, పొడి చెత్త పద్ధతిని పాటించాలని సూరిబాబు రోజు కోరారు. రోడ్లపై చెత్త వేస్తే సహించేది లేదని, కఠిన చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు



# రాజపూడిలో డిజిటల్ టిడిపిమహానాడు

## పసుపు జెండా రెపరెపలతో విజయవంతం చేయాలి

- **క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు**

**జగ్గంపేట (మనసులో మాట) మే 25**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పసుపు పండుగ మహానాడు 2026ను ఈసారి డిజిటల్ రూపంలో మల్లిసాల క్లస్టర్ కేంద్రంగా రాజపూడిలో ఘనంగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది.

**అరుదైన అవకాశం, అద్భుతమైన వేదిక**

మే 27, 28 తేదీల్లో రాజపూడిలోని చెల్లా నాగేశ్వరరావు కల్యాణ మండపంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై మహానాడు ప్రత్యక్ష ప్రసారం. ఇంధనం పొదుపు దేశానికి మేలు అనే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నినాదానికి మద్దతుగా వర్చువల్‌గా జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించనుంది.

**నాయకుల పిలుపు**

క్లస్టర్ ఇంచార్జ్ పైడిపాల సూరిబాబు మాట్లాడుతూ, "తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి. మల్లిసాల, వెంగయ్యమ్మపురం, రాజపూడి, కృష్ణాపురం, గోవిందపురం, మన్యంవారిపాలెం, సీతారామపురం, జె.కొత్తూరు గ్రామాల నుంచి పసుపు దండు కదలిరావాలి" అని పిలుపునిచ్చారు.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అగ్రనేతలు**

సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఈ డిజిటల్ మహానాడును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.





**ఇది కేవలం కార్యక్రమం కాదు ఉద్యమం**

ఇది టెక్నాలజీతో టీడీపీ వేస్తున్న కొత్త అడుగు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా జరిగే ఈ మహానాడును ప్రతి తెలుగుదేశం అభిమాని, కార్యకర్త పండుగలా జరుపుకోవాలని కాకినాడ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు కోరారు. రండి, కదలిరండి. రాజపూడి వేదికగా పసుపు సైన్యం సత్తా చాటుదాం. అంటూ క్లస్టర్ పరిధిలోని గ్రామాలనుంచి డిజిటల్ మహానాడుకు తరలిరావాలని రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, క్లస్టర్ ఇన్చార్జి కొల్లి రామకృష్ణ, యూనిట్ ఇన్చార్జి కే.శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో మల్లిశాల క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



### ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంఘంలో

## నూతన నియామకాలు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

తూర్పు కాపు సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తామని ఆల్ ఇండియా తూర్పు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ నాయుడు అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తూర్పు కాపు సంఘం బలోపేతానికి జిల్లా కమిటీలను, మండల కమిటీలను ఆయన వేశారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ గా కలిసెట్టి అచ్చంనాయుడు, సహాధ్యక్షుడిగా బద్దు కొండ వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా వల్లి రెడ్డి సత్యనారాయణ, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షునిగా ఎంఎస్ఆర్ శీను కొనసాగుతారని తెలిపారు. నూతనంగా తూర్పు గోదావరి జిల్లా సహా అధ్యక్షునిగా రెడ్డి అప్పలనాయుడు, రాజమండ్రి రూరల్ మండలం అధ్యక్షునిగా అట్టాడ శ్రీను, రాజమండ్రి రూరల్ మండలం సహా అధ్యక్షునిగా కలగా రమణ, రాజమండ్రి రూరల్ సహాయ కార్యదర్శి అప్పన్న కాసులు, తూర్పు గోదావరి జిల్లా కోశాధికారిగా అంబళ్ల శంకర్, తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పొగిరి నాగరాజు, ఉపాధ్యక్షులుగా పిన్నింటి నారాయణరావు గొర్రెల చిన్నారావు, బెవర కోటేశ్వరరావు, సాటిలైట్ సిటీ అధ్యక్షునిగా యర్రా ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా రుంకాని రవి, నియమితులయ్యారు. పదవులు తీసుకున్న వారంతా సంఘ పటిష్టతకు కృషి చేయాలని కోరారు.

## నేడు జగ్గంపేటలో

## దళిత క్రైస్తవ ఐక్య వేదిక

- జయప్రదం చేయాలని దళిత సంఘాలు పిలుపు

**జగ్గంపేట (మనసులో మాట) మే 25**

ఈ నెల 26న జగ్గంపేటలో జరిగే దళిత క్రైస్తవ ఐక్య వేదిక ను జయప్రదం చేయాలని క్రిస్టియన్ నాయకుడు కుండ జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశిష్ట నాయకులు పాల్గొంటున్నారని, మంద కృష్ణ మాదిగ , మాజీ ఎంపీ హర్ష కుమార్ , మాజీ ఐపీఎస్ సునీల్ కుమార్ , సుందర్ కుమార్, తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జుత్తుక నాగేశ్వరరావు , వల్లూరి సత్యానందం. శ్రీమంతుల భాస్కరరావు. కిషోర్ . క్రిస్టఫర్ .పండు. తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.



# నిజాయితీగా 'గోదావరి' కాలుష్య నివారణకు చర్యలు చేపడదాం

- 'కాలుష్య రహిత గోదావరి పుష్కరాలు' నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- గోదావరిలో కలిసే కాలుష్య జలాలపై సమగ్ర ఆడిట్ చేపట్టాలి
- సమస్య ఎక్కడుందో తెలుసుకుంటే ఆచరణ సులభం అవుతుంది
- ఆంధ్ర పేపర్ మిల్స్ వ్యర్థ జలాల నిర్వహణకు వేగంగా ప్రత్యామ్నాయం అవసరం
- శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థ జలాల నిర్వహణ జరగాలి

**కోస్తాంధ్ర బ్యూరో చీఫ్రా జమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

'గోదావరి నదిలోకి కలిసే కాలుష్య కారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తి స్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక ఇవ్వండి..ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు ఏమిటి..? భవిష్యత్తులో చేయబోయే పనుల మీద స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేయండి' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉన్నత అధికారులు, తూర్పు గోదావరి జిల్లా అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను 'కాలుష్య రహిత గోదావరి' థీమ్ తో సాకారం చేసి నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం 6 గంటలకు పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్య కారక ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. పుష్కరాల్లో చేయాల్సిన పనుల తీరు, త్వరలో చేపట్టబోయే పనుల ప్రణాళికను స్వయంగా పరిశీలించారు. గోదావరి గట్ల సుందరికీరణ పనులు ఎంత వరకు వచ్చాయనేది, పుష్కరాల నేపథ్యంలో గట్లను ఎలా తీర్చిదిద్దబోతున్నది అధికారులు వివరించారు. ఈ సందర్భంగా చింతాలమ్మ ఘాట్ వద్ద నల్లా ఛానల్ ద్వారా రాజమహేంద్రవరం మురుగునీరు గోదావరిలోకి కలిసే ప్రాంతాన్ని పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. నది తీరంలో జరుగుతున్న కాలుష్యం తీరును స్వయంగా చూశారు. నీటిని ఎలా శుద్ధి చేస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలను వేరుచేసే విధానాన్ని చూశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలిస్తూ



"గోదావరి లోకి రోజు వారీ సుమారుగా 55 ఎంఎల్.డీ (మిలియన్ లీటర్స్ పర్ డే) మురుగు నీరు వస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఈ మురుగు నీటిని శుద్ధి చేసే విధానం శాస్త్రీయంగా జరగాలి. మురుగు నీటిని నేరుగా గోదావరిలోకి వదలడం వల్ల జలాలు కలుషితం అవుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై దృష్టి సారించాలన్నారు.

**నిధులను సత్కార్యం కోసం వినియోగించుకుందాం..**

"గోదావరి పుష్కరాలకు ఖర్చు చేసే ప్రతి పైసాను ప్రజలకు ఉపయోగపడే, గోదావరి నది తీరాన్ని కాపాడే మంచి పనులకు ఉపయోగించుకోవాలి. మొదట కాలుష్య కారక అంశాలపై పూర్తి స్థాయి ఆడిట్ జరగాలి.. తర్వాత దానిని ఎలా అధిగమించాలి అనే అంశాల పట్ల దృష్టి సారించవచ్చు. కేవలం లెక్కలతో సరిపెట్టకుండా పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్లాం. కేంద్ర జల శక్తి ద్వారా ఎన్ఆర్సీపీ నిధులు రూ. 416 కోట్లలో రూ. 95 కోట్ల నిధులకు పరిపాలన అనుమతులు వచ్చాయి. ఈ నిధులతో కొత్త ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాలి. పూర్తి స్థాయిలో మురుగు లేకుండా జలాలను గోదావరిలోకి విడిచిపెట్టి బాధ్యతను తీసుకోవాలి" అని ఆదేశించారు.

**పేపర్ మిల్లు కాలుష్యంపై ఆరా..**

ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్య జలాలు గోదావరి లోకి విడుదలవుతున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య నుంచి వివరాలు అడిగారు. ప్రస్తుతం పేపర్ మిల్లు ద్వారా బయటకు వచ్చే వ్యర్థాలను దూరంగా లంకల్లో విడిచి పెడుతున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా ఆ కంపెనీ మరో ప్రాంతంలో శుద్ధి చేసేందుకు ఆలోచిస్తోందని ఆయన తెలియజేశారు. ప్రత్యామ్నాయ పనులు వేగంగా జరిగేలా చూడాలని, అప్పటి వరకు మరో శుద్ధి ప్లాంట్ నిర్మించుకునేలా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.







**ఆసాంతం పరిశీలిస్తూ...**

బోటులో ప్రయాణిస్తున్న దగ్గర నుంచి మున్సిపల్ కార్యాలయానికి చేరుకునే వరకు గోదావరి కాలుష్య నివారణకు తీసుకోబోతున్న చర్యలను పవన్ కళ్యాణ్ అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రత్యక్షంగా ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్దకు వెళ్లి వేరు చేస్తున్న వ్యర్థాలను సైతం చూశారు. ఆ వ్యర్థాలను ఏం చేస్తారని అడిగి తెలుసుకున్నారు. వ్యర్థ జలాలను శుద్ధి చేయడానికి ప్రస్తుతం ఎలాంటి శాస్త్రీయ పద్ధతి ఉపయోగిస్తున్నారని వివరాలు అడిగారు. నూతన విధానాలు వస్తున్నాయని దానికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని అధికారులకు సూచించారు. అక్కడి నుంచి నేరుగా పుష్కరాల పనుల సమీక్ష నిమిత్తం రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయానికి పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పోలీసు హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, రాజమండ్రి నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంపై పవన్ తీవ్ర అసంతృప్తి

- గోదావరి పుష్కర పనుల్లో జాప్యంపై..
- ఇది సమిష్టి బాధ్యత.. ఎలా విస్మరిస్తున్నారని ఆగ్రహం
- కోస్తాంధ్ర బ్యూరో చీఫ్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**



వచ్చే సంవత్సరం గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో పనులు నత్తనడకన సాగుతుసాగుతుడటంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. 'గోదావరి పుష్కరాల 2027' ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో పుష్కరాల ఏర్పాట్లపై రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. గోదావరి పుష్కరాల పనుల్లో జాప్యం.. అధికారుల తీరుపై పవన్ అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో పలు శాఖల అధికారులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పనులు ఎలా జరుగుతున్నాయని అధికా



రులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని, అందుకు తగిన విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలపై ఆయన సీరియస్ అయ్యారు. నదుల్లోకి ప్లాస్టిక్ వెళ్ళకుండా ఏమి చేయాలో చెప్పండని అధికారులను కోరారు. రాజమహేంద్రవరంలో గోదావరి నది పరిస్థితి, కాలుష్యం చూస్తుంటే..ఇది మన రాష్ట్రానికి సిగ్గుచేటన్నారు. ఇటువంటి పరిస్థితి తప్పనిసరిగా మారాలన్నారు. నదుల్లో ఒక్క ప్లాస్టిక్ కవర్ కూడా వెళ్ళకుండా ఉండాలంటే ఏమి చేయాలో చెబితే ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కాలుష్య నియంత్రణ అధికారులను ఉద్దేశించి అన్నారు. పుష్కరాల కోసం కాదు..శాశ్వత పరిష్కారం కోసం చర్యలు అవసరమన్నారు. గోదావరి నదిని తల్లితో సమానంగా భావించి పరిరక్షించాలని పవన్ పిలుపునిచ్చారు. ఆరు జిల్లాల కలెక్టర్లు సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ ఆదేశించారు. కాలుష్య హాట్ స్పాట్లపై బస్ లైన్ రిపోర్టు సిద్ధం చేయాలని సూచించారు. డ్రోన్ సర్వేతో మురుగు కాలువ కలయిక ప్రాంతాలను గుర్తించాలన్నారు. అలాగే పరిశ్రమలు 'జీరో డిశ్చార్జ్' విధానం అమలు చేయాలని సూచించారు. పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో నది సంరక్షణ చర్యలకు ప్రతిపాదనలు చేశారు. కాతేరు వద్ద 5 ఎంఎల్డీ ఎస్టీపీ ప్రతిపాదన, ధవళేశ్వరం వద్ద 10 ఎంఎల్డీ ఎస్టీపీ నిర్మాణ ప్రతిపాదన జరిగింది. అలాగే నాలుగు ధోబీ ఘాట్ ల ఎఫ్లుయెంట్ ట్రీట్ మెంట్ యూనిట్ల ప్రతిపాదన వచ్చింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 50.6 ఎంఎల్డీ ఎస్టీపీ పనులు 85 శాతం పూర్తి ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ సూచించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పుష్కరాల్లో బయోడిగ్రేడబుల్ వస్తువుల వినియోగానికే అనుమతి ఉంటుందని, యాత్రికుల కోసం 550 హోమ్ స్టేలు సిద్ధం చేయబోతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ.. పుష్కర రద్దీ, ట్రాఫిక్ డైవర్షన్ పై కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..14 రోజుల్లో సమగ్ర కార్యాచరణ నివేదిక అందజేయమని అధికారులను ఆదేశించారు.



# కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు భేష్

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**రాజమహేంద్రవరం ప్రతినిధి (మనసులో మాట), మే 25:**

నగరంలో నిరంతర నిఘా, పారిశుధ్య చర్యలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సోమవారం పరిశీలించారు. తెల్లవారుజాము నుంచి సీసీ కెమెరాలు, సాంకేతికత సాయంతో నగరంలోని వీధుల్లో జీవీపీల తొలగింపు, డ్రెయినేజీ సమస్యల పరిష్కారం, పారిశుధ్య కార్మికుల పని తీరును సమర్థవంతంగా ఏ విధంగా పర్యవేక్షిస్తున్నదీ ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా డిప్యూటీ సీఎంకు వివరించారు. అలాగే సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానం చేయడం ద్వారా నగరంలోని ప్రతి కదలికను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో కూడా ఇటువంటి ఒక వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఇంచార్జి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖండవిల్లి లక్ష్మి జన్మదిన వేడుకలు..

- రాజానగరం అన్న క్యాంటీన్‌లో అన్నదానం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆంధ్ర, తెలంగాణ) మహిళా చైర్ పర్సన్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా సెక్రటరీ, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల రాష్ట్ర మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ ఖండవల్లి లక్ష్మి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక దివాన్ చెరువులో ఉన్న ఖండవిల్లి లక్ష్మి నివాసానికి పెద్ద ఎత్తున చేరుకున్న రాజకీయ పార్టీల నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, పాస్టరమ్మలు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు రాజానగరం అన్న క్యాంటీన్‌లో పేదలకు ఖండవిల్లి లక్ష్మి ఆధ్వర్యంలో పేదలకు అన్న సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజానగరం మాజీ ఎమ్మెల్యే, సీఎం కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ హాజరై స్వయంగా ఆహార పదార్థాలు వడ్డించారు. అనంతరం ఆమె నివాసం వద్ద బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చ్ ఫాదర్లు కే రాజు, ప్రశాంత్, చినబాబు, కే విజయకుమార్ ప్రార్థనలు నిర్వహించి సన్మాన పత్రం, పుష్పమాలతో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఫాదర్లు మాట్లాడుతూ ఎంతో గొప్ప మానవతా వాదిగా ఖండవిల్లి లక్ష్మి సమాజంలో అన్యాయానికి గురవుతు



న్న అభాగ్యుల వెంట నిలబడి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఆమెకు ఆ యేసు క్రీస్తు ఎల్లవేళలా దీవెనలు, ఆశీర్వాదాలు, సంపూర్ణ ఆరోగ్యం కలగ చేయాలని ప్రార్థించారు. రాజకీయంగా కూడా మంచి ఉన్నత పదవులు దక్కాలని ఆకాంక్షించారు. ఖండవిల్లి లక్ష్మి మాట్లాడుతూ తనపై ఇంత అభిమానం చూపుతున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఎటువంటి సమస్య వచ్చినా అండగా నిలబడతానని భరోసా ఇచ్చారు. అందరికీ అండగా నిలబడుతూ ముందుకు సాగుతానని తెలిపారు.

ఆమెకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజానగరం, కోరుకొండ, సీతానగరం, రాజమండ్రి సిటీ నుంచి పెద్ద ఎత్తున ఎంఆర్‌పీఎస్ నాయకులు, వివిధ దళిత సంఘాల నాయకులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు ఉన్నారు.

# నిత్యాన్నదాన ఆద్యుడు మొల్లేటి..

- రాజమండ్రి బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మొల్లేటి 101వ జయంతి
- ఇకపై జిల్లా వ్యాప్తంగా మొల్లేటి పేరున సేవా కార్యక్రమాలు
- దేవాలయాల్లో అన్నదానం ప్రారంభించిన ఘనుడని పలువురు ఘన నివాళి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**



రాష్ట్రంలోనే తొలి సారిగా దేవాలయాలలో నిత్యాన్నదానాన్ని ప్రారంభించిన మహోన్నత వ్యక్తి కీర్తి శేషులు మొల్లేటి రామస్వామని విశ్రాంత డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ అప్పారి జయప్రకాష్ అన్నారు. సోమవారం ఉదయ స్థానిక లాలా చెరువులో గల స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు, బీసీ నాయకుడు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ మొల్లేటి రామస్వామి 101వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జయప్రకాష్ మాట్లాడారు. బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అప్పనపల్లి గ్రామంలో సాధారణ కొబ్బరి వ్యాపారిగా ఉన్న రామస్వామి తన వ్యాపారంలో తిరుపతి వేంకటేశ్వర స్వామికి వాటా ఇచ్చి, లాభాల్లో వాటాను సంవత్సరానికీ ఒక సారి తిరుపతి వెళ్ళి స్వామికి సమర్పించే వారు. ఒక సారి స్వామి కలలో కనిపించి, ఇంత దూరం ఎందుకు వస్తున్నావు, నేను నీ వ్యాపార స్థలంలోనే ఉన్నానని స్వామి కలలో చెప్పినట్లుగా ప్రతీతి. మరుసటి రోజు కొబ్బరి కాయల రాశిలో నాగుపాము, ఒక బాల వెంకటేశ్వరుని ఫొటో కనిపించాయట. ఆ ఫొటోను అదే స్థలంలో పెట్టి పూజలు చేయడం ప్రారంభించారు. క్రమంగా ఇది బాల బాలాజీ ఆలయం గా దక్షిణ భారతదేశం అంతటా ప్రాముఖ్యతను సంపాదించిందని అన్నారు. తొలుత నగరంలోని బీసీ ప్రముఖులు రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు నయనాల కృష్ణారావు మాట్లాడుతూ లక్షలాది మందికి భోజనం పెట్టిన రామస్వామికి స్వర్ణాంధ్ర రాంబాబుకి సారూప్యత ఉందని, రాంబాబు కూడా రోజూ వెయ్యి మందికి భోజనం పెడుతున్నారని కొనియాడారు.

# కోనసీమ జిల్లాను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- **జెసి వైఖోమ్ నిధియాదేవి**

**అమలాపురం (మనసులోమాట) మే25:**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుసంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లా గా తీర్చిదిద్దడమే లక్ష్యం గా అక్షర ఆంధ్ర రెండో దశ కార్యక్రమాన్ని అత్యంత ప్రతి ష్టాత్మకంగా అమలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియాదేవి అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు అక్ష రాంధ్ర రెండో దశ కార్యక్రమం సన్నద్ధత పై సమన్వయ సమా వేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్డిఆ ర్డిఏ, మెప్మా, స్వర్ణ వార్డు స్వర్ణ గ్రామ, డ్వామా అధికారులు శాఖల వారీగా గుర్తించిన నిరక్షరా స్యులు అయిన స్త్రీ పురుషుల వివరాలను మరియు వాలం టీర్లు వివరాలను గుర్తించి అక్షరాంధ్ర యాప్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నమోదు ప్రక్రియను ఈ నెల 28 నుండి జూన్ 30 వరకు చేపట్టి పూర్తి చేయాలన్నారు. జూన్ జూలైలలో రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో రిసోర్స్ పర్సన్ కు శిక్షణ కార్యక్రమాలు నిర్వ హించాలని, జూలై 1 నుండి 20 వరకు మున్సిపల్ స్థాయిలో వాలంటీర్లకు శిక్షణను నిర్వహించాలన్నారు. జూలై 21 నుండి తరగతుల ప్రారంభించి మార్చి 15, 2027 వరకు నిర్వ హించాల న్నారు. సుమారు 100 గంటలు బోధనా సమయం ఉంటుందని దీనిలో 15 గంటల పాటు ఆడియో విజువల్ కంటెంట్ పై 40 గంటల పాటు బోధనా కార్యక్రమాలు 45 గంటల పాటు ప్రాక్టికల్స్ ను అంగన్వాడి కేంద్రాలు కమ్యూనిటీ సెంటర్ల నందు ఈ తరగతులు నిర్వ హించాలన్నారు. హైబ్రిడ్ మోడల్ ఆన్లైన్ ఆఫ్ లైన్ మోడల్ లో తరగతు లు జరుగుతాయన్నారు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు తరగతులు నిర్వ హించాలన్నారు మొదటి దశ విజయ వంతం కావడంతో, రెండో దశను మరింత పక్కా ప్రణాళికతో, ఆధునిక సాంకే తికతను జోడించి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు. వయోజనులకు విద్యా అవ కాశాల లక్ష్యంగా రెండవ దశ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు.

చదువుకు దూరమైన 15 ఏళ్ల నుండి పైబడిన వయోజను లను అక్షరాస్యులు గా మార్చడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు.మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతా ల్లోని మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సాధించాల న్నారు. వినూత్న విధానాలు సాంకేతికత తో పాటుగా డిజిటల్ అక్షరాస్యత దిశగా కేవలం రాయడం, చదవ డం మాత్రమే కాకుండా మొబై ల్ ఫోన్ల వినియోగం, ఆన్ లైన్ బ్యాం కింగ్, ప్రభుత్వ పథకాల యాప్‌లను ఉప యోగించడం వంటి డిజిటల్ లిటరసీని కూడా ఈ దశలో నేర్పిస్తున్నారన్నారు. ఈ లర్నింగ్ టూల్స్ స్వచ్ఛంద విద్యా వాలంటీర్ల సహాయంతో పాటు, సులభంగా అర్థమయ్యే ఆడి యో విజువల్ కంటెంట్ ద్వారా అక్షరాలను బోధిస్తు న్నారన్నారు.వాలంటీర్ల పాత్ర చదువుకున్న స్థానిక యువత, ఉపాధ్యా యు లు, మరియు రిటైర్డ్ ఉద్యో గులను అక్షర సిపాయిలు లేదా విద్యా వాలంటీర్లుగా భాగస్వామ్యం వహించాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల అనుసం ధానంతో ప్రతి గ్రామంలోని నిరక్షరా స్యులను గుర్తించి, వారిని సచివాలయాల పరిధిలో మ్యాపింగ్ చేయడంద్వారా ఈ కార్యక్రమాన్ని పర్యవే క్షిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న నిరక్షరాస్యత శాతాన్ని గణనీయం గా తగ్గించి, వంద శాతం అక్షరాస్యత దిశగా అడుగులు వేయాల న్నారు. ప్రజల్లో సామాజిక స్పృహ, ఆరోగ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగా హన పెంచడం జరుగు తుందన్నారు. కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఉన్న మండ లాల్లో నిరక్షరాస్యుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసి, ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు అధికారిక యంత్రాంగం కసరత్తు చేస్తో ందన్నారు ఈ కార్యక్రమంలో వయోజన విద్య నోడల్ అధికారి ఎం విజయ భాస్క రరావు, ఐసిడిఎస్ పిడి నాగమణి, స్వర్ణ గ్రామం స్వర్ణ వారి ఆఫీసర్ విజయలక్ష్మి ఉపవిద్యాశాఖ అధికారి సూర్య ప్రకాశం డిపిఎం విజయ్ కుమార్ మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

- **జిల్లాలో 2027 సెప్టెంబరు నాటికి సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం**
- **జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

తూర్పు గోదావరి జిల్లాలో 2027 సెప్టెంబరు నాటికి నూరు శాతం అక్షరాస్యత సాధించేందుకు అన్ని సమన్వయ శాఖలు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతా రామమూర్తి ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించిన అక్షరాంధ్ర సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జూలై 21 నుంచి ప్రారంభం కానున్న రెండో విడత అక్షరాంధ్ర కార్యక్రమం కోసం జిల్లాలో 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 78,454 మంది నిరక్షరాస్యులను గుర్తించినట్లు తెలిపారు. వీరికి మొత్తం 100 గంటల పాటు శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ఇందులో 15 గంటలు ఆడియో, వీడియో పాఠాలు, 40 గంటలు తరగతి గది శిక్షణ, మరో 45 గంటలు అభ్యాసన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. జూలై 21 నుంచి వచ్చే ఏడాది మార్చి 15 వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా 100 రోజుల శిక్షణ అనంతరం వారు అక్షరాస్యులుగా మారటంతో పాటు ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతను కూడా పొందగలరని తెలిపారు. ప్రతి పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ టీచర్‌ను నియమించి, గ్రామ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు లేదా కమ్యూనిటీ హాళ్లలో ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అక్షరాస్యులుగా మారాలని పిలుపునిచ్చారు.

శిక్షణా కార్యక్రమం వివరాలను అక్షరాంధ్ర జిల్లా నోడల్ అధికారి అనిశెట్టి వెంకట్రావు రెడ్డి వివరించారు. అక్షరాంధ్ర కార్యక్రమం అమలులో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సమన్వయంతో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్తించిన నిరక్షరాస్యులకు దశల వారీగా శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. శిక్షణ అనంతరం నిర్వహించే మూల్యాంకన పరీక్షల ద్వారా అక్షరాస్యత స్థాయిని నిర్ధారించనున్నట్లు తెలిపారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ బీ నగేష్ , సీపీఓ ఎల్ అప్పలకొండ, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ డీడీఓ కే రత్నకుమారి, వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు మహలక్ష్మి, ఎలిపే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోహిణి కార్తె ప్రారంభం

**మండపేట (మనసు లో మాట ) మే 25**

ప్రస్తుతం తీవ్రంగా వాడాగాల్పులు తీవ్రంగా ఉన్నందున షాపు యాజమాన్యం వారు తమ వద్ద పనిచేసే కార్మికులకు బయట తిరిగే పనులను ఉదయం 11గంటల లోపు సాయంత్రం 4 దాటిన తరువాత మాత్రమే పంపాలన్నారు. ఎండ లో అత్యవసర పనులకు మాత్రమే కార్మికులను బయటకు పంపించాలనే యజమానులకు వివరించారు. అవకాశం వున్నంతవరకు ఈ ఎండలో బయటకు పంపకుండా చల్ల బడిన తరువాత పనులు చేయించుకోవాలన్నారు. మండపేట అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, కాశి శివ నాగ మల్లేశ్వర రావు షాపుల యాజమానులకు సూచించారు. పనులు చేయు ప్రదేశం లో వడదెబ్బ నివారణకు అవసరం ఐన అత్యవసర మందులు, ఓ అర్ ఎస్ పాకెట్స్, చల్లని త్రాగు నీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.ముందు ముందు ఎండలు మరింత పెరుగుతాయని వాతావరణ శాఖ నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం అయిందని, యాజమాన్యం కార్మికులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇటుక బట్టి కార్మికులకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# 'అంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవం.. అవగాహనా కార్యక్రమం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరంలోని ఏకలవ్య చిల్డ్రన్స్ హోమ్‌లో 'అంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 25న అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇది కేవలం జ్ఞాపక దినం మాత్రమే కాకుండా, పిల్లల భద్రతపై సమాజానికి హెచ్చరిక, బాధ్యతను గుర్తు చేసే రోజు అన్నారు. 1979 మే 25న అమెరికాలో ఈటన్ పాట్జ్ అనే ఆరు సంవత్సరాల బాలుడు అదృశ్యమైన సంఘటన అనంతరం ఈ దినోత్సవాన్ని ప్రారంభించినట్లు వివరించారు. ఒక పిల్లవాడి నవ్వు ఆ కుటుంబాలకు ప్రపంచం అన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. భారత దేశంలో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక పిలవాడు తప్పిపోతున్నాడని, పిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌ఎస్‌ఏ ఎల్‌ఏడీసీ బీ జగదీష్ సూచించారు. తెలియని వ్యక్తులతో వెళ్లకూడదని, అత్యవసర పరిస్థితుల్లో గట్టిగా అరవడం, పెద్దలకు వెంటనే సమాచారం ఇవ్వడం వంటి జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అదే విధంగా పిల్లల ఫొటోలను తరచుగా అప్‌డేట్ చేసుకోవడం, పిల్లలతో ప్రతిరోజూ మాట్లాడటం, వారిని ప్రేమతో ప్రోత్సహించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100 పోలీసు, 181 మహిళా హెల్ప్‌లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీడీపీవో పద్మ, డీఎల్‌ఎస్‌ఏ ఎల్‌ఏడీసీ బీ జగదీష్, పీ విజయ్ భాస్కర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఆర్ అనంత ప్రదీప్, రక్షణ అధికారి జీ క్రాంతిలాల్, పీఎల్‌వీ ఎన్ వీరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్జీలను పరిష్కరించే బాధ్యత సంబంధిత అధికారులదే

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం (మనసులో మాట,)మే 25 :-**

ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యల దరఖాస్తులను పరిష్కరించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యల దరఖాస్తులు పరిష్కరించే విధంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ,పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యలు పరిష్కరించినది లేనిది ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సంప్రదించడం జరుగుతుందని ఆయన అన్నారు.ప్రతివారం వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్లో వచ్చిన వాటిని సంబంధిత దరఖాస్తుదారునితో ఫోన్లలో మాట్లాడి ఆయా దరఖాస్తులపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ప్రతివారం పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులు నిబంధన



ప్రకారం పరిష్కరించే బాధ్యత సంబంధిత హెచ్వోడీలపై ఉందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యల దరఖాస్తులను పరిష్కారం కొరకు పెద్దపీట వేయడం జరిగిందని ఆయన అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు లబ్ధిదారులకు అందుచున్నది లేనిది లబ్ధిదారులతో ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రభుత్వ పథకాలు సక్రమం గా అందించినవి లేనిది సంబంధిత లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.ప్రతి సోమవారం వచ్చిన దరఖాస్తుల దారులతో మాట్లాడి దరఖాసుదారుడు సంతృప్తి పరంగా చెందే విధంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. పి జి ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తులను పి జి ఆర్ ఎస్ కు సంబంధించిన అధికారులు సిబ్బంది సంబంధిత దరఖాస్తుదారులతో ఎప్పటికప్పుడు సంప్రదించాలని అదేవిధంగా పి జి ఆర్ ఎస్ కు వచ్చిన దరఖాస్తులను నూటికి నూరు శాతం పరిష్కార మార్గాలు చూపించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. అంబేద్కర్, ఏపీవో జనరల్ డివిన్వి రమణ,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్,జిల్లా విద్యాశాఖ అధికారి త్రిమూర్తులు,జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్ర కుమార్, డి డి ఓ వెంకటనారాయణ, డి ఈ బిందు,ఆర్టీవో రాజేష్ కుమార్,డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి సరిత,డిఆర్డిఏ పిడి డాక్టర్ .రత్నాకర్ రావు,డిసిహెచ్ఓ సాంబశివరావు,పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలి

- **జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పీజీఆర్ఎస్‌లో 145 అర్జీలు స్వీకరణ**
- **జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

జిల్లాలో ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో మొత్తం 145 అర్జీలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందుతున్న ప్రతి అర్జీని సంబంధిత అధికారులు తప్పని సరిగా 24 గంటల్లో పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రజలకు సమయ పాలనతో సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత కాలపరిమితిలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.



దూర ప్రాంతాల నుంచి ఎన్నో ఆశలతో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా స్థాయి అధికారులు నిర్దేశిత గడువులోగా అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారులకు సకాలంలో సమాచారం అందిస్తూ పారదర్శకత పాటించాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి నూటికి నూరు శాతం సంతృప్తికర పరిష్కారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ఎల్ అప్పలకొండతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్-డీజిల్ ధరలు నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

**జగ్గంపేట (మనసులో మాట) మే 25**

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో రైతు కూలీలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ వారం రోజుల వ్యవధిలోనే నాలుగుసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయని ఈ ధరలను నిర్మూలించడంలో నరేంద్ర మోడీ విఫలమయ్యారని ఆయన



విమర్శించారు.ఈ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుదలతో నిత్యవసర వస్తువులు పెరిగిపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. రైతులు సకాలంలో పండించిన ధరలకు గిట్టుబాటు ధర ఉండడం లేదు కానీ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో అటు రైతులు ఇటు సామాన్య ప్రజలు, చిన్న చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.పెట్రోల్ డీజిల్ ధరలు నిర్మూలించడానికి ఒక కమిటీ వేయాలని, అలాగే పెరిగిన ధరలను నిర్మూలించలేకపోతే ప్రధానమంత్రి పదవి నుంచి పక్కకు తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని లేని యెడల ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, మంగయమ్మ, లక్ష్మణరావు, సూరిబాబు,శ్రీను, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# బందనపూడిలో రూ.36 లక్షలతో గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థాపన

- **ప్రజారోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
- **కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం**

**కాజులూరు , మనసులో మాట, మే 25**

బందనపూడి గ్రామంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం,ఎంపీడీఓ జె.రాంబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ఈ నిర్మాణం గ్రామీణ ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందించనున్నట్లు వాసంశెట్టి సత్యంతెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందనీ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తోందని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన విద్య,వైద్యం,తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందన్నారు. గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణం పూర్తయిన అనంతరం బందనపూడి గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ స్థాయికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని వాసంశెట్టి సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ డేగల తిరుమల వేణి, కూటమి పార్టీ నాయకులు డేగల నాగేంద్ర సలాది సాయిబాబు , గ్రామ పెద్దలు, పంచాయతీరాజ్ జె ఈ శంకర్ అధికారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం

**రిపోర్టర్ స్వామి, మండపేట న్యూస్ ;**



ప్రస్తుతం తీవ్రంగా వాడాగాల్పులు తీవ్రంగా ఉన్నందున షాప్ యాజమాన్యం వారు తమవద్ద పనిచేసే కార్మికులకు బయట పనులను ఉదయం 11గంటల లోపు సాయంత్రం 4 తరువాత పురామయంచాలని, ఎండ లో అత్యవసర పనులకు మాత్రమే కార్మికులను బయటకు పంపించాలనే యజమానులకు వివరించారు.అవకాశం వున్నంతవరకు ఈ ఎండలో బయటకు పంపకుండా చల్ల బడిన తరువాత పనులు చేఇంచుకోమని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండపేట కాశి శివ నాగ మల్లేశ్వర రావు యాజమాన్యం వారికి హెచ్చరిక చేశారు. పనులు చేయు ప్రదేశం లో వడదెబ్బ నివారణకు అవసరం ఐన అత్యవసర మందులు, ఓర్స్ పాకెట్స్, చల్లని త్రాగు నీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇంక ముందు కూడా ఎండలు పెరుగుతాయని వాతావరణ శాఖ నేటి నుంచి రోహిణి కార్తె ప్రారంభం కావస్తుందని యాజమాన్యం కార్మికులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఇటుక బట్టి కార్మికులకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బట్టి పని ప్రాంత లో నీటిని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం చల్లమని పేర్కొన్నారు. జాగ్రతల గురించి కరపత్రం ను అందించారు.



## ప్రతి ఆడబిడ్డను పాఠశాలలో చేర్పించే బాధ్యత ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులదే

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

రంపచోడవరం, (మనసులో మాట) మే 25 :-

ప్రతి ఆడబిడ్డను పోలవరం జిల్లాలోని ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులు పాఠశాలలలో జాయిన్ చేసి ఉన్నతమైన చదువులు చదువుకునే విధంగా బాలికలను ప్రోత్సహించాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్‌కుమార్ బాలికల తల్లిదండ్రులను కోరారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో అడ్డతీగల మండలం సోమన్న పాలెం గ్రామానికి చెందిన గిరిజన బాలిక అయినటువంటి బూడిద లోవకుమారి విశాఖపట్నంలో లా పూర్తిచేసి మాస్టర్ లా చేయుటకు జిల్లా కలెక్టర్ వారిని ఆర్థిక సహాయం చేయమని కోరడం జరిగింది. లా పూర్తిచేసిన బూడిద లోవకుమారిని జిల్లా కలెక్టర్ కే దినేష్‌కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ సాల్వాలతో సత్కరించి సన్మానించారు. బూడిద లోవ కుమారి తల్లిదండ్రులైనటువంటి బూడిద దేవుడు, బూడిద లక్ష్మీదేవి కూలి పనులు చేసుకుంటూ వీరి కుమార్తెను న్యాయవాదిగా చదివించడం చాలా గొప్ప విశేషమని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలోని ప్రతి గిరిజన బాలికలు తల్లిదండ్రులకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా చదివించాలని అందుకు జిల్లా యంత్రాంగం ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలోని బాల బాలికలను స్కూల్లో జాయిన్ చేసే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులకు ఉందని అందుకు విద్యాశాఖ ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత విద్య, ఉచిత భోజన వసతి సౌకర్యంతో పాటు విద్యార్థులకు కావలసినటువంటి మెటీరియల్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి. అంబేద్కర్, ఏపీవో జనరల్ డివిన్వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ షరీఫ్, జిల్లా విద్యాశాఖ అధికారి త్రిమూర్తులు, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, పీహెచ్ఓ నరేంద్ర కుమార్, డి డి ఓ వెంకటనారాయణ, డి ఈ బిందు, ఆర్డీవో రాజేష్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి సరిత, డిఆర్డిఏ పిడి డాక్టర్. రత్నాకర్‌రావు, డిసిహెచ్ఓ. సాంబశివరావు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీనివాస్ విశ్వనాథ్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగర లో వడగాల్పులు తో వృద్ధురాలు మృతి....

మండపేట, (మనసులో మాట) మే 25



కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో వడగాల్పులు కు వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అంగర దళిత వాడ కు చెందిన పోలినాటి పాప(65) వడగాల్పులు వల్ల మృతి చెందారు. ఆమె కు భర్త సుబ్బారావు . ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బీసీ కాలనీలో అద్దెకు ఉంటున్న చిన్న కుమారుడు ఇంటి నుండి సుమారు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన ఇంటికి వెళుచుండగా మార్గమధ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్కు సమీపంలో ఈ ఘటన జరిగిందని స్థానికులు వెల్లడించారు

# పీజీఆర్ఎస్ లో అందిన అర్జీలకు శాశ్వత పరిష్కారం

- అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణిత గడువులోపు పరిష్కరించాలి...
- అధికారుల ఆదేశించిన...
- జిల్లా కలెక్టర్లకు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





కాకినాడ (మనసులో మాట) మే 25

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య కు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, డ్వామా పీ.డీ ఎస్. మధుసూదన్, డీఎల్డీవో వాసు దేవరావు తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లాలోని చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, మురికి కాలువలపై ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 316అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలో ప్రత్యేకంగా ఆడిట్ నిర్వహిస్తుందన్నందున అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలలో నమోదైన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు అర్జీల సక్రమ పరిష్కారానికి నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదే విధంగా కాకినాడ కలెక్టరేట్ లో ఏర్పాటు ఎమర్జెన్సీ ఖకాల్ సెంటర్ కు వచ్చిన సమస్యలకు తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్ కు 61 అర్జీలు..**

రెవిన్యూశాఖలో సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతివారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలుపైన జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో డా.టి.తిప్పే నాయక్ కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్. మల్లి బాబు, పెద్దాపురం ఆర్. డి.ఓ. ఎన్.శ్రీధర్, కె ఆర్ ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్ లో నమోదు, జాయింట్ ఎల్పీఎంలు, 22ఏలోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 61 అర్జీలు అందాయని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించి ఈ అర్జీలను సకాలంలో పూర్తిగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమాలలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ

- చలివేంద్రాన్ని ప్రారంభించిన డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ



జగ్గంపేట (మనసులో మాట) మే 25

స్థానిక గోకవరం రోడ్డులో గల పెన్షనర్స్ భవనం వద్ద బాటసారులు ,ప్రయాణీకుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట అధ్యక్షుడు పొట్టి వీర్రాజు అనే రాజేష్ అధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది.ఈ చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ తప్పిదాలు వల్లనే ఈ తీవ్రమైన ఎండలు కాస్తున్నా యని చెట్లను పెంచక పోవడం వలనను , ప్రతి ఒక్కరూ అత్యధికముగా ప్లాస్టిక్ సంచులను , వాహనాలను వినియోగించడం కారణాల వల్లను ప్రతి సంవత్సరము ఎండ వేడి తీవ్రమగుతున్నదని ఎవరో కొంతమంది సమాజం పట్ల బాధ్యత రహితంగా ప్రవర్తిస్తుంటే ఫలితం అందరూ అనుభవించ వలసి వస్తున్నదని రాబోయే కాలంలో 50 డిగ్రీలు వేడితో వడగాల్పులు వీయడం జరిగితే పిల్లలు ,ముసలి వాళ్లు , నిరుపేదలు బ్రతకడం కష్టమని , ఎప్పటికైనా ప్రతి ఒక్కరూ బాధ్యత తో ఇంధనాన్ని పొదుపుగా వాడుతూ పర్యావరణం పెంచే విధంగా చెట్లు పెంచి,ప్లాస్టిక్ ను నివారించుటకు చేతి సంచులు ఉపయోగించాలని, పక్షులకు ,జంతువులకు నీటి తొట్లు ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం పాదచారులకు , వాహనదారులకు , ప్రయాణికులకు , ఇతరులకు చల్లటి మజ్జిగను అధిక మొత్తంలో పంపిణీ చేశారు ఈరోజు మజ్జిగ పంపిణీ క్లబ్బు వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త కొండ బాబు సౌజన్యంతో ఏర్పాటు చేయడమైనదని బులిటన్ ఎడిటర్ ముమ్మిడివరపు సూర్యనారాయణ మూర్తి తెలియజేశారు. వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పొట్టి రాజేష్ , క్యాబినెట్ సెక్రటరీ యం. మల్లేశ్వరరావు , కోశాధికారి వెత్సా నాగ సత్య , జోనల్ చైర్ పర్సన్ ముమ్మిడివరపు సురేష్, జాలివాకర్ పుల్లె సూరన్న , కొత్త నాగ పండు పలువురు వాకర్సు పాల్గొన్నారు.



## వడదెబ్బకు మృతి చెందిన అప్పన్న కుటుంబానికి ప్రభుత్వం

- 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి
- కలెక్టర్ కు సి. ఐ. టి.యు వినతి పత్రం.

కాకినాడ (మనసులో మాట) మే 25

కాకినాడ రూరల్ సర్పవరం గ్రామ పంచాయతీలో పారిశుధ్య విభాగంలో పనిచేస్తూ విధి నిర్వహణలో వడగాల్పు తో శుక్రవారం మరణించిన గుర్రం అప్పన్న కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఇద్దరు పిల్లల చదువులకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ నరేంధిర ప్రసాద్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. అతనికి దహన సంస్కారా ఖర్చులకుప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 132 ప్రకారం 15 వేల రూపాయలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ కు పంచాయతీ యూనియన్ కార్యదర్శి సి హెచ్ అజయ్ కుమార్, సిఐటియు రూరల్ కార్యదర్శి టి. రాజాలు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎక్స్ గ్రేషియో విషయం ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో వాసంశెట్టి శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీనివాస్, దడాల ఆదర్శ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదరులకు న్యాయమైన పరిష్కారం చూపాలి : కలెక్టర్

**అమలాపురం( మనసులోమాట) మే 25:**

ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టీ సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదే శించారు. సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి సుమారుగా 250 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈప్రజల నుండి వచ్చే అర్జీలు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి, వారికి న్యాయం చేయడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొ న్నారు.సమయపాలనతో నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి. నాన్చుడు ధోరణి లేకుండా, నిర్దేశిత కాలపరిమితి లోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నా రు .కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అవసరమైన చోట అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్య తీవ్రతను బట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో అధికారులు పారదర్శకంగా వ్యవ హరించాలని స్పష్టం చేశారు.



విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దూరప్రాంతాలనుండి ఎన్నో ఆశలతో ప్రజలు తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకు వస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్క అధి కారి బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగాని ర్వహిస్తున్న ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యే కంగా దృష్టిసారించా లని, ప్రతి సమస్యకు నాణ్యమై న పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాస్థాయి అధికారులు నిర్దేశ గడువులోగా అర్జీల పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారులకు సకాలంలో సమాచారం అందిస్తూ పార దర్శకత పాటించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహ రించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల ఫిర్యా దులను స్వయంగా పరిశీలించి సకాలంలో తగు పరిష్కార మార్గాలు నూటికి నూరు శాతం సంతృప్తికరంగా అందిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియాదేవి అన్నారు.ప్రజా ఫిర్యాదు లను స్వయంగా శాఖా ధిపతులు పరిశీలించి, ప్రజలకు శాశ్వతమైన పరిష్కారాలు అందిం చాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పౌర సేవల కోసం ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పు డు పరిష్కరిం చాలని ఆదేశించారు. పరిష్కరిం చిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం అందించాలని అన్నారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి వచ్చిన ప్రతి ఫి ర్యాదును సమన్వయంతో పరిష్కరిం చాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందుతు న్న అర్జీల పరిష్కారంలో హేతుబద్ధత కలిగి ఉండాలని తెలిపారు. అర్జీలను సమగ్రంగా పరిశీ లించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను త్వరిత గతిన అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమ స్యల పరిష్కా రంలో పారదర్శకత, సమర్థత పాటించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి అర్జీని బాధ్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలప రిమితిలో పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## జలధార జల హారతి' పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి: కలెక్టర్

**ఏలూరు, మే, 25(మనసులో మాట)**

జిల్లాలో జలధారజలహారతి కార్యక్రమంలో ఇరిగేషన్, డ్వామా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లో సోమవారం జిల్లాలో జరుగుతున్న జలధారజలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనుల ప్రగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ...జిలాల్లో జలధార జలహారతి కార్యక్రమంలో 82. 22 కోట్ల రూపాయలతో 1929 పనులు మంజూరు కాగా, ఇంతవరకు 380 పనులు పూర్తి అయ్యాయని, 821 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రారంభమైన పనులు నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జలధారజలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఉండాలన్నారు.కురిసిన ప్రతీ వర్షపు నీటిని పరిరక్షించేందుకు జలధారజలహారతి పనులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కాలువలలో డీసిల్టింగ్ పనులను ఇరిగేషన్ శాఖ నిర్దేశించిన ప్రమాణాల మేరకు చేయాలన్నారు.కాలువలు, చెరువులలో డీసిల్టింగ్ అనంతరం ఆ మేరకు నీటినిల్వ సామర్ధ్యం పెరగాలన్నారు.జలధార కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు పనిచేసే ప్రదేశంలో త్రాగు నీరు, మజ్జిగ, నీడ ప్రదేశం ఏర్పాటుచేయాలన్నారు.

## జి జి హెచ్లో సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు పెంపుదలపై

# సూపరిండెంట్ స్పందించాలి

**కాకినాడ (మనసులో మాట) మే 25**

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం శ్రీ కార్తికేయ సెక్యూరిటీ గార్డ్ మస్తర్ల కార్యాలయం వద్ద కె.వి రామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి యూనియన్, గౌరవ అధ్యక్షులు తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శ్రీ కార్తికేయ సెక్యూరిటీ గార్డ్స్ సర్వీసెస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ వచ్చి జూన్ నెలకి సంవత్సరం కాలం పూర్తి అవుతుందని , ఈ సంవత్సర కాలంలో నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలో విపరీతంగా పెరిగాయని అధిక ధరల ప్రభావం వల్ల మధ్య, దిగువ తరగతి కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితి ఏర్పడిందని మెరుగైన కుటుంబ జీవితాలు కొరకై పెరుగుతున్న అధిక ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని జీతాలు పెంచేందుకు ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరిండెంట్ తక్షణమే స్పందించాలని కాంట్రాక్టర్ తో సంప్రదింపులు చేసి సెక్యూరిటీ గార్డ్ జీతాలు పెంపుదలకు సహకరించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ మొండివైకిరి విడనాడి చాలీచాలని జీతాలతో, అర్ధాకులతో, వృత్తినే దైవంగా భావిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కుటుంబాలను ఆదుకునేందుకు జూన్ మొదటి వారంలో తక్షణమే జీతాలు పెంచాలని, సీనియర్టీ ని అమలు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో మహిళా సెక్యూరిటీ గార్డ్ గా పనిచేసిన యం. జ్యోతి భవాని



ఇటీవలే గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక భరోసాగా శ్రీ కార్తికేయ సెక్యూరిటీ కాంట్రాక్టర్ వారు ఇంచార్జ్ శ్రీనివాస్, ఎస్ ఓ, సి ఎస్ ఓ లు, సూపర్వైజర్లు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంగం సెక్యూరిటీ గార్డ్స్ సహాయ సహకారాలతో వారి కుటుంబానికి 44వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన అన్నారు

. మార్చి 6వ తేదీన ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ పై దాడి జరిగిందని, సంఘటన జరిగి మూడు నెలలు పూర్తవుతున్న ఇంకా విచారణ పూర్తికాలేదని, ఇప్పటికైనా నిర్లక్ష్యాన్ని విడనాడి విచారణ పూర్తి చేసి దోస్తులను తక్షణమే అరెస్టు చేయాలని, సెక్యూరిటీ గార్డ్స్ కు న్యాయం చేయాలని, రంగరాయ, ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డ్స్ గా వారి కుటుంబాలను పోషించి పోషించేందుకు అధిక శాతం మహిళలే పని చేస్తున్నారని మహిళలను గౌరవించాలని, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ అనిల్ కుమార్, మధు,జానుబాబు, కాటూరి రాజు, వెంకటేష్, రమణమ్మ, తదితర యూనియన్ ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు



## అత్యుత్తమ విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యం



**కిర్లంపూడి (మనసులో మాట) మే 25**

అత్యుత్తమ విద్యా బోధన ప్రతిభ గల ఉపాధ్యాయులు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వి జగన్మోహన్ అన్నారు.కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఎంఈఓలు టి జోసెఫ్,మక్కా చిన్నారావుల ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఏఎంఓ వి జగన్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ డ్రైవ్లో ఆయన సమక్షంలో ఆరు మంది విద్యార్థులను వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా ఏఎమ్ఓ మాట్లాడుతూ అర్హత గల పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.ప్రభుత్వం అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం,సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లతోపాటు,ప్రతిభగల ఉపాధ్యాయులు అందించే అత్యుత్తమ విద్యా బోధనతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు టి.జోసెఫ్,మక్కా చిన్నారావు,వీరవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దుర్గాప్రసాద్,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు,పార్ట్ టైమ్ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## ఐఐటి తిరుపతితో ఏపీ నిట్ అవగాహన ఒప్పందం



- ఒప్పంద పత్రాలపై సంతకాలు

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 25 :**

తాడేపల్లిగూడెం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఐఐటి తిరుపతితో సోమవారం అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) చేసుకుంది. తిరుపతిలోని ఐఐటీలో నిర్వహించిన ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ అవగాహన ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసారు. ఏపీ నిట్ డీన్ అకడమిక్, ఆచార్యులు, డాక్టర్ ఎస్.జయరామ్, ఐఐటి తిరుపతి డీన్ అకడమిక్ ఆచార్యులు డాక్టర్ రామకృష్ణ సాయి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ ఏపీ నిట్ విద్యార్థుల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాలనే ఉద్దేశంతో ఈ అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామని తెలిపారు. నిట్ విద్యా సంస్థలో బీ.టెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఐఐటి తిరుపతి లోని ఇంటిగ్రేటెడ్ పిహెచ్డిలో నేరుగా చేరవచ్చని తెలిపారు. అయితే బీటెక్ తృతీయ సంవత్సరానికి విద్యార్థి 8 సీజీపీఏ (గ్రేడ్ పాయింట్లు) సాధించాల్సి ఉంటుందని చెప్పారు. గేట్ ఎగ్జామ్ రాయకుండా ఎంటెక్ కోర్సులు చేయకుండానే బీటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు నేరుగా పరిశోధన రంగంలోకి అడుగు పెట్టేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. పీహెచ్ డీలో చేరిన విద్యార్థులు నాలుగేళ్లలోనే తమ పరిశోధనను పూర్తిచేసి పిహెచ్డి పట్టాను పొందవచ్చని చెప్పారు. ఏపీ నిట్ ఆచార్యులు, విద్యార్థులు, ఐఐటి తిరుపతి ఆచార్యులు, విద్యార్థులు సంయుక్తంగా కలిసి పనిచేయడానికి, ప్రాజెక్టుల విషయంలో ఒకరికొకరు భాగస్వామ్యం చేసుకునేందుకు, విద్యార్థులు ఒకరి ఆలోచనలను ఒకరు పంచుకునేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యాపరంగానూ, పరిశోధనల పరంగానూ రెండు విద్యా సంస్థలు సహకారాన్ని అందించుకుంటూ ముందుకెళ్లేందుకు ఈ ఒప్పందం చక్కటి వేదికలా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటి తిరుపతి రిజిస్ట్రార్ తోపాటు పలువురు డీన్లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బీవీపీ నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**

భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) మూడు శాఖలకు సంబంధించిన నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవం రాజమహేంద్రవరం నగరంలో **సోమవారం ఘనంగా నిర్వహించారు.** రాజమహేంద్రవరం నగర శాఖకు అధ్యక్షుడిగా వీ సత్యనారాయణ మూర్తి, కార్యదర్శిగా స్వామినాథన్, కోశాధికారిగా నరేష్ ప్రమాణ స్వీకారం చేశారు. గోదావరి శాఖకు అధ్యక్షునిగా రత్నంబ, కార్యదర్శిగా రుకమాబాయ్, **కోశాధికారిగా కేఎన్ గౌరీశంకర్** దౌర కార్యవర్గ సభ్యులుగా ప్రమాణం చేశారు. టంగుటూరి ప్రకాశం శాఖకు అధ్యక్షునిగా పీ శ్రీనివాసులురెడ్డి, **కార్యదర్శిగా ఎస్ గణేష్,** కోశాధికారిగా బీవీ రమణలచే ధూళిపాళ్ళ పురుషోత్తమ శాస్త్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బీ అనూరాధ, పీవీఎస్ నారాయణ, టీ సాయి కృష్ణ, కొట్టె శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

# జిల్లా చేపలు, రొయ్యలు సాగు రైతులు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషిచేస్తాం.

**జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను అధికారులతో సమీక్షించి పరిష్కారంకు కృషిచేస్తాం**





**ఏలూరు/కైకలూరు, మే 25(మనసులో మాట)**

కైకలూరు తహశీల్దారు చాంబర్లో సోమవారం సంబంధిత శాఖలు అధికారులు, చేపలు, రొయ్యలు సాగు రైతులతో జిల్లా కలెక్టరు

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రొయ్యలు, చేపలు సాగు చేస్తూ ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టరుకు రైతులు వివరించారు. చెరువులకు సరిపడ విద్యుత్తు సరఫరా లేకపోవడం, విద్యుత్తు సబ్సిడీని ఇవ్వాలని, మేత ధరలు అధికంగా పెరగడం వ్యాధులు ప్రభావంతో దిగుబడులు తగ్గిపోవడం, నీటి కాలుష్యం వంటి సమస్యలు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు తెలిపారు. యుద్ధప్రభావం వలన ప్రతి వస్తువు ధరలు విపరీతంగా పెరిగాయని, మేము సాగుచేసిన పంటలు ధరలు విపరీతంగా తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి తగిన సబ్సిడీలు, నాణ్యమైన మేత అందుబాటులోకి తీసుకురావడం, విద్యుత్తును సరఫరాను మెరుగుపరచడం, చెరువులు ప్రాంతాల్లో నీటి నాణ్యతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టరును కోరారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు చేప పిల్లలను ఎగుమతి చేస్తూ కైకలూరు మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. జూన్ జూలై మాసాల్లో నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. అలాగే రొయ్యలు, చేపలు సాగుకు సంబంధించి బ్యాంకు రుణాలుపై సడలింపులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సమస్యలను సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషిచేస్తానని జిల్లా కలెక్టరు భరోసానిచ్చారు.

జిల్లాలో 17 మండలాల్లో 210 పనులకు ఆపరేషన్ & మెయింటెన్స్ రూ 11.62 కోట్లతో కాలువలు వదిలేలోపు పనులు పూర్తిచెయ్యాలి: జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

స్థానిక తహశీల్దారు ఛాంబర్లో మత్స్య శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, డ్వామా తదితర శాఖలతో జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 17 మండలాల్లో 210 పనులకు ఆపరేషన్ & మెయింటెన్స్ క్రింద రూ 11.62 కోట్లు నిధులతో కాలువల్లో తూడు, గుర్రపు డెక్కను, కాలువలు పూడికలు, డ్రైనేజీ పూడికలు, అవుట్ పాల్ స్లుయిజ్ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించి కాలువలు వదిలేలోపు పూర్తిచెయ్యాలని ఆదేశించారు. కైకలూరు నియోజకవర్గంలో ఆపరేషన్ & మెయింటెన్స్ రూ 3.50 కోట్లు నిధులతో పనులను ప్రణాళిక బద్ధంగా రైతులు మనోభావాలు అనుగుణంగా కాలువలు వదిలేలోపు పూర్తి చెయ్యాలని అన్నారు. శాఖలు వారీగా సమీక్షించి వారి పనులను సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు.

# నియోజకవర్గంలో ఎక్కడా డాక్టర్ విద్యుత్ సమస్యలు రాకూడదు.

- **అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే గిడ్డి**



**అమలాపురం (మనసులో మాట), మే 25:**

నియోజకవర్గంలో ఏవిధమైన విద్యుత్ సమస్యలు రాకుండా ప్రతి మండల ఏఈలు, లైన్ మెన్లు పనిచేయాలని ఎక్కడైనా సమస్యలు ఉన్నయని సమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ విద్యుత్ అధికారులను హెచ్చరించారు. సోమవారం పి. గన్నవరం మండలంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని నలుగురు ఏఈలు, డీఈ ఏడీలతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యుత్ సమస్యలను లిఖిత పూర్వకంగా అధికారులకు దృష్టి కి తీసుకొచ్చారు. దీనిపై విద్యుత్ అధికారులు మాట్లాడుతూ సమస్యలపై త్వరలోనే చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న హై వోల్టేజ్ లో వోల్టేజ్ సమస్యలకు తావులేకుండా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అదేవిధంగా ఎక్కడైతే ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమై ఉన్నాయో వాటిని గుర్తించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తెలపగా దీనిపై విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తూ ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని విద్యుత్ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురికావొద్దు. రామవరం పీహెచ్సీ డాక్టర్ మీనాక్షి దేవి

**అనపర్తి, (మనసులో మాట) మే 25:**

వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయని అధిక ఉష్ణోగ్రతలో బయట తిరిగితే వడదెబ్బకు గురవడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామవరం పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ మీనాక్షి దేవి అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు పగటిపూట బయటకు రాకుండా ఉండాలని సూచించారు. పిల్లలు గర్భిణీలు వృద్ధులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే చల్లని నీడ ప్రదేశానికి తరలించాలని శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడివస్త్రంతో పలుమార్లు తు డవాలన్నారు. రానున్న ఐదు రోజుల్లో వడగాల్పులు తీవ్రంగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సూపర్వైజర్స్ అన్నారు. పలు మెయిన్ రోడ్లలోనూ ప్రజలు తిరిగే ముఖ్య కూడళ్ల లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.



## తప్పిపోయిన పిల్లల దినోత్సవం

### తణుకు పురుషుల శాఖ గ్రంథాలయంలో



**తణుకు (మనసులో మాట), మే 25:**

పిల్లలు ఆనందదాయకమైన బాల్యాన్ని అనుభవించకుండా వారి బాల్యాన్ని కొంతమంది దుర్మార్గులు చిదిమివేస్తున్నారనీ, అటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి ఆవేదన వ్యక్తం చేశారు.

స్థానిక పురుషుల శాఖా గ్రంథాలయంలో సోమవారం ఉదయం జరిగిన తప్పిపోయిన పిల్లల దినోత్సవం ఘనంగా జరిగింది. సభకు వావిలాల సరళాదేవి అధ్యక్షత వహించారు.

సభలో న్యాయ విజ్ఞాన వేదిక తరపున ప్రముఖ న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన మునిస్వామి బాలల హక్కులు, చట్టాలు గురించి వివరించారు.

సభలో పాల్గొన్న తణుకు లేబర్ ఆఫీసర్ బి.లక్ష్మణ కుమార్ మాట్లాడుతూ, పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలందరూ చదువుకోవాలనీ, వారిని తల్లిదండ్రులు, సంరక్షకులు పనిలో పెట్టరాదని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే, వారు శిక్షార్హులని ఆయన వివరించారు.

తొలుత సభకు పురుషుల శాఖా గ్రంథాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, పాలంగి సొసైటీ అధ్యక్షుడు కాకర్ల నర్సన్న (నాని) సభా వేదికను అలంకరించారు.

ఈ సమావేశంలో రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, కోట రామ ప్రసాద్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు మునుకుట్ల ఉమా జ్యోతి, ప్రముఖ గాయకులు ఆకుమర్తి రాజు, వర్ధమాన గాయకులు ఈ.ఎస్. నారాయణ, యం.శ్రీనివాస్, ఎస్.దొరబాబు, గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ రాగాల పృథ్వీ నారాయణ, పాఠకులు, బాలబాలికలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**ఏలూరు, మే, 25(మనసులో మాట)**

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతీ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ హాలులో సోమవారం జిల్లాస్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టరు అభిషేక్ గౌడ నిర్వహించారు. జాయింట్ కలెక్టరుతో పాటు ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటిలు అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో అందిన ప్రతీ అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత సమయంగాలో పరిష్కరించాలన్నారు. సోమవారం పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ లలో 274 అర్జీలు అందాయని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటానని జేసీ హెచ్చరించారు.ప్రజల నుండి అందిన అర్జీలకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాలని జెసి ఆదేశించారు.

# ఇష్టానుసారం చెత్త వేసే వారిపై చర్యలు తీసుకోవాలి





**ఏలూరు/కైకలూరు, మే 25(మనసులో మాట)**

కైకలూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా సోమవారం బైపాస్ రోడ్డు గంగానమ్మ గుడివద్ద రోడ్లమీద చెత్త ఉండడం చూసి వెంటనే కారుదిగి ఇంటింటికి వెళ్ళి రోడ్లమీద చెత్తఎవ్వరూ వేశారని, ఇలా వెయ్యడం వలన పరిసరాలు పరిశుభ్రత లేకపోతే మనకు అంటు రోగాలు వస్తాయని జిల్లా కలెక్టరు హితవు పలికారు. నిర్ణీత దూరంలో చెత్త డస్ట్ బిన్లు ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు ఆదేశాలు, తడి,పొడి చెత్తను వేరువేరుగా ఇవ్వాలని ప్రజలకు జిల్లా కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రోడ్డులు మీద, దుకాణాలు వద్ద ఇష్టానుసారంగా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పారవేయడం వలన పరిసరాలు కాలుష్యానికి గురై ప్రజలు ఆరోగ్యంపై తీవ్రప్రభావం పడుతుందని అన్నారు. ఇంటివద్ద, దుకాణాలలో ఏర్పడే చెత్తను ఒకేచోట సేకరించి, గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్లపై మరియు ఇంటి బయట చెత్తవేయడం వలన ఈగలు, దోమలు పెరిగి దుర్వాసన వ్యాపిస్తుందని, తద్వారా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పట్టణ, గ్రామ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి కుటుంబ, ప్రతి వ్యాపారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే మొదటి తప్పుగా వారికి నచ్చజెప్పి అవగాహన కల్పించాలని అన్నారు. రెండవసారి పునరావతం అయితే అపరాధ రుసుములు విధించాలని అన్నారు. ప్రజా ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు.

## 62 వ రోజు కొనసాగిన జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ రిలే నిరాహారదీక్ష

**కాకినాడ (మనసులో మాట) మే 25**



కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి, రంగరాయ వైద్య కళాశాలలో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచాలని తదితర డిమాండ్ లతో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం నికి 62 వ రోజుకి చేరుకున్నాయి. ఆర్ ఎం సి సెక్యూరిటీ గార్డ్స్ క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అక్రమంగా విధులకు దూరం చేసిన గార్డ్స్ ని డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో జిజిహెచ్ సెక్యూరిటీ కార్యాలయం వద్ద గత మార్చి 25వ తేది న ప్రారంభించిన రిలే నిరాహారదీక్ష 62 వ రోజైన సోమవారం కూడా కొనసాగించారు.

సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాల అమలులో అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జిజిహెచ్ అధికారులు ఇప్పటి వరకు కార్తికేయ సంస్థకు 14 నోటీసులు జారీ చేసిన ఒక్క నోటీసు కూడా సమాధానం చెప్పకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం పిఎఫ్ , ఈ.ఎస్.ఐ కాకుండా సెక్యూరిటీ గార్డ్స్ కి నెలకు 13,960 రూపాయలు జీతం అందాల్సి ఉండగా కేవలం 12,099 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. చట్ట ప్రకారం అమలు చేయాల్సిన క్యాజువల్ లీవులు అమలు చేయడం లేదన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ పే స్లిప్ అడిగినా ఇవ్వడం లేదన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో పిజిఆర్ఎస్ లో కలెక్టర్ హరీంధర ప్రసాద్ ని సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మలక వెంకట రమణ, మేడి శెట్టి వెంకటరమణ లు కలిసి సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు మరోసారి విన్నవించగా, అక్కడే ఉన్న లేబర్ అధికారులను పిలిచి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం డిసిఎల్ ఎన్. బుల్లి రాణి సమక్షంలో జరిగిన జాయింట్ మీటింగ్ కి జిజిహెచ్ తరపున వై. వీరబాబు, కార్తికేయ సెక్యూరిటీ యాజమాన్యం తరపున నాగేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డి సి ఎల్ బుల్లి రాణి మాట్లాడుతూ కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆదేశించి తదుపరి వాయిదా మే 29కి వేశారు. సి.ఐ.టి.యు నాయకులతో పాటు 62 వ రోజు దీక్షల్లో కూర్చున్న సెక్యూరిటీ గార్డ్స్ లంకే ధర్మ, కె. భాగ్యలక్ష్మి, శేరు దుర్గ, పోతుల దేవి, ఎస్ . శివ గంగ తదితరులు డిసిఎల్ జాయింట్ మీటింగ్ కి హాజరయ్యారు

# ఆదర్శ నగర్ పార్క్ లో చల్లటి మజ్జిగ పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**



భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ) టంగుటూరి ప్రకాశం శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమన్వయ కర్త కొట్టే శ్రీనివాస రావు తన తల్లిదండ్రులు దివంగత కొట్టే వెంకటేశ్వర్లు, వెంకటనరసమ్మ దంపతుల జ్ఞాపకార్థం స్థానిక బాలాజీపేట ఆదర్శనగర్ పార్క్ లో చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ నగర్ వాకర్స్ అసోసియేషన్, ఆదర్శ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బీవీపీ సభ్యులు సుమారు 500 మందికి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీవీపీ టంగుటూరి ప్రకాశం శాఖ అధ్యక్షుడు పీ శ్రీనివాసులు రెడ్డి, కార్యదర్శి ఎస్ గణేష్ దంపతులు, జిల్లా సమన్వయ కర్త కొట్టే శ్రీనివాస రావు దంపతులు, ఉన్ని కృష్ణ, బీవీపీ సభ్యులు శంకర్రావు, జీటీ రావు, శివ కుమార్, బీసీఎస్ రావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొండలరావు, గణేష్, సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు సంబంధించిన డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందజేసిన ఎమ్మెల్సీ సోము

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 25:**



గోదావరి ప్రాంత అభివృద్ధి, ముఖ్యంగా రాబోయే గోదావరి మహా పుష్కరం-2027 నేపథ్యంలో అవసరమైన మౌలిక సదుపాయాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులను ఆహ్వానించే ప్రాంతాలని, ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రణాళికలు, విస్తృత నిధుల అవసరం ఉందని వివరించారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన పూర్వోదయ, సాస్కీ, ఉపాధి హామీ పథకం, వీబీజీరామ్, తిరుమల తిరుపతి దేవస్థానం వంటి వనరుల ద్వారా గరిష్ఠంగా నిధులు కేటాయించాలని కోరారు. గోదావరి పరీవాహక ప్రాంతం భౌగోళికంగా తక్కువ ఎత్తులో ఉండటం, వరదల ప్రభావం, భారీ వర్షాలు, పుష్కరాల సమయంలో ఏర్పడే భారీ జనసందోహం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రహదారులు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురుగు నీటి పారుదల వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పుష్కరాల సమయంలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. అలాగే ఈ ప్రాంతంలో తరచుగా ఎదురయ్యే మౌలిక వసతుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గోదావరి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రాముఖ్యమైన అంశాలు పొందుపరిచిన ఈ ప్రతిపాదనపై సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కాకినాడ ఎస్.ఆర్.ఎం.టి ఫంక్షన్ హాలులో చేనేత వస్త్ర ప్రదర్శన

- **అమ్మకాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**
- **ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

**కాకినాడ (మనసులో మాట) మే 25**





చేనేత కళకు పూర్వ వైభవం తెచ్చేలా కాకినాడలో ఈ నెల 25 వ తేదీ నుంచి జూన్ 1 వ తేదీ వరకు భారీ వస్త్ర ప్రదర్శన అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం తెలిపారు . ఆంధ్ర ప్రదేశ్ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకాలను కాకినాడ ఎస్.ఆర్.ఎం.టీ ఫంక్షన్ హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేనేత, జౌళి శాఖ అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి చేనేత, పట్టు వస్త్రాలను పరిశీలించారు. రాష్ట్రం లోని వివిధ ప్రదేశం నుంచి వివిధ ప్రసిద్ధ ప్రాంతాలతో పాటు , తెలంగాణ, బీహార్, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత సహకార సంఘాల ఉత్పత్తులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ నేతన్నల నైపుణ్యానికి ఒక ప్రత్యేక వేదిక కల్పించడంతో పాటు ఈ వేసవి సీజన్ లో చేనేత వస్త్రాలను ప్రజలకు అందుబాటు లో ఉంచాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో కాకినాడ ఎస్.ఆర్.ఎం. టి ఫంక్షన్ హాల్ లో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలను నిర్వహించడం జరుగుతుందన్నారు . ప్రజలు చేనేత ఉత్పత్తులను ఆదరించడం ద్వారా నేత కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నిచ్చిన వారవుతారని జిల్లా కలెక్టర్ అన్నారు. కమిషనర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్ వారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఈ వస్త్ర ప్రదర్శన అమ్మకాలు మే 25 వ తేది నుంచి జూన్ 1 వ తేది వరకు ఎనిమిది రోజులు పాటు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు . ఈ ప్రదర్శనలో ప్రఖ్యాతిగాంచిన వివిధ జిల్లాల చేనేత పట్టు వస్త్రాలతో పాటు కాటన్, మెర్సిరైజ్డ్, టై, డై, పట్టు చీరలు, సీకో చీరలు, మాధవరం, వెంకటగిరి, బందరు జరీ చీరలు, మంగళగిరి డ్రెస్ మెటీరియల్స్, ఉప్పాడ జందాని చీరలు షట్టింగ్స్, కలంకారి వస్త్రాలు, పొందూరు ఖద్దరు, పెద్దాపురం సిల్క్ షర్టింగ్స్, ప్రఖ్యాతిగాంచిన బెడ్ షీట్స్, ఇంకా పేరు ప్రఖ్యాతలు పొందిన ఆకర్షణమైన వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వస్త్ర ప్రదర్శనకు రాష్ట్రం లోని వివిధ జిల్లాలతో పాటు తెలంగాణ, బీహార్, జమ్మూ కాశ్మీర్, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి చేనేత సహకార సంఘాలు కు చెందిన 80 స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే చేనేత రంగానికి చేయూత నిచ్చే విధంగా ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం మారుతున్న ఫ్యాషన్ ధోరణులకు అనుగుణంగా చేనేత రంగంలోనూ నూతన డిజైన్లు, ఆకర్షణీయ మైన వస్త్రాలు అందుబాటులోకి వస్తున్నాయని, చేనేత వస్త్రాల వినియోగం ఆరోగ్యపరంగానూ మేలు చేస్తాయని ఆయన చెప్పారు. చేనేత వస్త్రాలు వినియోగించడం ద్వారా గ్రామీణ నేత కార్మికుల జీవనోపాధి పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా చేనేత సహకార సంఘాలు పాల్గొనడం విశేషమని, ఒకేచోట వివిధ రకాల చేనేత, పట్టు వస్త్రాలు లభించడం ప్రజలకు మంచి అవకాశమని వేసవి సీజన్ కు ఉపయోగపడేలా నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని, కాకినాడ, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరైన చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె.పెద్దిరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల అభివృద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం

- **జన భగీధరి అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**
- **200 మంది గ్రామీణ ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ**

**ఎటపాక ( మనసులో మాట), మే 25:**

ఏజెన్సీలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఆరోగ్య సంరక్షణ, విద్య , ఆర్థిక చేయూత , జీవనోపాధి రంగాలలో ప్రజలకు సేవలను అందించడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి తొలగించడమే జన భాగీదారీ అభియాన్ అవగాహన కార్యక్రమం యొక్క లక్ష్యమని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన భాగీదారీ అభియాన్ కార్యక్రమాన్ని ఎటపాక మండల పరిధిలోని మురుమూరు గ్రామంలో సోమవారం నాడు మండల అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లోని జనాభాకు సైతం అవసరమైన ప్రభుత్వ సేవలు , ప్రయోజనాలు , ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయమని తెలిపారు. ఈ సేవలలో భాగంగా ఆధార్ కార్డు , రేషన్ కార్డు , కుల , జనన , మరణ ధ్రువీకరణ పత్రాలు అందేలా చూడటం , ప్రభుత్వ ప్రయోజనాలు ఎలాంటి ఆలస్యం లేదా అడ్డంకులు లేకుండా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం ద్వారా గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మురుమూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, హైస్కూల్ చైర్మన్ కొత్తపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో 200 మంది ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. జన బాగీదరి కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యదర్శి పద్మావతి , పంచాయతీ కార్యదర్శి సునీల్ , ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ , ఏఎన్ఎంలు , అంగన్వాడి సిబ్బంది , ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బకు గురికావొద్దు

- **పీహెచ్సీ డాక్టర్ మీనాక్షి దేవి**

**అనపర్తి, ( మనసులో మాట)మే 25:**

వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్నాయని అధిక ఉష్ణోగ్రతలో బయట తిరిగితే వడదెబ్బకు గురవడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామవరం పిహెచ్చి వైద్యాధికారి డాక్టర్ మీనాక్షి దేవి అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు పగటిపూట బయటకు రాకుండా ఉండాలని సూచించారు. పిల్లలు గర్భిణీలు వృద్ధులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతో ఉండాలన్నారు. వడదెబ్బకు గురైతే వెంటనే చల్లని నీడ ప్రదేశానికి తరలించాలని శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడివస్త్రం తో పలుమార్లు తు డవాలన్నారు. రానున్న ఐదు రోజుల్లో వడగాల్పులు తీవ్రంగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సూపర్వైజర్లు అన్నారు. పలు మెయిన్ రోడ్లలోనూ ప్రజలు తిరిగే ముఖ్య కూడళ్ల లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

# కాలుష్య రహిత పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తా



- ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి (మనసులో మాట), మే 25:**

అనపర్తి నియోజకవర్గ పరిధిలో గల బిక్కవోలు మండలం బలభద్రపురంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న "ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్"కు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్లు ఎం సత్యనారాయణ, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 36 నియోజకవర్గాల్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లకు శంకుస్థాపనలు జరుగుతుండగా, అందులో అనపర్తి నియోజకవర్గం ఒకటన్నారు. ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ అనేది చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఒకే బహుళ అంతస్తుల భవనంలో తమ యూనిట్లు ఏర్పాటు చేసుకునే పారిశ్రామిక సముదాయమని వివరించారు. బలభద్రపురంలో కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

అయితే అప్పటి వైఎస్సార్సీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ కోర్టుల్లో అడ్డంకులు సృష్టించారని విమర్శించారు. రాష్ట్ర సగటు రూ.2.8 లక్షలు ఉండగా, అనపర్తి నియోజకవర్గంలో అది రూ.3.5 లక్షలకు చేరిందని వెల్లడించారు.

2030 నాటికి ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. రూ.100 కోట్ల భారీ పరిశ్రమలు మాత్రమే కాకుండా, రూ.1 కోటి నుంచి రూ.10 కోట్ల మధ్య చిన్న, మధ్య తరహా కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహించటం ద్వారా సంపద సృష్టించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

గుజరాత్ రాష్ట్రం పారిశ్రామికీకరణ ద్వారా దేశంలో ఆదర్శ రాష్ట్రంగా ఎదిగిందని, అదే విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని ముఖ్యమంత్రి, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలభద్రపురంలో మొత్తం 55 ఎకరాల్లో 32 ఎకరాలు హౌసింగ్ కాలనీలకు కేటాయించగా, మిగిలిన భూములను కూడా భవిష్యత్తులో పరిశ్రమల అభివృద్ధికి వినియోగిస్తామని చెప్పారు. కాలుష్య రహిత పరిశ్రమలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, గతంలో గ్రాసిమ్ పరిశ్రమ విషయంలో వైఎస్సార్సీపీ నాయకులు తీసుకున్న వైఖరిని విమర్శించారు. రాజకీయ విమర్శల కంటే ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని అన్నారు. అనపర్తి ప్రాంత యువత పారిశ్రామిక రంగంలో ముందుకు రావాలని, చిన్న యూనిట్లు స్థాపించి భవిష్యత్తులో పెద్ద పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనపర్తిని రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఆర్థిక నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో మత్స్య ఉత్పాదకత పెంపునకు పక్కా ప్రణాళిక

- జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) మే 25**





కాకినాడ జిల్లాలోని 730 ప్రభుత్వ జలాశయాలను గరిష్టంగా వినియోగించుకుని, 202627 ఆర్థిక సంవత్సరం మత్స్య ఉత్పాదనలో 20 శాతం అదనపు వృద్ధి సాధించడమే లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా చేపల ఉత్పత్తిని 63.65 ఎల్ ఎం టీ నుండి 75.82 ఎల్ ఎం టీ కి పెంచాలని ప్రభుత్వం నిర్దేశించిందని పేర్కొన్నారు. మత్స్యకారులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బీపీఎల్ ) కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి, 2028 29 నాటికి వారి వార్షిక తలసరి ఆదాయాన్ని ₹ 4.50 లక్షల రూపాయలకు చేర్చడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ధ్యేయమన్నారు.

జిల్లాలో మొత్తం 5,484 హెక్టార్ల నీటి విస్తీర్ణ వైశాల్యం (ఈడబ్ల్యూఎస్ ఏ ) కలిగిన జలాశయాలలో ఈ సీజన్లో కోటి 10 లక్షల చేప పిల్లలు అవసరమని కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతమున్న 20 లక్షల అంతర్గత ఉత్పత్తి పోను, మిగిలిన 90 లక్షల అవసరాన్ని సకాలంలో భర్తీ చేయాలని అధికారులకు సూచించారు. నీటి నిల్వ సామర్థ్యాన్నిబట్టి శాస్త్రీయ పద్ధతిలో శాశ్వత జలాశయాలలో కామన్ కార్ప్, గ్రాస్ కార్ప్, దీర్ఘకాలిక చెరువులలో కొర్రమీను; స్వల్పకాలిక చెరువులలో ఇండియన్ మేజర్ కార్ప్ మంచి నీటి రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు మూడు ప్రత్యేక కమిటీలను (సీడ్ ప్రొడక్షన్, సీడ్ స్టాకింగ్, పోస్ట్‌స్టాకింగ్ కమిటీలు) ఏర్పాటు చేశామని, ఇవి చేప పిల్లల సేకరణ నుండి దిగుబడి, ఆదాయ వృద్ధి అంచనా వరకు నిరంతరం పర్యవేక్షిస్తాయని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లాలో 4 ఆధునిక ఎఫ్ ఆర్ పి పోర్టబుల్ హ్యాచరీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. చేపల పెంపకం సీజన్ ఆధారితమైనందున సెర్ప్, డీఆర్డీఏ, మెప్మా, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాలు, మత్స్యకార సొసైటీలను భాగస్వామ్యం చేస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖాధికారి కె. కృష్ణారావు, అప్కాబ్ వైస్ చైర్మన్ బలసాడి రంగారావు, డ్వామా పీడీ, ఎస్ మధుసూదన్, డిఆర్డిఏ పిపిడి జిలాని, ఇరిగేషన్ ఈఈ ఏలేరు శేషగిరిరావు, కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లి బాబు, పెద్దాపురం ఆర్డిఓ ఎన్. శ్రీధర్ పాల్గొన్నారు

# ..పవన్ వస్తే ఏంటటా?!

- అసలు ఆంక్షలు దేనికీ??
- అధికార యంత్రాంగం అతి కాకపోతే..
- ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా ఫైర్

**రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 25:**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన పేరుతో నగరంలో అధికార యంత్రాంగం 'అతి'గా ప్రవర్తించడం పై రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి వస్తే ఏంటటా..ఆయన ప్రజల ప్రతినిధి.. అటువంటి నేత వచ్చేటప్పుడు అందరూ హర్షించేలా ఉండాలి కానీ..సవాలక్ష ఆంక్షలు పెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా స్థానిక ఆర్యాపురం వీధులపై ఆక్షలు విధించటం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని మేడా ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనకే ఇంత హైరనా పడితే 'గోదావరి పుష్కరాలు 2027' ఏమి నిర్వహించగలరని ప్రశ్నించారు. ఆర్యాపురంలోగల రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం గల వీధిలో ఎమర్జెన్సీ ఆసుపత్రులు, విద్యా సంస్థలు, దేవాలయాలు, కల్యాణ మండపం ఉన్నాయని.. గమనించకుండా పవన్ కళ్యాణ్ పర్యటన అక్కడే ఖరారు చేయటం అనాలోచితం కాదా అని జిల్లా యంత్రాంగాన్ని మేడా ప్రశ్నించారు. ఆర్యాపురంలో గత 10 రోజులుగా పారిశుధ్యం లేదని, ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈ రోజు శుభ్రపరిచారన్నారు. రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ పని తీరుపై అనేక విమర్శలు వస్తున్నాయన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అంత ప్రాముఖ్యత గల ఆర్యాపురం రోడ్డులో నిత్యం అంబులెన్స్ లు తిరుగుతాయని, నివాసితుల భవంతుల వాహనాలు ఉంటాయి.. వాటికి ప్రత్యామ్నయంగా సుబ్రహ్మణ్యం మైదానంలో వాహనాలు నిలుపుకోమని సూచించకుండా ఈ వీధిలో ఏ ఒక్క వాహనం నిలుపరాదని నియంత వలె ఆంక్షలు విధించటం సామాజిక ద్రోహమని మేడా శ్రీనివాస్ మండిపడ్డారు. ఇంతటి మండుటెండలో ఏ మాత్రం ఉపయోగం లేని పవన్ కళ్యాణ్ పర్యాటనకు పోలీసు తీవ్రమైన ఎండ పోటుకు గురయ్యారని, కనీసం పోలీసు కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు వారికి సరైన సౌకర్యాలు చూసేవాళ్ళు లేకపోయారన్నారు. మంచి నీళ్లు సైతం వారికి అందించే వారు లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ పర్యటన పూర్తిగా వ్యర్థమని, ఈ మాత్రం సమీక్షా సమావేశం వీసీలో కూడా నిర్వహించ వచ్చునని ప్రభుత్వ అధికారులే చర్చించుకోవటం గమనార్హం అన్నారు. ప్రభుత్వం సమర్థులైన అధికారులకు రాజమండ్రి పుష్కర బాధ్యతలు అప్పగించే విధంగా ఆలోచనలు చేయాలని, ఇలాంటి అనాలోచిత చర్యలు అమలు చేస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని మేడా శ్రీనివాస్ హెచ్చరించారు.

# పిజిఆర్ఎస్కు 41 అర్జీలు

- పీడీ శివరామ్ ప్రసాద్
- సమస్యల త్వరితగతిన పరిష్కారానికి అధికారులకు ఆదేశం

**పిఠాపురం,( మనసులో మాట) మే 25:**



పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాడా పీడీ డాక్టర్ ఎన్.వి. శివరామ్ ప్రసాద్ పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజల నుండి వివిధ సమస్యలపై 41 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల నుండి అందిన ఈ అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటి త్వరితగతిన పరిష్కారానికి తగిన కృషి చేయాలని ఆదేశించారు. అర్జీదారులు తాము సమర్పించిన ఫిర్యాదుల నమోదు వాటి ప్రస్తుత స్థితిగతుల గురించిన సమాచారం తెలుసుకోవడానికి ప్రభుత్వం కేటాయించిన 1100 నంబర్‌కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వసంత మాధవి, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మనసులోమాట

# యువకుడికి ఆధార్ ఇప్పించే ప్రయత్నంలో తహశీల్దార్



- **త్వరలోనే ఆధార్ కార్డు కల్పించడానికి ప్రయత్నాలు**

**పిఠాపురం, (మనసులో మాట.) మే 25:**

ఆధార్ కార్డు లేకపోవడంతో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పట్టణంలోని మిరపకాయల వీధికి చెందిన యువకుడు వేమగిరి సతీష్‌కు వైద్యం అందడం లేదనే విషయంపై పిఠాపురం తహశీల్దార్ పీవీ గోపాలకృష్ణ స్పందించారు. సోమవారం ఆయన బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల నుండి పూర్తి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. యువకుడికి ఆధార్ కార్డు కల్పించేందుకు అవసరమైన ప్రయత్నాలు తక్షణమే ప్రారంభించినట్లు తెలిపారు. సాంకేతిక సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరలోనే ఆధార్ కార్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, తద్వారా ప్రభుత్వ సదుపాయాలు అందేలా చూస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవడం నైతిక బాధ్యత

- **14 వ సర్కిల్ లో ఆపరేషన్ క్లిన్ స్వీప్**

**కాకినాడ (మనసులో మాట) మే 25**

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ 14వ సర్కిల్‌లో కరణం గారి జంక్షన్ నుండి మధురా నగర్ బ్యాంక్ సెంటర్ రోడ్డు మార్గం వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకినాడ పట్టణ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్, కాకినాడ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా పాల్గొని పారిశుధ్య కార్మికులతో కలిసి స్వచ్ఛత పనుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబా ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ నైతిక బాధ్యతగా భావించాలని పిలుపు నిచ్చారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్వచ్ఛమైన వాతావరణ నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని వారు సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరమవుతాయని బాబా తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రజలు సహకరించి పరిశుభ్రమైన కాకినాడ నిర్మాణానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు ఎం హెచ్ ఓ పృథ్వీ శరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గారావు, పలివెల త్రిమూర్తులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లబత్తుల అప్పారావు, కోనాల కృష్ణ, ఈశ్వర్, ఇంటి రాజేష్, మధు, పద్మకల్యాణి, రామారావు, రాజు, సెక్రటరీలు, సిబ్బంది, పెంకే సత్యనారాయణ, ములస నాగేశ్వరరావు

# ఒత్తిడి లేని జీవితానికి ఇదే మంత్రదండం

- **డా. బ్రహ్మానందరెడ్డి**

**కాకినాడ (మనసులో మాట) మే 25**



ఆధునిక జీవన విధానంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడులు, ఆందోళనలు, జీవనశైలి సమస్యల మధ్య ప్రజలకు శాస్త్రీయ దృక్పథంతో కూడిన పరిష్కారాలను అందించాలనే లక్ష్యంతో జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన ఒత్తిడి లేకుండా జీవించడం ఎలా అనే ఒకరోజు ప్రత్యేక వర్క్‌షాప్ విశేష స్పందన పొందింది. సమాజంలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందిస్తూ ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపరచడంలో జనవిజ్ఞాన వేదిక పోషిస్తున్న పాత్ర మరోసారి ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. ప్రజల్లో మూఢ నమ్మకాలను తొలగించి, విజ్ఞాన శాస్త్ర ఆధారిత జీవన విధానాలను ప్రోత్సహించడం జనవిజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం. ఆరోగ్యం, విద్య, పర్యావరణం, మానసిక వికాసం వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తోంది. ప్రస్తుతం యువత నుంచి వృద్ధుల వరకు అందరినీ వేధిస్తున్న మానసిక ఒత్తిడి సమస్యపై ప్రత్యేకంగా వర్క్‌షాప్ నిర్వహించడం సంస్థ సామాజిక బాధ్యతను చాటిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా వ్యవహరించిన డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఒత్తిడికి గల కారణాలు, దాని ప్రభావాలు, దానిని అధిగమించే శాస్త్రీయ పద్ధతులను సులభంగా వివరించారు. వైద్య నిపుణుడిగా మాత్రమే కాకుండా ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఆయన, క్లిష్టమైన అంశాలను సైతం అందరికీ అర్థమయ్యేలా వివరించే ప్రత్యేకత కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన సూచించిన మానసిక ప్రశాంతత, సమయపాలన, సానుకూల ఆలోచన, వ్యాయామం, ధ్యానం వంటి అంశాలు పాల్గొన్న వారిలో విశేష ఆసక్తిని రేకెత్తించాయి. సభకు అధ్యక్షత వహించిన ఐ.ఎం. ఏ కాకినాడ విభాగం అధ్యక్షులు, సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాద వెంకటరమణ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి అనేక శారీరక రుగ్మతలకు కారణమవుతుందని, ప్రతి ఒక్కరు మానసిక ఒత్తిడి కలిగించే అంశాలపై అవగాహన కలిగివుండి తగినవిధంగా తమ జీవన విధానాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఒక రోజు వర్క్‌షాప్ అయినప్పటికీ, జీవితాంతం ఉపయోగపడే మానసిక ఆరోగ్య సూత్రాలను అందించడంలో ఈ కార్యక్రమం విజయవంతమైందని పాల్గొన్నవారు పేర్కొన్నారు. కుటుంబ, ఉద్యోగ, విద్యా రంగాల్లో ఎదురయ్యే ఒత్తిడులను సమర్థంగా ఎదుర్కొనే మార్గాలను తెలుసుకునే అవకాశంగా ఈ సదస్సు నిలిచిందన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంపై జనవిజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డా. కృష్ణాజీ, జాతీయ ఉపాధ్యక్షుడు గయాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, రాష్ట్ర సలహా మండలి సభ్యుడు సుబ్బరాజు, రాష్ట్ర నాయకులు సుజాత, పాణిగ్రాహి, యోహాన్ బాబు, గండ్రేటి శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమ నిర్వహణలో జిల్లా అధ్యక్షుడు కొమ్మన తాతారావు, ప్రధాన కార్యదర్శి పోతు రామకృష్ణ, కిరణ్మయి విశేషంగా శ్రమించగా, కార్యక్రమ రూపకర్త సుబ్రహ్మణ్యం (ఏలేశ్వరం) చేసిన సేవలు ప్రశంసలు అందుకున్నాయి. అలాగే కార్యక్రమానికి వేదికను అందించిన ఐ.ఎం.ఏ కాకినాడ చాప్టర్, అధ్యక్షుడు డా. కాద వెంకటరమణ, అల్లూరి సురేంద్రతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడుల నేపథ్యంలో ఇటువంటి శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు మరింత అవసరమని, ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన సమాజ నిర్మాణానికి ఇవి దోహదపడ తాయని పలువురు అభిప్రాయపడ్డారు

# పిఠాపురం మున్సిపల్ అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం




- **నలుగురు అధికారులకు నోటీసులు**
- **చేయని పనులకు బిల్లుల చెల్లింపులపై విజిలెన్స్ నివేదికతో ప్రభుత్వం విచారణకు ఆదేశం**
- **వివరణకు 15 రోజుల గడువు**

**పిఠాపురం, (మనసులో మాట) మే 25:**

పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో జరిగిన పనుల నిర్వహణలో నాణ్యతా లోపాలు, పలు పనులు చేయకుండానే అడ్డగోలుగా బిల్లులు చెల్లించిన వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సమర్పించిన నివేదిక ఆధారంగా అక్రమాలకు బాధ్యులైన నలుగురు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులపై పూర్తిస్థాయి విచారణకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వ్యవహారంలో సదరు అధికారులపై తదుపరి చర్యలు తీసుకునే ముందు 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ పురపాలక పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం రాత్రి నాలుగు వేర్వేరు జీవోలను జారీ చేసింది.రూ.

**773.44 లక్షల నిధుల్లో అవకతవకలు**

పట్టణ పరిధిలో 201920 ఆర్థిక సంవత్సరంలో 14వ ఆర్థిక సంఘం ద్వారా 55 పనుల నిర్వహణకు రూ. 773.44 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో 36 పనులకు సాంకేతిక ఆమోదం లభించగా, 30 పనులకు ఒప్పందాలు జరిగాయి. వీటిలో రూ. 301.93 లక్షల విలువైన రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్ పనులతో కూడిన 28 పనులను ప్రారంభించి పూర్తి చేశారు. అయితే, క్షేత్రస్థాయిలో పలు పనులు అసలు చేయకుండానే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బిల్లులు చెల్లించేశారని, చేసిన పనుల్లోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా పూర్తి చేశారని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి.

**రంగంలోకి విజిలెన్స్ అధికారులు**

ఈ అక్రమాలపై అందిన ఫిర్యాదుల మేరకు విజిలెన్స్ అధికారులు పిఠాపురం పట్టణ పరిధిలో పలు పనులను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. పనులు చేయకుండానే బిల్లులు చెల్లించినట్లు, నాణ్యతా లోపాలు ఉన్నట్లు విచారణలో నిరూపితం కావడంతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీని ఆధారంగా పిఠాపురం పురపాలక సంఘంలో గతంలో ఏఈలుగా పనిచేసిన పి. వంశీ అభిషేక్ (ప్రస్తుతం నూజివీడు ఏఈఈ), కె. రత్నవల్లి (కాకినాడ కార్పొరేషన్ ఏఈఈ) మరియు డీఈఈలుగా పనిచేసిన ఎస్. భవానీ శంకర్ (ప్రస్తుతం సెలవులో ఉన్నారు), ఎంటీ హుస్సేన్ (ప్రస్తుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి)లపై విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నలుగురు అధికారులపై వచ్చిన అభియోగాలకు 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ తదుపరి చర్యల బాధ్యతను పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించింది

KANCHARLA
# మనసులో మాట

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | కృష్ణ | గుంటూరు |
| పల్నాడు | బాపట్ల | ప్రకాశం |

మంగళవారం 26 మే 2026 పేజీలు 16



# పారిశ్రామిక ప్రగతే రాష్ట్ర అభివృద్ధికి బాట

**ప్రత్తిపాటి**

- పారిశ్రామిక ప్రగతే రాష్ట్ర అభివృద్ధికి బాట : ప్రత్తిపాటి
- యడ్లపాడు స్పైసెస్ పార్క్, ఎం.ఎస్.ఎం.ఈ పార్కులను వేగంగా అభివృద్ధి చేస్తాం : ఎంపీ లావు
- ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్ -2026లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా వర్చువల్ గా జరిగిన యడ్లపాడు శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన.
- కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

**యడ్లపాడు మే 25 మనసులో మాట :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటులో నియోజకవర్గంలోనే తొలి ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ యడ్లపాడులో అందుబాటులోకి రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వరమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వర్చువల్ గా నిర్వహింపబడిన యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కళావేదికలో జరిగిన ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్ 2026లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడినుంచే నేరుగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకానున్న పలు ఎం.ఎస్.ఎం.ఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. సీఎం ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**చంద్రబాబు, లోకేశ్ లే మూల స్తంభాలు**

రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు కీలకంగా వ్యవహరిస్తున్నారని, ఏపీ పారిశ్రామిక ప్రగతికి వారిరువురూ మూలస్తంభాల్లా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రం వేగవంతమైన. సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని పతనావస్థకు చేర్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రాష్ట పారిశ్రామిక రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. నూతన ఆలోచనలు..వేగవంతమైన అనుమతులు.. సరళతర పాలసీలతో పెట్టుబడిదారుల్ని విశేషంగా

..మిగతా 2లో



# గో వధ జరగరాదు

**గుంటూరు, మే 25( మనసులో మాట) :**

జంతు వధ నిషేధిత చట్టం కింద గో వధ జరగరాదనిజిల్లా కలెక్టర్ సి.యం. సాయి కాంత్ వర్మ అన్నారు. గో వధ నిషేధం మరియు జంతు వధ నివారణ చట్టం క్రింద బక్రీద్ రోజున గో వధ, ఇతర అనధికార జంతువుల వధపై జిల్లా కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అధీకృత స్థలంలో మినహా బయట ఎక్కడ జంతు వధ జరగరాదని చెప్పారు. గోవులను వధించరాదని, అధికారికంగా ధృవీకరించిన గొర్రెలు, మేకలను మాత్రమే వధింపుటకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అధికారికంగా గుర్తించి ధృవీకరణ జరిగిన జంతు వధ ప్రదేశాలలో మాత్రమే అనుమతించిన జంతువుల వధకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత శాఖల పర్యవేక్షణకు ఆదేశాలు జారీ చేశారు. ధృవీకరణ జరిగిన జంతు వధ ప్రదేశాలలో పర్యావరణ అనుమతుల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.

పోలీస్ శాఖ స్పష్టమైన పర్యవేక్షణ చేయాలని, కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అధీకృత జంతు వధ శాలలను గుర్తించాలని, తాత్కాలిక జంతు వధ శాలలకు దరఖాస్తు చేసిన వారికి నిబంధనలు మేరకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. తాత్కాలిక జంతు

..మిగతా 2లో



## నాగార్జునసాగర్ కుడి కాల్వ నుండి దిగువకు తాగునీరు విడుదల

రెండు గేట్లు ద్వారా కొన్ని రోజుల పాటు నీరు విడుదల కొనసాగుతుంది

3

# అయ్యవారిపల్లె దగ్గర ఎం ఎస్ ఎం ఈ పార్కుకు శంకుస్థాపన

- వర్చువల్ గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- భవిష్యత్తులో ఈ ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారడం ఖాయం - ఎమ్మెల్యే
- భారీసంఖ్యలో పాల్గొన్న పరిసర గ్రామాల ప్రజలు




**కందుకూరు మే 25(మనసులోమాట):**

కందుకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా, వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లె దగ్గర సుమారు 100 ఎకరాలలో ఏర్పాటు కాబోతున్న ఎం ఎస్ ఎం పార్కుకు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించగా సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, వలేటివారిపాలెం మండల వ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వేడుకలో పాలుపంచుకున్నారు.

..మిగతా 6లో

# పారిశ్రామిక ప్రగతే రాష్ట్ర అభివృద్ధికి బాట

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షించేలా ఏపీ ఇండస్ట్రియల్ పాలసీలను రూపొందించారన్నారు. నియోజకవర్గానికో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్, ఇంటికో పారిశ్రామిక వేత్త లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి నేడు తొలి విజయం సాధించారని ప్రత్తిపాటి ప్రశంసించారు.

**ఉపాధి కల్పనలో స్థానిక యువతకే తొలి ప్రాధాన్యత.**

కొత్తగా ఏర్పాటు కానున్న యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ద్వారా లభించే ఉపాధిలో స్థానిక యువతకే తొలిప ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అధికారుల్ని కోరారు. పార్క్ లో ఏర్పాటయ్యే పరిశ్రమల యాజమాన్యాలకు ఈ విషయం స్పష్టంగా తెలియచేయాలన్నారు. 2017లోనే ఈ పార్క్ ఏర్పాటుకు బీజం పడిందన్న ప్రత్తిపాటి. తాను మంత్రిగా ఉన్నప్పుడే భూ కేటాయింపులు పూర్తయ్యాయన్నారు. అటవీశాఖ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, క్లియరెన్సుల్లో జరిగిన జాప్యంతో పార్క్ ఏర్పాటుకు ఇంత సమయం పట్టిందన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లో స్పేస్, డిఫెన్స్, ఫుడ్, ఆయుర్వేద విభాగాలకు చెందిన యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధికోసం ఎదురు చూడకుండా, తమలాంటి వారికే ఉపాధి కల్పించే ఆలోచన చేయాలని, ఈ తరహా పార్కుల్లో ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుపై ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బ్యాంకుల రుణాలతో మంచి పట్టుదల కలిగిన యువత తమ కలలను, లక్ష్యాలను సాకారం చేసుకోవచ్చన్నారు.

**విద్యాభ్యాసం ఒకెత్తు అయితే.. ఉద్యోగాలు పొందడం మరో ఎత్తు : ఎంపీ లావు**

తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించడానికి ఎంత కష్టపడతారో... వారికి సరైన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం.. నాయకులు అంతే కష్టపడతారని, విద్యాభ్యాసం పూర్తిచేయడం





ఒకెత్తు అయితే, ఉద్యోగాలు పొందడం మరో ఎత్తని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, అది జరగాలంటే పరిశ్రమలు రావాలని, సరైన మౌలిక వసతులు, మంచి అనుకూల వాతావరణం ఉంటేనే ఇండస్ట్రీలు వస్తాయన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లాంటివి నియోజకవర్గానికొకటి చొప్పున ఏర్పాటు కానున్నాయన్నారు. చిలకలూరిపేటలో ప్రధానంగా ఉన్న ఇండస్ట్రీ టెక్స్ టైల్స్ విభాగమని, జిన్నింగ్..స్పిన్నింగ్ విభాగాల ద్వారా దాదాపు రూ.5వేల కోట్ల వ్యాపారం జరుగుతోందన్నారు. దాదాపు 35 వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఈ వ్యాపారం ఒక్కటే సరిపోదనే యడ్లపాడులో గతంలో స్పైసెస్ పార్క్, ఇప్పుడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మంచి విశాలమైన, సౌకర్యవంతమైన రోడ్లు ఉండటం, ఈ పారిశ్రామిక పార్కుల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

**ప్రతి మండలంలో 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు.**

ఇటీవలే యడ్లపాడు మండలంలో మునగ క్లస్టర్ ఏర్పాటు చేశామని, అదే విధంగా రైతుల ఉత్పత్తులకు అనువైన 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ప్రతి మండలంలో ఏర్పాటు చేయబోతున్నట్లు ఎంపీ చెప్పారు. చిలకలూరిపేట పట్టణంలో కార్పెంటర్ క్లస్టర్ ఒకటి ఏర్పాటు చేయాలని కోరారని, దానిపై కూడా దృష్టి పెట్టినట్లు లావు తెలిపారు. ఈ క్లస్టర్ల నిర్వహణ బాధ్యతల్ని స్వయం సహాయ సంఘాల సభ్యులకే అప్పగిస్తామని స్పష్టంచేశారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఈ పార్కుల్లో తమ యూనిట్లు ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ప్రమోటర్ డా. ఏ.బి. యస్. శాస్త్రి, ఆర్డీవో బాలకృష్ణ, జిల్లా ఎం.ఎస్.ఎం.ఈ మేనేజర్ సురేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కాకతీయ సేవ సమితి అధ్యక్షులు కుర్రా రత్తయ్య, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దినేని సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, శిలార్, భాస్కర్, ఎమ్మార్వో అనురాధ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘర్షణలో ఇరువర్గాలపై
# కేసు నమోదు

**కొల్లూరు మే 25(మనసులో మాట):**

కొల్లూరు పోలీస్ స్టేషన్ లో జరిగిన ఘర్షణలో ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు వేమూరు సీఐ వీరాంజనేయులు తెలిపారు. సోమవారం సిఐ మాట్లాడుతూ ఘర్షణలో ఒక వర్గానికి చెందిన కొండూరు రవీంద్ర అలియాస్ డానియల్, కొండూరు అశోక్, గౌడ వర్తి తేజ, దున్న చింతయ్య, చొప్పర చింతయ్య, చొప్పర మధుబాబు, కొమ్మూరి రవీంద్రబాబు అలియాస్ రవీంద్ర, చొప్పర వంశీ, కనపాల బాబురావు, పాలపర్తి కిరణ్ కుమార్

అనే పదిమంది పై, రెండో వర్గానికి చెందిన ఉప్పు జానకి రామయ్య, రాము బాల శివ గంగాధర్ అలియాస్ బాలు, రాము శివన్నారాయణ,

రాము వెంకటలక్ష్మి, మిరియాల జయ రావు, సోమరౌతు హరి కృష్ణ సుందర లక్ష్మీనారాయణ అలియాస్ హరి, ఈమని సుధాకర్,



కొక్కిలిగడ్డ అఖిల్, నసకా శివ నాగ గోపయ్య అలియాస్ శివయ్య , నసకా జై నరేష్ అలియాస్ నరేష్, రాము బాను సీతారాం అలియాస్ భాను అనే 11 మంది పైన కేసు నమోదు చేశారన్నారు. వీరిని కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు. మిగతా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు. డీఎస్పి ఆవుల శ్రీనివాస రావు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరచినట్లు సీఐ తెలిపారు.

# గో వధ జరగరాదు

మొదటిపేజీ తరువాయి

వధ శాలల ఏర్పాటుకు మున్సిపల్, రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులను సంప్రదించాలని సూచించారు. తాత్కాలిక జంతు వధ శాలల ఏర్పాటు, అనుమతులు వంటి అంశాలపై జిల్లా మైనార్టీ అధికారి సమన్వయ అధికారిగా పనిచేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఏర్పాట్లు, సమన్వయంలో అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జంతు వధ శాలల పరిస్థితిపై నివేదిక సమర్పించాలని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులను ఆదేశించారు. జంతు రవాణాను పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన బృందాలు పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ సైతం పశు రవాణాపై నిఘా పెట్టాలని ఆదేశించారు.

**సామాజిక మాధ్యమాల్లో వదంతులు సృష్టిస్తే చర్యలు**

సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా పెట్టమని జిల్లా కలెక్టర్ అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనవసర వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనవసర వదంతులు సృష్టించే వారిపైన, వదంతులుపైన సమాచారం అందించాలని ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను కోరారు. పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ రోజున గో వధ జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డ్రోన్ ద్వారా పరిశీలన చేస్తామని చెప్పారు. కొన్ని సున్నిత ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులపైనా నిఘా పెట్టమని తెలిపారు. బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ బక్రీద్ రోజున గో వధ జరగరాదన్నారు. గో వధ జరగకుండా పర్యవేక్షణకు పశు సంవర్ధక శాఖ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. మూడు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఎద్దులను కూడా వధించరాదని అన్నారు. దేనికి ఉపయోగపడదని అధికారికంగా ధృవీకరించిన తరువాత మాత్రమే వధించుటకు అవకాశం ఉందని చెప్పారు. గర్భం దాల్చిన ఏ జంతువును వధించరాదని పేర్కొన్నారు. ఒంటె లను కూడా వధించరాదని చెప్పారు. గో సంరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అనధికార ప్రదేశాలలో గో వధ జరిగే అవకాశాలు ఉన్నాయని, డ్రోన్ ద్వారా నిఘా పెట్టి పరిశీలన చేయాలని కోరారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, గో సంరక్షణ కమిటీ సభ్యులు బి.వి. శివ రావు, పాల్గొన్నారు.

# డిజిటల్ మహానాడును విజయవంతం చేయండి..!

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల: 25 మే (మనసులో మాట)**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్, పసుపు సైన్యం రథ సారధి నారా లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 10 క్లస్టర్స్ నందు డిజిటల్ వేదికగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పసుపు శ్రేణులకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ నెల 27,28 తేదీల్లో జరిగే ఈ మహానాడు కార్యక్రమంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**క్లస్టర్స్ వారీగా మహానాడు జరిగే ప్రాంగణాల వివరాలు..**

మాచర్ల మండల పరిధిలో విజయపురి క్లస్టర్ 001 కి సంబంధించి డిజిటల్ మహానాడు మాతా సరోవర్ రెసిడెన్సీ, రూరల్ క్లస్టర్002 సంబంధించి పట్టణంలోని BSR కళ్యాణ మండపం నందు, మాచర్ల పట్టణ పరిధిలో రెండు క్లస్టర్స్ గానూ టౌన్ క్లస్టర్003 కు సంబంధించి ప్రత్తిప్యాక్టరీలోని శ్రీనివాస కళ్యాణ మండపం, టౌన్ క్లస్టర్ - 004 కు సంబంధించి శ్రీ రామా టాకీస్ నందు, వెల్దుర్తి క్లస్టర్ - 005 కు సంబంధించి టీటీడీ కళ్యాణ మండపం, దుర్గి మండలం పరిధిలోని రెండు క్లస్టర్స్ గానూ దుర్గి క్లస్టర్ 006 కు సంబంధించి సత్యసాయి కళ్యాణ మండపం, దుర్గి 007 సంబంధించి కోలగుట్ల గ్రామంలోని శ్రీ చంద్రమౌళేశ్వరరావు గారి కళ్యాణ మండపం నందు, రెంటచింతల మండల పరిధిలోని క్లస్టర్ 008 సంబంధించి మొదుగు లక్ష్మారెడ్డి కళ్యాణ మండపం నందు, కారంపూడి మండల పరిధిలో రెండు క్లస్టర్స్ గానూ ఒప్పిచర్ల క్లస్టర్009 సంబంధించి స్థానిక శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం, కారంపూడి క్లస్టర్010 కు సంబంధించి శ్రీ పద్మావతి శ్రీ నివాస కన్వెన్షన్ నందు డిజిటల్ మహానాడు కార్యక్రమాల నిర్వహణకు శ్రేణులు సిద్ధం చేస్తున్నాయి.

# భక్తులకు మజ్జిగ పంపిణీ

**పెదకాకాని, మే 25. మనసులో మాట:**

పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం ఉదయం గుంటూరు నగరమునకు చెందిన గూడూరు రామకృష్ణ ధర్మపత్ని రమాదేవి దంపతుల సహకారంతో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆలయ చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.



# లేబర్ అడ్డాలను కార్మికులంతా సద్వినియోగం చేసుకోండి

**గుంటూరు మే 25 (మనసులో మాట)**



నగరంలో ఏర్పాటు చేస్తున్న లేబర్ అడ్డా (ఇంటిగ్రేటెడ్ లేబర్ ఆమెనిటీస్ కాంప్లెక్స్) కార్మికుల సంక్షేమానికి ఎంతో దోహదపడుతుందని, దీనిని ప్రతి ఒక్క కార్మికుడు సద్వినియోగ పరచుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ అన్నారు. సోమవారం గుంటూరు నగరంలోని పట్టాభిపురం వద్ద కార్మికులకు ప్రత్యేకంగా నగర పాలక సంస్థ మరియు కార్మిక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన లేబర్ అడ్డా (ఇంటిగ్రేటెడ్ లేబర్ ఆమెనిటీస్ కాంప్లెక్స్) ను కార్మికశాఖ అధికారులతో కలిసి సందర్శించారు.

తొలుత లేబర్ అడ్డాలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి, విద్యుత్ సౌకర్యం లేకపోవుట గమనించి, వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ఎంతో ప్రాదాన్యతనిస్తుందని, దీనికోసం సమీకృత కార్మిక సౌకర్యాల సముదాయంతో లేబర్ అడ్డా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్మికులు పని కోసం రోడ్ల మీద వేచి ఉండకుండా, లేబర్ అడ్డాల్లో వేచి ఉండటానికి అన్ని సదుపాయాలతో ఈ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిలో రక్షిత త్రాగు నీరు, ప్రథమ చికిత్స, స్త్రీ పురుషులకు వేరువేరుగా మరుగు దొడ్లు ఏర్పాటు చేయుట జరుగుతున్నారు. కార్మికుల నూరు శాతం క్రమబద్దీకరణ కోసం ఆధార్, బ్యాంకు కాతా మరియు మొబైల్ అనుసంధానం, హక్కులు బద్రత మరియు ఆర్థిక అక్షరాశ్యత పై నిరంత అవగాహనా తదితర కార్మికుల ఉన్నతి కొరకు సేవలందించే ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు కూడా ఏర్పాటు చేయుట జరుగుతుందన్నారు. దీనిని వీలైనత త్వరలో కార్మిక శాఖ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఏ గాయత్రీ దేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.కార్యదర్శులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో

# పిజి ఆర్ఎస్ కు 6 అర్జీలు

**తెనాలి మే25మనసులో మాట**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ ఎస్)కార్యక్రమం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవాలని పంపించినట్లు కమిషనర్ తెలిపారు. ఇంజనీరింగ్ సెక్షన్ కు సంబంధించి 29వ వార్డు అమరావతి ఫ్లాట్స్ నందు మురుగు కాలువల కొరకు నిర్మాణం, ఐతానగర్ వెలగా వెంకటప్పయ్య వీధి నందు ప్రక్కన ఉన్న ఖాళీ స్థలమును శుభ్రమను చేయించాలని, జి. అనూష,ఐతానగర్ ఇంటి సర్వే గురించి, కన్నెగంటి గిరికుమార్ 30వ వార్డు అమరవర్తి ఫ్లాట్స్ లక్ష్మి వైభవ్ అపార్టుమెంటు రోడ్డు తవ్వి మురుగు కాలువలు కట్టిఉన్నారు. దానిని తొలగించుటకు, సి.హెచ్. సువర్ణంజలీ, ఐతానగర్ ఇంటి సర్వే గురించి, రావూరి సుమని చినరావురు డొంక నందు నడక దారి ఆక్రమణలు తొలగించాలని అర్జీలు సమర్పించారు ఈ అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.



# నాగార్జునసాగర్ కుడి కాల్వ నుండి దిగువకు తాగునీరు విడుదల

- రెండు గేట్లు ద్వారా కొన్ని రోజుల పాటు నీరు విడుదల కొనసాగుతుంది

**విజయపురిసౌత్, మే25 (మనసులో మాట):**

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కుడి కాల్వ (జవహర్ కాల్వ) ద్వారా త్రాగునీటి అవసరాల కోసం డ్యామ్ గేట్ల అధికారులు డీఈఈ శ్రీకాంత్, ఏఈఈ సుధా నీటిని కాల్వ రెండు గేట్ల ద్వారా దిగువకు విడుదల చేశారు.వేసవి కాలం తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నీటి విడుదల కొన్ని రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. డ్యామ్ పరిధిలోని క్రస్ట్ గేట్ల నిర్వహణ, నీటి విడుదల ప్రక్రియను డ్యాం సిబ్బంది పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గేట్స్ విభాగం డీఈఈ శ్రీకాంత్, ఏఈఈ సుధా, డ్యాం సిబ్బంది యాంపల్లి రమణ తదితరులు పాల్గొని సాంకేతిక ఏర్పాట్లను పూర్తి చేశారు. కాల్వ పరివాహక ప్రాంతాల ప్రజలు త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, కాల్వల వెంబడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

మనసులో మాట

# అభివృద్ధి పనుల నాణ్యత పై కన్నేసి ఉంచండి

గుంటూరు మే 25
(మనసులో మాట)



నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణలో కాంట్రాక్టర్లు నాణ్యతాప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని 2వ డివిజన్ లలోని మణిపురం బ్రిడ్జ్, సీతా నగరం మరియు నగరంలోని ప్రధాన రహదారుల్లో అధికారులతో కలిసి పర్యటించి పారిశుధ్య పనులు, అభివృద్ధి పనులను తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత మణిపురం బ్రిడ్జ్ వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మించిన సైడు కాలువ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ, అభివృద్ధి పనులు నిర్వహించడానికి ముందే మార్కింగ్ ని పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి చేయాలని, తద్వారా పనుల్లో సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. అలాగే డ్రైన్ నిర్మాణానికి కరెంట్ పోల్స్ అడ్డుగా ఉంటే వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి, కరెంట్ పోల్స్ షిఫ్ట్ చేసిన తరువాత మాత్రమే పనులు ప్రారంభించాలన్నారు. అలాగే అభివృద్ధి పనులు జరిగే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు మరియు ఏమినిటి కార్యదర్శులు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి, పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సీతానగర్ నందు పర్యటించి సెక్రటరీలు నిర్వహిస్తున్న వివిధ సర్వేల వివరాలు మరియు వాటి పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. డివిజన్లలో జరుగుతున్న పారిశుధ్య పనులను తనిఖీ చేసి, నూరు శాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ జరగాలని, ప్రజల వద్ద నుండివ్యర్థాలను తడి పొడి వ్యర్థాలుగా విభజించి సేకరించాలన్నారు. అలాగే ప్రజలు గృహాల వద్దే హోం కంపోస్ట్ తయారు చేసేలా వారికి అవగాహన కలిగించాలని ఆదేశించారు. అంతేకాక నగరంలోని ప్రధాన రహదారుల్లో పర్యటించి, పలు ప్రాంతాలలో పోస్టర్లు మరియు బ్యానర్లు ఉండుట గమనించి, వెంటనే వాటిని తొలగించి, బాధ్యులైన వారి పై అపరాధరుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఇంచార్జ్ అదనపు కమిషనర్ జి. సాంబశివరావు, ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది, ప్రజారోగ్యాధికారులు సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్ ను కలిసిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్

గురజాల, మే 25: (మనసులో మాట )

తేదేపా సీనియర్ నేత, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ ఆయనతో పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించడం జరిగింది అని చెప్పారు.యువత, అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న దృక్పథం ఎంతో ప్రేరణ నిచ్చింది అని ఆయన తెలియ చేసారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి మే 25 (మనసులో మాట)

సత్తెనపల్లి పట్టణంలోని రఘురాం నగర్ ప్రజావేదిక నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి23నెలలోనే 820మంది లబ్ధిదారులకు 8 కోట్ల 58 లక్షల 41,950 రూపాయలు కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని,పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారని, పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం మన్నారు .బాధితులకు అండగా సీఎం సహాయనిధి ఉందన్నారు.గత ప్రభుత్వంలో సీఎం సహాయ నిధి నిర్వీర్యం అయిపోయింది గత ఐదు సంవత్సరాలతో పోల్చుకుంటే సత్తెనపల్లి నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుంది. కూటమి ప్రభుత్వంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ని లుస్తుందన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 30మంది లబ్ధిదారులకు మంజూరైన 17లక్షల 77వేల 241రూపాయల విలువ గల చెక్కులను అందించారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గపట్టణ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# పోలీసులకు హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్

సత్తెనపల్లి మే 25 (మనసులో మాట)

సత్తెనపల్లి పట్టణంలోని వావిలాల గోపాలకృష్ణయ్య పార్కులో రామ చంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందికి హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమము సోమ, మంగళ, బుధవారాలు మూడు రోజులు జరుగుతుంది. ఈ మెడిటేషన్ ప్రోగ్రాం పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి డీఎస్పీ మేదరమెట్ల హనుమంతురావు పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమానికి రామచంద్ర మిషన్ నుండి యోగా గురువు సుజాత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ నుండి 100 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది, అధికారులకు ఉన్న ఒత్తిడిని తగ్గించడం కోసం చేపట్టబడినటువంటి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సర్కిల్ సిఐలు ఎం నాగమల్లేశ్వరరావు, కిరణ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాజాబాబు పిలుపు

ఒంగోలు మే 25 (మనసులోమాట)



ప్రజల సంతృప్తే లక్ష్యంగా ' మీకోసం ' అర్జీలను సహేతుకంగా, సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ( మీకోసం ) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యు అధికారి శ్రీధర్ రెడ్డి, ఎస్.డీ.సీ.లు కళావతి, మాధురి, డిపిఓ వెంకటేశ్వరరావులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరం పరిష్కరించడంతో పాటు అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కారం ఉండాలన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను అర్జీదారునికి అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదన్నారు. అధికారి తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిర్యాదులు మళ్లీ రీఓపెన్ కాకూడదని, ఒకవేళ ఏదైనా అర్జీ రీఓపెన్ అయితే సంబంధిత అధికారి తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి, పరిస్థితిని సమీక్షించాలని కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 286అర్జీలు వచ్చాయి. వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఇందులో పాల్గొన్నారు.





# ప్రజా ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారించాలి

- జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు
- పోలీస్"ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( మీకోసం) కార్యక్రమంకు 66 ఫిర్యాదులు

ఒంగోలు మే 25(మనసులోమాట)

ప్రకాశం జిల్లాలో శాంతిభద్ర తల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో నిర్వహించిన "మీకోసం" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి హర్ష వర్ధన్ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫిర్యాదు దారుల అర్జీలను జిల్లా ఎస్పీ గారు మరియు పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి, వారితో ము ఖాముఖిగా మాట్లాడి సమస్యలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఫి ర్యాదులను చట్టపరిధిలో త్వరితగ తిన పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. నడవలేని వారి వద్దకు జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధి కారులను ఆదేశించారు. ఈ కా ర్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ మరియు ఫోన్ ద్వారా జిల్లా ఎస్పీ తక్షణమే ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమ స్యలపై వెంటనే విచారణ చేపట్టి, చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు సత్వరం న్యాయం అందించేలా చూడాలని ఆదేశం చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రా లేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాల యాలు, సబ్ డివిజన్ కార్యాలయా లలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువ భూ వివాదాలు, కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్/జాబ్ ఫ్రాడ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పి ర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్, ఒంగోలు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హాజరత్తయ్య, సంతమాగులూరు సీఐ శేషగిరి రావు,కొండేపి సీఐ రమణయ్య, ప్యానెల్ అడ్వొకేట్ బి.బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా అర్జీల పరిష్కారంలో జాప్యాన్ని సహించం

గుంటూరు మే 25 (మనసులో మాట).

ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు త్వరితగతిన స్పందించాలని, ప్రజా సమస్యల పట్ల అలస త్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరిం చారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీ కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రతి గురువారం పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వస్తామన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరి కాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తు దారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సం బంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారుని కి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్ణీత గడువులో గా పరిష్కారం చూపని అధికారు లపై శాఖాపరమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.పిజిఆర్ఎస్ ద్వారా 45 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 13, రెవెన్యూ విభాగం 16, ప్రజా రోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబంధించి 2 ఫి ర్యాదులు అందాయన్నారు. కా ర్యక్రమంలో, అదనపు కమిషన ర్ (ఇంచార్జి)జి.సాంబశివరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ జి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ లు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొ న్నారు.

# బాసట సామాజిక సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో వేసవి శిక్షణశిబిరాలు

- ఆటపాటలతోనే విద్యార్థుల్లో విజ్ఞాన వికాసం
- యడ్లపాడు, లింగారావుపాలెంలో నైపుణ్యాల సందడి

యడ్లపాడు, మే 25 మనసులో మాట



విద్యార్థులలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేం దుకు కళలు ఎంతగానో దోహదప డతాయని బాసట సామాజిక సాం స్కృతిక వేదిక అధ్యక్షులు నూతల పాటి కాళిదాసు అన్నారు. బాసట సామాజిక సాంస్కృతిక వేదిక నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ తరగతులు ఉల్లాసంగా ఉత్సాహంగా ఆహ్లాద కరంగా కొనసాగుతున్నాయని శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా మట్టితో బొమ్మలు తయారుచేయ డంపై శిక్షణ ఇచ్చారని, విద్యతోపా టు విజ్ఞాన, వినోద దాయకమైన కార్యక్రమాలతో విద్యార్థులలో మానసిక పరిపక్వత వస్తుందన్నా రు. నూతన ఆలోచనలు రేకెత్తిం చేందుకు, నూతన ఆవిష్కరణలు చే యడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. శిక్షకుడు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా మట్టితో కళాకృత లను (క్లేమౌల్డింగ్) తయారుచేయ డంపై శిక్షణ ఇస్తున్నానన్నారు. జంతువులు, పండ్లు, కూరగా యలు, పువ్వులు వంటి కళాకృ తులను మట్టితో ఎంత తేలికగా తయారుచేయవచ్చో నేర్పించా అన్నారు.సుమారు 100మందికి పైగా విద్యార్థులు ఈ శిక్షణ కార్య క్రమంలో పాల్గొని వివిధ రకాల కళాకృతులను తయారుచేశారు. మండల పరిధిలోని యడ్లపాడు, లింగారావుపాలెం గ్రామాలలో గత 25 రోజులుగా సాగుతున్న వేసవి ఉచిత నైపుణ్యాల శిక్షణ సోమవారం 25వ రోజుకు చేరు కున్నాయి. వివిధ గ్రామాల నుంచి హాజరయ్యే విద్యార్థులకు పుస్తకాల కే పరిమితం కాకుండా కాకుండా కథలు చెప్పడం, రాయించడం వంటి ప్రక్రియల ద్వారా వారిలో ఊహాశక్తిని పెంచుతున్నారు. అలాగే సైన్స్ అంశాలను సరళ మైన ప్రయోగాల ద్వారా ఇక్కడ వివరించారు. ఆంగ్లం, తెలుగు, హిందీ, గణితం సబ్జెక్టులతో ఆటు హ్యాండ్రైటింగ్, మిమిక్రీ కళల్లో శిక్షణ ఇస్తున్నారు. అద్భుత ప్రయో గాలు..ఆకట్టుకునేలా శిక్షణలు ముఖ్యంగా ప్రాథమిక సబ్జెక్టు లైన తెలుగు, ఇంగ్లీష్, గణితం, హిందీలతో పాటు హ్యాండ్రైటింగ్, మిమిక్రీ వంటి వినూత్న కళల్లో శిక్షణ ఇస్తున్నారు. గణితంలో క్లిష్టమైన లెక్కలను 'వేద గణితం' మ్యాజిక్స్ ద్వారా ఆటల రూపంలో సులభంగా నేర్పించారు. సైన్స్ విభాగంలో న్యూటన్ మూడో గమన సూత్రాన్ని అనుసరించి రాకెట్ ప్రయోగాన్ని నమూనా, నలుపు - తెలుపు రంగుల బెలూన్ల సహాయంతో ఉష్ణోగ్రతని గ్రహించే ప్రయోగం, మెదడుకు - చేతికి ఉన్న సమన్వయాన్ని 'బాల్ అండ్ కప్' ఆట ద్వారా విద్యార్థు లకు సులభంగా అర్థమయ్యేలా బోధించారు. ప్లాస్టిక్ స్ట్రాలతో స్వర పేటిక అనుకరణ చేయడం ద్వారా ధ్వని గుణాలను కళ్ళకు కట్టినట్లు వివరించారు. పక్షులు, విమానాలు గాల్లో ఎగిరే విధానాన్ని 'స్ట్రీమ్ లైన్' పద్ధతి, దినపత్రికల ద్వారా ధ్వనిని జనింపజేయడం పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంది.నేటి తరం ఎక్కువగా అలవాటు పడుతున్న కూల్ డ్రింక్స్లో ఉండే రసాయన దుష్ప్రభావాలను వివరిస్తూ, వాటికి దూరంగా ఉండాలని నిపుణులు హె చ్చరించారు.వీటికి బదులుగా సహ జసిద్ధమైన చెరుకు రసం, నిమ్మర సం, పండ్ల రసాలు మరియు మజ్జిగ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజ నాలను వివరించారు. ఇక చిత్రలేఖ నంలో విద్యార్థులు తమ నైపుణ్యాల ను ప్రదర్శించారు. చివరిగా మట్టితో వివిధ రకాల బొమ్మల తయారీపై శిక్షణ ఇచ్చారు. అనంతరం క్రీడా, సాంస్కృతిక పోటీలు పిల్లల్లో సరి కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆయా పోటీల్లో విజేతలకు ఈ నెల 29వ తేదీన లింగారావుపాలెంలో జరిగే ముగింపు సమావేశంలో బహుమ తులు అందజేయనున్నట్లు నిర్వా హకులు తెలిపారు. మట్టి బొమ్మల తయారీ శిక్షణ ఇచ్చిన లక్ష్మణరావు మాస్టారు, ఎలాంటి ప్రతిఫలాక్షా లేకుండా స్వచ్ఛందంగా విచ్చేసి పిల్లల భవిష్యత్తు కోసం సేవలు అందించిన రిసోర్స్ పర్సన్లకు బాసట ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాసట అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు, కార్యదర్శి సామినేని శ్రీనివాసరావు, కోశాధికారి కేతా రా మబ్రహ్మం, విద్యా విభాగం కన్వీనర్ కల్లూరి శ్రీనివాస్, చెరుకూరి సృజన, అభినందించారు.

## గో సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

# భజరంగ్ దళ్ సేవా సమితి

ఒంగోలు మే 25, మనసులో- మాట

ఒంగోలు నగరంలో 17వ తారీకున విశ్వ హిందూ పరిషత్ బజరంగ్దళ్ మరియు హనుమాన్ సేవా సమితి ఆధ్వ ర్యంలో జరిగిన హనుమాన్ శో భాయాత్ర విజయవంతం గా నిర్వహించుకోవడం లో సహ కరించిన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేస్తూ, ఒంగోలు డి.ఎస్.పిని కలిసి ధన్యవాదాలు తెలియజేయ డం జరిగింది. అలాగే ఈనెల 27వ తారీకున జరిగే బక్రీదు పండుగ సందర్భంగా గో వధ జరగకుండా, గో సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షు లు చిమ్మిరి బాలకృష్ణ , VHP సభ్యులు గద్దం శ్రీనివాస రావు , శ్రీ సోమ సుబ్బారావు , ఈమని బలరాము ఇనమన మెల్లూరి సీతారామయ్య రామదండు వీరాంజనేయులు పాల్గొనడం జరిగింది...

# అయ్యవారిపల్లె దగ్గర ఎం ఎస్ ఎం ఈ పార్కుకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)



తొలి విడతగా 20 ఎకరాల్లో 9 కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు.

ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర ఆదాయాన్ని పెంచడమే కాకుండా, యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్, ఇండోసోల్ కంపెనీలు ఇప్పటికే ఏర్పాటు కాగా, కొత్తగా ఎం ఎస్ ఎం ఈ పార్కు రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన సొంత మండలానికి త్వరలో అనేక పరిశ్రమలు రాబోతున్నాయన్న సంతోషం కంటే.... వేల మందికి ఉపాధి దొరుకుతుందన్న ఆనందమే ఎక్కువగా ఉందన్నారు.

వలేటివారిపాలెం చుట్టుపక్కల గ్రామాల నుంచి వలసలు ఎక్కువగా ఉంటాయని, పరిశ్రమలు వస్తే వారందరికీ ఇక్కడే ఉపాధి దొరుకుతుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. నియోజవర్గానికి చెందిన వారు ఎవరైనా, ఇక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వస్తే, వారికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. రాబోయే రోజుల్లో అయ్యవారిపల్లె ప్రాంతం పారిశ్రామిక నగరంగా మారడం ఖాయమన్నారు. నీటి వసతి కోసం రాళ్లపాడు రిజర్వాయర్, పక్కనే జాతీయ రహదారి ఉండటం కూడా కలిసి వచ్చే అంశాలుగా పేర్కొన్నారు.

కందుకూరు నియోజకవర్గానికి ఇంత మంచి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి అనేక ప్రతిపాదనలతో వారిద్దరి దగ్గరికి ఎన్నోసార్లు వెళ్లి వివరించడం జరిగిందన్నారు. వారి సహకారం వలనే పార్కుకు శంకుస్థాపన చేయగలిగామన్నారు. ఈ ప్రాంత ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు చేయాలనుకునే వారికి ఈ ఎం ఎస్ ఎం ఈ పార్క్ చక్కని అవకాశమని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 పైగా ఇలాంటి పార్కులకు ముఖ్యమంత్రి గారు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. ఈ పార్కు ద్వారా వచ్చే అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డిఈ స్వర్ణలత, ఎంపీడీవో శంకర్రావు, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కంద్రా మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మంచాల మల్లికార్జున పార్టీ నాయకులు రాజా, కోడలి భాస్కర్ ఎల్లంపల్లి భరత్ ఆవుల నరేష్ కామినేని రఘు, చెరువుపల్లి మాల్యాద్రి కామినేని అశోక్, కామినేని వీరయ్య, ప్రగడ శీను, కాకుమాని హర్ష, మార్తాల సుబ్బారెడ్డి, చొప్పర బ్రహ్మయ్య, మానికొండ కొండయ్య, వలేటి మధు, పసుపులేటి సుధాకర్, కర్ణ కృష్ణారెడ్డి, ప్రగడ మోహన్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## దళితుల అక్రమ అరెస్టుల పై రాస్తారోకో

**కొల్లూరు మే 25 (మనసులో మాట):** పోలీసులు అక్రమ అరెస్టులు చేశారని దళితవాడలో రోడ్ల పై బైఠాయించారు. సోమవారం కొల్లూరు దళితవాడలో ప్రధాన రహదారిపై మహిళలు బైఠాయించి తమ పిల్లలను ఎందుకు అరెస్టు చేశారు తమకు తెలియకుండా చేశారని వాపోయారు. మహిళలు రోడ్డుపై బైఠాయించడంతో రెండు వైపులా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. విషయం తెలుసుకున్న వేమూరు సీఐ పీ వీరాంజనేయులు కొల్లూరు ఎస్సై కోటేశ్వరరావు హుటా హుటిన రాస్తారోకో దగ్గరకు చేరుకుని రోడ్డుపై బైఠాయించిన వారందరినీ లెగవమనడంతో వారు లెగవ పోయేసరికి పోలీసులకు మహిళలకు వాగ్వాదం పెరిగింది. సీఐ వీరాంజనేయులు వీడియోల ఆధారంగా అరెస్టు చేశామని వీడియోలు చూపించిన తర్వాత వారు అర్థం చేసుకుని రోడ్డుపై నుంచి పక్కకు వెళ్లిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం తీరింది.

## నిషేధిత పారాక్వాడ్ పురుగు మందులు అమ్మవద్దు

**సత్తెనపల్లి మే 25 (మనసులో మాట)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పారాక్వాట్ డైక్లోరైడ్ 24 శాతం ఎస్ ఎల్ దాని అన్ని ఫార్ములేషన్ల పైన అమ్మకం,పంపిణీ వినియోగం పైన తాత్కాలిక నిషేధం విధించినట్టు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నిషేధం తక్షణమే మే 22 నుంచి అమల్లోనికి వచ్చినట్టు,ప్రచురణ తేదీ నుంచి అరవై రోజుల పాటు అమల్లో ఉంటుందని తెలియచేశారు. నిషేధం సమయంలో ఎవరైనా అమ్మిన ఎడల కీటక నాశన చట్టం 1968 లోని సెక్షన్ 27(1)మరియు సెక్షన్ 3 లోని క్లాజ్ (ఇ)ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు.



## ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్ ను ప్రారంభించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేటమే 25 మనసులో మాట**

పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పద్మశాలియ సంఘ ముఖ్య నాయకులు అవ్వారు బసవయ్య ద్వితీయ కుమారుడు నాగరాజు నూతనంగా ఏర్పాటు చేసిన "భావన ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై యూనిట్‌ను ప్రారంభించరు. మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ, మీరు ప్రారంభించిన ఈ వ్యాపారం విజయవంతంగా ముందుకు సాగి, మరింత అభివృద్ధి చెంది ఇంతకు పదింతలు లాభాలు ఆర్జించేలా భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ మీతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.అలాగే వారి మరో సంస్థ భావన లేడీస్ టైలర్స్ & కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్స్ ను కూడా సందర్శించి వారిని అభినందించి, వ్యాపార రంగంలో మరింతగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారివెంట గేరా లింకన్, అవ్వారు పెద మస్తాన్, జంజనం వెంకట్రావు, గ్రంది ఆంజనేయులు, తదితరులున్నారు.

# భానుడి ప్రతాపంతో బెంబేలెత్తిన ప్రజలు

**చీరాల మే 25 ( మనసులో మాట)**



ఐఎండి శాఖ అధికారులు ప్రకటించిన మాదిరిగా సోమవారం భానుడి ప్రతాపానికి పట్టణ ప్రజలు బెంబేలెత్తిపోయారు. రోహిణి కార్తె మొదటి రోజు కావడంతో సూర్య భగవానుడు తమ విశ్వరూపాన్ని ప్రదర్శించాడని చెప్పవచ్చు. ఉదయం 9:00 నుండి మొదలైన వేడి గాలులు సాయంత్రం 6 గంటలైనా తగ్గకపోవడంతో ప్రజలు ఉక్క పోతకు గురైనారు. నిత్యం వేలాదిమంది ప్రయాణికులు, పాదచారులతో సందడిగా ఉండే పట్టణ ప్రధాన వీధులు నిర్మానుష్యంగా మారిపోయాయి. ముందుగా ఐఎండి అధికారులు హెచ్చరించిన విధంగా 43 డిగ్రీల నుండి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదై ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావాలంటేనే భయపడిపోయారు. ఎండల దాటికి తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప ఎవరు రోడ్డు మీదికి రావడం లేదు. పట్టణంలో వ్యాపారస్తులు వ్యాపారాలు సరిగా సాగక మధ్యాహ్నం సమయంలో మూసివేస్తున్నారు. అంతేగాక పట్టణంలో ఎక్కడ సరియైన చెట్లు లేని కారణంగా అత్యవసర పరిస్థితులలో బయటకు వచ్చిన ప్రయాణికులు నిల్చోడానికి నీడ లేక అల్లాడిపోతున్నారు. పట్టణ ప్రధాన వీధులలో ఉన్నటువంటి కొబ్బరి బోండాలు, చెరుకు రసం, కూల్ డ్రింక్స్ వ్యాపారాలు మినహా అన్ని రకాల వ్యాపారాలు సక్రమంగా సాగక వ్యాపారస్తులు విలవిలలాడిపోతున్నారు. గతంలో సేవా సంఘాల పేరుతో పట్టణ ప్రధాన వీధులలో చలివేంద్రాలు ఏర్పాటుచేసి దాహాన్ని తీర్చేవారు. ఈ వేసవిలో ఎవరు అంతగా చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పాదచారులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది. రోహిణి కార్తెలో రోళ్ళు పగిలే ఎండలు కాస్తాయని పెద్దలు చెప్పిన మాటలు నిజం చేస్తూ రోహిణి కార్తె మొదటి రోజున భానుడు తమ ప్రతాపాన్ని ప్రదర్శించాడు. తప్పనిసరి పరిస్థితుల్లో పట్టణానికి వచ్చిన ప్రయాణికులు, స్థానిక ప్రజలు వీస్తున్న వేడిగాలులతో ముఖాలకు రుమాలు కట్టుకొని తిరగవలసి వచ్చింది. రోహిణి కార్తెను దృష్టిలో ఉంచుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన వీధులలోనైనా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే మంచిదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, గడియార స్తంభం సెంటర్, మార్కెట్ సెంటర్ తదితర ప్రధాన సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో ప్రజలపై భారాలు మోపొద్దు – రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ఉపశమనం కల్పించాలి: షేక్ నాగుల్ మీరా..

**మనసులో మాట న్యూస్ మే 25**
**గుంటూరు**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రాష్ట్ర ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో “రాష్ట్రంలో ధరలు పెరగనివ్వం, ధరలు తగ్గిస్తాం” అని హామీలు ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇప్పుడు పెరిగిన ఇంధన ధరల విషయంలో ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరలు వరుసగా పెరుగుతుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రైతులు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, కార్మికులు, మధ్యతరగతి కుటుంబాలపై ఈ ధరల పెంపు ప్రత్యక్ష ప్రభావం చూపుతోందన్నారు. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు అధికమై, దాని ప్రభావంతో కూరగాయలు, నిత్యావసర వస్తువులు, నిర్మాణ సామగ్రి తదితర అన్ని వస్తువుల ధరలు కూడా పెరుగుతున్నాయని నాగుల్ మీరా విమర్శించారు.



రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలకు ఉపశమనం కల్పించాలని నాగుల్ మీరా కోరారు.

ఒకవైపు ప్రజలు నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతుంటే మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రజల జీవనాన్ని మరింత కష్టతరం చేస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్ర పన్నులను తగ్గించడం ద్వారా పెరిగిన ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే

గతంలో దేశంలోని పలు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇంధన ధరల పెంపు సమయంలో ప్రజలపై భారం తగ్గించేందుకు రాష్ట్ర పన్నులు (VAT) తగ్గించిన దాఖలాలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు గతంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన సందర్భాల్లో రాష్ట్ర పన్నులను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాయని పేర్కొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పన్నులు తగ్గించడం లేదా సబ్సిడీ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఊరట కల్పించాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగే అవకాశముందని హెచ్చరించారు. ప్రజలపై భారం మోపే విధానాలను విరమించి, ప్రజా సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని షేక్ నాగుల్ మీరా ప్రభుత్వాన్ని కోరారు.

# రోహిణి కార్తిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రేపల్లె మే 25మనసులోమాట**

రోహిణి కార్తే మే 25 నుండి ప్రారంభం కావడంతో ఎండలు తీవ్రత అధికంగా ఉంది ప్రతి ప్రదేశంలోనూ 41 డిగ్రీల నుండి 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత శాతం పెరగడంతో ప్రజలు వడగాలులకు వడగాల్పులకు బీ తి లు తున్నారు బయటకు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు తమ చిన్నారులను వృద్ధులను కాపాడుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారు సూర్యుడు ఉదయించిన దగ్గర నుండి కూడా భగభగ మండుతూ వేడిగాలులు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు దీనికి తోడు ఆ ప్రకటిత విద్యుత్ కోతలతో తల్లడిల్లి పోతున్నారు. వ్యాపారస్తులు వ్యాపారాలు లేక కనీసం కరెంటు బిల్లులు కూడా సంపాదించలేక పోతున్నామని వాపోతున్నారు ఉదయం 10 గంటలు దాటితే బయటకు ప్రజలు తిరిగే పరిస్థితుల్లో లేరు వీధులన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి చల్లదనం కోసం శీతల పానీయాలకు గిరాకీ పెరిగింది తాటి ముంజలు కొబ్బరి నీళ్లు శీతల పానీయాలు కోసం ప్రజలు క్యూ కడుతున్నారు. అధికారులు 10 గంటలకే ప్రభుత్వ కార్యాలయానికి చేరుకొని ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న వారికి సరైన సదుపాయాలు లేక నాన్నయాగీ చేస్తున్నారు
రోహిణి కార్తె 25 మే 2026
రోహిణి కార్తె సమయంలో ఎండలు అత్యంత తీవ్రంగా ఉంటాయిఈ వేడికి కారణంగా శరీరం నుండి నీటి శాతంతగ్గి డీహైడ్రేషన్,అలసట,తలనొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి.
డీహైడ్రేషన్ నివారణ చిట్కాలురో జంతా తరచుగా నీరు తాగండని డాక్టర్లు చూపిస్తున్నారు
ఓ ఆర్ ఎస్ నిమ్మరసం,మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి పానీయాలు తీసుకోంలని తెలియజేస్తున్నారు పుచ్చకాయ,దోసకాయ,ఖర్బూజ వంటి నీటి శాతం ఎక్కువగా ఉన్న పండ్లు తినండి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపీ,ఛత్రి ఉపయోగించండి. మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు అవసరం లేకపోతే బయటకు వెళ్లవద్దు. సడలైన,లేత రంగు దుస్తులు ధరించండి..
రోహిణి కార్తె*మే 25వ తేదీ ప్రారంభమై*జూన్ 8న ముగుస్తుంది.
అందరూ బాగుండాలి..అందులో మనం ఉండాలి

# పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని ఆందోళన

**తెనాలి మే25మనసులో మాట**

పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని తెనాలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో సిపిఎం పార్టీతో కలిసి సోమవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ డిమాండ్ చేస్తున్నా




మన్నారు.ఈ కార్యక్రంమం లో సిపిఎం బాబు ప్రసాద్, ఊసేన్ వలి, తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశి ధర్, గుంటూరు జిల్లా జెనరల్ సెక్రటరీ యన్నం శెట్టి శివరామకృష్ణ ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ మాదల పూర్ణచంద్రావు,తెనాలి బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ సోలా శంకర్,పి. శివకుమార్, భీమా రమేష్, పి. స్టీవెన్ బాబు, వై. శంకర్, కే. కోటేశ్వరరావు,యస్ సుబ్బారావు, షేక్ నాగూర్,పి కార్తీక్, అఖిల్, పూలేరామ్,బి శ్రీను ఎన్.మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.



# బి.వి.ఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్‌గా బూదాల సామేలు నియామకం

- **స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ బలోపేతం-జిల్లా అధ్యక్షుడు బూదాల బాబురావు**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట)::**

బహుజన సమాజ్ పార్టీ అనుబంధ విభాగమైన బహుజన వాలంటరీ ఫోర్స్ పల్నాడు జిల్లా కన్వీనర్‌గా రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బూదాల సామేలు నియమితులయ్యారు. ఈ మేరకు బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు ఒక ప్రకటనలో అధికారికంగా తెలియజేశారు.ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు బూదాల బాబురావు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరళ్ల రాజుల ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీలోని అన్ని అనుబంధ విభాగాలు క్షేత్రస్థాయిలో కదలాలి. జిల్లాలోని అన్ని బూత్‌లు,వార్డులు,గ్రామ, మండల మరియు నియోజకవర్గ స్థాయి కమిటీలను పటిష్టం చేసి, పార్టీని బలోపేతం చేయడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా బి.వి.ఎఫ్ జిల్లా కన్వీనర్‌గా నియమితులైన బూదాల సామేలు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రాజు కి మరియు జిల్లా అధ్యక్షులు బూదాల బాబురావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆనందరావు, యాకోబు,అఖిల్, కొండయ్య, మరియబాబు,గోపి, నాగరాజు తదితరులు పాల్గొని నూతన కన్వీనర్‌కు అభినందనలు తెలియజేశారు.

# నేడు ప్రదర్శించనున్న మాతృత్వం నాటికలో సన్నివేశం

**నాదెండ్ల మే 25, మనసులోమాట,**

నాదెండ్ల మండలంలోని,సాతులూరు బండారుపల్లి వారి పాలెం ప్రాథమిక పాఠశాల వద్ద నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ నాలుగవ జాతీయస్థాయి నాటిక పోటీలు మంగళవారం బండ్ల శివరామకృష్ణ కళా ప్రాంగణంలో మూడు నాటికలు ప్రదర్శన నిర్వహించనున్నట్లు పోటీల ప్రధాన కార్యదర్శి నడింపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం 7:30 గంటలకు పోటీలను ప్రారంభించడం జరుగుతుందని తెలుగు కళా సమితి విశాఖపట్నం వారిచే చిటికెన వేలు, రెండవ ప్రదర్శన శ్రీ రమణ కళ నిలయం గుంటూరు వారి మాతృత్వం, మూడో ప్రదర్శన శ్రీ విశ్వ కళా చైతన్య వేదిక పొన్నూరు వారిచే సూక్తం నాటికలు తోపాటు చదలవాడ శృతిలయ ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమధుర గీతాలు గొట్టిపాటి రామారావు, బొల్లెపల్లి సుబ్బారావు బృందం, జ్యోతి ప్రజ్వలన పాటిబండ్ల సాంబశివరావు, సభా పరిచయం నడింపల్లి వెంకటేశ్వరరావు సభాధ్యక్షులుగా, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పాల్గొన్నారు.

మనసులో మాట



## భార్య వుండగా మరో మహిళను పెళ్లి చేసుకొని విడాకులు కావాలని వేధిస్తున్న భర్త అశోక్ పై చర్యలు తీసుకోవాలని ఎస్పీ ని కలసిన భార్య ఆమె బంధువులు

**నరసరావుపేట మే 25 (మనసులో మాట)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఎస్పీ ని వినుకొండ మండలం దొండపాడు గ్రామానికి చెందిన పిడతల బ్రహ్మేశ్వరి తన భర్త ప్రతిరోజు మద్యం తాగి అదనపు కట్నం కోసం అత్త చెన్నమ్మ మామ శ్రీను ఆడబిడ్డ విజయలక్ష్మి లతోపాటు మరిది గణేష్ లు వేధిస్తూ తన భర్త మహేశ్వరి అనే అమ్మాయిని రెండో వివాహం చేసుకున్నాడని దానికి సంబంధించిన అన్ని పెళ్లి ఫోటోలు ఎస్సై గారికి ఇవ్వడం జరిగింది తన నుండి విడాకులు కావాలని ప్రతిరోజు కొడుతూ ఇంటి నుండి గెంటి వేస్తే తన గ్రామం వెళ్ళిన బ్రహ్మేశ్వరి ఇంటి పైకి అర్ధరాత్రి మద్యం తాగి వచ్చి తన తండ్రి గాలయ్య ను కాలు విరిగే దాకా కొట్టి చెల్లెలు కోటేశ్వరి పై పాశవికంగా దాడి చేశాడని వినుకొండ ప్రభుత్వ వైద్యశాల లో ఎమ్మెల్సీ ఐ అదనపు చికిత్స కోసం నరసరావుపేట ప్రభుత్వ హాస్పిటల్ లో సర్జరీ చేయించుకుని వారం రోజులు ఉన్నప్పటికీ దానికి సంబంధించిన కేసు నమోదు చేయకపోగా రెండో వివాహం చేసుకొని భార్యా పిల్లల్ని ఇబ్బందులకు గురి చేస్తూ అతనికి మద్దతుగా అత్తా మామ మరిది ఆడబిడ్డలు వ్యవహరిస్తున్నారని వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉదయలక్ష్మికి ఫిర్యాదు చేస్తే రెండు కేసులు పట్టించుకోక పోగా కనీసం ముద్దాయిలను పిలిపించి మాట్లాడే పరిస్థితి లేదని రాత్రి అనగా నిన్నటి రోజున వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సై ఉదయ లక్ష్మితో మాట్లాడితే నేను కేసు కట్టనని మీకు చేత అయిన వాళ్ళ దగ్గరికి వెళ్లి చేయించుకోమని దురుసుగా నిర్లక్ష్యంగా బాధితురాలు బ్రహ్మేశ్వరి కి సమాధానం చెప్పిందని జిల్లా ఎస్పీ ని కలిసి తనకు న్యాయం చేయమని కోరింది ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో గతంలో ఇరువురి మధ్య అక్రమ సంబంధాలు ఉంటే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భార్యగా కేసు నమోదు చేసిన ఎస్ఐ ఉదయలక్ష్మి భార్య ఉండగానే మరో మహిళను పెళ్లి చేసుకున్న భర్తపై ఎటువంటి కేసు నమోదు చేయకుండా కాలయాపన చేయటం వెనక ముద్దాయిలకు కొమ్ముకాస్తుందని ఎమ్మెల్సీ అయిన కేసును కూడా 15 రోజులు పాటు నమోదు చేయలేదంటే ఆ పోలీస్ స్టేషన్లో బాధితుల పక్షాన ఏ స్థాయి నిర్లక్ష్యం నడుస్తుందో జిల్లా అధికారులు గమనించాలని బ్రహ్మేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయకపోతే ఐజీ దృష్టికి వెళతామని డా గోదా జాన్ పాల్ మాట్లాడారు ఎస్పీ ని కలిసిన వారిలో బాధితురాలు బ్రహ్మేశ్వరి తో పాటు ఆమె తల్లి జల్ది సుజాత,వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షుడు రాయిని చిన్న, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొమ్మతోటి సుధాకర్, జొన్నలగడ్డ సామేలు సలోమి పాల్గొన్నారు.

## వైసీపీ దుష్ప్రచారాలను ప్రజలెవరూ నమ్మొద్దు.. జూన్ 12 నాటికే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ

**వినుకొండ,మే 25,(మనసులో మాట)**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న అసత్య ఆరోపణలను, సోషల్ మీడియా దుష్ప్రచారాలను ప్రజలెవరూ నమ్మవద్దని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు, ముఖ్యంగా విద్యార్థుల స్కూల్ కిట్ల ('సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' కిట్లు) పంపిణీ విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు,

అధికారం కోల్పోయిన నాటి నుంచి జగన్ మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు,

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణానికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే,అది చూసి ఓర్వలేక వైసీపీ నేతలు స్కూల్ కిట్లపై కావాలనే కుట్రపూరిత ప్రచారం చేస్తున్నారని జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు, అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, ముడి చమురు, గ్యాస్ కొరత కారణంగా స్కూల్ కిట్లకు సంబంధించిన ముడిసరుకుల రవాణాకు అంతరాయం ఏర్పడిందని ఆయన వివరించారు,దీనివల్ల యూనిఫాం, బూట్లు, బ్యాగుల తయారీకి అవసరమైన ఫైబర్, ఇతర మెటీరియల్స్ ధరలు పెరగడంతో పాటు సరఫరాలో కొంత అంతర్జాతీయంగా ఆలస్యం జరిగిందని, అంతేకానీ కిట్ల పంపిణీని ప్రభుత్వం ఎక్కడా రద్దు చేయలేదని స్పష్టం చేశారు,

గత వైసీపీ ప్రభుత్వం టెండర్ల ప్రక్రియలో చేసిన అవినీతి, నాణ్యతా లోపాలను సరిదిద్ది, విద్యార్థులకు అత్యంత నాణ్యమైన వస్తువులను అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అన్నింటినీ పునఃసమీక్షించిందని తెలిపారు,



జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పక్కాగా అందుతాయని, మిగిలిన యూనిఫాం, బూట్లు, బ్యాగులను కూడా వీలైనంత త్వరగా పంపిణీ చేసేందుకు అధికారులు తయారీ సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను తాము ఇప్పుడిప్పుడే దారిలోకి తెస్తుంటే, దానిని కూడా రాజకీయం చేయడం జగన్ వంకరబుద్ధికి నిదర్శనమని, ఆయన ఆలోచనలన్నీ ఎప్పుడూ వంకర మార్గంలోనే ఉంటాయని విమర్శించారు,

ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీకి ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక అర్హత లేదన్నారు. జగన్ అండ్ కో ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులే వారికి సమాధానం చెబుతాయని, తప్పుడు ప్రచారాలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని చూస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జీవీ ఆంజనేయులు హెచ్చరించారు.

## గుంటూరులో టీడీపీ జోనల్ సమన్వయ సమావేశం

- **బి.టి. నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన పల్నాడు జిల్లా నేతలు**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట)::**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా సోమవారం గుంటూరులో జోనల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ బెందుల తిరుమల నాయుడు (బి.టి. నాయుడు), టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు జాన్ సైదా, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పెదకూరపాడు సత్తనపల్లి పిడుగురాళ్ల ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, కన్నా లక్ష్మీనారాయణ, యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. బాపట్ల, నరసరావుపేట పార్లమెంటరీ జిల్లాల బాధ్యులుగా ఉన్న ఎమ్మెల్సీ బెందుల తిరుమల నాయుడు సమావేశం అనంతరం నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. డిజిటల్ మహానాడు ఏర్పాట్లు గురించి,నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, క్షేత్రస్థాయి కేడర్ క్రియాశీలత, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై పార్టీ కార్యాచరణ వంటి అంశాలపై నేతల నుంచి వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ అధిష్టానం 2026 ఏప్రిల్ 15న ఎమ్మెల్సీ బెందుల తిరుమల నాయుడును జోనల్ కోఆర్డినేటర్‌గా నియమించింది. 2026 ఏప్రిల్ 29న మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. 2026 మే 12న పార్టీ ఆదేశాల మేరకు బాపట్ల, నరసరావుపేట పార్లమెంటరీ జిల్లాల బాధ్యతలను ఆయనకు అప్పగించారు. అప్పటి నుంచి గుంటూరు జిల్లా పరిధిలో పార్టీ వ్యవహారాలపై, ముఖ్యంగా తన పరిధిలోని రెండు పార్లమెంటరీ జిల్లాల్లో నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ బి.టి. నాయుడు చురుగ్గా వ్యవహరిస్తున్నారు.



## వార్డులకు విభజన అభ్యంతరాలపై అర్జీలు స్వీకరణ

**తెనాలి మే25మనసులో మాట**

తెనాలి పుర పాలక సంఘము నందు గల ప్రస్తుత 40 వార్డు లలో 52 వార్డులుగా పునర్ విభజనకు పుర పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసియున్నందున తదుపరి సర్క్యులర్ ఆర్. సి.నెం: 13032/ 2 / 2026/ H12,ఏప్రిల్ 1వ తేదీ షెడ్యూల్ ప్రకారము ఈనెల 17తేదీ వరకు నిబంధనల ప్రకారము వార్డు బౌండరీస్, మ్యాప్స్, వార్డుల పునర్విభజన కోసం జారీచేసిన ప్రతులను మున్సిపల్ కార్యాలయము,అన్ని ప్రభుత్వం కార్యాలయములలో వుంచి ప్రజలు, ప్రజాప్రతినిధుల వద్ద నుండి అభ్యంతరములు, సూచనలు స్వీకరించుట కొరకు ఉంచడమైనదని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.దీనిపై ఈనెల 18 తేదీ నుండి నుండి 24 వ తేదీ వరకు 10 అర్జీలు వార్డుల పునర్విభజన పై ఈ కార్యాలయనికి అందాయని,ఈ విన్నపాల పై నిబంధనల ప్రకారము చర్యలు చేపట్ట బడునని కమిషనర్ తెలిపారు.

# పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ను రద్దు చేయడాని విరమించుకోవాలి

రేపల్లె మే 25మనసులోమాట



బాపట్ల జిల్లాలో మత ప్రాతిపదికన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు నిర్ణయంవిరమించుకోవాలిని...దళిత క్రైస్తవుల హక్కులను హరించే చర్యలను ప్రభుత్వం అడ్డుకోవాలి,పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ ను పునరుద్ధరణ చేయాలి... దళిత,ప్రజాసంఘాలు నల్ల బ్యానర్ రిబ్బన్లతో అంబేడ్కర్ బొమ్మ ముందు నిరసన* రేపల్లె పట్టణంలో తాలూకా వద్ద అంబేద్కర్ బొమ్మ వద్ద నల్ల బ్యానర్,నల్ల రిబ్బన్లతో దళిత,ప్రజా సంఘాలు నిరసన తెలిపారు,ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాలు,వామపక్ష పార్టీలా నాయకులు దారం.సాంబశివరావు, డి.రమేష్ రామ్ జి, సిహెచ్.మణిలాల్,నల్లూరి.కిషోర్ బాబు,ఎం. పూర్ణచంద్రరావు,పి.హానోక్ తదితరులు మాట్లాడుతూ ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని,చింతాడ ఆనంద్కు ఎస్సీ ధ్రువపత్రం కొనసాగించాలనీ డిమాండ్ చేశారు, రాజ్యాంగం మత స్వేచ్ఛ కల్పించింది, ఎవరికి ఇష్టం వచ్చిన మతాన్ని వాళ్ళ ఆచరించవచ్చు ఉన్నప్పటికీ,రాష్ట్రంలో దళిత పాస్టర్ల ఎస్సీ కుల ధ్రువ పత్రాలను రద్దుచేయాలంటూ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం,ఇది రాజ్యాంగ స్ఫూర్తికి, సామాజిక న్యాయానికి విరుద్ధమైన చర్య మతం మారినా కులం మారదనే సామాజిక వాస్తవాన్ని విస్మరించి,దళిత క్రైస్తవుల హక్కులను హరించేందుకు జరుగుతున్న కుట్రలను తీవ్రంగా ఖండించారు, శతాబ్దాలుగా అణచివేత,అంటరానితనం,సామాజిక వివక్షను అనుభవించిన దళితులు ఏ మతాన్ని స్వీకరించినా వారి సామాజిక పరిస్థితి మారదదు,1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ రద్దు చేసి దళిత క్రైస్తవులకు మత స్వేచ్ఛకల్పించాలి,కులవివక్ష,అవమానాలు, దాడులు,అత్యాచారాలు,హత్యలు,సామాజిక బహిష్కరణలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో దళిత పాస్టర్లను లక్ష్యంగా చేసుకుని వారి ఎస్సీ ధ్రువపత్రాలను రద్దు చేయాలని డిమాండ్ చేయడం అన్యాయం అమానుషం,దళిత క్రైస్తవులకు రాజ్యాంగ బద్ధ హక్కులు కల్పించాల్సింది పోయి,వారిపై కోర్టు వ్యాజ్యాల పేరుతో వేధింపులు చేయడం వెనుక మనువాద శక్తుల కుట్ర దాగి ఉందనే అనుమానాలు బలపడుతున్నాయి.రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సామాజిక విభేదాలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించడం దురదృష్టకరం,సమాజంలో విద్వేషాలు పెంచే ఇటువంటి చర్యలనుప్రజాస్వామ్యవాదులు,లౌకికవాదులు, సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ ఖండించాలి,దళిత పాస్టర్లపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలి,ఎస్సీ ధ్రువపత్రాల రద్దు పేరుతో దళిత క్రైస్తవుల హక్కులను హరించే చర్యలను ప్రభుత్వం అడ్డుకోవాలి,దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చి పూర్తి రాజ్యాంగ హక్కులు కల్పించాలి,మతం పేరుతో దళితుల మధ్య చిచ్చుపెట్టే కుట్రలను తిప్పికొట్టాలి,పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు నిర్ణయాన్ని వెంటనే పునఃపరిశీలించి న్యాయం చేయాలి.సామాజిక న్యాయం,సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం దళిత పాస్టర్లకు న్యాయం చేయాలని,మతోన్మాద రాజకీయ కుట్రలను ప్రజలంతా ఐక్యంగా ప్రతిఘటించాలి, ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ మైక్య,ఎమ్మార్పీఎస్,జై భీమ్ పార్టీ, సిపిఎం,సిపిఐ,రేపల్లె బార్ అసోసియేషన్,పాస్టర్స్ అసోసియేషన్, నుండి న్యాయవాదులు తదితర దళిత ప్రజాసంఘాల నుండి పి.నాగాంజనేయులు,జులుకంటి.బుజ్జి జకరయ్య,సురేష్,ప్రకాష్,కెవి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పారాక్వాడ్ పురుగు మందులు అమ్మకాలు నిలిపివేయాలి..ఏవో బ్రహ్మారెడ్డి

భట్టిప్రోలు మే 25 మనసులో మాట

పారాక్వాట్ డైక్లోరైడ్ 24 శాతం ఎస్ ఎల్ మరియు దాని అన్ని ఫార్ములేషన్ల పైన అమ్మకం, పంపిణీ మరియు వినియోగం పైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తాత్కాలిక నిషేధం విధించినట్లు మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి తెలిపారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నిషేధం తక్షణమే మే 22 నుంచి అమల్లోనికి వచ్చినట్లు,ప్రచురణ తేదీ నుంచి అరవై రోజుల పాటు అమల్లో ఉంటుందని తెలియచేశారు. నిషేధం సమయంలో ఎవరైనా అమ్మిన ఎడల కీటక నాశన చట్టం 1968 లోని సెక్షన్ 27(1) మరియు సెక్షన్ 3 లోని క్లాజ్ (ఇ)ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మండలం లోని పలు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు.పారాక్వాట్ డైక్లోరైడ్ స్టాకు ఉన్న వారికి అమ్మకం నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా నిబంధనలు ఉన్న కారణంగా పారాక్వాట్ కొనుగోలు చేయరాదని రైతుల్ని ఆయన కోరారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా యువనేత రాజశేఖరరెడ్డి నియామకం

రెంటచింతల మే 25 మనసులో మాట

స్థానిక యువనేత ఇగుటూరి రాజశేఖరరెడ్డిని భారతీయ జనతా పార్టీ రెంటచింతల మండల అధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేటలోని పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు ఏలూరి శశికుమార్ అధికారికంగా అందించి అభినందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ రెంటచింతల మండలంలో భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామానికి విస్తరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ బీజేపీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు శశికుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకత్వానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోరెంటచింత మండలంలో బీజేపీ మరింత శక్తిమంతంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గంట విజయభాస్కరరెడ్డి, జాన్ బాబు, జి. నాసరయ్య యాదవ్ పాల్గొనగా స్థానిక నేతలు పుల్లారెడ్డి, మట్టారెడ్డి, వరప్రసాద్, పోలిశెట్టి శ్రీనివాసరావు తదితరులు నూతన నియామకంపై హర్షణ వ్యక్తం చేశారు.



# రాత్రికి రాత్రే లెక్కలు మార్చిన బ్యాంక్ అధికారులు?

- **బాపట్ల తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ ముందు బాధితుల ఆందోళన**
- **రూ. 15 లక్షల లోన్‌కు రూ. 22 లక్షలు కట్టినా తీరని బాకీ**
- **ఖాతాలో అదనంగా రూ. 3.51 లక్షలు చేర్చారని బాధితుల కన్నీరు**

**బాపట్ల మే 25(మనసులో మాట )::**

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ యాజమాన్యం తమను తీవ్రంగా మోసం చేస్తోందని, రాత్రికి రాత్రే లోన్ ఖాతాలో లక్షలాది రూపాయల అదనపు మొత్తాన్ని చూపిస్తూ మానసిక వేధింపులకు గురిచేస్తోందని ఒకే కుటుంబానికి చెందిన బాధితులు సోమవారం బాపట్ల బ్యాంక్ శాఖ ఎదుట ప్లకార్డులతో నిరసనకు దిగారు. బాపట్లకు చెందిన సదరు కుటుంబం 2021వ సంవత్సరంలో ఈ బ్యాంక్ నుండి రూ. 15 లక్షల హౌసింగ్ లోన్ తీసుకున్నారు. నెలకు రూ. 12,800 చొప్పున 64 నెలల పాటు దాదాపు రూ. 8 లక్షల వరకు ఈఎంఐ రూపంలో సక్రమంగా చెల్లించారు. అయితే, మధ్యలో కరోనా మహమ్మారి కారణంగా కుటుంబంలో ఒకరు తీవ్ర అనారోగ్యానికి గురై, కిడ్నీలు ఫెయిల్ అవ్వడంతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత 2022లో ఆయన మరణించారు. ఈ విషయాన్ని వారు అప్పట్లోనే బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత కూడా కుటుంబ సభ్యులు ఎంతో కష్టపడి ప్రతి నెలా లోన్ వాయిదాలు కడుతూనే వచ్చారు. మే 2026 నాటికి తమ లోన్ ఎంత మిగిలి ఉందో చెప్పాలని బాధితులు బ్యాంకు మేనేజర్‌ను కోరగా రూ. 14,11,038 లోన్ బాకీ మరియు రూ. 38,000 డ్యూస్ ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. లోన్ పూర్తిగా క్లియర్ చేసి తమ ఒరిజినల్ డాక్యుమెంట్లు వెనక్కి తీసుకోవాలనే ఉద్దేశంతో, బాధితులు బంధువుల దగ్గర తలా కొంత అప్పు చేసి, మే 13న మొత్తం రూ. 15 లక్షలకు పైగా నగదును బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఆ రోజు నాటికి వారి లోన్ ఖాతాలో కేవలం రూ. 46,780 మాత్రమే బ్యాలెన్స్ చూపించింది. అయితే, లోన్ క్లియర్ అయిపోయిందని బాధితులు సంతోషించే లోపే, మే 14 మరియు 15 తేదీల్లో బ్యాంక్ మేనేజర్ రాత్రికి రాత్రే వారి ఖాతాలో మళ్లీ రూ. 3,51,970 అదనపు బాకీని యాడ్ చేశారు. ప్రస్తుతం వారి అకౌంట్‌లో ఇంకా రూ. 3.95 లక్షల పైనే బాకీ ఉన్నట్లు చూపిస్తూ బ్యాంక్ అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. మేము రూ. 15 లక్షల లోన్‌కు గాను ఇప్పటివరకు దాదాపు రూ. 22 లక్షల చిల్లర కట్టేసాము. అయినా సరే ఇంకా రూ. 4 లక్షలు కట్టాలని అడుగుతున్నారు. బ్యాంకు చుట్టూ 1015 రోజులుగా తిరుగుతున్నా ఎవరూ సరిగ్గా స్పందించడం లేదు. ఇంట్లో ఆడవాళ్లం, అనారోగ్యంతో ఉన్నవాళ్లం వచ్చి అడుగుతుంటే కనీసం మనుషులుగా కూడా చూడట్లేదు. రాత్రికి రాత్రే లెక్కలు మార్చేసి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ స్టేట్‌మెంట్లు చేతబూని బ్యాంక్ ముందే బాధితులు నిరసన వ్యక్తం చేస్తూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కష్టమర్లను ఇలా మోసం చేయడం సమంజసం కాదని, ఉన్నతాధికారులు మరియు బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్ వెంటనే స్పందించి ఈ మోసంపై పూర్తి విచారణ జరిపి తమ ఒరిజినల్ పత్రాలు తమకు అప్పగించేలా న్యాయం చేయాలని కోరుతున్నారు.





# 'బయో చెక్ 'ద్వారా డ్రగ్ టెస్ట్

**గురజాల, మే 25 :( మనసులో మాట ):**

సోమవారం గురజా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది అని సిఐ భాస్కర్ తెలిపారు పలనాడు ఎస్పీ కృష్ణా రావు ఉత్తర్వులు మేరకు బయో చెక్ అనే డివైస్ సహాయంతో డ్రగ్ రాపిడ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు.ఇందులో ఎవరు డ్రగ్స్ తీసుకున్న చాలా తొందరగా తెలిసిపోయిద్ది అని వారు తెలిపారు.కార్యక్రమం లో వారితో పాటు ఎస్ ఐ వినోద్ మరియు సిబ్బంది వున్నారు.




# మనిషి మానసిక దృఢత్వానికి యోగా కు మించిన సాధన లేదు

**గురజాల, మే 25:(మనసులో మాట ):**

మనిషి యొక్క మానసిక దృఢత్వానికి యోగా కు మించిన సాధన లేదు అని డి ఎస్ పి మల్ల మహేశ్వర రావు అన్నారు. సోమవారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు పోలీస్ సిబ్బందికి యోగా సాధన శిబిరం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి లో మనిషియొక్క ఆలోచన విధానం లో ఎన్నో మార్పులు వచ్చాయి అని ప్రతి చిన్న విషయాలు కు అసంతృప్తి తో ఉండి మానసిక స్థిరత్వాన్ని కోల్పోతున్నారు అని అన్నారు. వీటి అన్నిటి యోగా చక్కని పరిష్కారం అని ఆయన అన్నారు.యోగా గురువు పోలీస్ సిబ్బంది చేత యోగా సాధన చేయించారు.






# ప్రజల అర్జీల పట్ల పరిష్కారం త్వరితగతిన చేపట్టాలి

- **నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాను**
- **అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలి**
- **ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండాలి**
- **గుంటూరు నగరపాలక కమిషనర్ కే మయూర అశోక్**

**గుంటూరు, మే 25 ( మనసులో మాట)**

ప్రజల నుండి అందే అర్జీల పరిష్కారం పట్ల అధికారులు త్వరితగతిన స్పందించాలని, ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. సోమవారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రతి గురువారం పిజిఆర్ఎస్,ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వస్తామన్నారు. కేవలం కాగితాల మీద లేదా ఆన్లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

పిజిఆర్ఎస్ ద్వారా 45 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 13, ఇంజినీరింగ్ విభాగం 13, రెవెన్యూ విభాగం 16, ప్రజారోగ్య విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో, అదనపు కమిషనర్ (ఇంచార్జి)జి .సాంబశివరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ జి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ లు, మేనేజర్ బాలాజీ బాషా పాల్గొన్నారు.

# నూజెండ్ల, అయినవోలులో 'మహానాడు' ఏర్పాట్ల పరిశీలన

**వినుకొండ, మే 25,(మనసులో మాట)**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే 'మహానాడు' వేడుకలను పండుగ వాతావరణంలో విజయవంతం చేయాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మే 27, 28 తేదీల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాది మహానాడును క్లస్టర్ల వారీగా "హైబ్రిడ్ విధానం "లో నిర్వహిస్తున్నారు.

ఇందులో భాగంగా క్లస్టర్ 12 పరిధిలోని గ్రామాలకు అయినవోలు గ్రామంలో, క్లస్టర్ 13 పరిధిలోని గ్రామాలకు నూజెండ్ల గ్రామంలో మహానాడు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లోని మహానాడు నిర్వహణ వేదికలను, ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు



ఈ సందర్భంగా మీసాల మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ప్రస్తుతం నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ల సమర్థవంతమైన నాయకత్వంలో పసుపు దళానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ధీమా వ్యక్తం చేశారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారి ఆదేశాలు మేరకు ఈ మహానాడు వేడుకలను క్లస్టర్ల పరిధిలోని ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కోరారు.

**క్లస్టర్ 12 పరిధిలోని గ్రామాలు...**

12వ క్లస్టర్ పరిధిలోని మహానాడు కార్యక్రమాలను అయినవోలు గ్రామంలో నిర్వహించనున్నారు. దీని పరిధిలోకి ఐనవోలు, చెరువుకొమ్ము పాలెం, జడ్డవారి పాలెం, భూమాయ పాలెం, ముక్కెల్లపాడు, మూర్తిజాపురం, చింతల చెరువు, నాగిరెడ్డి పల్లి, గ్రామాలు వస్తాయి.

**క్లస్టర్ 13 పరిధిలోని గ్రామాలు....**

13 వ క్లస్టర్ పరిధిలోని మహానాడు కార్యక్రమాలను నూజెండ్ల గ్రామంలో నిర్వహించనున్నారు. దీని పరిధిలోకి నూజండ్ల, పుచ్చనూతల పంచాయతీ, తలార్లపల్లి, మరెళ్లవరపాలెం, గురప నాయుణిపాలెం, ములకలూరు, పువ్వాడ త్రిపురాపురం, ఉప్పలపాడు తదితర గ్రామాలు వస్తాయి. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంగినేని బాబు నూజెండ్ల సొసైటీ అధ్యక్షులు నూజెండ్ల క్లస్టర్ ఇంచార్జి బచ్చు అంజిరెడ్డి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, లగడపాటి సూరిబాబు బేతంపూడి చిరంజీవి గంగినేని చంద్ర బాబు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్న విద్యుత్ శాఖ వారు పట్టించుకోరా?

**కారంపూడి, మే 25, (పల్నాడు జిల్లా) మనసులో మాట :-**

మండల కేంద్రమైన కారంపూడిలో విద్యుత్ హై టెన్షన్ లైన్ పాత 66 కే.వి ప్రస్తుతం 33 కెవి లైనుగా వాడుతున్న హై టెన్షన్ లైను ప్రస్తుతం కారంపూడి పట్టణంలోని మాచర్ల రోడ్ లో గల ఎస్సీ కాలనీలో ఇండ్ల మధ్యలో ఉండి, గతంలో 66 కే.వి లైన్ గా వేసిన లైన్ కు ఒక్కొక్క తీగకు ఆరు డిస్కులు వేసి అప్పట్లో లైన్ లాగడం జరిగింది. కాలక్రమేనా విద్యుత్ శాఖలో అభివృద్ధి పనులు కొనసాగుతూ ఎక్కడికక్కడ 132 కెవి సబ్ స్టేషన్ లు స్థాపించటంతో 66 కేవీ స్థానే 33 కెవి సామర్థ్యం గా ఈ లైన్ ను మార్చటంతో ఆరు డిస్కిల్స్ లో మూడు డిస్కస్ తొలగించి,ప్రస్తుతం ఈ లైను 33 కేవీ లైన్ గా కొనసాగిస్తున్నారు. గతంలో విజయవాడ గుండల నుండి మాచర్ల వరకు ఈ లైన్ ను వేయటం జరిగిందని,అప్పట్లో ఈ లైన్ మధ్యలోనే అవసరమైన చోట 66/11 కేవీ ట్రాన్స్ఫార్మర్స్ ను ఏర్పాటు చేసి అప్పట్లో కరెంటు ఇచ్చేవారు. కానీ మారుతున్న కాలానుగుణంగా 66 పోయి 33 కెవి లైన్ గా మారిన తర్వాత దీనిని పిడుగురాళ్ల నుండి మాచర్ల వరకు ఉపయోగించుకునేవారు. ఇప్పుడు కారంపూడి లో కూడా 132/33 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయటంతో కారంపూడిలో పిడుగురాళ్ళ నుండి వచ్చే




33 కెవి లైన్ ను అత్యవసర లైన్ గా ఉపయోగించుకునే నిమిత్తం కారంపూడి 33/11 కె.వి సబ్ స్టేషన్ లో స్టాండ్ బై గా ఉంచారు. అయితే ఈ లైను కారంపూడి గ్రామంలో ఇళ్ళ మీదగాను , ఇళ్ల మధ్యలోనూ అతి తక్కువ ఎత్తులో ఉండటం వలన, క్రాసారాలు వెడల్పుగా ఉండి డిస్కిల్స్ తో క్రిందకు వేలాడుతూ ఉంటం వలన, ఈ లైన్ వెళ్తున్న ప్రాంతమంతా కూడా నూతనంగా కట్టుకునే ఇళ్లకు ఇబ్బందికరంగాను, అపాయకరంగానూ ఉండటం వలన, అనేకసార్లు అనేకమంది దీని షాక్ కి గురై చావు బతుకుల మధ్య కొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు. హై టెన్షన్ లైన్స్ గ్రామాలలో , పట్టణాలలో ఇండ్లపైగా వెళుతున్న వాటిని తొలగించి వాటిని ఆల్టర్నేటివ్గా లైన్లు వేసి ప్రమాదాలను అరికట్టాలని అప్పటి చైర్మన్ 2008లో ఆదేశాలు ఇచ్చిన, కారంపూడి మండలంలో మాత్రం పనిచేసిన అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా మాకెందుకని తప్పించుకోవడంతో ఇక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి అని కాలనీవాసులు కారంపూడి పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలోనే ఇద్దరికీ ఈ హై టెన్షన్ లైన్ వల్ల ఒళ్ళు కాలగా ఒకరు అవిటితనంతో బయట పడగా, ఇంకొకరు హాస్పిటల్ లో పోరాటం చేసి మరణించడం జరిగిందని, ఎంతమందికి ప్రమాదాలు జరిగిన, ఎంతమంది చనిపోయిన గతంలో కారంపూడి లో విధులను నిర్వహించిన విద్యుత్ అధికారులు మాకెందుకులే అని పట్టించుకోకపోవడంతో ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటివరకు అంచనా వ్యయం ఎక్కువ అవుతుందని కూడా కొంతమంది అధికారులు దీనిపై శ్రద్ధ చూపించకుండా ఉండటాన్ని కూడా కారణం ఇదే. అయితే ఇప్పుడు పిడుగురాళ్ళ 33 కెవి లైన్ నుండి గాదెవారి పల్లి 33/ 11 కెవి సబ్ స్టేషన్ కు దాచేపల్లి రోడ్డు లో ట్యాప్ చేసినందున ఇప్పుడు అంచనా వ్యయం కూడా ఎక్కువగా ఉండదు. కారంపూడి 33/ 11 కెవి సబ్ స్టేషన్ నుండి దాచేపల్లి రోడ్డు లోని 33/ 11 కెవి గాదవారిపల్లి లైను వద్దకు షుమారుగా 20 నుండి 25 స్థంభాలు వేస్తే 33 కెవి పిడుగురాళ్ల లైను కారంపూడి సబ్ స్టేషన్ లోకి వచ్చి స్టాండ్ బై సప్లై గా ఉంటుంది. ఇలా చేసినందువలన దాచేపల్లి రోడ్ వద్ద నుండి కారంపూడి 33/ 11 కెవి సబ్ స్టేషన్ వద్దకు వచ్చే 33 కెవి పిడుగురాళ్ల లైను ఐడిల్ అవుతుంది కాబట్టి ఇళ్ల మధ్యలో నుండి ఎస్సీ కాలనీలో నుండి వచ్చే ప్రమాద భరితంగా ఉన్న ఈ లైన్ ను తొలగించవచ్చు. కాబట్టి ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి మా కాలనీలో ప్రమాద భరితంగా, ప్రాణాంతకంగా ఉన్న ఈ 33 కెవి పిడుగురాళ్ల లైన్ ను వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కారంపూడి పట్టణ ప్రజలు ,ఎస్సీ కాలనీవాసులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను, సి పి డి సి ఎల్ చైర్మన్ ని కోరుతున్నారు. ఇలా ఈ లైన్ తీసేయడం వలన మా ఎస్సీ కాలనీ వాసుల ప్రాణాలను కాపాడిన వారవుతారని, ఉన్నతాధికారులు స్పందించి ఈ లైన్ ను తొలగించవలసిందిగా కోరుతున్నారు.



# పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవాలలో పాల్గొన్న ప్రతిపాటి

**చిలకలూరిపేటమే 25 మనసులో మాట**

పట్టణంలోని, బొందిలిపాలెం ,ఓగేరువాగు రోడ్డు నందు వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం నందు శ్రీ పోలేరమ్మ తల్లి ద్వాదశ జాతర మహోత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆలయ కమిటీ వారు నిర్వహించిన పంచామృత అభిషేకములు, కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావుపాల్గొని, అమ్మవారి నగరోత్సవాన్ని ప్రారంభించి, తీర్థప్రసాదాలు స్వీకరించరు.

# ఆన్లైన్ మహానాడుకు నియోజకవర్గంలో భారీ ఏర్పాట్లు

**చీరాల మే 25 (మనసులో మాట)**

నెల్లూరులో నిర్వహించే తెలుగుదేశం పార్టీ ఆన్లైన్ మహానాడుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. సోమవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు , 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమలవుతున్న "నా దేశం నా బాధ్యత" ఇంధన పొదుపు సంస్కరణల్లో భాగంగా ఈ ఏడాది మే 27, 28 తేదీల్లో జరగాల్సిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహానాడు కార్యక్రమాన్ని ఆన్లైన్ విధానంలో నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, ఆన్లైన్ లో జరిగినప్పటికీ కార్యకర్తల్లో ఎక్కడా నిరుత్సాహం కలగకుండా, గత మహానాడుల కంటే మిన్నగా చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో దీనిని విజయవంతం చేయడానికి శాసనసభ్యులు మాలకొండయ్య పక్కా ప్రణాళికలతో సదరు బిగించారు. అంతేకాకుండా మండల పార్టీ అధ్యక్షులు , 10 క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

**ప్రతి క్లస్టర్లోనూ భారీ స్క్రీన్లు - పండగ వాతావరణం:**

"తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రతి ఏటా జరిగే మహానాడు అంటే ఒక పెద్ద పండగని, ఆ పండగ ఆనందం కార్యకర్తలకు ఏమాత్రం దూరం కాకూడదని" స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రసారమయ్యే మహానాడు డిజిటల్ కార్యక్రమాలను నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ పరిధిలోనూ భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాల ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**కార్యకర్తలకు అతిథి మర్యాదలు - భోజన వసతులు:**

ఆన్లైన్మహానాడులైవ్టెలికాస్ట్కేంద్రాలకు తరలివచ్చే పార్టీశ్రేణులకు, అభిమానులకు గతంలో తిరుపతి, రాజమండ్రి,కడప మహానాడులను తలపించే విధంగానే ప్రత్యేకమైన వంటకాలతో కూడిన ఆత్మీయ భోజన సదుపాయాలు మరియు చల్లని మజ్జిగతో పాటు తాగునీటి ఏర్పాట్లు చేయాలని నేతలకు సూచించారు.ప్రస్తుతవేసవితీవ్రత మరియు ఎండ తాపాన్ని దృష్టిలో ఉంచుకునిలైవ్కేంద్రాలవద్దచల్లని మజ్జిగ,ఓఆర్ఎస్ప్యాకెట్లుఅందుబాటులోఉంచాలని, షేడ్స్ ,మరియు కూలర్లఏర్పాటువంటిముందస్తు జాగ్రత్తలు పక్కాగా తీసుకోవాలని స్పష్టంచేశారు.





# మహానాడు సన్నాహక సమావేశం

**నాదెండ్ల మే 25, మనసులోమాట,**

చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు మహానాడు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది . నాదెండ్ల మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో. మాన్యశ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం మహానాడు డిజిటల్ మహానాడుగా మార్చి ప్రతి క్లస్టర్లో స్క్రీన్ ఏర్పాటు చేసి ఆ స్క్రీన్ వద్ద మహానాడుని వీక్షించవలసిందిగా తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఆదేశానుసారం క్లస్టర్ వన్ సాతులూరు గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని కావున క్లస్టర్ వన్ సంబంధించిన గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ 27 28 సాతులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మహానాడు వేదిక వద్దకు చేరుకోవాల్సిందిగా కోరారు అలానే క్లస్టర్ 2 సంబంధించిన అన్ని గ్రామాల నాయకులు నాదెండ్ల మండలం లోని నాదెండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సాయిబాబా గుడి వద్ద గల సమావేశమునకు హాజరు కావలసిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలం అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు

## మాచర్లను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు. మున్సిపల్ కమిషనర్ వేణుబాబు



**మాచర్ల. మే 25 (మనసులో మాట):** మాచర్ల పురపాలక సంఘం పరిధిలో అన్ని వార్డుల లో క్లీన్ సీప్ కార్యక్రమాన్ని అమలు చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచటం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. సోమవారం 11వ వార్డులో మురుగు కాలవలో పేరుకుపోయిన చెత్త చేదారాలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీరు నిలవ ఉండకుండా చూసుకొని సిబ్బందికి సహకరించాలని కోరారు.

## చేనేతపురిలో పేదల ఇళ్ల స్థలాలపై దొంగ పట్టాల దందా





**వేటపాలెం మనసులో మాట మే 25:**

ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో దొంగ పట్టాలు సృష్టించి అక్రమ విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వేటపాలెం మండలంలో కలకలం రేపుతున్నాయి. ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను లక్ష్యంగా చేసుకుని కొందరు కేటుగాళ్లు నకిలీ పత్రాలు తయారు చేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలో గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించింది. అయితే కొందరు లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లు నిర్మించుకోకపోవడం, మరికొందరు బేస్మెంట్లు మాత్రమే వేసి వదిలేయడంతో ఖాళీ స్థలాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు దుండగులు నకిలీ పట్టాలు, దొంగ స్టాంపులు, ఫేక్ ముద్రలు ఉపయోగించి అక్రమ విక్రయాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి, పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులు పెరుగుతున్నాయని తెలిసింది. ఇప్పటికే పలువురు బాధితులు అధికారులను ఆశ్రయించినట్లు సమాచారం. ఇటీవల చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చేనేతపురి కాలనీలో ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా అక్రమ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో అసలైన లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. జిల్లా పోలీసులు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తరహాలోనే నకిలీ పట్టాలు, దొంగ రిజిస్ట్రేషన్లు, ఫేక్ డాక్యుమెంట్లపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. దొంగ పట్టాలు సృష్టించి ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జోక్యం చేసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## జూన్ 1 నుంచి కోటప్పకొండలో ఏఐవైఎఫ్ రాష్ట్ర శిక్షణ తరగతులు

- **కూటమి, కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేశాయి: ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు**
- **మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట):**



అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు కోటప్పకొండలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి యువజన విద్యాసిద్ధాంతికసాంస్కృతిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు నరసరావుపేటలోని సిపిఐ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం, నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. కోటప్పకొండలో జరగబోయే ఈ ఐదు రోజుల రాష్ట్ర స్థాయి సమ్మేళనానికి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 500 మంది యువతీ యువకులు హాజరవుతున్నారని, వారికి ప్రముఖ అధ్యాపకులతో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014లో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, గడిచిన 12 ఏళ్ల కాలంలో కనీసం కోటి ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా యువతను వంచించిందని సుబ్బారావు విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా నిరుద్యోగులను ఘోరంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు ప్రతి సంవత్సరం 'జాబ్ క్యాలెండర్' ఇస్తామని, ఉద్యోగం ఇవ్వలేకపోతే 'నిరుద్యోగ భృతి' కల్పిస్తామని చెప్పి గద్దెనెక్కిన తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు కూటమి ప్రభుత్వం తక్షణమే ఎన్నికల హామీలను అమలు చేయాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు .ఈ శిక్షణ తరగతుల్లో నిరుద్యోగ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యల పరిష్కారం కోసం యువశక్తంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న డ్రగ్స్, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాల సంస్కృతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.యువతను ఈ మహమ్మారుల బారిన పడకుండా చైతన్యవంతం చేసి, వారిని ఉద్యమ భాగస్వాములను చేసేలా ఏఐవైఎఫ్ సరికొత్త యాక్షన్ ప్లాన్ రూపొందిస్తోందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు సున్న సూర్యనారాయణ,హేమంత్ కుమార్,వై.చందు,కె.విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసు ఛేదించిన పోలీసులు

- **3 సవర్ల బంగారం రికవరీ**
- **అర్బన్ సిఐ పి. రమేష్ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్**

**చిలకలూరిపేటమే 25 మనసులో మాట:**



పట్టణంలో సంచలనం సృష్టించిన చైన్ స్నాచింగ్ కేసును అర్బన్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. అర్బన్ సిఐ పి. రమేష్ పర్యవేక్షణలో ఎస్ఐ సోమేశ్వరరావు, హెజరత్తయ్య మరియు సిబ్బంది కలిసి ఇద్దరు మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మూడు సవర్ల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. జనవరి 3న చిలకలూరిపేట బ్యాంక్ కాలనీకి చెందిన జయరాం విజయలక్ష్మి అనే మహిళ ఆర్యవైశ్య కళ్యాణ మండపం దర్శనం ముగించుకుని, బంధువైన శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై బ్యాంక్ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద దిగి నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్నారు. ఆ సమయంలో వెనుక నుంచి హెల్మెట్, మాస్క్ ధరించి మోటార్ సైకిల్‌పై వచ్చిన ఒక అపరిచిత వ్యక్తి విజయలక్ష్మి మెడలోని మూడు సవర్ల బంగారు చైన్‌ను లాక్కొని పరారయ్యాడు.

**సిఐ పి. రమేష్ పర్యవేక్షణలో ముమ్మర గాలింపు**

ఈ కేసును సవాల్‌గా తీసుకున్న అర్బన్ సిఐ పి. రమేష్ తక్షణమే రంగంలోకి దిగి, నిందితులను పట్టుకునేందుకు తన పర్యవేక్షణలో రెండు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. పోలీసుల దర్యాప్తులో షేక్ కృపారావు (A1, ఒంగోలు విజయనగర్ కాలనీ) అనే నిందితుడు ఈ చోరీకి పాల్పడినట్లు తేలింది. ఇతనికి కనిగిరి మండలం చాకిరాల గ్రామానికి చెందిన మల్లెల కొండారెడ్డి (A2) నంబర్ లేని యూనికాన్ మోటార్ సైకిల్‌ను సమకూర్చాడు. దొంగతనం చేసిన అనంతరం ఆ బంగారు చైన్‌ను కనిగిరిలో ఉన్న A2 కొండారెడ్డి వద్ద దాచారు.

**కర్ణాటకలోనూ చోరీలు – బస్టాండ్ వద్ద పక్కా స్కెచ్‌తో అరెస్ట్**

ఆ తర్వాత ఇదే బైక్‌పై నిందితులు కర్ణాటకలోని చిత్రదుర్గ, గౌరిబిదనూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా చైన్ స్నాచింగ్స్ చేయగా, అక్కడ పోలీసులు వీరిని పట్టుకుని జైలుకు పంపారు. ఇటీవల జైలు నుండి విడుదలైన నిందితుల కదలికలపై చిలకలూరిపేట పోలీసులకు ముందస్తు సమాచారం అందింది.దీంతో సిఐ పి. రమేష్ దిశా నిర్దేశంలో అలర్ట్ అయిన ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది.. చిలకలూరిపేట పట్టణ ఆర్టీసీ బస్టాండ్ వద్ద పక్కా నిఘా పెట్టారు. 25వ తేదీ ఉదయం 10:50 గంటల ప్రాంతంలో నిందితులు ఇద్దరినీ విజయవంతంగా అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి చోరీకి గురైన 3 సవర్ల బంగారు గొలుసును రికవరీ చేసి, నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

**ఘనాపాటి దొంగలు.. సిఐ రమేష్ అభినందనలు**

పోలీసు రికార్డుల ప్రకారం నిందితులిద్దరూ భారీ నేర చరిత్ర కలిగిన అంతర్రాష్ట్ర దొంగలు. ఏ 1 కృపారావుపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కలిపి 36 కేసులు ఉన్నాయి.

ఏ 2 కొండారెడ్డిపై రెండు రాష్ట్రాల్లో కలిపి రికార్డు స్థాయిలో 41 కేసులు నమోదై ఉన్నాయి. ఇంతటి ప్రమాదకరమైన పాత నేరస్థులను చాకచక్యంగా పట్టుకుని, రికవరీ సాధించిన ఎస్ఐని, రికవరీ రశీదులను సిద్ధం చేసిన పోలీస్ సిబ్బందిని అర్బన్ సిఐ పి. రమేష్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసించారు. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలేది లేదని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.

# మద్యం బాటిళ్ల స్వాధీనం.. వ్యక్తిపై కేసు నమోదు



**అమరావతి, మే 25 (మనసులో మాట):** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామానికి చెందిన చేకూరి భూపతి రావు అనే వ్యక్తి వద్ద నుంచి సుమారు 45 మద్యం బాటిళ్లను పెదకూరపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రాత్రి సుమారు 9.00 గంటల సమయంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు గుర్తించిన పోలీసులు వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పెదకూరపాడు ఎస్సై గిరిబాబు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మరో ఎస్సై అల్లు చిన్నారెడ్డి కూడా పాల్గొన్నారు. అక్రమ మద్యం రవాణా, నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు హెచ్చరించారు.

# అర్ధరాత్రి అగ్నిప్రమాదం.. ఐదు ఎకరాల జామాయిల్ తోట దగ్ధం



**పెదకూరపాడు(అచ్చంపేట), మే 25 (మనసులో మాట):** పెదకూరపాడు మండలం రామాపురం గ్రామంలో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అత్తులూరుకు చెందిన రైతు ఆంజనేయులకు చెందిన సుమారు ఐదు ఎకరాల జామాయిల్ తోట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. చేతికి వచ్చిన పంట కళ్లముందే బూడిద కావడంతో రైతు కన్నీరుమున్నీరయ్యారు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే తోట మొత్తం కాలిపోవడంతో రైతుకు భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఓటిటి సినిమా ప్రారంభోత్సవం



- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కొండయ్య

**చీరాల రూరల్ మే 25: (మనసులో మాట):** ప్రముఖ డైరెక్టర్ దిలీప్ రాజా ఓ టి టి మూవీ షూటింగ్ సోమవారం రామాపురం అల్లా రిసార్ట్లో ప్రారంభమైంది.. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య ఆహ్వానించారు. ఎమ్మెల్యే కొండయ్య క్లాప్ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. తీర ప్రాంతంలో సినిమాల చిత్రీకరణకు అద్భుతమైన లొకేషన్ లు ఉన్నాయన్నారు. షూటింగ్లకు వచ్చే చిత్ర బృందాలకు మరింత సహకారం అందిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

# పెట్రోల్ బాదుడు.. మళ్లీ పెరిగిన ఇంధన ధరలు




**అచ్చంపేట మే 25 మనసులో మాట:** వరుసగా నాలుగోసారి పెంపు.. సామాన్యులపై మరింత భారము దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. వరుసగా నాలుగోసారి ఆయిల్ కంపెనీలు ధరలను పెంచడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా పెంపులో లీటరు పెట్రోల్పై రూ.2.84, డీజిల్పై రూ.2.52 వరకు భారమయ్యింది. పెరిగిన ధరలు ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి.

# ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో బెల్లంకొండలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటన



**అచ్చంపేట మే 25 మనసులో మాట:** బెల్లంకొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న “100 రోజులు - 100 గ్రామాలు” కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల నాయకుల ఇళ్లలో జరిగిన కుటుంబ కార్యక్రమాల నేపథ్యంలో ప్రత్యేకంగా వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే, పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నాయకులకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందిస్తానని తెలిపారు. ప్రజలతో మమేకమవుతూ, కార్యకర్తలకు ధైర్యం చెబుతూ ఎమ్మెల్యే కొనసాగిస్తున్న ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు మంచి స్పందన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీరాలలో NCC విద్యార్థులతో శక్తి టీం అవగాహన సదస్సు



**చీరాల రూరల్ మే 25: (మనసులో మాట)**

బాపట్ల జిల్లా ఐపీఎస్ అధికారి బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల సబ్ డివిజన్ డి.ఎస్.పి పర్యవేక్షణలో శక్తి టీం సభ్యులు సిహెచ్. సునీత, బి. ధనలక్ష్మి చీరాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నరసరావుపేట నుంచి ఎన్ సి సి క్యాంప్‌కు వచ్చి తిరుగు ప్రయాణంలో ఉన్న ఎన్ సి సి విద్యార్థులతో సమావేశమైన శక్తి టీం సభ్యులు, మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో యాప్ ఎలా ఉపయోగపడుతుందో వివరించి, తమతో పాటు తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ల ఫోన్లలో కూడా శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్‌లు, బెట్టింగ్ యాప్‌ల ప్రమాదాలు, ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న మోసాల గురించి విద్యార్థులకు వివరించారు. సెల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి, తల్లిదండ్రుల మాటను గౌరవిస్తూ మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ సిసి విద్యార్థులకు శక్తి టీం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి



**నరసరావుపేట మే 25 (మనసులో మాట):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులైన కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తన నియామకానికి సహకరించినందుకు గాను గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరియు పంచాయతీరాజ్ విభాగం ద్వారా ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లడానికి కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డి కృషి చేయాలని ఆకాంక్షించారు.తనకు అప్పగించిన బాధ్యతలను నమ్మకంతో క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని వెంకటేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ మర్యాదపూర్వక భేటీ మరియు సన్మాన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రొంపిచర్ల మండలం, నరసరావుపేట మండలానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోడూరు వెంకటేశ్వర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# తగు జాగ్రత్తలతో వడదెబ్బకు దూరం డాక్టర్ నక్కా సుశాన్ గ్రేస్

**తెనాలి మే25 మనసులోమాట:**



జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతాయని రాష్ట్ర విపత్తు సంస్థ తెలిపిన నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నక్కా సుశాన్ గ్రేస్ తెలిపారు.అధిక వేడి 40 డిగ్రీల నుండి 50 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని, దీని కారణంగా వడదెబ్బ (హీట్ స్ట్రోక్ )వచ్చే ప్రమాదం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక జ్వరం (104°F పైగా), తలనొప్పి, తల తిరగడం , చెమటలు ఆగిపోవడం వాంతులు, మూర్ఛ వంటివి వడదెబ్బ లక్షణాలని అన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు బయట తిరగవద్దని. తగినంత మంచి నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలనీ,తేలికపాటి ఆహారం, పలుచటి,తెల్లటి బట్టలు ధరించాలనీ అన్నారు.. పిల్లలు,వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక తగు జాగ్రత్తల తీసుకోవాలనీ బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ ఉపయోగించాలనీ, కళ్ల కు నల్లటి అద్దాలు ధరించాలని సుచించారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలనీ, గుండె జబ్బులు, మధుమేహం, రక్త పోటు వున్నవారు ఎండలో అసలు తిరుగరాదనీ తెలిపారు. వడదెబ్బ లక్షణాలు కనబడితే వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి,చల్లటి నీటితో శరీరాన్ని తుడవాలనీ, సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలనీ తెలిపారు. ప్రజలు తగు జాగ్రత్తలు, సూచనలను పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.నీటిని కనీసం నాలుగు నుంచి ఐదు లీటర్ల వరకు త్రాగాలని, మజ్జిగ, కొబ్బరి నీళ్లు ,పళ్ళరసాలు, ఓ ఆర్ ఎస్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలనీ సూచించారు.పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారికి ఓ.ఆర్.యస్ ప్యాకెట్లను ముందు జాగ్రత్త చర్యగా పంపిణీ చేయడంజరిగిందని అన్నార.ఈ కార్యక్రమంలో పట్టణ యుఎల్ బి సబ్ యూనిట్ఆఫీసర్ అందె బాలచంద్రమౌళి, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్,హెల్త్ విజిటర్ ప్రసన్న పుష్పలత, ఫార్మసిస్ట్ ఎ .శిరీష,స్టాఫ్ నర్స్ వి .సునీత,యం.అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ ధనలక్ష్మి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.'

# గ్రామాలకు తరలండి – మాదిగ జాతి విద్యా చైతన్యానికి సిద్ధం కండి





- **40 రోజుల పాటు విద్యా ప్రాముఖ్యత మాసాలుగా క్యాంపెయిన్.**
- **జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం.**
- **దొండపాడు గ్రామ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నరసరావుపేట ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ పిలుపు.**

**నరసరావుపేట మే 25 (మనసులో మాట):**

నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని దొండపాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల గ్రామ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కూచిపూడి రమేష్ మాదిగ, నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి చిరుగూరి నాగరాజు మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలు మన భవిష్యత్తు తరాలకు అందాలంటే మాదిగ బిడ్డలు విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించడంతో పాటు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మాదిగ సమాజం అత్యధిక జనాభా కలిగి ఉన్నప్పటికీ చదువుపై సరైన అవగాహన లేకపోవడం, మొదటి తరం విద్యావంతులు తక్కువగా ఉండటం వల్లే నేటికీ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందులు చిన్న చిన్న సమస్యల వల్ల మాదిగ విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని కొందరు యువకులు చెడు వ్యసనాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.చదువు ఒక్కటే మన జాతిని విముక్తి వైపు నడిపిస్తుందని హక్కులపై అవగాహన కల్పిస్తుందని పేర్కొన్నారు.మాదిగ విద్యార్థులు, యువత విద్యనే ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాబోయే 40 రోజుల పాటు విద్యా ప్రాముఖ్యత మాసాలుగా భావించి ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామాలకు తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు."గో టు విలేజ్" (గ్రామాలకు తరలండి) క్యాంపెయిన్ ద్వారా నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను, విద్యార్థులను కలిసి చదువు విశిష్టతను వివరించడమే ప్రధాన కర్తవ్యంగా శ్రమించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. వచ్చే జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో నూతన కమిటీలను నియమించి సంస్థను బలోపేతం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మన ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రతి గ్రామంలోనూ నూతన గద్దె దిమ్మెలను నిర్మించి జాతి ఆత్మగౌరవ పతాకాన్ని ఘనంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. దొండపాడు గ్రామంలో జులై 7 జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి గ్రామ నాయకులు సమాయత్తం అవుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బండారు సుధాకర్ మాదిగ, గ్రామ అధ్యక్షులు గురిగింజలు నాగార్జున మాదిగ, ఉపాధ్యక్షులు కొండ్రు మహేష్ మాదిగ, నాయకులు బండారు కోటయ్య మాదిగ, బండారు నాగరాజు మాదిగ, చిలక ఏసుబాబు మాదిగ, బండారు శీను మాదిగ, వంకాయలపాటి విజయ్ మాదిగ,మంద రాజా మాదిగ, బండారు పెద్దోడు మాదిగ, బండారు ఏసుబాబు మాదిగ, బండారు మరిబాబు మాదిగ తదితర గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖాజ్జయం విజయలక్ష్మికి స్వర్ణ మహానంది పురస్కారం



- **పురస్కారం అందుకుంటున్న విజయలక్ష్మి**

**వినుకొండ, మే 25,(మనసులో మాట):**

హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం నందు జరిగిన విశ్వజనని ఫౌండేషన్ వారి 4వ వార్షికోత్సవం సందర్భంగా సేవా రంగంలో ఎన్నో సంవత్సరాలుగా వివిధ సేవా సంస్థలలో సేవలను అందిస్తున్న వినుకొండ పట్టణానికి చెందిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ ఖజ్జాయం విజయలక్ష్మి సుబ్బారావు ,స్వర్ణ మహానంది పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు,ఈ సందర్భంగా విశ్వజనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొగ్గారపు బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా విశ్వజనని ఫౌండేషన్ ద్వారా సమాజంలో వివిధ రంగాలలో సేవలను అందిస్తున్న పలువురికి అవార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు, అదే విధంగా ఈ ఏడాది కూడా వివిధ రంగాలలోని పలువురు ప్రముఖులకు అవార్డులను అందజేశామని సేవారంగాల లో రెండు దశాబ్దాలుగా వివిధ సంఘాలలో సేవా సంస్థలలో చురుకుగా పాల్గొంటూ సేవలను అందిస్తున్న ఖజ్జాయం విజయలక్ష్మి ని కూడా ఈ యొక్క పురస్కారానికి ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. స్వర్ణ మహానంది పురస్కారాన్ని సినీనటులు పృథ్వీరాజ్, గీతా సింగ్,గౌతమ్ రాజు, పసుమర్తి మల్లికార్జునరావు, బత్తుల మురళి , ఇతర ప్రముఖుల చేతుల మీదగా అందజేయడం జరిగింది.

# చిలకలూరిపేట...ప్లాస్టిక్ గోదాములో భారీ అగ్నిప్రమాదం



**చిలకలూరిపేట రూరల్ మే 25 మనసులో మాట:**

చిలకలూరిపేట మండలం వేలూరు సమీపంలో ప్లాస్టిక్ గోదాములో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గోదాములో సడన్గా మంటలు వ్యాపించాయని, భయభ్రాంతులకు గురయ్యామని తెలిపారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించామని, ఫైరింజన్లతో మంటలను అదుపు చేస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన గోదాము సమీపంలో నివాస గృహాలు ఉండేసరికి స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు.

# ప్రజలపై మరోసారి భారాన్ని మోపిన కేంద్ర ప్రభుత్వం

## వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజు

- **15 రోజుల్లో దేశ ప్రజలపై పెట్రోలు, డీజిల్ పై ఏడు రూపాయలు భారం.**



**కారంపూడి, మే 25,( పలనాడు జిల్లా) మనసులోమాట :**

దేశ ప్రజలు ఊహించినట్లుగానే ఐదు రాష్ట్రాల ఎన్నికలు కాగానే కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరిసే విధంగా పెట్రోలియం ఉత్పత్తులపై తమ ప్రతాపం చూపిస్తూ సోమవారం నుండి అమల్లోకి వచ్చే విధంగా పెట్రోలు, డీజిల్ పై 2,70 పైసలు వరకు పెంచి, మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం తమ ప్రతాపాన్ని చూపించిందని కారంపూడి మండల వైఎస్ఆర్సిపి నాయకులు బొగ్గవరపు నాగరాజు విమర్శించారు.మాది సంక్షేమ ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపడమే కానీ తగ్గించిన దాఖలాలు లేవని విమర్శించారు. సంక్షేమ,రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయదారులు వ్యవసాయం కోసం ఉపయోగించే ట్రాక్టర్లకు, మరియు ఇతర సామగ్రికి ఉపయోగించే డీజిల్ను సైతం 15 రోజుల్లో ఏడు రూపాయల వరకు పెంచిన కేంద్ర ప్రభుత్వం ఏ రైతును బాగు చేసిందని విమర్శించారు. దేశ రాజదాని ఢిల్లీ వద్ద రైతులు చలనక, వాననక, ఎండనక ప్రాణాలను సైతం లెక్కచేయక, ప్రాణాలను ఫణంగా పెట్టి ధర్నా కార్యక్రమం నిర్వహించిన రైతులు ప్రాణాలు కోల్పోయిన కనికరించని ఎన్డీఏ ప్రభుత్వం, బాదుడే బాదుడు కార్యక్రమాన్ని పెట్టుకొని ప్రజలపై తమ ప్రతాపాన్ని చూపిస్తూ నిత్యం సామాన్యుడి వద్ద నుండి ప్రధానమంత్రి వరకు, రైతు కూలీ నుండి రైతులు, రైతుల అనుబంధ వాహనాలకు సైతం ఉపయోగించే పెట్రోలు, డీజిల్ పై రేట్లు పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపుతున్నారని అన్నారు. ప్రకటనలు చూస్తే గ్యాస్ గాని పెట్రోల్, డీజిల్ గాని కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని చెప్పుకుంటూ సామాన్య మధ్యతరగతి ప్రజలను ఆర్థికంగా కృంగదీసే విధంగా పెట్రోల్ డీజిల్ పై రేట్లు పెంచడంతో, రవాణా చార్జీలు పెరగి,సామాన్యుడు కూరగాయలు , పండ్లు ఉప్పు పప్పు అన్నింటి పైన రవాణా ఛార్జిల భారం పడి జీవనం సతమతమవుతుందని పేద ప్రజలు వాపోతున్న పట్టించుకోని, కేంద్ర ప్రభుత్వం మరొకసారి పెట్రోల్, డీజిల్ పై రేట్లు పెంచిందని విమర్శించారు. ఎక్కడో పచ్చిమాస్యాలో యుద్ధం జరుగుతుందని ఇక్కడ ఇండియాలో తమ ఇష్టం వచ్చిన రీతిలో రేట్లు పెంచడం ఎన్డీఏ ప్రభుత్వ దివాలా కోరుతనం బయటపడుతుందని అన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం తాత్కాలికంగా ముగిసిందని, హార్మోజ్ జల సంధి ఇరాన్ తెరవబోతుందని అంతర్జాతీయ దిన పత్రికలు ప్రచురిస్తున్న తరుణంలో, పెట్రోలు డీజిల్ పై రేట్లు పెంచి పేదా మధ్య తరగతి వారిని ఆర్థిక బాధలకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలపై భారమోపుకుంటూ వస్తూ బడా బాబులు మాత్రం వేల కోట్ల రుణాలు మాఫీ చేస్తూ ఆ ఆర్థిక లోటును పూడ్చిందుకు ఈ విధంగా రేట్లు పెంచుకుంటూ దేశ ప్రజల ఎదుగుదలను చంపేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి పెంచిన పెట్రోల్,డీజిల్ పై పెంచిన రేట్లను వెంటనే ఉపసంహరించుకొని పేద మధ్యతరగతి ప్రజలను అధిక రేట్ల భారం నుండి తప్పించవలసిందిగా కోరుతున్నామన్నారు.

# అమరావతి రాజధాని అభివృద్ధికి రైతులు సహకరించాలి



- **ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపు**

**అమరావతి, మే 25 (మనసులో మాట):**

పల్నాడు జిల్లా అమరావతి మండలం లేమలే గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియపై పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రైతులు, స్థానిక నాయకులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో ఇప్పటికే సుమారు 50 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తయ్యిందని ఆయన తెలిపారు. మిగిలిన రైతులు కూడా స్వచ్ఛందంగా భూములు ఇచ్చి అమరావతి రాజధాని నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ వేగంగా పూర్తయితే అమరావతి రాజధాని అభివృద్ధి కూడా త్వరితగతిన జరుగుతుందని పేర్కొన్నారు.

రాజధాని అభివృద్ధితో ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని ఆయన వివరించారు. రైతుల అభిప్రాయాలు తెలుసుకుంటూ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూములకు సంబంధించిన పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. సమావేశంలో స్థానిక నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రంలో వేగవంతమైన, సుస్థిరాభివృద్ధి : ప్రత్తిపాటి










- -యడ్లపాడు స్పైసెస్ పార్క్, ఎం.ఎస్.ఎం.ఈ పార్కులను వేగంగా అభివృద్ధి చేస్తాం : ఎంపీ లావు
- -ప్రతి మండలంలో 4, 5 పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు కానున్నాయి : లావు
- -వాటి నిర్వహణ బాధ్యతలు స్వయం సహాయ సంఘాలకే అప్పగిస్తాం : లావు

**యడ్లపాడు మే 25 మనసులో మాట:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎం.ఎస్.ఎం.ఈ పార్కుల ఏర్పాటులో నియోజకవర్గంలోనే తొలి ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ యడ్లపాడులో అందుబాటులోకి రావడం ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వరమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన స్థానిక ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వర్చువల్ గా నిర్వహింపబడిన యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవాడ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కళా వేదికలో జరిగిన ఎం.ఎస్.ఎం.ఈ గ్రోత్ సమ్మిట్ 2026లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడినుంచే నేరుగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకానున్న పలు ఎం.ఎస్.ఎం.ఈ పార్కులకు శంకుస్థాపన చేశారు. సీఎం ప్రసంగం అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

**చంద్రబాబు, లోకేశ్ లే మూల స్తంభాలు**

రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు కీలకంగా వ్యవహరిస్తున్నారని, ఏపీ పారిశ్రామిక ప్రగతికి వారిరువురూ మూలస్తంభాల్లా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతితోనే రాష్ట్రం వేగవంతమైన. సుస్థిర అభివృద్ధి సాధిస్తుందన్నారు. గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిని పతనావస్థకు చేర్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రాష్ట పారిశ్రామిక రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. నూతన ఆలోచనలు..వేగవంతమైన అనుమతులు.. సరళతర పాలసీలతో పెట్టుబడిదారుల్ని విశేషంగా ఆకర్షించేలా ఏపీ ఇండస్ట్రియల్ పాలసీలను రూపొందించారన్నారు. నియోజకవర్గానికో ఎం.ఎస్.ఎం.ఈ పార్క్, ఇంటికో పారిశ్రామిక వేత్త లక్ష్యసాధనలో ముఖ్యమంత్రి నేడు తొలి విజయం సాధించారని ప్రత్తిపాటి ప్రశంసించారు.

**ఉపాధి కల్పనలో స్థానిక యువతకే తొలి ప్రాధాన్యత.**

కొత్తగా ఏర్పాటు కానున్న యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ద్వారా లభించే ఉపాధిలో స్థానిక యువతకే తొలిప ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి అధికారుల్ని కోరారు. పార్క్ లో ఏర్పాటయ్యే పరిశ్రమల యాజమాన్యాలకు ఈ విషయం స్పష్టంగా తెలియచేయాలన్నారు. 2017లోనే ఈ పార్క్ ఏర్పాటుకు బీజం పడిందన్న ప్రత్తిపాటి. తాను మంత్రిగా ఉన్నప్పుడే భూ కేటాయింపులు పూర్తయ్యాయన్నారు. అటవీశాఖ, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, క్లియరెన్సుల్లో జరిగిన జాప్యంతో పార్క్ ఏర్పాటుకు ఇంత సమయం పట్టిందన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లో స్పేస్, డిఫెన్స్, ఫుడ్, ఆయుర్వేద విభాగాలకు చెందిన యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత ఉపాధికోసం ఎదురు చూడకుండా, తమలాంటి వారికే ఉపాధి కల్పించే ఆలోచన చేయాలని, ఈ తరహా పార్కుల్లో ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుపై ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, బ్యాంకుల రుణాలతో మంచి పట్టుదల కలిగిన యువత తమ కలలను, లక్ష్యాలను సాకారం చేసుకోవచ్చన్నారు.

**విద్యాభ్యాసం ఒకెత్తు అయితే.. ఉద్యోగాలు పొందడం మరో ఎత్తు : ఎంపీ లావు**

తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించడానికి ఎంత కష్టపడతారో... వారికి సరైన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం.. నాయకులు అంతే కష్టపడతారని, విద్యాభ్యాసం పూర్తిచేయడం ఒకెత్తు అయితే, ఉద్యోగాలు పొందడం మరో ఎత్తని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని, అది జరగాలంటే పరిశ్రమలు రావాలని, సరైన మౌలిక వసతులు, మంచి అనుకూల వాతావరణం ఉంటేనే ఇండస్ట్రీలు వస్తాయన్నారు. యడ్లపాడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ లాంటివి నియోజకవర్గానికొకటి చొప్పున ఏర్పాటు కానున్నాయన్నారు. చిలకలూరిపేటలో ప్రధానంగా ఉన్న ఇండస్ట్రీ టెక్స్ టైల్స్ విభాగమని, జిన్నింగ్..స్పిన్నింగ్ విభాగాల ద్వారా దాదాపు రూ.5వేల కోట్ల వ్యాపారం జరుగుతోందన్నారు. దాదాపు 35 వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఈ వ్యాపారం ఒక్కటే సరిపోదనే యడ్లపాడులో గతంలో స్పైసెస్ పార్క్, ఇప్పుడు ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మంచి విశాలమైన, సౌకర్యవంతమైర రోడ్లు ఉండటం, ఈ పారిశ్రామిక పార్కుల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

**ప్రతి మండలంలో 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు.**

ఇటీవలే యడ్లపాడు మండలంలో మునగ క్లస్టర్ ఏర్పాటు చేశామని, అదే విధంగా రైతుల ఉత్పత్తులకు అనువైన 4, 5 ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ప్రతి మండలంలో ఏర్పాటు చేయబోతున్నట్టు ఎంపీ చెప్పారు. చిలకలూరిపేట పట్టణంలో కార్పెంటర్ క్లస్టర్ ఒకటి ఏర్పాటు చేయాలని కోరారని, దానిపై కూడా దృష్టి పెట్టినట్టు లావు తెలిపారు. ఈ క్లస్టర్ల నిర్వహణ బాధ్యతల్ని స్వయం సహాయ సంఘాల సభ్యులకే అప్పగిస్తామని స్పష్టంచేశారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ఈ పార్కుల్లో తమ యూనిట్లు ఏర్పాటుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీ అగ్ని ఎం.ఎస్.ఎం.ఈ పార్క్ ప్రమోటర్ డా. ఏ.బి.యస్. శాస్త్రి, ఆర్డీవో బాలకృష్ణ, జిల్లా ఎం.ఎస్.ఎం.ఈ మేనేజర్ సురేష్, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, కాకతీయ సేవ సమితి అధ్యక్షులు కుర్రా రత్తయ్య, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దినేని సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమల్ల రఘు రామారావు, ముద్దన నాగేశ్వరరావు, శిలార్, భాస్కర్, ఎమ్మార్వో అనురాధ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# ఆర్ డి ఓ కార్యాలయంలో గ్రీవెన్స్ కు 6 అర్జీలు నమోదు

**రేపల్లె మే 25మనసులోమాట:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల వేదిక గ్రీవెన్స్కు విశేష స్పందన లభిస్తుందని ఆర్డిఓ బి శ్రీదేవి అన్నారు సోమవారం ఆ మాటలు ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు వ్రాతపూర్వకంగా అర్జీలు తీసుకొని వస్తున్నారని తెలియజేశారు డివిజన్ స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఆర్డీవో కార్యాలయం గ్రీవెన్స్ కు హాజరవుతున్నారని తెలియజేశారు వచ్చిన అర్జీల వివరాలను తెలియజేస్తూ రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరిగింది సదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు 1. నిజాంపట్నం మండలం కల్లిపాలెం గ్రామ నివాసి అయిన చెరుకూరి అంజలీదేవి అనువారు వారి కుమారుడు అయిన చెరుకూరి నాద అరుణ్ కుమార్ కి



టెన్త్ క్లాస్ నందు మార్కులు తగ్గినవని రీవాల్యుయేషన్ చేయి చేయగా అవే మార్కులు వచ్చినవని మరల వారి కుమారుడు రాసిన ఎగ్జామ్ పేపర్ ను మరల రివల్యూషన్ చేయవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 2. చుండూరు మండలం ఆలపాడు గ్రామ నివాసి సేన చెన్నుపల్లి మోహన్ రావు అని వారి ఇంటిని వేసిన స్థలం సర్వే చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 3. రేపల్లె మున్సిపాలిటీ నుండి కర్ణ శివరామకృష్ణ అనువారు నిజాంపట్నం మండలం దిండి గ్రామం నందు గల ఖాతా నెంబర్ కు వారి ఆధార్ నెంబర్ లింకు కాబడినదని కావున సదరు వారి ఆధార్ నెంబర్ను డీ లింకు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. రేపల్లె మండలం కామరాజు గడ్డ నార్త్ నివాసేన కొత్తపల్లి ఏకాంబరేశ్వర రావు అనువారు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నందు మరియు ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నందు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పనులు చేయబడిన వివరములు కోరుతూ ఒక అర్జీ 5. భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామ నివాసి అయిన సజ్జ అన్నపూర్ణమ్మ అనువారు వారి భూమి ప్రక్కన గల డొంక ఆక్రమణకు గురికాబడినదని సదురు ఆక్రమణలను తొలగించవలసినదిగా కోరుతూ ఒక అర్జీ 6. రేపల్లె మున్సిపాలిటీ నుండి నల్లూరి ఆనంద నాగమణి అనువారు రేపల్లె మండలం విశ్వేశ్వర గ్రామం నందు తన భూమి తగ్గినదని కావున తన భూమిని కొలిచి ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ మొత్తం ఆరు అర్జీలు వచ్చినవనిఅన్నారు ఈ అర్జీలను పరిశీలన చేసి ఆయా శాఖలకు పంపి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ తెలియజేశారు.

# మంత్రి లోకేష్ ని కలిసిన డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్



**గురజాల, మే 25: (మనసులో మాట ):**

తేదేపా సీనియర్ నేత, చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ ఆయనతో పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించడం జరిగింది అని చెప్పారు.యువత, అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న దృక్పథం ఎంతో ప్రేరణనిచ్చింది అని ఆయన తెలియచేసారు.

మనసులో మాట
KANCHARLA
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
మంగళవారం 26 మే 2026


# పంట వ్యర్థాలు కాల్చొద్దు!

- రైతులకు వ్యవసాయ శాఖ సంచాలకుల సూచన
- ఉల్లంఘిస్తే 25 వేల వరకు భారీ జరిమానా
- వ్యర్థాలు కాల్చితే భూసారం దెబ్బతింటుంది: డాక్టర్ బి. గోపి

02





## కేటీఆర్ కు ఇందిరమ్మ పేరు పలికే

# అర్హత లేదు!

### చెల్లి, బావ ఫోన్లనే ట్యాప్ చేశారు

03

- ఫోన్ ట్యాపింగ్‌పై మంత్రి పొంగులేటి ధ్వజం
- ఇందిరమ్మ ఇండ్లపై బీఆర్ఎస్ నేతకు సవాల్
- జూన్ 1న మరో 2.5 లక్షల ఇండ్లకు శ్రీకారం



# మహిళలే దేశానికి ఆదర్శం!

- రుణాల పరిమితి రూ.10 లక్షలకు పెంపు
- కార్పొరేట్ తరహాలో మహిళా సూపర్ బజార్లు
- 8 వేల స్త్రీ శక్తి భవనాలకు సీఎం రేవంత్ శంకుస్థాపన

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఒకేసారి 8 వేల ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాలకు శంకుస్థాపన చేశారు.

వివరాలు 4లో..



## కోనసీమ నుండి ఎన్టీఆర్

# భారీ విగ్రహం

- మైత్రీవనం కూడలిలో ఆవిష్కరణ
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- విభజన తర్వాత నగరంలో తొలి విగ్రహం

02

# ఈ-పాస్ స్కాలర్‌షిప్ గడువు పొడిగింపు!

03

# మెట్రో ఫేజ్-1 టేక్ ఓవర్

## ఐఆర్ఎఫ్‌సీతో మెట్రో రైల్ రుణ ఒప్పందం

- తగ్గిన రుణ భారం.. విస్తరణకు మార్గం సుగమం
- హైదరాబాద్ మెట్రోకు రూ.13,600 కోట్ల ఆర్థిక బలం!

హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత ఐఆర్ఎఫ్‌సీ ద్వారా రూ.13,600 కోట్ల భారీ రీఫైనాన్సింగ్ ఒప్పందం కుదిరింది. ఈ నిధుల సమీకరణతో మెట్రోపై ప్రస్తుత రుణ భారం తగ్గడమే కాకుండా, నగరంలో భవిష్యత్ విస్తరణ ప్రణాళికలకు మార్గం సుగమమైంది.

వివరాలు 5లో..



# పంట వ్యర్థాలు కాల్చొద్దు!

- రైతులకు వ్యవసాయ శాఖ సంచాలకుల సూచన
- ఉల్లంఘిస్తే 25 వేల వరకు భారీ జరిమానా
- వ్యర్థాలు కాల్చితే భూసారం దెబ్బతింటుంది: డాక్టర్ బి. గోపి



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలో యాసంగి సీజన్ వరి కోతలు దాదాపు పూర్తయ్యాయి. రాబోయే వానాకాలం పంటల సాగు కోసం రైతులు భూములను సిద్ధం చేసుకునే తరుణంలో, పాత పంట వ్యర్థాలను తగులబెట్టడంపై వ్యవసాయ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. పంట అవశేషాలను కాల్చడం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువని స్పష్టం చేసింది. పంట వ్యర్థాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బన పదార్థం దెబ్బతింటుంది. దీనితో పాటు నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి ప్రధాన పోషకాలతో పాటు సూక్ష్మ పోషకాలు కూడా నశిస్తాయి. దీని ప్రభావంతో భూసారం తగ్గి, భవిష్యత్తులో రసాయన ఎరువులపైనే ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే గాలి కాలుష్యం పెరిగి ప్రజలు ఆరోగ్య సమస్యల బారిన పడతారు. వేసవి కాలంలో మంటలు వేగంగా వ్యాపించి ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వ్యర్థాల బహిరంగ దహనాన్ని పూర్తిగా నిషేధిస్తూ అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ జీవో నంబర్ 27 ప్రకారం కఠిన చర్యలు అమలు చేస్తోంది. భూములపై, చెత్త మైదానాల్లో లేదా ఇతర ప్రదేశాలలో వ్యర్థాలను కాల్చడం నేరం. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై పర్యావరణ పరిహార రుసుము విధిస్తారు.

**సాధారణంగా చెత్తను కాల్చితే:** 5,000 రూపాయల జరిమానా విధిస్తారు.

**భారీ స్థాయిలో వ్యర్థాలను కాల్చితే:** 25,000 రూపాయల జరిమానా విధిస్తారు.

### శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా భూసారం మెరుగుపడుతుంది. సేంద్రియ కర్బన్ పెరిగి, రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది. తద్వారా పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ సూచించింది.

ఇటీవల భూపాలపల్లి జిల్లాకు చెందిన రైతులు చాగర్ల చంద్రమౌళి, భాగ్యమ్మలు పంట వ్యర్థాలు కాల్చే క్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన తీవ్ర విచారం కలిగించిందని అధికారులు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారులతో పాటు కిందిస్థాయి సిబ్బందికి మెమోలు జారీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులకు మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించి భూముల సారాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# కోనసీమ నుండి ఎన్టీఆర్ భారీ విగ్రహం!

**మైత్రీవనం కూడలిలో ఆవిష్కరణ**

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**విభజన తర్వాత నగరంలో తొలి విగ్రహం**



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** కోనసీమ జిల్లా కొత్తపేట వడయార్ శిల్పశాలలో ప్రముఖ శిల్పి రాజ్‌కుమార్ వడయార్ చేతిలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకున్న నందమూరి తారక రామారావు భారీ కాంస్య విగ్రహాన్ని సోమవారం హైదరాబాద్‌కు తరలించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 28న అమీర్‌పేట మైత్రీవనం కూడలిలో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ భారీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే ముమ్మరం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవమైన ఎన్టీఆర్ విగ్రహాన్ని రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేస్తుండటం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని చూసేందుకు నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.

# ఈ-పాస్ స్కాలర్‌షిప్ గడువు పొడిగింపు!

**మే 31 వరకు దరఖాస్తుకు అవకాశం**

**కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్‌కు ఛాన్స్**

**డేటా అప్‌లోడ్ చేయాలని కాలేజీలకు ఆదేశం**




**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** తెలంగాణలో ఈ-పాస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును పొడిగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ స్కాలర్‌షిప్ నమోదు గడువును మే 31 వరకు పొడిగించారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థులతో పాటు, రెన్యువల్ స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు పెద్ద ఊరట కలగనుంది. కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడానికి అదనపు సమయం లభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 10.20 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ విద్యార్థుల డేటాను ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కాలేజీలకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

# ప్రధాని మోదీ విధానాలే దేశానికి శాపం!

**'సబ్‌కా సాత్' కేవలం ఎన్నికల నినాదమే**

**అమిత్ షాకు ఆర్థిక సంక్షోభం తెలియదా?**

**గాంధీ భవన్‌లో వి.హనుమంతరావు ధ్వజం**

**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే దేశం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీ భవన్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పెట్రోల్ కొరత, విపరీతమైన ధరల పెరుగుదల, అంతర్జాతీయ పరిణామాలు, దేశ ఆర్థిక పరిస్థితిపై ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో సామాన్యుడు ఎక్కడికి వెళ్లినా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని, ఇది కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనమని వి.హెచ్ విమర్శించారు. మోదీ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఆయన స్నేహితులైన అంబానీ, అదానీలు మాత్రమే లాభపడుతున్నారని ఆరోపించారు.



ప్రధాని మోదీ నిరంతరం జపించే 'సబ్‌కా సాత్ – సబ్‌కా వికాస్' అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయిందని ఎద్దేవా చేశారు. ఆచరణలో మాత్రం అది 'అందరినీ ఇబ్బంది పెట్టే' విధానంగా మారిందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు ప్రధాని మోదీ ఎందుకు ప్రయత్నం చేయలేదని వి.హెచ్ ప్రశ్నించారు. మోదీకి ట్రంప్ మంచి మిత్రుడని అంటుంటారని, ఆ ట్రంప్‌కు చెప్పి యుద్ధాన్ని ఆపించవచ్చు కదా అని వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక పరిస్థితి పూర్తిగా కుంగిపోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం హెచ్చరిస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎలా గెలవాలో తెలిసిన అమిత్ షాకు, దేశంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదా అంటూ వి.హెచ్ ప్రశ్నించారు.

# సీఎం రేవంత్ రెడ్డితో పలువురు భేటీ!

**సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు**

**కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేషన్ల చైర్మన్లు**

**'ఆటా' ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ**

హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి): సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని పలువురు ప్రముఖులు కలుసుకున్నారు. ఇటీవల వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లుగా, వైస్ చైర్మన్లుగా ఎంపికైన నాయకులు సోమవారం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. తమకు ఈ పదవుల్లో అవకాశం కల్పించి, నమ్మకం ఉంచినందుకు ముఖ్యమంత్రికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

అదేవిధంగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) ప్రతినిధులు కూడా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సమాజం ఎదుర్కొంటున్న పలు అంశాలను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# కేటీఆర్‌కు ఆ అర్హత లేదు!

- ఫోన్ ట్యాపింగ్‌పై మంత్రి పొంగులేటి ధ్వజం
- ఇందిరమ్మ ఇండ్లపై బీఆర్ఎస్ నేతకు సవాల్
- జూన్ 1న మరో 2.5 లక్షల ఇండ్లకు శ్రీకారం



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** సొంత చెల్లి, బావ ఫోన్‌లను కూడా ట్యాప్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత కూడా లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా కేటీఆర్‌కు బహిరంగ సవాల్ విసిరారు. నిరంతరం ఫామ్‌హౌస్‌లలో ఉండే వారికి క్షేత్రస్థాయి వాస్తవాలు ఏం తెలుస్తాయని ప్రశ్నించారు.

**రికార్డు స్థాయిలో ఇండ్ల నిర్మాణం**

అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర సంవత్సరాల్లోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇండ్లు నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇందిరమ్మ పాలన అంటే ఏంటో గ్రామాల్లోకి వెళ్లి ఇండ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందన్నారు. జూన్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో 2.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని, మే 23న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

**ప్రజలు వీఆర్ఎస్ ఇవ్వడం ఖాయం**

రాజకీయ సన్యాసం తీసుకుంటానంటూ డ్రామాలు ఆడుతున్న కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి, లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చి, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ లాంటి సిట్టింగ్ స్థానాల్లోనూ బీఆర్ఎస్‌ను ఓడించిన ప్రజలు.. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి పూర్తిగా వీఆర్ఎస్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. అందువల్ల కేటీఆర్ ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని, అదే సమయంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఓట్లు అడగకూడదని, ఈ సవాల్‌కు సిద్ధమేనా అంటూ కేటీఆర్‌కు సవాల్ విసిరారు.

# భూదాన్ భూముల అక్రమ బదిలీ!

**ఈడీ విచారణకు హాజరైన ఐఏఎస్ అమోయ్ కుమార్**

**మనీ లాండరింగ్ కోణంలో దర్యాప్తు**

**42 ఎకరాల కేటాయింపులపై ఆరోపణలు**



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** భూదాన్ భూముల అక్రమ బదిలీ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కేసుకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. భూదాన్ భూముల వ్యవహారంలో మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు ఆయనను విచారిస్తున్నారు. అమోయ్ కుమార్ గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ భూ బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే 2024లో కూడా ఆయనను పలుమార్లు అధికారులు విచారించారు. తాజాగా సోమవారం విచారణకు రావాల్సిందిగా ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. విచారణకు వచ్చే సమయంలో మూడు సేల్ డీడ్లు, బ్యాంక్ ఖాతాలు, ఆస్తుల వివరాలను అందజేయాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. దీంతో ఆయన కీలక పత్రాలు, సేల్ డీడ్ వివరాలతో అధికారుల ముందుకు వచ్చారు.

**42 ఎకరాల కట్టబెట్టడంపై ఆరోపణలు**

మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో 2023లో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ ఈ దర్యాప్తు చేపట్టింది. నాగారం గ్రామ పరిధిలోని విలువైన భూదాన్ భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 42 ఎకరాల భూమిని అక్రమంగా కట్టబెట్టి, భారీ మొత్తంలో లాభాలు పొందినట్లు అమోయ్ కుమార్‌పై ఆరోపణలు రావడంతో ఈడీ అధికారులు ఆ దిశగా విచారణను వేగవంతం చేశారు.

# లాయర్ హత్య కేసులో పురోగతి!

**బెంగళూరు హైవేపై స్కార్పియో స్వాధీనం**

**భూ తగాదాలే కారణమన్న పోలీసులు**

**కల్వకుర్తి వినయ్ సహా పలువురి విచారణ**

**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ ప్రమాదంపై అనుమానాలు వ్యక్తంచేస్తూ, దీనికి కారణమైన నిందితులను వెంటనే పట్టుకోవాలని ఆయన కుమారుడు నగర పోలీస్ కమిషనర్‌ను కోరారు. తనకున్న అనుమానాలకు సంబంధించిన ఆధారాలను కూడా పోలీసులకు వివరించారు. ఈ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి కీలక ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ హత్యకు ఉపయోగించినట్లు భావిస్తున్న ఒక స్కార్పియో వాహనాన్ని బెంగళూరు హైవేపై పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు భూ తగాదాలే ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసుల వివరాల ప్రకారం, ఇంటి నుండి బయటకు వచ్చిన ఖాజా మొయినుద్దీన్‌ను నిందితులు పథకం ప్రకారం వాహనంతో ఢీకొట్టి హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా కారును గతంలో విక్రయించిన ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, తాను ఆ వాహనాన్ని ఆరు నెలల క్రితమే అమ్మేశానని ఆ యజమాని పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ వాహనం ఎవరి వద్ద ఉందనే కోణంలో అధికారులు లోతుగా ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి కల్వకుర్తికి చెందిన వినయ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొంతమంది అనుమానితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడవుతాయని అధికారులు తెలిపారు.



# పెట్రో ధరల భారాన్ని తగ్గించండి!

**సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ**

**వ్యాట్ తగ్గించడమే ఏకైక పరిష్కారం**

**కాంగ్రెస్ వైఖరిపై బీఆర్ఎస్ నేత ఆగ్రహం**



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం అడ్డగోలుగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూడటం మానేసి, వెంటనే వ్యాట్ తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాశారు. పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజల నడుము విరుస్తున్నాయని, రాష్ట్ర పన్నులు తగ్గించాలంటూ గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, నేడు అధికారంలో ఉండి ఎందుకు తగ్గించడం లేదని నిలదీశారు. ప్రతిపక్షాలపై అడ్డగోలుగా మాట్లాడటం కాదని, దమ్ముంటే మాట మీద నిలబడి వ్యాట్ తగ్గించి చూపించాలని సవాల్ విసిరారు.

**ప్రజలపై పెను భారం**

కేంద్ర ప్రభుత్వం వారంలో నాలుగు సార్లు ఇంధన ధరలు పెంచి ప్రజలపై పెను భారం మోపితే, మరోవైపు రేవంత్ రెడ్డి రాష్ట్ర పన్నులు తగ్గించకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. పెరిగిన సాగు ఖర్చులను భరించలేక రైతులు సతమతమవుతుంటే, ఇంధన ధరల పెరుగుదల వారికి మరింత శాపంగా మారిందన్నారు. రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడంతో ద్రవ్యోల్బణం పెరిగి, అన్ని వర్గాల ప్రజల జీవనంపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పొలం దున్నాలన్నా, సామాన్యుడు బైక్ తీయాలన్నా, ఆటో కార్మికులు బతుకు బండి నడపాలన్నా ఇంధన ధరలు పెను భారంగా మారాయన్నారు.

**ఏడాదికి 2,000 కోట్ల అదనపు ఆదాయం**

పెరిగిన ధరల వల్ల రేవంత్ ప్రభుత్వం వ్యాట్ రూపంలో ఖజానా నింపుకుంటూ పైశాచిక ఆనందం పొందుతోందని హరీశ్ రావు విమర్శించారు. పెరిగిన ధరలతో ప్రతి నెలా 162 కోట్ల రూపాయలు, ఏడాదికి దాదాపు 2,000 కోట్ల రూపాయల అదనపు వ్యాట్ ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రచారాలకే పెద్దపీట వేస్తోందని ఆరోపించారు.

ఎన్నికల ముందు వ్యాట్ పై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా కనీసం సున్నా పాయింట్ ఒకటి శాతం వ్యాట్ కూడా తగ్గించకపోవడం వారి రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. నిజంగా ప్రజా పాలన అయితే వెంటనే పెట్రోల్, డీజిల్ పై కనీసం 10 శాతం వ్యాట్ తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదలపై మొసలి కన్నీరు కార్చే రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న ఈ వ్యాట్ దోపిడీపై స్పందించి, వెంటనే వ్యాట్ తగ్గించేలా రేవంత్ రెడ్డిని ఆదేశించాలని కోరారు.

# రోహిణి ప్రవేశంతో నిప్పుల కొలిమి!

### ఆసిఫాబాద్‌లో 46.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత

### పలు జిల్లాల్లో ఈదురుగాలుల వర్షం

### బయటకు రావద్దని వాతావరణ శాఖ హెచ్చరిక



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** తెలంగాణలో ఎండలు రికార్డు స్థాయిలో మండిపోతున్నాయి. సోమవారం నుంచే రోహిణి కార్తె ప్రారంభం కావడంతో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. రాష్ట్రంలోని మెజారిటీ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. చాలా ప్రాంతాల్లో ఎండ తీవ్రత 45 డిగ్రీల నుండి ఏకంగా 46.5 డిగ్రీల సెల్సియస్‌కు చేరింది. ఉదయం 9 గంటల నుంచే మొదలవుతున్న ఎండ తీవ్రత, మధ్యాహ్నానికి నిప్పుల కొలిమిని తలపిస్తోంది. జనం ఇళ్ల నుండి బయటకు రావడానికే భయపడుతున్నారు.

### ఒకేసారి కురిసిన ఈదురుగాలుల వర్షం

తీవ్రమైన ఎండల నడుమ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హఠాత్తుగా వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని వనస్థలిపురం, హయాత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం పడింది. ఘట్‌కేసర్‌లో వడగండ్ల వాన కురిసింది. మెదక్, సూర్యాపేట జిల్లాల్లోనూ వర్షం పడటంతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. అయితే మెదక్ పట్టణంలో రోడ్లు జలమయమై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మార్కెట్ యార్డులో ధాన్యం బస్తాలు తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈదురుగాలుల తీవ్రతకు ర్యాలమడుగులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోగా, మంభోజిపల్లిలో మూడు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. సూర్యాపేట జిల్లా పాలకవీడులోనూ చెట్లు, స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

### జిల్లాల వారీగా ఉష్ణోగ్రతల వివరాలు

తెలంగాణ ప్రణాళికా సంఘం విడుదల చేసిన వివరాల ప్రకారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధికంగా 46.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. సూర్యాపేట, మంచిర్యాల జిల్లాల్లో 46.4 డిగ్రీలు, నల్గొండ, ఖమ్మం, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 46.3 డిగ్రీల చొప్పున ఎండలు నమోదయ్యాయి. పెద్దపల్లి, హనుమకొండ జిల్లాల్లో 46.2 డిగ్రీలు, జగిత్యాలలో 46.1 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, మహబూబాబాద్ జిల్లాల్లో 45.9 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగామ, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటడంతో రెడ్ అలర్ట్ ప్రకటించారు.

### హైదరాబాద్ పరిసరాల్లో పరిస్థితి

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, మేడ్చల్ మల్కాజ్‌గిరిలో 42.4, రంగారెడ్డిలో 43.1, సంగారెడ్డిలో 42.1 డిగ్రీల చొప్పున ఎండలు ఉన్నాయి. కేవలం నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మాత్రమే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి.

రాబోయే మూడు రోజులు ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎండలు మరింత ముదిరే ప్రమాదం ఉందని అధికారులు అప్రమత్తం చేశారు. ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు తగ్గించుకోవాలని వాతావరణ శాఖ సూచించింది

# మహిళలే దేశానికి ఆదర్శం!

- రుణాల పరిమితి రూ.10 లక్షలకు పెంపు
- కార్పొరేట్ తరహాలో మహిళా సూపర్ బజార్లు
- 8 వేల స్త్రీ శక్తి భవనాలకు సీఎం రేవంత్ శంకుస్థాపన



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట బ్యూరో):** 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళా శక్తిని దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబడితే కుటుంబం నిలబడుతుందని, కుటుంబం నిలబడితే గ్రామం బలపడుతుందని, తద్వారా తెలంగాణ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సోమవారం సచివాలయం వేదికగా రాష్ట్రంలో నిర్మిస్తున్న 8 వేల ఇందిరా గాంధీ స్త్రీ శక్తి భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ప్రజాపాలనఉప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఒకే రోజు, ఒకే సమయంలో ఇన్ని భవనాలకు శంకుస్థాపన చేయడం దేశంలోనే సంచలనమని సీఎం అన్నారు. ఇవి కేవలం సమావేశాల స్థలాలు కావని, వారి ఆర్థిక కార్యకలాపాలకు, శిక్షణకు శాశ్వత వేదికలని చెప్పారు. ఇదే వేదికపై చిలకపచ్చ రంగులో ఉన్న ఇందిరమ్మ చీరల నాలుగు కొత్త డిజైన్లను సీఎం ఆవిష్కరించారు.

### ఆర్థిక ఊతం - రుణాల పెంపు

మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ.60,472 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించిందని, వడ్డీ లేని రుణాల కోసం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని తెలిపారు. మహిళా సంఘాలు ఇకపై చిన్నచిన్న ఉపాధి కార్యక్రమాలకే పరిమితం కాకుండా పెద్ద వ్యాపారాల్లోకి రావాలని సీఎం పిలుపునిచ్చారు. రైస్ మిల్లులు, మండల స్థాయిలో గోదాములు, లాజిస్టిక్ పార్కులు నిర్మించుకోవాలని సూచించారు. వాటి కోసం అవసరమైన చోట 100 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. వడ్లు కొనుగోలు చేసి, బియ్యం ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆడబిడ్డల చేతుల్లోకి ఈ వ్యవస్థ వెళ్తే పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతుందన్నారు.

### కార్పొరేట్ కు పోటీగా సూపర్ బజార్లు

మహిళా సంఘాల ఆధ్వర్యంలో డీమార్ట్, బిగ్ బజార్ వంటి కార్పొరేట్ సంస్థలకు పోటీగా అద్భుతమైన 'మహిళా శక్తి సూపర్ బజార్లు' నెలకొల్పాలని సీఎం సూచించారు. పట్టణాల్లో వీటి ఏర్పాటుకు తక్కువ ధరకు స్థలాలను లీజుకు ఇస్తామన్నారు. ఈ సూపర్ బజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటాదారుగా ఉంటుందని, రైతులు పండించే ఆర్గానిక్ ఉత్పత్తులు, నిత్యావసర సరుకులు వీటి ద్వారా వినియోగదారులకు చేరాలని ఆకాంక్షించారు.

### రవాణా, ఇంధన రంగాల్లో మహిళా శక్తి

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10 వేల కోట్లు చెల్లించినట్లు సీఎం తెలిపారు. మహిళలను బస్సుల యజమానులుగా మార్చేందుకు మహిళా సంఘాల ద్వారా 1000 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జూన్ 5న పరేడ్ గ్రౌండ్‌లో 553 బస్సులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే పెద్ద సంస్థలకే పరిమితమైన సోలార్ ఎనర్జీ రంగంలోకి మహిళలను తెస్తూ 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

### జిల్లాల సమాఖ్యలతో ముఖాముఖి

ఈ సందర్భంగా సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు జిల్లాల ప్రతినిధులతో మాట్లాడారు. పెట్రోల్ బంక్ ద్వారా రూ.27 లక్షలు సంపాదించామని నారాయణపేట మహిళా సమాఖ్య సభ్యులు తెలపగా సీఎం వారిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే బ్యాంకులకు వందకు వంద శాతం రీపేమెంట్ చేసిన నిర్మల్ జిల్లా సమాఖ్యను ప్రశంసించారు. వారికి ప్రధాన రహదారిలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

పెద్ద పెద్ద వ్యాపారవేత్తలు వేల కోట్లు ఎగ్గొట్టి పారిపోతుంటే, మహిళా సంఘాలు ప్రతి రూపాయిని నిజాయితీగా చెల్లిస్తూ వారికి ఆర్థిక క్రమశిక్షణలో గుణపాఠం నేర్పుతున్నాయని కొనియాడారు. గతంలో ఇచ్చిన నాణ్యత లేని చీరలను పొలాల్లో పిట్టలను తరిమేందుకు వాడేవారని, కానీ ఇప్పుడు ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ చిలుకపచ్చ రంగు కొత్త డిజైన్ చీరలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అధికారుల తరఫున శేషాద్రి, దాన కిశోర్, శైలజా రామయ్యర్, అనితా రామచంద్రన్, దివ్య, శృతి ఓజా పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌తో 'ఆటా' ప్రతినిధుల భేటీ!

- అమెరికా మహాసభలకు రావాలని ఆహ్వానం
- జూలై 31 నుండి వేడుకలు



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** అమెరికాలోని మేరీల్యాండ్‌లో ఈ ఏడాది జూలై 31 నుండి ఆగస్టు 2 వరకు నిర్వహించనున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) తెలుగు మహాసభలకు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆటా ప్రతినిధులు ఆహ్వానించారు. సోమవారం సచివాలయంలో వారు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

సీఎంను కలిసిన వారిలో ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, నేషనల్ కోఆర్డినేటర్ శరత్ వేముల, కాన్ఫరెన్స్ రీజినల్ కోఆర్డినేటర్ తిరుమల రెడ్డి, ఈశ్వర్ బండా, ప్రవీణ్ పాల్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా మహాసభల ఏర్పాట్లను వారు ముఖ్యమంత్రికి వివరించారు.

# మెట్రో ఫేజ్-1 టేక్ ఓవర్

- ఐఆర్ఎఫ్‌సీతో మెట్రో రైల్ రుణ ఒప్పందం
- తగ్గిన రుణ భారం.. విస్తరణకు మార్గం సుగమం
- హైదరాబాద్ మెట్రోకు రూ.13,600 కోట్ల ఆర్థిక బలం!



**న్యూఢిల్లీ, మే 25 (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి):** హైదరాబాద్ నగర రవాణా మౌలిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్ఎఫ్‌సీ) ద్వారా రూ.13,600 కోట్ల వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్ లభించింది. ఢిల్లీలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఈ ఒప్పందంపై ఐఆర్ఎఫ్‌సీ, ఎల్ అండ్... టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్, హెచ్ఎంఆర్ఎల్ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్ కుమార్ దుబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో సమర్థవంతమైన, సుస్థిరమైన, ప్రజానుకూల ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. దేశ ఆర్థిక వృద్ధికి హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని, నగర వేగవంతమైన అభివృద్ధికి అనుగుణంగా మెట్రో కనెక్టివిటీ విస్తరణ అత్యంత అవసరమని చెప్పారు. లార్సెన్ అండ్ టుబ్రో లిమిటెడ్ నుండి ఎల్ అండ్ టీ మెట్రో రైల్ (హైదరాబాద్) లిమిటెడ్‌లోని 100 శాతం వాటాన్ని హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ద్వారా తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అనంతరం ఈ రీఫైనాన్సింగ్ అమలులోకి వచ్చింది. దీంతో హైదరాబాద్ మెట్రో పూర్తిస్థాయి ప్రభుత్వ యాజమాన్యంలోని వ్యూహాత్మక ప్రజా రవాణా ఆస్తిగా మారింది. రూ.13,600 కోట్ల ఈ మొత్తాన్ని ప్రస్తుత రుణ బాధ్యతలైన నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు, వర్కింగ్ కాపిటల్ రీఫైనాన్సింగ్‌కు వినియోగించనున్నారు. దీని ద్వారా ప్రస్తుత రుణదాతలకు క్రమబద్ధమైన ఎగ్జిట్ లభించడంతో పాటు ప్రాజెక్టు ఆర్థిక స్థిరత్వం గణనీయంగా మెరుగుపడనుంది.

## 20 ఏళ్ల కాలపరిమితి

ఈ రుణాన్ని 20 సంవత్సరాల కాలపరిమితితో, త్రైమాసిక చెల్లింపుల విధానంలో రూపొందించారు. అధిక వడ్డీ రుణాలను తక్కువ వ్యయంతో కూడిన దీర్ఘకాలిక రూపాయి ఫైనాన్సింగ్‌తో భర్తీ చేస్తున్నారు. ఈ లావాదేవీకి తెలంగాణ ప్రభుత్వ కచ్చితమైన చెల్లింపు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ, ఆర్‌బీఐ మద్దతుతో డైరెక్ట్ డెబిట్ మాండేట్ వంటి బలమైన వ్యవస్థ మద్దతుగా నిలిచాయి.

రోజుకు 5 లక్షల మంది ప్రయాణాలు

69.2 కిలోమీటర్ల పొడవుతో మూడు కారిడార్లు, 57 స్టేషన్లతో నిర్మితమైన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 దేశంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో అభివృద్ధి చేసిన అతిపెద్ద మెట్రో ప్రాజెక్టుల్లో ఒకటి. ప్రస్తుతం ఈ నెట్‌వర్క్ ద్వారా రోజుకు 5 లక్షలకు పైగా ప్రయాణికులు సేవలు పొందుతున్నారు. ఈ రీఫైనాన్సింగ్ వల్ల కొత్త కారిడార్లు, చివరి మైలు కనెక్టివిటీ వంటి విస్తరణ ప్రణాళికలను వేగవంతం చేయడానికి అవకాశం కలుగుతుంది.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శివేంద్ర ప్రతాప్, ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్, ఎల్ అండ్ టీ మెట్రో ప్రతినిధి కె.వి.బి. రెడ్డి, సీఎఫ్‌వో ఏ.వి.ఆర్. శ్రీనివాస శర్మతో పాటు ఐఆర్ఎఫ్‌సీ, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధాన్యమంతా కొనుగోలు చేస్తాం!

**కేంద్రం తీరుపై మంత్రి తుమ్మల ఫైర్**

**ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ**

**యాతలకుంట టన్నెల్ పనులపై సమీక్ష**



**ఖమ్మం, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ఒక్కటేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వరి ధాన్యం కొనుగోళ్ల ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వ వైఖరే ప్రధాన కారణమని ఆయన ధ్వజమెత్తారు. తప్పులు కేంద్రానివైతే, బాధ్యత లేకుండా బీజేపీ నేతలు బస్సు యాత్రలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. పశ్చిమ ఆసియా యుద్ధ ప్రభావంతో దేశంలో గన్నీ బ్యాగుల కొరత ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్లే రైతాంగం ఇబ్బందులు పడుతోందని మండిపడ్డారు. డిజిటల్ ప్రక్రియలో లోపాల వల్ల ఎక్కడికక్కడ ధాన్యం రవాణా నిలిచిపోయిందని చెప్పారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదన్నారు.

రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, మిగిలిన ప్రతీ గింజనూ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. సోమవారం ఆయన యాతలకుంట టన్నెల్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను కృష్ణా, గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమన్నారు. ఖమ్మం జిల్లాలో గోదావరి ప్రవాహ ప్రాంతం ఎక్కువ ఉన్నప్పటికీ, అత్యధిక భూభాగం నాగార్జున సాగర్ కెనాల్ కంటే ఎగువన ఉండటం వల్ల గతంలో జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తాను గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసినప్పుడే ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించాలని నాటి ముఖ్యమంత్రిని కోరినట్లు తుమ్మల గుర్తుచేశారు. నల్గొండ ఫ్లోరైడ్ బాధితుల కోసం నాటి సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అవకాశం ఇచ్చారని, గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రాజెక్టును తామే ప్రారంభించామని చెప్పారు. గోదావరి ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని గుర్తించి, 1998లోనే దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామన్నారు. నాటి రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ పనులు గత ప్రభుత్వ హయాంలో కేవలం పంప్ హౌస్ నిర్మాణాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కేసీఆర్ హయాంలో యాతలకుంట టన్నెల్ పూర్తి చేయడానికి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మొదట రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతులు ఇచ్చారని, కేవలం ఆరు నెలల్లోనే ఆ పనులను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి అనుమతితోనే 15 నెలల స్వల్ప వ్యవధిలో రెండు కిలోమీటర్ల పొడవైన యాతలకుంట టన్నెల్ నిర్మాణం పూర్తయిందని వెల్లడించారు. ఈ టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి నీరు అందించబోతున్నామన్నారు. టన్నెల్ పనులు పూర్తి చేసిన ఏజెన్సీని, అధికారులను ఆయన అభినందించారు. ఆగస్టు 15వ తేదీలోగా లైనింగ్ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 35 సంవత్సరాల క్రితమే డొక్కా సీతమ్మ అక్విడెక్ట్ నిర్మించామని గుర్తుచేశారు. ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన రైతులకు సరైన నష్టపరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా వెల్లడించారు.

# మద్దతు ధరల పేరిట కేంద్రం మోసం!

- లెఫ్ట్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- కనీస వేతనాల పెంపుపై కమ్యూనిస్టుల హర్షం
- మూసీ నిర్వాసితులకు స్థానికంగానే ఇళ్లు



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడమే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. కనీసం 30 శాతం ధాన్యం కూడా కేంద్రం సేకరించడం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో సీపీఎం, సీపీఐ బృందాలు సోమవారం వేర్వేరుగా ముఖ్యమంత్రితో సమావేశమయ్యాయి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఆయా పార్టీల నేతలు సీఎంను కలిశారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయం తీసుకోవడంపై లెఫ్ట్ నేతలు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హమాలీల కొరత.. నిరంతర సమీక్ష

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యా రంగ అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు వారి స్వస్థలాలకు వెళ్లడంతో ఇక్కడ కొంత కొరత ఏర్పడిందన్నారు. మరోవైపు ఎండల తీవ్రత కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడం లేదని చెప్పారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తోందని తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తూనే, మొక్కజొన్నను సైతం మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని వివరించారు.

## మూసీ ప్రక్షాళన.. పర్యాటకంగా మార్పు

మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారందరికీ స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయం చేయడం తగదన్నారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని, అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న దారుణమైన పరిస్థితులను ఈ సందర్భంగా నేతలకు వివరించారు.

## విద్యా రంగ ప్రక్షాళన.. పబ్లిక్ స్కూల్స్

ప్రభుత్వ విద్యను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తున్నామని సీఎం తెలిపారు. విద్యా రంగంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంస్కరణలను నేతలకు వివరించారు. రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ.. రంగారెడ్డి జిల్లా ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించాలని సీపీఎం నేతలను రేవంత్ కోరారు. నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని, అందులో భాగంగానే విద్యార్థులకు నాణ్యమైన ఉపాహారం, భోజనం అందిస్తున్నామని వివరించారు.

# లారీల కొరత ఉన్నా ధాన్యం కొంటాం!

**తడిసిన గింజలనూ కొనుగోలు చేస్తాం: ఆది శ్రీనివాస్**

**ధాన్యం సేకరణపై బీఆర్ఎస్, బీజేపీ నాటకాలు**



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** రాష్ట్రంలో పండిన ధాన్యమంతా ప్రభుత్వం తప్పక కొనుగోలు చేస్తుందని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. లారీల కొరత కారణంగా ధాన్యం తరలింపులో కొంత ఆలస్యం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లారీల కొరత సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ధాన్యం తరలింపు వేగవంతం చేయడం కోసం ఇసుక లారీలను, ట్రాక్టర్లను కూడా వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.

## తడిసిన ధాన్యానికీ మద్దతు ధర

ఈ లోపు వర్షం పడి ధాన్యం తడిసినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ధాన్యం తడిసి రంగు మారినా సరే కొనుగోలు చేయాలని కలెక్టర్లను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశించారని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పిందని, ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడే హక్కు బీజేపీ నేతలకు లేదన్నారు.

## కేంద్రం కొనకపోయినా రాష్ట్రమే బాధ్యత వహిస్తుంది

రాష్ట్రంలో ఈసారి కోటి టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వచ్చిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల టన్నులకు మాత్రమే మద్దతు ధర చెల్లిస్తామని చెబుతోందని విమర్శించారు. రాష్ట్రంలో పండే మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వానికి చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్రం కొనకపోయినా సరే మిగిలిన 70 లక్షల టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే సేకరిస్తుందని స్పష్టం చేశారు. రైతులను అడ్డం పెట్టుకుని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి డ్రామాలు ఆడుతున్నాయని ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం!

**కుల్కచర్ల, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ వంటకాల ప్రదర్శనను ఆయన ఆసక్తిగా వీక్షించారు. వంటకాల ప్రదర్శనను తిలకించిన అనంతరం ఎమ్మెల్యే మహిళలకు జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. మన సాంప్రదాయ ఆహార పదార్థాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమంతో పాటు గ్రామీణాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం!

- కృష్ణా జలాలపై ఇరు రాష్ట్రాల మంత్రుల భేటీ
- రైతాంగ అవసరాలకే తొలి ప్రాధాన్యత
- సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి తుది నిర్ణయం: మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** నీటి వినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్చలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు అనుకూలంగా ఉండేలా ఒప్పందాలు కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగం, తాగు, సాగునీటి అవసరాలపై కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ మంత్రి బోసురాజుతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారం ఆయన సుదీర్ఘంగా భేటీ అయ్యారు.

ఈ ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి పాల్గొన్నారు. రాయచూరు లోకసభ సభ్యుడు జి. కుమార్ నాయక్, నాగర్‌కర్నూల్ లోకసభ సభ్యుడు మల్లు రవితో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యుడు బసనగౌడ దద్దల్, ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మేఘారెడ్డి, శివకుమార్ రెడ్డి, వంశీకృష్ణ హాజరయ్యారు. అధికారుల తరపున రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఐ. శ్రీధర్, సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఈఎన్సీ రమేష్ బాబు, కర్ణాటక చిన్న నీటిపారుదల శాఖ కార్యదర్శి బి.కె. పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కృష్ణా జలాల వినియోగంపై పరస్పర అవగాహనతో స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో అనుసరించబోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉండేలా నిర్ణయాలు తీసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి భంగం వాటిల్లనుండా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక మంత్రి బోసురాజుకు సమగ్రంగా వివరించినట్లు తెలిపారు. కృష్ణా నదిపై ప్రతిపాదిత బారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించామని వెల్లడించారు.

## హక్కుల పరిరక్షణే ధ్యేయం

తెలంగాణ సాగునీటి, తాగునీటి హక్కుల పరిరక్షణ, భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధివిధానాలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు మంత్రి పేర్కొన్నారు. అంతరాష్ట్ర సమన్వయంతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను కర్ణాటక ప్రభుత్వం ముందుంచినట్లు చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఈ చర్చల్లో తెలంగాణ రైతాంగ సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్ర హక్కులకు భంగం కలగకుండా, ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండేలా కృష్ణా జలాల వినియోగంపై కూలంకషంగా మాట్లాడామన్నారు. రెండు రాష్ట్రాల మధ్య జరిగిన ఈ చర్చల వివరాలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వివరించి, త్వరలోనే సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# చిరంజీవితో సినీ ప్రముఖుల భేటీ!

- పర్సంటేజీ విధానంపై ఎగ్జిబిటర్ల చర్చలు
- రెండు రోజుల్లో సమస్యకు పరిష్కారం
- ఇండస్ట్రీ కోసమే ఈ నిర్ణయం: దిల్ రాజు



**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** పర్సంటేజీ విధానంలో సినిమాల ప్రదర్శన అనేది కేవలం పెద్ద సినిమాలకు మాత్రమే సంబంధించింది కాదని, ఇది చిత్ర పరిశ్రమ మొత్తానికి చెందిందని తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్, నిర్మాత దిల్ రాజు స్పష్టం చేశారు. రెండు రోజుల్లో ఈ సమస్యకు పారదర్శకమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. సోమవారం టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవిని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఎగ్జిబిటర్లు, నిర్మాతలు దిల్ రాజు, సురేష్ బాబు, కేవల్ నారాయణ, అల్లు అరవింద్ తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## ఇరు పక్షాల నుంచి వివరాల సేకరణ

సినిమాలు ప్రదర్శించే విషయంలో ఎగ్జిబిటర్లు, థియేటర్ యజమానులు కోరుతున్న పర్సంటేజీ విధానంతో పాటు ఎదురవుతున్న పలు సమస్యలను చిరంజీవి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పర్సంటేజీ విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయానికి రావాలని ఇటు నిర్మాతలు, అటు ఎగ్జిబిటర్లకు చిరంజీవి సూచించారు. రాబోయే కొత్త చిత్రాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశం అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ, పర్సంటేజీ విధానంపై ఎగ్జిబిటర్లు చెప్పిన అన్ని విషయాలను చిరంజీవి సానుకూలంగా విన్నారని తెలిపారు. వారం కిందట ఛాంబర్ ఏర్పాటు చేసిన కమిటీ నుంచి మరిన్ని వివరాలు తెప్పించుకుని పరిశీలిస్తానని చిరంజీవి హామీ ఇచ్చారని వెల్లడించారు. రెండు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, ఆ వివరాలను ఫిల్మ్ ఛాంబర్ అధికారికంగా ప్రకటిస్తుందని చెప్పారు.

## సింగిల్ స్క్రీన్ సమస్యలపై ఆరా

నగరంలో ఎదురవుతున్న సింగిల్ స్క్రీన్ థియేటర్ల సమస్యలను కూడా చిరంజీవి దృష్టికి తీసుకువెళ్లగా, ఇన్ని ఇబ్బందులు ఉన్నాయా అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు దిల్ రాజు తెలిపారు. దీనిపై చర్చించేందుకు ఛాంబర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీని కూడా పిలిపించి మాట్లాడుతానని చిరంజీవి చెప్పినట్లు పేర్కొన్నారు. తాము కూడా ఎగ్జిబిటర్లతో కలిసి కూర్చొని మాట్లాడి త్వరలోనే ఒక తుది నిర్ణయానికి వస్తామని తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ వస్తే 24 గంటల తాగునీరు!

- ఇందిరమ్మ ఇల్లు చూపిస్తే రాజకీయ సన్యాసం: కేటీఆర్
- కాంగ్రెస్ పాలనలో కుప్పకూలిన రియల్ ఎస్టేట్
- కూకట్‌పల్లి పార్టీ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సవాల్

హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి): బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ నగరంలో 24 గంటల పాటు తాగునీటిని సరఫరా చేస్తామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. గతంలో నిరంతర విద్యుత్ అందించినట్లుగానే, ప్రతి ఇంటికీ తాగునీరు అందించి తీరుతామన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## ఇందిరమ్మ ఇల్లు చూపిస్తే సన్యాసం!

హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఒక్క ఇందిరమ్మ ఇల్లునైనా చూపిస్తే తాను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ సవాల్ విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శని, ఆదివారాల్లో



పేదల ఇళ్లను కూలగొడుతున్నారని మండిపడ్డారు. కూకట్‌పల్లిలో హైడ్రా నోటీసుల భయంతో బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత విచారకరమన్నారు. నగరంలో ఇళ్లు కట్టడం చేతకాని ప్రభుత్వం, వేలాది ఇళ్లను కూలగొడుతోందని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి కేవలం ఇళ్లను కూలగొట్టడానికే పరిమితమయ్యారని విమర్శించారు.

## కుప్పకూలిన రియల్ ఎస్టేట్ రంగం

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా దివాళా తీసిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని, భవన నిర్మాణ కార్మికులకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కార్యకర్తలకు తగిన గుర్తింపు

గతంలో తాము కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని, వచ్చేసారి అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలకు, నాయకులకు తగిన గుర్తింపు, గౌరవం ఇస్తామని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలు నమోదు చేసిన దొంగ ఓట్లు, నకిలీ ఓట్ల పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జూన్ నెలలో డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రజల్లో తిరిగే వారికే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో నగరంలో 350 బస్తీ దవాఖానాలు, దయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేశామని, నాలుగు వైపులా భారీ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం రిబ్బన్లు కట్ చేయడానికి కత్తెర పట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

# బతికుంటే సాయం సున్నా.. చస్తే గౌరవం లేదు!

- భద్రాచలంలో భుజాలపై మృతదేహం తరలింపు
- కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడిన కేటీఆర్
- ఎక్స్ వేదికగా మాజీ మంత్రి తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి): కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో పరిస్థితులు దారుణంగా దిగజారిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలంలో ఒక మృతదేహాన్ని కుటుంబ సభ్యులే భుజాలపై మోసుకెళ్లాల్సి రావడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బతికి ఉన్నప్పుడు సహాయం అందకపోయినా, మరణించాక కనీస గౌరవం కూడా దక్కని దౌర్భాగ్య స్థితికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను తీసుకెళ్లిందని ధ్వజమెత్తారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ఒక పోస్ట్ పెట్టారు. పేదల అంతిమయాత్ర గౌరవప్రదంగా సాగాలనే ఉద్దేశంతో కేసీఆర్ హయాంలో ఉచిత మృతదేహాల తరలింపు వాహనాలను ఏర్పాటు చేశామని ఆయన గుర్తుచేశారు.



## ప్రచారానికే కోట్ల ఖర్చు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రచారం కోసమే కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. పోస్టర్లు, సభలు, పర్యటనలు, హెలికాప్టర్ల విలాసాల కోసం ఖర్చు పెట్టేందుకు డబ్బులు ఉంటున్నాయని, కానీ పేదలకు అవసరమైన ప్రాథమిక కనీస వసతులను అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ రాజకీయ కక్షసాధింపులు, విమర్శలు, ప్రచారాలలోనే నిమగ్నమైందని ధ్వజమెత్తారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలు ఈ ప్రభుత్వానికి అస్సలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నాయకుల పాదయాత్రల కోసం విలాసవంతమైన బస్సులు, ప్రచారాలకు ప్రభుత్వ వనరులు వాడుకుంటూ, పేదల అంతిమయాత్రకు కనీస గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటన కేవలం ఒక కుటుంబం విషాదం మాత్రమే కాదని, తెలంగాణ సమాజాన్ని కుదిపేస్తున్న దయనీయ పరిస్థితికి అద్దం పడుతోందని పేర్కొన్నారు.

## భద్రాచలంలో కలచివేసిన ఘటన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో చోటుచేసుకున్న ఒక దారుణ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన కండె వెంకన్న (42) వడదెబ్బ తగలడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే ఆయనను పరీక్షించిన వైద్యులు వెంకన్న అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించి, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఆ తర్వాత మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ప్రైవేటు వాహనాన్ని అద్దెకు తీసుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆసుపత్రి మార్చురీ వ్యాన్ సమకూర్చాలని అక్కడి అధికారులను పలుమార్లు వేడుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు ఆశగా ఎదురుచూసినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన కరువైంది. చివరకు చేసేదేమీ లేక కండె వెంకన్న మృతదేహాన్ని బంధువులే తమ భుజాలపై మోసుకుంటూ ఇంటికి తరలించారు. ఈ హృదయవిదారక దృశ్యాన్ని చూసిన స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు!

## ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం అబద్ధాలు

## ఎన్నంపల్లి ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన హరీశ్ రావు

## ఒకటి రెండు రోజుల్లో మార్పు రాకుంటే కలెక్టరేట్ల దిగ్బంధం

సిద్దిపేట, మే 25 (మనసులో మాట ప్రతినిధి): ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో రైతులు అరిగోస పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు. యూరియా, సాగునీరు, విద్యుత్ సరఫరా, పండిన పంట కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది. అన్నదాతలు ఇంతగా బాధపడటం తన జీవితంలో మొట్టమొదటి సారి చూస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్నంపల్లి గ్రామంలోని ఐకేపీ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించి, వరి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు.

## మిషన్ మోడ్ కాదు.. కమిషన్ మోడ్!

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ ఇలాంటి దుర్భర పరిస్థితులు రైతులకు ఎదురుకాలేదని పేర్కొన్నారు. మొన్నటికి మొన్న 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొంటామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటామనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టడం కాదని, అవసరమైతే కేంద్రం మెడలు వంచైనా పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే, అందులో 70 లక్షల టన్నులు మాత్రమే కొంటే మిగతా ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలో చెప్పాలన్నారు.



## తాలు పెడితే తోలు తీస్తారా?

తాలు పెడితే తోలు తీస్తా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ సిద్దిపేట నియోజకవర్గంలో క్వింటాల్‌కు 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను దోచుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనీస కనికరం లేకుండా పోయింది. రోహిణి కార్తె ప్రవేశించినా సరే ధాన్యపు కుప్పలు, రైతులు కల్లాల్లోనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ ఉన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించిందని తెలిపారు. అన్నదాతలు గుండెలు బాదుకుంటున్నా ఈ సర్కారుకు కళ్లు కనబడటం లేదు. వరి కుప్పలపైనే రైతులు గుండె ఆగి ప్రాణాలు కోల్పోతున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇప్పటివరకు దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు విడిచారని ఆందోళన వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డి కేవలం పేపర్ టైగర్ మాత్రమే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్ల కొనుగోలును మిషన్ మోడ్‌లో చేస్తామని అంటున్నారని, కానీ నడుస్తోంది మిషన్ మోడ్ కాదు, కమిషన్ మోడ్ అని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ధాన్యం కొనుగోలుపై అధికారులకు గట్టి ఆదేశాలు ఇస్తారని రైతులు ఎంతో ఆశగా ఎదురుచూశారు, కానీ వారి ఆశలన్నీ నిరాశే మిగిలాయి. 45 రోజుల్లో మొత్తం రైతుబంధు నిధులు వేస్తానని చెప్పి 60 రోజులు గడిచినా పైసా వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి కేవలం పేపర్ టైగర్ మాత్రమేనని, దేవుడి మీద ఒట్టు పెట్టి మరీ మాట తప్పిన రకమని దుయ్యబట్టారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ ట్రిప్పులు తగ్గించి, ధాన్యం రవాణాకు లారీల ట్రిప్పులు పెంచాలని హరీశ్ రావు సూచించారు. ఒకటి రెండు రోజుల్లో కొనుగోళ్లలో మార్పు రాకపోతే స్వయంగా తానే సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నాకు దిగుతానని హెచ్చరించారు. వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, సంక్షోభానికి సరైన పరిష్కార మార్గాలు చూపాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# అర్జీలపై వెంటనే స్పందించాలి!

**అధికారులకు అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి ఆదేశం**

**ప్రజావాణిలో 1,053 దరఖాస్తుల స్వీకరణ**

**అత్యధికంగా హౌసింగ్ శాఖకే 840 అర్జీలు**



**హైదరాబాద్, మే 25:** ప్రజావాణి దరఖాస్తులను శాఖల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జ్ డీఆర్ఓ శ్రీధర్ తో కలిసి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజలు అందజేసిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ లలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రజలు అక్కడ కూడా తమ దరఖాస్తులను అందజేయవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజావాణిలో మొత్తం 1,053 దరఖాస్తులు అందాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అందులో హౌసింగ్ శాఖకు సంబంధించి అత్యధికంగా 840 అర్జీలు రాగా, పింఛన్ల కోసం 141, రెవిన్యూ శాఖకు 16, ఇతర శాఖలకు 16 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ డాక్టర్ సురేందర్, పరిశ్రమల జీఎం పవన్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి, సంక్షేమ అధికారులు కోటాజి, ప్రవీణ్ కుమార్, ఇలియాస్ అహ్మద్, ఏఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవలో నిజాయితీ ముఖ్యం!

**గవర్నర్‌ను కలిసిన ఐఏఎస్ ప్రొబేషనర్లు**

**లోక్ భవన్‌లో యువ అధికారులతో చర్చ**

**ప్రగతిలో సివిల్ సర్వీసెస్ పాత్ర కీలకం**



**హైదరాబాద్, మే 25:** తెలంగాణ కేడర్‌కు కేటాయించిన 2025 బ్యాచ్ ఐఏఎస్ ప్రొబేషనర్లు సోమవారం ఉదయం లోక్ భవన్‌లో తెలంగాణ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీఐ లో శిక్షణ పొందుతున్న ఈ యువ అధికారులు గవర్నర్‌తో ప్రత్యేకంగా సమావేశమై పరస్పర చర్చల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతిలో సివిల్ సర్వీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజాసేవలో విధులు నిర్వర్తించే సమయంలో నిజాయితీ, అంకితభావం, పారదర్శకత, ప్రజాకేంద్రిత పాలన విలువలను యువ అధికారులు కచ్చితంగా పాటించాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుతో పాటు సమగ్ర, స్థిరమైన అభివృద్ధి సాధనలో సివిల్ సర్వెంట్ల పాత్ర ఎంతో ముఖ్యమని గవర్నర్ తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్‌డీఐ వైస్ చైర్‌పర్సన్, డైరెక్టర్ జనరల్ శాంతి కుమారి, కోర్స్ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి ఉషారాణి పాల్గొన్నారు.

# సాధన కమిటీకి "బెస్ట్ ఎన్జీవో" పురస్కారం!

- **రవీంద్రభారతిలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం**
- **అవార్డు అందుకున్న డాక్టర్ చంటి ముదిరాజ్, సూర ప్రవంతి**
- **నిరంతర కృషికి దక్కిన గౌరవం**




**హైదరాబాద్, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం – 2005, పౌర హక్కుల రక్షణకై, పారదర్శకతకై నిరంతరం శ్రమిస్తున్న "సమాచార హక్కు చట్టం సాధన కమిటీ" కి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ నుండి ఈ ఏడాదికి గానూ ఎంపికైన ప్రతిష్టాత్మక "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ – 2026" అవార్డును కమిటీ ప్రతినిధులు రవీంద్రభారతి వేదికగా అత్యంత వైభవంగా అందుకున్నారు.

హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది. సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర ప్రవంతిలతో పాటు కమిటీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగస్వాములు అయ్యేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అవార్డును అందుకున్న అనంతరం రవీంద్రభారతి ప్రాంగణం కమిటీ సభ్యుల హర్షధ్వానాలు, అభినందనలతో మిన్నంటింది.



## బాధ్యత మరింత పెరిగింది

ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, ఈ అవార్డు సమాజంలో తాము తెస్తున్న మార్పుకు, నిబద్ధతకు సగర్వ నిదర్శనమని పేర్కొన్నారు. నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములవుతున్న కమిటీ సభ్యులందరి అలుపెరగని కృషి వల్లే ఈ రోజు ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈ గౌరవాన్ని అందుకోగలిగామని చెప్పారు. ఈ పురస్కారం భవిష్యత్తులో తమ బాధ్యతను మరింత పెంచిందని, ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో తమ సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని సగర్వంగా ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వ అధికారిక పురస్కారాన్ని అందుకుని, సరికొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరికీ పలువురు ప్రముఖులు, సామాజిక విశ్లేషకులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద స్వామి, బాపయ్య, బోగం విష్ణు, ముచ్చర్ల మల్లేష్, మూల జితేందర్ రెడ్డి, గుడ్డేటి ప్రవీణ్, దీపక్ కులకర్ణి, శ్రవణ్, –రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ప్రగతికే ఇందిరా మహిళా శక్తి!

- **ప్రతి నియోజకవర్గానికి మహిళా పెట్రోల్ బంక్**
- **కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**
- **సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, మే 25 (మనసులో మాట ప్రతినిధి):** మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ప్రజాపాలన ఉ ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం మహిళా సంఘ సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 8 వేల మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడంతో పాటు ఇందిరమ్మ చీరల కొత్త చిలకపచ్చ డిజైన్‌ను ఆవిష్కరించారు.

## సొంత భవనాలు.. పెట్రోల్ బంకులు

మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విలేజ్ ఆర్గనైజేషన్‌కు సొంత భవనం నిర్మించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, స్థల వివరాలతో ప్రతిపాదనలు అందిస్తే మరుసటి రోజే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఒక పెట్రోల్ బంక్ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్‌లో పెట్రోల్ బంక్ నిర్మాణం చివరి దశకు చేరగా, కోదాడలో స్థలం గుర్తించామన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు సంబంధించి ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## రూ.700 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాలు

మహిళా సంఘాలు ధాన్య సేకరణకే పరిమితం కాకుండా సొంతంగా రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందన్నారు. జిల్లాకు 16 గోదాములు మంజూరయ్యాయని, లాజిస్టిక్స్ పార్క్ కోసం 10 ఎకరాల స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే మహిళా సంఘాలకు రూ.700 కోట్లకు పైగా బ్యాంక్ లింకేజ్ రుణాలు అందించామని, మహిళలు మరింత ఆర్థికంగా ఎదగడానికి మైక్రో క్రెడిట్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, పిల్లల్లో రక్తహీనత లేకుండా అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సంఘాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీఎంఓ నాగేశ్వర శర్మ పాల్గొన్నారు.